అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 08-03-2025

సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 11 | సంచిక : 66 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 20 పేజీలు | వెల : 6.50



వారి త్యాగాల ఫలితమే మహిళలకు స్వేచ్ఛ

మరింత స్వేచ్ఛ కోసం ఐక్యపోరాటం చేద్దాం

వివక్ష, భయం లేని సమాజాన్ని తెచ్చుకుందాం : ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

ఐసీఇయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సమావేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేడు మహిళలు అనుభవిస్తున్న స్వేచ్ఛ వెనుక అనేక మంది త్యాగాలు ఉన్నాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) పురస్కరించుకుని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షురాలు ఎన్. జాన్సీ లక్ష్మి అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్ఐసీ డివిజనల్ ఆఫీస్ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మల్లు లక్ష్మితో పాటు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఇఏ) ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా, సౌత్ సెంటర్ల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎస్ సీజెడ్ ఐఇఎఫ్) ప్రధాన కార్యదర్శి టీవీఎన్ఎస్ రవీంద్రనాథ్, ఉపాధ్యక్షురాలు పి.సుజాత, ఐసిఇయు అధ్యక్షులు డి.గిరిధర్, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రమోద్ కుమార్ సాహు, కన్వీనర్ ఇ.మైథిలి తదితరులు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ మరింత స్వేచ్ఛ కోసం ఐక్యపోరాటం చేద్దాం. వివక్ష, భయం లేని సమాజాన్ని తెచ్చుకుందాం. ప్రపంచంలో ఏ పోరాటమైనా సరే మహిళల భాగస్వామ్యంతోనే విజయాన్ని సాధించాయని తెలిపారు. మహిళా దినోత్సవం మహిళలు తమ శక్తితో తెచ్చుకున్న స్ఫూర్తినిచ్చే రోజన్నారు. అమెరికాలో మహిళలకు పనికి తగ్గ వేతనం లేక, కనీసం పిల్లలకు పాలిచ్చేందుకు సమయం లేక ఆకలితో చనిపోయే కన్నా పోరాటం మొదలు పెట్టారని గుర్తుచేశారు. 146 మందిని తలుపులు మూసి చంపేసిన వెనక్కి తగ్గకుండా ముందుకెళ్లి డిమాండ్లను సాధించుకున్నారని తెలిపారు. క్లారాజెట్కిన్ మహిళల కోసం ఒక రోజు ప్రత్యేకంగా ఉండాలని ప్రతిపాదించగా దాదాపు 115 ఏళ్ల నుంచి కొనసాగుతుందని చెప్పారు. ఆధునిక మహిళ అన్ని రంగాల్లో దూసుకెళ్తుంటే, మరోవైపు అనేక మంది మహిళలు ఇప్పటికీ అభద్రతలో ఉంటూ హింసకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ ఎంత విద్యావంతురాలైనా సరే పురుషునికి ఒదిగి ఉండాలనే భావన సమాజం నుంచి పూర్తిగా తొలగిపోలేదని తెలిపారు. మద్యం, డ్రగ్స్‌తో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు తమకు ఎదురయ్యే దాడులను ముందే పసిగట్టి ఎదుర్కొనేలా అప్రమత్తం కావాలని సూచించారు. ఇప్పటికీ రాత్రి 10 దాటితే మహిళ ఒంటరిగా తిరగలేని పరిస్థితులున్నాయనీ, అందుకే నాటి పోరాట యోధురాళ్లను స్ఫూర్తిగా తీసుకుని మహిళలంతా ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మనం, మన కుటుంబం అనే సంకుచిత భావాలను విడనాడాలని మల్లు లక్ష్మి కోరారు. మహిళలంతా ఐక్యం కాకుండా ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. మహిళా స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ వర్కర్లు, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేసే మహిళలు, గ్రామీణ మహిళల కోసం ఉద్యోగులైన మహిళలు కలిసి రావాలని ఆహ్వానించారు. ప్రభుత్వాల మహిళా వ్యతిరేక విధానాలపై ఆలోచించనీయకుండా మత విశ్వాసాలు, టీవీ సీరియళ్ల చుట్టూ తిప్పుతున్నారని చెప్పారు. మహిళలు సమాజాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. కేరళలో విద్య, వైద్యం వంద శాతం ప్రభుత్వమే అందిస్తుండటంతో అక్కడి ప్రజలకు ఆర్థిక భారం తక్కువగా ఉందని తెలిపారు. మహిళలు మూఢ నమ్మకాల బారిన పడకుండా, 33 శాతం రిజర్వేషన్ బిల్లు కోసం ముందుకు రావాలన్నారు.

తరలిపోతున్న పెట్టుబడులు

పాలనపై దృష్టి పెట్టాలి :బీఆర్ఎస్ నేత పుట్ట విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని బీఆర్ఎస్ నేత పుట్ట విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరిత చర్యలు మానుకుని పాలనపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రానికి రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి, దోపిడీ, విధ్వంస పాలన నడుస్తుంటే, ప్రీమియర్ ఎనర్జీస్, అమర్ రాజ లాంటి కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయని చెప్పారు. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారనీ, హైడ్రాతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ కుదేలైందన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ వద్దన్న కాంగ్రెస్ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ వసూలు చేస్తున్నదని విమర్శించారు. రెవెన్యూ కోసం గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో 400ఎకరాలు అమ్మకానికి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వము
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం
డివిజన్ నెం-19, ఎస్ఎల్‌పిజెడ్, జిహెచ్ఎంసి, యూసుఫ్‌గూడ, హైదరాబాద్.

ఇ ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నెం. 30/EE/DIV-19/SLPZ/GHMC/2024-25., తేది : 06.03.2025,
బిడ్ నెం. 30/EE/DIV.No.19/SLPZ/GHMC/2024-25., పనుల యొక్క సంఖ్య : (9) సంఖ్యలో సివిల్ పనులు, అంచనా మొత్తం రూ. లక్షలలో 286.50 ప్రారంభ తేదీ/డౌన్‌లోడ్ ముగింపు తేదీ & సమయం 11.03.2025 @ మ. 02.00 గం. 18.03.2025 మ.02.00 గం. వరకు మాత్రమే అఫీసర్ పేరు & చిరునామా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డివిజన్-19, జిహెచ్ఎంసి, శ్రీ యు.రాజ్‌కుమార్, 99635-50654 తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https://www.tender.telangana.gov.in వద్ద చూడగలరు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డివి-19, (ఎస్ఎల్‌పిజెడ్), జిహెచ్ఎంసి.
DIPR. R.O.No. 11054-PP/CL/ADVT/1/2024-25, Dt. 07-03-2025

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.05/టిఎస్/టి5/1530/2024-25, తేది: 07.03.2025
దిగువ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ క్రింద ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు. పని పేరు: 1) రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం & శంషాబాద్ సబ్ డివిజన్‌లో రోడ్లకు స్వల్పకాలిక నిర్వహణ కాంట్రాక్టు (ఇన్సెంటివ్ ప్యాచ్ వర్క్/ ఎమర్జెన్సీ మరమ్మత్తులు)-7 నెం.ల పనులు. 2) రంగారెడ్డి జిల్లాలో షాద్‌నగర్ & చెవేళ్ల సబ్ డివిజన్‌లో రోడ్లకు స్వల్పకాలిక నిర్వహణ కాంట్రాక్టు (ఇన్సెంటివ్ ప్యాచ్ వర్క్/ ఎమర్జెన్సీ మరమ్మత్తులు)-3 నెం.ల పనులు. 3) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కీసర & మేడ్చల్ సబ్ డివిజన్‌లో రోడ్లకు స్వల్పకాలిక నిర్వహణ కాంట్రాక్టు (ఇన్సెంటివ్ ప్యాచ్ వర్క్/ ఎమర్జెన్సీ మరమ్మత్తులు)-2 నెం.ల పనులు. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 20.03.2025న సా.4.00గం.ల వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://eprocure.gov.in నందు చూడవచ్చును. ఇమెయిల్ ఐడి: seruralcircle@gmail.com
సం/- పర్యవేక్షక ఇంజనీరు (ఆర్&బి) సర్కిల్:: రంగారెడ్డి
DIPR R.O.No.11112-PP/CL/ADVT/1/2024-25, Dt: 07-03-2025

గేమింగ్, ఆడియో ఫైల్స్‌లో కొత్త ట్రెండ్‌ను సృష్టించనున్న 'డావ్‌గ్'

చెన్నై : గేమింగ్, ఆడియో సాంకేతికతలో డావ్‌గ్ రూపొందించిన కొత్త డిజైన్స్ ఔత్సాహికుల్లో నూతనోత్తేజాన్ని నింపనున్నాయి. అద్వితీయ ప్రదర్శనలను కాంక్షించేవారి డిమాండ్లకు అనుగుణంగా డావ్‌గ్ ఒక సృజనాత్మక బ్రాండ్‌గా నిలువనున్నది. ఇండియాలో గేమింగ్ అనేది నిత్యపరిణామశీలమైనది. డావ్‌గ్ డిజైన్స్ ఇప్పుడు ఆ ట్రెండ్‌ను త్వరితం చేయనున్నాయి. డావ్‌గ్ డిజైన్ చేసిన కొత్త బ్రాండ్‌కు నేతృత్వం వహించిన యాష్ దోశి సాంకేతిక సూక్ష్మాలు తెలిసిన ఔత్సాహిక పారిశ్రామికవేత్త. ఆయన కృషికి జీబ్రానిక్స్ మార్కెట్ సంస్థ వెన్నుదన్నుగా నిలిచింది. ఉన్నత సాంకేతికత, నాణ్యమైన ప్రమాణాలతో డావ్‌గ్ రూపొందించిన డిజైన్లు భారత మార్కెట్‌లో గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయి. జీబ్రానిక్స్ కల్పించిన మార్కెట్ వసతులు, సర్వీస్ ఎకోసిస్టమ్ ద్వారా డావ్‌గ్ ప్రపంచస్థాయి నాణ్యతకు హామీ ఇవ్వనున్నది. డావ్‌గ్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఆఫీసర్ యాష్ దోశి తమ నూతన బ్రాండ్‌ను ప్రారంభిస్తున్న సందర్భంగా మాట్లాడుతూ.. " డావ్‌గ్ కేవలం బ్రాండ్ మాత్రమే కాదు. అంతకుమించి అది ఒక లైఫ్ స్టయిల్. గేమింగ్ సంస్కృతికి అది ఒక ప్రతిస్పందన, శక్తివంతమైన సాహసోపేత వ్యక్తీకరణ. గేమింగ్, ఆడియో అనేవి కేవలం వినోదాత్మకం మాత్రమే కాదు, అవి వ్యక్తీకరణ హద్దులు తోసేసి లీనం చేయగల సాధనాలు. గేమర్స్, ఆడియో ఔత్సాహికుల హృదయాల్ని తాకేలా డావ్‌గ్ రూపకల్పనలున్నాయి. ఎక్కడైతే అధికారం వ్యక్తిత్వాన్ని కోరుతుందో, ఎక్కడైతే ప్రపంచంతో పోటీపడి భారత ఆవిష్కరణలుంటాయో అక్కడ మేమిప్పుడు నూతనత్వాన్ని సృష్టించాం" అన్నారు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన
ICICI Bank
బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.
ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.
బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కైలాష్ చంద్ బన్సాల్, కైలాష్ చంద్ బన్సాల్, రింకీ బన్సాల్ & అవినాష్‌కుమార్ బన్సాల్/ ఫ్లాట్ నెం. 813, 8వ అంతస్తు, వరుణ బ్లాక్, సర్వే నెం.79, మైహెూం నవదీప్ప అపార్ట్‌మెంట్స్, మాదాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500081/ 000805026755	షెడ్యూల్ "ఎ" ఆస్తి :- భూమి యొక్క మొత్తం మరియు భాగం, విస్తీర్ణం : 46,029 చ. గజాలు, సర్వే నెం.79 (పార్ట్) కలిగిన ప్రాంగణంలో, మాదాపూర్ గ్రామం వద్ద ఉన్నది, శేరిలింగంపల్లి మండలం, ఆర్.ఆర్.జిల్లా మరియు సరిహద్దులు:- ఉత్తరం: జె.శ్రీదేవి & ఇతరులకు చెందిన భూమి భాగం, దక్షిణం :సర్వే నెం.79 లోని భూమి భాగం, తూర్పు : హుడా లేఅవుట్ యొక్క సెక్టార్-1 భూమి, పడమర: పొరుగువారి భూమి., షెడ్యూల్ "బి" ఆస్తి :- రెసిడెన్షియల్ ఫ్లాట్ మొత్తం, విస్తీర్ణం : 1250 చ. అడుగుల బిల్ట్-అప్ ఏరియా, కామన్ ఏరియాలతో కలిపి, ఫ్లాట్ నెం.813 కలిగియున్నది, 8వ అంతస్తుపై, వరుణ బ్లాక్ (ఈశాన్య బ్లాక్, మంజూరైన లేఅవుట్ ప్రకారం ఏదైతే బ్లాక్-1గా పిలువబడుతుంది), అసంపూర్తి స్థితిలో, ఆర్‌సిసి పైకప్పుతో మాత్రమే మరియు ఒక కారు పార్కింగ్‌తోపాటు నిలువు వరుసలు, విస్తీర్ణం : 120 చ.అ.లు, సెల్లార్‌లో, అవిభాజ్య భూమిలో వాటా 47 చ.గజాలతో కలిపి. షెడ్యూల్ "ఎ" ఆస్తి నుంచి., అనగా..మొత్తం భూమి విస్తీర్ణం : 46,029 చ. గజాలు, బహుళ అంతస్తుల రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో, "మైహెూం నవదీప"గా తెలిసినది, సర్వే నెం.79 (పార్ట్)లో, మాదాపూర్ గ్రామం వద్ద ఉన్నది, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా మరియు సరిహద్దులు:- ఉత్తరం: ఓపెన్, దక్షిణం : ఓపెన్ & ఫ్లాట్ నెం.812, తూర్పు : కామన్ కారిడార్, పడమర: ఓపెన్ & ఫ్లాట్ నెం.812, / లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 04 మార్చి, 2025.	జూన్ 12,2024 Rs. 27,15,126.00/-	సికింద్రాబాద్ & హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.
తేది : మార్చి 07, 2025, ప్రదేశం : సికింద్రాబాద్ & హైదరాబాద్ నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER FORUM-II AT VISAKHAPATNAM
E.A.6/2023 IN C.C. 346/2024
Between:
Sri K.Bhaskar Raju .....Complainant
And
M/s. Leo Packers & Movers India Pvt. Ltd and others .... Opposite Parties
NOTICE TO RESPONDENTS 1 TO 2
To
R-1 : M/s. Leo Packers & Movers India Pvt Ltd., Hyderabad, Represented by its Chief Executive Officer, Having office at Plot No.36, D.V.Colony, Minister's Road, Hyderabad - 500003.
AND
R-2 : M/s. Leo Packers & Movers India Pvt Ltd., Represented by its Chief Executive Officer, Having office at Plot No.36, D.V.Colony, Minister's Road, Hyderabad - 500003.
Please take notice that the above petition numbered as E.A. 6/2023 in C.C. 20/2021 filed by the Complainant/Dhr stands posted to 07-04-2025 for your appearance before the HONOURABLE DISTRICT CONSUMER FORUM - II AT VISAKHAPATNAM.
Therefore, you are hereby called upon to appear either in person or through an advocate before the Hon'ble Forum on 07th day of April 2025 at 10:30 am, and in default of your appearance on that day and hour mentioned, the above matter will be heard ex-parte in your absence and will be proceeded further in accordance with law.
Sri C.S.Sekhar, Advocate,
Office at Flat No.205, Sarada Towers, FACOR Layout, Ramnagar, Visakhapatnam-03. Mobile No: 9948116888

చిన్నారి శ్రీవిద్య చదువుకు అండగా కేటీఆర్

- బర్త్ సర్టిఫికేట్, ఆధార్ లేకపోవడంతో శ్రీవిద్య అడ్మిషన్ రద్దు
- పత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన కేటీఆర్
- ఆధార్ కార్డు ఇప్పించే చర్యలు
- రెండు సంవత్సరాల ఫీజు చెల్లింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చిన్నారి శ్రీవిద్య మళ్లీ స్కూలు గడప తొక్కింది. తనకు ఎంతో ఇష్టమైన పుస్తకాలతో మళ్లీ స్నేహం చేస్తుంది. ఆమె కలలకు కేటీఆర్ రెక్కలు తొడగడంతో మళ్లీ బడిబాట పట్టింది. సరైన పత్రాలు లేకపోవడం హైదరాబాద్ సనత్ నగర్ దాసారం బస్తీకి చెందిన మల్లెల శ్రీవిద్య అడ్మిషన్ ను స్కూల్ యాజమాన్యం రద్దు చేసింది. బాగా చదువుకోవాలని ఆశపడ్డ శ్రీవిద్యకు ఆధార్ రూపంలో ఎదురైన సమస్య గురించి పత్రికలో వచ్చిన వార్తకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన కార్యాలయ సిబ్బందిని శ్రీవిద్య ఇంటికి పంపించి తల్లిదండ్రులతో మాట్లాడించారు. ఆధార్, బర్త్ సర్టిఫికేట్ ఇప్పించడంలో సహాయం చేస్తామన్నారు. శ్రీవిద్య తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న కేటీఆర్, ఆమె చదువు ఆగిపోవద్దనే ఉద్దేశంతో రెండు సంవత్సరాల స్కూల్ ఫీజును చెల్లించారు. భవిష్యత్తులో శ్రీవిద్య చదువుకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని చెప్పారు. కేటీఆర్ చొరవతో సనత్ నగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి అవసరమైన సర్టిఫికెట్లు ఇప్పిస్తానని హామి ఇచ్చారు. తమ సమస్య గురించి తెలుసుకుని శ్రీవిద్య జీవితానికి కొత్త వెలుగు అందించిన కేటీఆర్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పత్రికలో వార్త వచ్చిన తరువాత అధికారులు నామమాత్రంగానే స్పందించారని చెప్పారు. రెండు సంవత్సరాల ఫీజు ముందే కట్టడంతో పాటు భవిష్యత్తులోనూ శ్రీవిద్య చదువుకు అయ్యే పూర్తి ఖర్చును భరిస్తానన్న కేటీఆర్ కు వారు ధన్యవాదాలు తెలిపారు.



CAN FIN HOMES LTD.
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచ్ ఆఫీస్: నం.12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్, స్ట్రీట్ నం.1, తార్నాక, హైదరాబాద్-500017, ఇ-మెయిల్: taranaka@canfinhomes.com టెలి: 040-27005553, మొబైల్ నం.: 7625079156, CIN: L85110KA1987LC008699

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్) సెక్షన్ 13(2) కింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002 (నియమాలు)లోని రూల్ 3(1)తో చదవబడింది

ఏదైతే దిగువ సంతకాదారుడు అధీకృత అధికారి అయిన కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు SARFAESI చట్టం, ప్రకారం దాని యొక్క అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలియజేయబడిన ఋణగ్రహీతలను/ హామీదారులను (చెప్పిన ఋణగ్రహీతలను వివరిస్తూ) నోటీసులో తెలుపబడిన మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లింపమని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(2) ప్రకారం, సదరు చట్టం 13(2) ప్రకారం డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది, వివరాలు దిగువ తెలియజేయబడతాయి. తెలియపరిచిన నోటీసులు పోస్టల్ అథారిటీలచే డెలివరీ చేయబడలేదు/ ఋణగ్రహీతలచే తెలియపరచలేదు. దాని వలన డిమాండ్ నోటీసు (రూల్ 3(1) ప్రకారం) యొక్క ప్రచురణ ఈ యొక్క కంపెనీ మీద సమ్మద్ధిగా ఎటువంటి ప్రభావం చూపలేదు, అందువలన దిగువ సంతకందారుడు, సదరు చట్టం ప్రకారం చెప్పిన ఋణగ్రహీతల యొక్క వారి యొక్క చివరి చిరునామా యొక్క పరిధిలో ఈ నోటీసులు అతికించబడి ఉన్నాయి. లోన్‌కు గాను పెట్టిన ఆస్తులకు, కంపెనీ వారికి సదరు పార్టీలచే తనఖా పెట్టిన ఆస్తులను దిగువ వివరించబడ్డాయి.

క్ర. సం.	ఋణగ్రహీతలు/ హామీదారుల చిరునామాలతో పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం క్లెయిమ్ చేయబడిన మొత్తం*	ఎన్‌పిఏ తేది:
1	1) చాపల భాస్కర్ తండ్రి సర్వయ్య చాపల (దరఖాస్తుదారు), ఇం.నెం. 8-2/2/6/28, ఫ్లాట్ నెం. 102, పులకండ్ల బాల్ రెడ్డి అర్కెడ్, బొమ్మక్ బాలయ్య ఫంక్షన్ హాల్ ఎదురుగా, రెడ్డీస్ కాలనీ, ఉప్పల్, హైదరాబాద్, కె.వి. రంగారెడ్డి-500039. 2) శ్రీమతి చాపల స్వప్న భర్త చాపల భాస్కర్ (సహ-దరఖాస్తుదారు), ఇం.నెం. 8-2/2/6/28, ఫ్లాట్ నెం. 102, పులకండ్ల బాల్ రెడ్డి అర్కెడ్, బొమ్మక్ బాలయ్య ఫంక్షన్ హాల్ ఎదురుగా, రెడ్డీస్ కాలనీ, ఉప్పల్, హైదరాబాద్, కె.వి. రంగారెడ్డి-500039. 3) గట్టు చెన్నారావు తండ్రి లేట్ గట్టు నాగయ్య (హామీదారు), ఇం.నెం. 23-161, ఆర్‌కె నగర్, ఆనంద్ బాగ్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, రంగారెడ్డి-500047	రావాల్సిన బకాయి మొత్తం: రూ. 40,92,965/- (రూపాయలు నలభై లక్షల తొంభై రెండు వేల తొమ్మిది వందల అరవై ఐదు మాత్రమే) డిమాండ్ నోటీస్ తేది: 04-03-2025	28-02-2025
	తనఖా పెట్టిన ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ గ్రామం మరియు మున్సిపాలిటీ బ్లాక్ నెం. 11 వద్ద సర్వే నెం.లు 156/అ, 156/ఆ, 156/ఇ, 157, 157/అ, 157/ఆ, 157/ఇ, 157/అ, 157/ఆ, 157/ఇ, 158/అ, 158/ఆ/ఇ, 158 & 159, లలో 75 చ.గ.లు లేదా 62.7 చ.మీ.ల విస్తీర్ణం (150 చ.గజాలలోనిది) 500 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి ఆర్‌సిసితో ప్లాట్ నెం. 245 ఉత్తరం భాగంలో గృహం యావదాస్తి. మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 244/ఎ, దక్షిణం: ప్లాట్ నెం. 245 దక్షిణ భాగం, తూర్పు: ప్లాట్ నెం. 216, పడమర: 30 వెడల్పు రోడ్డు.		
2	1) శ్రీ పర్వీద నర్సింహులు తండ్రి సాయన్న (దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం. 85, కాపు గడ్డ, శంషాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి-501218, 2) శ్రీమతి పర్వీద లావణ్య భర్త పి. నర్సింహులు (సహ-దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం. 85, కాపు గడ్డ, శంషాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి-501218, 3) శ్రీ సిద్దులూరు శివకుమార్ తండ్రి ఎస్. చెన్నయ్య గౌడ్ (హామీదారు), డోర్ నెం. 4-57/1, నాయిన్‌చెరు, నాయిన్‌చెరు, కె.వి. రంగారెడ్డి-501503.	రావాల్సిన బకాయి మొత్తం: రూ. 38,21,928/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది మాత్రమే) డిమాండ్ నోటీస్ తేది: 04-03-2025	28-02-2025
	తనఖా పెట్టిన ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, శంషాబాద్ గ్రామం మరియు మున్సిపాలిటీ, కాపు గడ్డ వద్ద బ్లాక్ నెం. 06 (పిటిఐఎన్: 1199506372), సర్వే నెం. 117/ భాగంపై 200 చ.గజాలు లేదా 167.2 చ.మీ.ల విస్తీర్ణంలో 846 చ.అ.లు గ్రౌండ్ ఫ్లోర్, 1251 చ.అ.లు మొదటి అంతస్తు, 1251 చ.అ.లు రెండవ అంతస్తుతో మొత్తం ప్లింత్ ఏరియా 3348 చ.అ.లు కలిగి ప్లాట్ నెం. 85లో ఇంటి నెం. 6-116/ఎ/1 కలిగిన నివాస గృహం యావదాస్తి. ఉత్తరం: ప్లాట్ నెం. 84, దక్షిణం: ప్లాట్ నెం. 86, తూర్పు: 30 అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 80.		

*పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్లలో తదుపరి వడ్డీతో చెల్లించవలెను.
మీకు తెలియజేయవలసినది ఏమనగా మొత్తాన్ని ఈ నోటీసు అందిన 60 రోజులలోగా మీరు జమ చేయాలి, లేనిచో దిగువ సంతకందారుడు SARFAESI చట్టం, ప్రకారం తెలియజేసిన ఆస్తులకుగాను చర్యలు తీసుకోవలసి వస్తుంది. తదుపరి, ఋణగ్రహీతలు/ హామీదారులకు తెలియజేయునది ఏమనగా సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) ప్రకారం, మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకోగలరు.
తేది: 07-03-2025, స్థలం: తార్నాక, హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఫారం నెం. ఎన్‌సిఎల్‌టి. 3A
పిటిషన్ వివరణాత్మక ప్రకటన
(రూల్ 35 చూడండి)
సిపి (సిఏఏ) నెం.02/230/హెచ్‌డిబి/2025
పిటిషన్ ప్రకటన
ఎస్ఎస్‌పిఐఆర్‌ఏ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరీ కంపెనీ") మరియు వారి సంబంధిత రుణదాతలు మరియు సభ్యులతో సిల్వర్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ") యొక్క విలీనం కొరకు స్కీమ్ ఆఫ్ అమల్గామేషన్ ఆమోదం కొరకు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230 నుండి 232 క్రింద పై పేర్కొన్న జాయింట్ కంపెనీ పిటిషన్ దాఖలు చేయబడినది మరియు శుక్రవారం, 10 జనవరి, 2025న ట్రాన్స్‌ఫెరర్ మరియు ట్రాన్స్‌ఫెరీ కంపెనీల ద్వారా సమర్పించబడినది మరియు సదరు పిటిషన్‌ను గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క హైదరాబాద్ బెంచ్-2 సమక్షంలో శుక్రవారం, 21 మార్చి, 2025న విచారించుటకు నిర్ణయించారు. సదరు కంపెనీ పిటిషన్‌కు మద్దతిస్తున్న లేదా వ్యతిరేకిస్తున్న ఎవరైనా వ్యక్తి, స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా సంతకంచేయబడిన ఉద్దేశ్యపు నోటీసును, తన పేరు మరియు చిరునామాతో పిటిషనర్స్ అడ్వకేట్ వారికి పంపించాలి, పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదికి రెండు రోజులముందుగా ఆలస్యం కాకుండా పిటిషనర్ అడ్వకేట్ వారికి చేరుకోవాలి. ఎవరైతే పిటిషన్‌కు వ్యతిరేకతను తెలియజేయపరచాలనుకుంటే, వారు అట్టి నోటీసుతో వ్యతిరేకతకు గల కారణాలు లేదా వారి అఫిడవిట్ కాపీని దాఖలు చేయగలరు. దిగువ సంతకందారుచే దాఖలు చేయబడు పిటిషన్ యొక్క కాపీని దానిని అవసరంఉన్న ఎవరైనా వ్యక్తి అందుకు నిర్ణీత ఛార్జీల చెల్లింపుపై పొందవచ్చును.
(సం/-)
ఏ నాగరాజ్ కుమార్
ట్రాన్స్‌ఫెరర్ మరియు ట్రాన్స్‌ఫెరీ కంపెనీస్ కొరకు అడ్వకేట్
చిరునామా: స్మృతి లీగల్
ఫ్లాట్ జి1-1వ అంతస్తు, డోర్ నెం.1-10-18, లక్ష్మీ శ్రీ పార్క్ వ్యూ అపార్ట్‌మెంట్స్, అశోక్‌నగర్ సర్కిల్ దగ్గర, అశోక్ నగర్, హైదరాబాద్-500020, తెలంగాణ.
తేది: 07 మార్చి, 2025 మెయిల్ ఐడి: nagaraj@smrtilegal.com



మహిళలే మార్గదర్శకులు

చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పీవీఎస్ రెడ్డి

తెలంగాణ పోస్టల్ సర్కిల్‌లో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహిళలు మార్గదర్శకులుగా ఉంటే సమాజం చైతన్యవంతం అవుతుందని తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పీవీఎస్ రెడ్డి అన్నారు. శుక్రవారంనాడిక్కడి డాక్ సదన్‌లో తెలంగాణ స్టేట్ పోస్టల్ ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోస్టల్ శాఖలో మహిళా ఉద్యోగుల సేవలు చాలా గొప్పగా ఉన్నాయని ప్రసంసించారు. ఇంటినీ, ఉద్యోగాన్ని సమన్వయం చేసుకోవడంలో వారి నేర్పు ఆదర్శప్రాయంగా ఉంటుందని చెప్పారు. వృత్తి నైపుణ్యాల్లో ప్రోత్సాహాన్ని ఇస్తే, మహిళలు ఉన్నతస్థాయికి చేరతారన్నారు. డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ అకౌంట్స్ యూ సాయిపల్లవి మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. లక్ష్యాలు, సాధన, ఛేదన గురించి తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పోస్టల్ ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఎక్స్ అఫీషియో అధ్యక్షురాలు పీ అనసూయరెడ్డి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన మహిళా ఉద్యోగులకు చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పీవీఎస్ రెడ్డి బహుమతులు అందచేశారు.

pnb Housing Finance Limited
[illegible]
www.pnbhousing.com

లోన్ నెం./ రుణగ్రహీత పేరు	డిమాండ్ నోటీసు మొత్తం & తేది	స్వాధీనత స్వభావం	తాకట్టుపెట్టిన ఆస్తుల వివరణ	రిజర్వ్ ధర	ఇఎండి	బిడ్ సమర్పణ చివరి తేది	బిడ్ పెంపుదల	తనిఖీ తేది	వేలం తేది & సమయం	తెలిసిన భారాలు
NHL/HYDK/1219/764980, [illegible]	Rs. 5593431894 & 13-05-24	భౌతిక స్వాధీనత	[illegible]	Rs. 37,175,00	Rs. 3717500	27-03-25	Rs. 2 Lakh	18-03-2025	28.03.25 02PM to 03PM	తెలియదు
HOU/UPL/1022/1039933, [illegible]	Rs. 4063337.06 & 12-04-24	భౌతిక స్వాధీనత	[illegible]	Rs. 3453000	Rs. 345300	27-03-25	Rs. 10 Thousand	18-03-2025	28.03.25 02PM to 03PM	తెలియదు
NHL/HYD/0719/721107, [illegible]	Rs. 3769548.89 & 27-01-22	భౌతిక స్వాధీనత	[illegible]	Rs. 17672000	Rs. 1767200	27-03-25	Rs. 1 Lakh	18-03-2025	28.03.25 02PM to 03PM	తెలియదు

[illegible]
ప్రదేశం : హైదరాబాద్, తేది: 08-03-2025 సం/- అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఫారం A
బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)
మెసర్స్ శ్రీ ఉమామహేశ్వర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు	శ్రీ ఉమామహేశ్వర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ యొక్క	05/04/2006
3.	ఇన్‌కార్పొరేషన్ తేది ఇన్‌కార్పొరేటెడ్ చేసిన/ రిజిస్టర్డుచేసిన	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్
4.	కార్పొరేట్ డెటార్ క్రింది అథారిటీ	U21014TG2006PTC049720
5.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./ లిమిటెడ్ లియబిలిటీ గుర్తింపు నెంబరు కార్పొరేట్ డెటార్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిపల్ ఆఫీసు (ఏదేనిఉన్నచో) చిరునామా	రిజిస్టర్డు ఆఫీసు: 17-1-383/ఎ/43, వినయ్‌నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్-500039 ప్లాంట్ చిరునామా: సర్వే నెం.770, భూదాన్ పోచంపల్లి (గ్రా& మం), యాదాద్రి-భువనగిరి జిల్లా.
6.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	03/03/2025 కానీ ఉత్తర్వు కాపీ 05.03.2025న అందుబాటులో ఉంది
7.	ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ ముగింపు అంచనా తేది	30/08/2025
8.	ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	శ్రీమతి జి కల్పన IBBI/IPA-001/IP-P00756/2017-2018/11288
9.	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఇ.నెం. 16-11-19/4, జి-1, శ్రీలక్ష్మి నిలయం, సలీమ్ నగర్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్-500036 E-Mail: kalpanagonugunta1@gmail.com
10.	ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎస్‌కెఎం గ్రూప్, ఫ్లాట్ నెం.1209, 11వ అంతస్తు, వాసవి ఎంపిఎం గ్రాండ్, యెల్లారెడ్డిగూడ రోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్-500073 E-Mail: ipumppl@gmail.com
11.	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	19-03-2025
12.	ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించిన సెక్షన్ 21లోని సబ్-సెక్షన్ (6ఎ) యొక్క క్లాజు(బి)లో క్రెడిటార్ల తరగతులు, ఏదైనా ఉన్నచో	ఖాతా పుస్తకాల వెరిఫికేషన్‌పై గుర్తించబడును
13.	తరగతిలోని క్రెడిటర్స్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ యొక్క పేర్లు	క్రెడిటర్ల తరగతుల అవసరాన్ని నిర్ధయించడంపై గుర్తించబడును
14.	ఎ) సంబంధిత ఫారాలు మరియు బి) అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును.	(a)Web link: https://www.ibbi.gov.in/home/downloads బి) ప్రస్తుతం వర్తించదు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 03.03.2025న మెసర్స్ శ్రీ ఉమామహేశ్వర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఆదేశించింది, కానీ ఉత్తర్వు కాపీ 05.03.2025న అందుబాటులో ఉంది.
మెసర్స్ శ్రీ ఉమామహేశ్వర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను 19-03-2025న లేదా ముందుగా ఎంట్రీ నెం.10లో పేర్కొన్న చిరునామాలో ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.
ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారిక్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టుద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంద్వారా దాఖలుచేయాలి.
ఎంట్రీ నెం.12 ఎదురుగా పేర్కొన్న లిస్ట్‌చేసినట్లుగా తరగతికి చెందిన ఫైనాన్షియల్ క్రెడిటర్, ఫారం సిఏ-వర్తించదు తరగతి యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎంట్రీ నెం.13కు ఎదురుగా లిస్ట్‌చేసిన ముగ్గురు ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి అధీకృత ప్రతినిధి యొక్క ఎంపికను సూచిస్తుంది.
తప్పుడు లేదా తప్పుదోవపట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.
ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు సంతకం
జి.కల్పన, ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-001/IP-P00756/2017-2018/11288
ఏఎఫ్ఏ 31.12.2025 వరకు చెల్లుతుంది
తేది మరియు ప్రదేశం: 08.03.2025, హైదరాబాద్

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శనివారం 08-03-2025 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 | సంచిక : 66 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 20 పేజీలు | వెల : 6.50

గ్రేటర్ హైదరాబాద్‌లో మరోసారి ఓటీఎస్

ఆస్తి పన్ను చెల్లింపులో డిస్కౌంట్

- జీహెచ్ఎంసీలో 90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ వన్ టైమ్ సెటిల్‌మెంట్ సౌకర్యం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ ప్రాపర్టీ ట్యాక్స్ పాత బకాయిలపై వడ్డీని మాఫీ చేస్తూ సర్కారు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ వన్ టైమ్ సెటిల్‌మెంట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. దాంతో 2024-25 సంవత్సరానికి కేవలం 10 శాతం వడ్డీతో బకాయిదారులంతా తమ ఆస్తిపన్ను చెల్లించే వసూలుబాటు కలుగుతుంది. ఇప్పటి వరకు రూ.6680 కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ పేరుకుపోగా దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వ ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలు కూడా రూ.5 వేల కోట్లకు పెరుకుపోయాయి. ఈ మొత్తం రూ.11వేల 680కోట్ల బకాయిలకు వడ్డీ మాఫీ చేస్తే కొంతైనా మొండి బకాయిలు వసూలవుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న జీహెచ్ఎంసీకి ఈ వడ్డీ మాఫీతో నెలాఖరు వరకు సుమారు రూ.500 కోట్లవరకైనా ట్యాక్స్ వసూలై, ఆర్థికంగా ఉపశమనం కల్గిస్తుందన్న ఆలోచనలతోనే ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీంను అమల్లోకి తెచ్చినట్టు తెలిసింది. ఈ ఉత్తర్వులు ఈ నెలాఖరు వరకు అమల్లో ఉంటాయని సర్కారు స్పష్టం చేసింది. మొండి బకాయిలు వసూలు చేసుకునేందుకు జీహెచ్ఎంసీ ఇప్పటికే సుమారు 6లక్షల 30వేలకుపైగా నోటీసులు జారీ చేసింది. వీటిలో కొన్నింటికి వారెంట్లను జారీ చేయగా, ఇప్పటి వరకు 469 ఆస్తులను సీజ్ చేసింది. వాటి బకాయిలు ఇప్పటి వరకు రూ.19 కోట్లను వసూలు చేయగా, గురువారం ఒక్క రోజే సీజింగ్ ప్రాపర్టీల నుంచి సుమారు రూ.6.6 కోట్లు వసూలైనట్టు అధికారులు తెలిపారు. మరో రూ.443 కోట్ల ట్యాక్స్‌ను ఈ నెలాఖరులోపు వసూలు చేయాలన్న లక్ష్యం ఉంది.

పునర్విభజన ప్రక్రియపై సమైక్య పోరు

చేతులు కలపాలని కోరుతూ దక్షిణాది, తూర్పు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖ



చెన్నై : లోక్‌సభా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను వ్యతిరేకిస్తూ సమైక్య ఫ్రంట్‌ను ఏర్పాటు చేసేందుకు కలిసి రావాల్సిందిగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ దక్షిణాది, తూర్పు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరారు. వచ్చే జనాభా లెక్కల ప్రకారం ఆ ప్రక్రియను అమలు చేసినట్లైతే జనాభా పెరుగుదలను విజయవంతంగా నియంత్రించిన రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా ...8లో

10న గ్రూప్-1 ప్రొవిజినల్ మార్కుల ప్రకటన

11న గ్రూప్-2, 14న గ్రూప్-3 జీఆర్ఎల్ విడుదల

- 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాలు
- 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ జీఆర్ఎల్ జారీ : టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం

వివరాలు 6లో..

దక్షిణాదిపై బీజేపీ ప్రతీకారం

నియోజకవర్గాల పునర్విభజనను అందుకు ఆయుధంగా వాడుతోంది

- ఏం చేసినా దక్షిణాదిలో కమలం పార్టీ జీరోనే
- గుజరాత్ మోడల్‌కు కాలం చెల్లింది
- తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శం : ఇండియా టుడే కాంక్లేవ్‌లో సీఎం ఎ.రేవంత్ రెడ్డి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ లేదని, అందుకే ఆ రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకుంటున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విమర్శించారు. గుజరాత్ నమూనాకు కాలం చెల్లిందని, తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శమని స్పష్టం చేశారు. శుక్రవారం నాడిక్కడ ఇండియా టుడే కాంక్లేవ్‌లో సీఎం ఎ.రేవంత్ రెడ్డి మాట్లా డారు. "గుజరాత్ నమూనాలో ఏ విధమైన సంక్షేమం లేదు. ఏమైనా అభివృద్ధి ఉందనుకుంటే అదీ లేదు. మోడీ ప్రధాని అయిన తర్వాత గుజరాత్ మార్కెటింగ్‌కు ఎవరైనా అంబాసిడర్ ఉన్నారా? లేరా? మోడీనే సొంతంగా గుజరాత్ కోసం ఉన్నారు. మోడీ ఈ దేశానికి ప్రధాని. ప్రధానమంత్రి హోదాలో.. దేశంలో ఏమూలకైనా పెట్టుబడులు వస్తే వాటికి ఆయన మద్దతు ఇవ్వడం లేదు. ఎవరైనా దేశానికి పెట్టుబడులు పెట్టడానికి వస్తే గుజరాత్ కు వెళ్లి పెట్టుబడులు పెట్టమని చెబుతున్నారు. ఇదేం పద్ధతి..?" అని ప్రశ్నించారు. "మాది అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన నమూనా. ఈ మూడు మా ప్రాధాన్యాంశాలు. మేం అహ్మదాబాద్, ముంబయి, బెంగళూర్, ఢిల్లీతో పోటీ పడడం లేదు. మేం న్యూయార్క్, సియోల్, టోక్యోతో పోటీ పడాలనుకుంటున్నాం. మా తెలంగాణ నమూనాతో ఎవరూ పోటీ పడలేరు" అని అన్నారు. "అందుకే మేం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తున్నాం. 30 వేల ఎకరాల్లో అద్భుతమైన నగరం నిర్మించే పని ప్రారంభించాం. ఐదేండ్ల తర్వాత వచ్చి చూడండి. ప్రపంచంలో అత్యుత్తమ నగరం నిర్మించబోతున్నాం. గుజరాత్‌లో అటువంటి నగరం ఎక్కడైనా ఉందా..? కోవిడ్ సమయంలో ఔషధాలు ఎక్కడ తయారయ్యాయి. మూడో వంతు ఔషధాలు మేం సరఫరా చేశాం. దేశంలోని 35 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లో ఉత్పత్తి అవుతు న్నాయి. ఐటీ గురించి మేం ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అహ్మదాబాద్‌లో ఐటీ ఏం ఉంది" అని ప్రశ్నించారు.

"హైదరాబాద్ ఇప్పుడు ప్రారంభమైంది కాదు. కులీ కుతుబ్ షాహీ నుంచి ప్రారంభమైంది. కులీ కుతుబ్ షా తరువాత నిజాం సర్కార్, తరువాత బ్రిటిష్ ప్రభుత్వం, స్వాతంత్ర్యం తరువాత మర్రి చెన్నారెడ్డి, ...8లో

కేంద్రంపై పోరు

19లో

పెండింగ్ సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా
రిజర్వేషన్ల చట్టబద్ధతపై చర్చించనున్న సర్కార్

నేడు ప్రజాభవన్‌లో అన్ని పార్టీల ఎంపీలతో భేటీ

12 నుంచి అసెంబ్లీ

గెజిట్ నోటిఫికేషన్ జారీ

- బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై చర్చ



వివరాలు 19లో..



దిశానిర్దేశం

ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగ సభ

- ఫామ్‌హౌస్‌లో ముఖ్యనేతలతో కేసీఆర్ సమాలోచనలు

నవతెలంగాణ-మర్కూక్

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ శుక్రవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై కేసీఆర్ చర్చించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగసభను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అలాగే ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశం ఉంటుందని సమాచారం. సిల్వర్ జూబ్లీ పేరుతో హైదరాబాద్ లేదా వరంగల్‌లో బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. కాగా, ఈ నెల 9 నుంచి... 19లో

కొత్త ఐటీ చట్టం గోప్యతకు ముప్పు

ప్రజలు, విపక్షాలు బిల్లును వ్యతిరేకించాలని కేటీఆర్ విజ్ఞప్తి 19లో.



సమగ్రసర్వేపై

స్వతంత్ర కమిటీ

చైర్మెన్‌గా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర కుటుంబ సర్వేపై అధ్యయనానికి సామాజికవేత్తలతో స్వతంత్ర హోదాతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆ సర్వేలోని సమాచారాన్ని విశ్లేషణ చేసి పొరపాట్లకు అవకాశం లేకుండా మేధావులు, సామాజిక శాస్త్రవేత్తలు కృషి చేయాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సలహా కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి చైర్మెన్‌గా, రిటైర్డ్ ప్రొఫెసర్ కంచ ఐలయ్య వైస్ చైర్మన్‌గా, ప్రవీణ్ చక్రవర్తి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని భట్టి ...6లో

కార్మికుల కడుపుకొట్టి

యాజమాన్యాలకు దోచిపెడతారా?

కనీస వేతనాలను సవరించాల్సిందే... 1.20 కోట్ల మంది కష్టాలను పట్టించుకోండి

- అక్కడ మోడీ.. ఇక్కడ రేవంత్ శ్రమజీవులను దోచుకోవటంలో దొందు దొందే : ధర్నాలో చుక్కారాములు, పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పెరిగిన ధరలకనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాల్సిదేనంటూ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కార్మిక శాఖ కమిషనరేట్ వద్ద సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయి మెంట్స్‌లో కనీస వేతనాలు సవరించి ఫైనల్ జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. .కార్మికుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం డౌన్ డౌన్, 2024 జనవరి నెలలో ఇచ్చిన డ్రాఫ్ట్ జీవోలను సవరించి కనీస వేతనం పెంచాలి, 2021లో ఐదు రంగాల షెడ్యూల్డ్ ఎంప్లాయి మెంట్స్ ఫైనల్ నోటిఫికేషన్లను గెజిట్ చేయాలి, కనీస వేతనాల సలహామండలిలో అన్ని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి, వుయ్‌వాంట్ జస్టిస్ అంటూ నినదించారు. సర్కార్ స్పందించకపోతే పోరాటం తప్పదంటూ హెచ్చరించారు. ధర్నానుద్దేశించి చుక్కా రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 1.20 కోట్ల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వారికి వర్తించే 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాలను వారి 2006-12 మధ్య సవరించారని ...19లో



ఆపరేషన్ డి

ఎస్ఎల్‌బీసీలో కార్మికుల కోసం అన్వేషణ

- సిస్మాలజీ బృందం పరీక్షలు
- టన్నెల్‌లోకి బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్ క్యాడవర్ శునకాలు
- మట్టి పడి టీబీఎం యంత్రం ధ్వంసం
- అందులోనే 8 మంది చిక్కుకున్నట్టు అనుమానాలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిదీ మంది కార్మికుల కోసం రెస్క్యూ ఆపరేషన్14వ రోజుకు చేరింది. రెస్క్యూ బృందాలు ఆపరేషన్ 'డి'ని అమలు చేస్తున్నాయి. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కార్మికుల అన్వేషణకు శుక్రవారం ఉదయం 7.15 నిమిషాలకు క్యాడ్‌వార్ డాగ్స్ బృందం ...6లో

ఏప్రిల్ నుంచి ఉద్యోగులబిల్లులుచెల్లిస్తాం

నెలకు రూ.500 కోట్ల నుంచి రూ.600 కోట్లు విడుదల చేస్తాం

- బకాయిల కోసం ఉద్యోగులు తిరగాల్సిన పనిలేదు : ఉద్యోగ జేఏసీ నేతల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పెండింగ్ బిల్లుల కోసం ఉద్యోగులు తిరగాల్సిన పనిలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఏప్రిల్ నుంచి ఉద్యోగులను పెండింగ్ బిల్లులను ప్రాధాన్యతా క్రమంలో చెల్లిస్తామని చెప్పారు. నెలకు రూ.500 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు విడుదల చేస్తామని వివరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ నేతలతో భట్టి విక్రమార్క సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన రూ.పదివేల కోట్ల బకాయిలను చెల్లించామని అన్నారు. దశాబ్దాలుగా పనిచేసిన ఉద్యోగులు దాచుకున్న డబ్బు కోసం పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను అర్థం చేసుకుని ఒక నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన రూ.ఐదు వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో ఉంచిందని వివరించారు. గత 14 నెలల కాలంలో కొంత బకాయిలు జమ అయ్యాయని చెప్పారు. పాత, కొత్త పెండింగ్ బిల్లులు రూ.10 వేల కోట్లు తమ ప్రభుత్వం మంజూరు చేసిందని వివరించారు. మరో రూ.ఎనిమిది వేల కోట్ల బకాయిలు మిగిలి ఉన్నాయని అన్నారు. ఏప్రిల్ నుంచి ...19లో



సంపాదకీయం

వ్యంగ్యానికి సంకెళ్లు



'వికటన్' వెబ్‌సైట్‌ను కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అన్‌బ్లాక్ చేయాలని మద్రాస్ హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వు వ్యంగ్యానికి కేంద్ర ప్రభుత్వం వేసిన సంకెళ్లను సడలించడమే! ఇది స్వాగతించదగినది. అయితే, వివాదానికి మూలమైన కార్టూన్‌ను తాత్కాలికంగా తొలగించాలని చెప్పడం ద్వారా కేంద్ర నిరంకుశాధికారాల్ని న్యాయస్థానం నిర్ద్వంద్వంగా తోసిపుచ్చకపోవడం ప్రజాస్వామ్య ప్రియులకు, భావ ప్రకటనా స్వేచ్ఛను బలపరిచే వారికీ బాధ కలిగిస్తుంది. అమెరికాలో నివసించడానికి తగు చట్టబద్ధ పత్రాలు లేవన్న కారణంతో వేలాదిమంది భారతీయ సంతతి పౌరులను అక్రమ వలసదారులని ముద్రవేసి, వారిని ఆ దేశం నుండి వెళ్లగొడుతున్న సంగతి లోకానికి ఎరుకే. అయితే, వారిని కరుడుగట్టిన నేరస్తులు లేదా ఉగ్రవాదుల మాదిరి కాళ్లను గొలుసులతో బంధించి, చేతులకు సంకెళ్లు వేసి మాతృదేశానికి పంపడంతో యావత్ భారతీయులు తల్లడిల్లిపోయారు. అయినా పాలక బీజేపీకి, ప్రధాని మోడీకి ఇది పట్టలేదు. పైపెచ్చు తగిన పత్రాలు లేకుండా మరో దేశంలో నివసించడం నేరమేనంటూ భారతీయ మూలాలున్న పౌరులను కించపరుస్తున్నారు. ఇటీవల కేంద్ర మంత్రి ఖట్టర్ దారుణమైన వ్యాఖ్యలు మరింత బాధాకరం.


అక్రమ వలసదారుల పేరిట మన పౌరులను గొలుసులు, బేడీలతో అమృతసర్ విమానాశ్రయానికి తరలించిన సమయంలోనే ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ల భేటీ జరిగింది కానీ భారత సంతతి పౌరులకు జరిగిన అవమానాన్ని గురించి ప్రశ్నించడం కాదు సరికదా కనీస ప్రస్తావన కూడా చేయలేదు. ఇటువంటి దుర్మార్గాన్ని ఎండగడుతూ 'వికటన్' వెబ్‌సైట్ ఒక కార్టూన్‌ను ప్రచురించింది. ఇరు దేశాధినేతల భేటీలో ప్రధాని నరేంద్ర మోడీ సంకెళ్లతో పాల్గొన్నట్లు దాంట్లో చిత్రించడం వాస్తవ పరిస్థితిని కళ్లకు కట్టింది. ఒక్క కార్టూన్‌లో ట్రంప్ దుర్మార్గాన్ని, నరేంద్ర మోడీ అచేతనత్వాన్ని, భారతీయుల ఆవేదననూ వ్యక్తం చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. భారతీయ ఆత్మను, భారతీయుల ఆవేదననూ ప్రతిబింబించిన ఆ కార్టూన్‌పై ఆగ్రహించిన తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం, సమాచార ప్రసారశాఖ 'వికటన్' వెబ్‌సైట్ మొత్తాన్ని బ్లాక్ చేయడమూ ఆగమేఘాలపై జరిగిపోయాయి. ఎన్నో ఆశలతో అమెరికాకు వెళ్లి అరదండాలతో వెనుదిరిగిన వేలాది మంది భారత యువతీయువకుల గురించి ఏమాత్రం చింతించని కమలం పార్టీ నేతలు ఈ కార్టూన్‌కు అంతలా కలత చెంది, ఆ వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయించడం వారి నిరంకుశ పోకడలకు నిలువెత్తు నిదర్శనం. 1975-77 మధ్య దేశంలో సాగిన మీడియా సెన్సార్‌కు దీనికి ఏమీ తేడా లేదు కదా! అందుకే నరేంద్ర మోడీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలులో ఉందన్న కొందరి వ్యాఖ్యలు ఎంతమాత్రం సత్యదూరం కాదు.

జాతీయోద్యమ కాలం నుండి వందేళ్ల చరిత్రగల 'వికటన్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేసిన కేంద్ర మంత్రిత్వశాఖ కనీసం ఆ సమాచారాన్ని పదిహేను రోజులకు కూడా తెలియజేయకపోవడంతో మద్రాస్ హైకోర్టు గడప తొక్కవలసి వచ్చింది. ఈ నేపథ్యంలో జరిగిన విచారణలో ధర్మాసనం 'వికటన్' వెబ్‌సైట్‌ను అన్‌బ్లాక్ చేయాలని ఉత్తర్వులీయడం సానుకూలమైనదే! అయితే, ఆ కార్టూన్‌ను తాత్కాలికంగా తొలగిస్తేనే అన్‌బ్లాక్ చేయాలనడాన్ని ఎవరూ సమర్థించలేని పరిస్థితి. ఏది ఏమైనా మోడీ సర్కారు నిరంకుశ పోకడలపై ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభంగా పేరున్న మీడియా ఇలా ప్రచురించడం, నిర్బంధం విధిస్తే దాన్ని ప్రశ్నించడం అభినందనీయం. న్యాయస్థానం పరిమితంగానైనా ఊరట నివ్వడం మంచిదే! అయితే విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్న 'వికటన్' వెబ్‌సైట్‌కు ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియాతో సహా తమిళనాట అనేక మీడియా సంస్థలు సంఘీభావం తెలపడం శుభసూచికం. నిరంకుశ పోకడలను ఆదిలోనే ప్రశ్నించాలి, ఎదుర్కోవాలి, తిప్పికొట్టాలి. లేకపోతే అది తొండ ముదిరి ఊసరవెల్లి అయిన చందంగా ఒకనాటి హిట్లర్, ముస్సోలినీల పాలనను తిరిగి తేవాలనుకుంటున్న శక్తుల ప్రమాదం పెరుగుతుంది. ప్రజాస్వామ్య ప్రియులు, భారత రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనా స్వేచ్ఛ పరిఢవిల్లాలని కోరుకునే వారందరూ అప్రమత్తంగా ఉండాలి. ముప్పును నివారించుకోవాలి!

జాతీయోద్యమ కాలం నుండి వందేళ్ల చరిత్రగల 'వికటన్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేసిన కేంద్ర మంత్రిత్వశాఖ కనీసం ఆ సమాచారాన్ని పదిహేను రోజులకు కూడా తెలియజేయకపోవడంతో మద్రాస్ హైకోర్టు గడప తొక్కవలసి వచ్చింది. ఈ నేపథ్యంలో జరిగిన విచారణలో ధర్మాసనం 'వికటన్' వెబ్‌సైట్‌ను అన్‌బ్లాక్ చేయాలని ఉత్తర్వులీయడం సానుకూలమైనదే! అయితే, ఆ కార్టూన్‌ను తాత్కాలికంగా తొలగిస్తేనే అన్‌బ్లాక్ చేయాలనడాన్ని ఎవరూ సమర్థించలేని పరిస్థితి. ఏది ఏమైనా మోడీ సర్కారు నిరంకుశ పోకడలపై ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభంగా పేరున్న మీడియా ఇలా ప్రచురించడం, నిర్బంధం విధిస్తే దాన్ని ప్రశ్నించడం అభినందనీయం.

"మార్చి 8" ఉత్సవం కాదు, మహోజ్వల పోరాట ఘట్టం


సతీష్ బైరెడ్డి
9949219213



ఏదైనా ప్రజాఉద్యమ చరిత్రను మరుగునపర్చాలన్నా, దాని స్ఫూర్తిని చంపేయాలన్నా దాన్ని ఉత్సవంగా మారిస్తే సరిపోతుందని పాలకులు అన్ని దేశాల్లో ప్రయత్నిస్తూనే ఉన్నారు. దానికి ఉదాహరణ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినమైన మార్చి ఎనిమిదికంటే మరొకటుండదు. సరిగ్గా మనం గమనిస్తే దీన్ని వక్రీకరించినంతగా మరొక రోజు మనకు కనిపించదు.

పద్దెనిమిదో శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక విప్లవం విస్తరించిన నేపథ్యంలో ప్రధానంగా యూరప్, అమెరికా దేశాల్లో కార్మికులపైన శ్రమదోపిడీ కూడా అంతగానే విస్తరించింది. మహిళా కార్మికులైతే పనిచేస్తున్న చోట, ఇంట్లోనూ దోపిడీ, హింసనూ ఎదుర్కోవాల్సి వచ్చింది.బట్టల మిల్లుల్లో పనిచేసే స్త్రీలు అయితే రోజుకు పదహారు గంటల పాటు బలవంతంగా పనిచేయాల్సి వచ్చింది. గాలి, వెలుతురుతో పాటు ఇతర సదుపాయాల లేమి వల్ల వారు తీవ్రమైన అనారోగ్యానికి గురై ప్రధానంగా కంటిచూపును కోల్పోయారు. తమ చంటి పిల్లలకు పాలివ్వకుండా నిరంతరాయంగా పనిచేయాల్సి రావడం వల్ల మరుగుదొడ్లల్లో పిల్లలకు చాటుగా పాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలీ చాలని వేతనాలు, లైంగిక వేధింపులు అనేక రూపాల్లో అవమానాలు, అణచివేత నిత్యకృత్యమై తరుణంలో మహిళా కార్మిక లోకాన్ని ఉద్యమించక తప్పని స్థితికి నెట్టివేశాయి. ఈ నేపథ్యంలోనే 1908 మార్చిలో న్యూయార్క్‌లో 15వేల మంది మహిళా కార్మికులు పని గంటలు తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనమందించాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవుకై, పిల్లల బాగోగులు, వారికి ఉచిత విద్యను అందించడం, ఓటింగు హక్కులు కల్పించాలని, పనిచేసే చోట మెరుగైన పరిస్థితులను ఏర్పర్చాలని మహా ప్రదర్శనను నిర్వహించారు. చారిత్రాత్మకమైన ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా మహిళలను మరింత సంఘటితపరిచేలా, నిర్మాణాత్మకమైన పోరాటాలకు పురికొల్పేలా చేసింది. నిజానికి ఈ గొప్ప పరిణామం వెనుక అర్ధ శతాబ్దానికి పైగా సాగిన అనేక అసంఘటిత పోరాటాలు, చరిత్రకు చేరని ఎన్నో ఘటనలు ఉన్నాయి. అమెరికన్ సోషలిస్టు పార్టీ, జర్మనీకి చెందిన సోషల్ డెమోక్రటిక్ పార్టీ నాయకురాలు క్లారా జెట్కిన్‌తో పాటు రోజా లగ్జెంబర్గ్ లాంటి వాళ్లు భూస్వాములకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా మహిళా శక్తిని సమీకరించి క్రియాశీలకంగా వ్యవహించారు.

అమెరికన్ సోషలిస్టు పార్టీ మొదటగా మహిళా ఉద్యమ స్ఫూర్తిని చాటేలా ఫిబ్రవరి 28ని మొదటి మహిళా దినంగా ప్రకటించింది. నేడు జరుపుకుంటున్న మార్చ్ 8ని 1910లో కోపెన్ హెగెన్‌లో క్లారా జెట్కిన్ ప్రతిపాదించగా వంద దేశాల ప్రతినిధులు ఆమోదించారు. 1911 మార్చ్ 25న న్యూయార్క్ నగరంలో ట్రయాంగిల్ అగ్ని ప్రమాదంగా ప్రసిద్ధమైన అక్కడి బట్టల మిల్లులో జరిగిన భారీ అగ్ని ప్రమా దంలో 146 మంది ప్రధానంగా 123 మంది మహిళా కార్మికులు తమ ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ మొత్తంలో కూడా 14 నుండి 23 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళా కార్మికులే ఎక్కువగా ఉన్నారు. అదే కాలంలో ముంచుకొచ్చిన మొదటి ప్రపంచ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ, ప్రపంచవ్యాప్త శాంతిని కాంక్షిస్తూ రష్యన్ మహిళలు నినదించారు. మొత్తంగా మార్చ్ 8 అనేది ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక మహిళా పోరాట దినంగా ప్రాచుర్యం పొంది, ముందు తరాలను మరింతగా ప్రేరేపించి పోరాట జెండాను విడవకుండా సమాన హక్కులు, స్వేచ్ఛకై మహిళా విముక్తికై ఎలుగెత్తేలా నిలిచిపోయింది. 1975 నుండి ఐక్యరాజ్య సమితి కూడా ఈరోజు ప్రాధాన్యతను గుర్తించి ప్రతిఏడాది ఏదో ఒక కొత్త నినాదంతో ఈ పోరాట దినాన్ని జరుపుకోవడం ప్రారంభించింది.

ఇంతటి సుదీర్ఘమైన, చైతన్యవంతమైన, ఉద్వేగభరితమైన చరిత్ర కలిగి సగం ప్రపంచానికి సంబంధించిన రోజును 'ఉత్సవం'గా మార్చే పనికి ప్రయత్నాలు ప్రపంచీకరణకు అడుగులు పడడంతోనే మొదలైనా ఆయా దేశాల్లోని భూస్వామ్య వర్గాలు, మతచాందస శక్తులు, పెట్టుబడి దారులు కొత్త చరిత్రను నిర్మించిన మహిళా ఉద్యమ చైతన్యాన్ని నీరుగార్చేలా, దారితప్పించేలా నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నారు. నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో ముడిసరుకులకై సహజ వనరుల వేటలో, మార్కెట్ విస్తరణలో భాగంగా మహిళా శ్రమను చౌకగా పొందే దోపిడీ యత్నాల్లోనూ మహిళా దినం మరింత పలచబడింది. స్త్రీని విలాస వస్తువుగా చూసిన భూస్వామ్యం, సరుకుగా మార్చిన పెట్టుబడి వీటన్నింటికి తార్కిక లెజిటిమసీని ఇచ్చిన మత గ్రంథాలు, మహిళా ఉద్యమాన్ని కొత్త రూపాల్లో అణిచివేస్తున్నాయి. ఎన్ని రూపాల్లో అణిచివేయవచ్చో, ఎన్ని రంగాల్లో అణిగిమణిగి ఉండేలా చేయవచ్చో వాటన్నిటికి కట్టుబాట్లు, సిద్ధాంత రూపాలను అన్ని మత గ్రంథాలు బోధించాయి.

సంఘంలో ఆమె స్థానమంటూ ప్రత్యేకంగా ఏమీలేదని, పురుషుడి వల్లే ఆమె స్థానం నిర్ణయించబడుతుందని, తనంతట తానుగా తన ఉనికిని వ్యక్తిగా చాటుకునే అవకాశమే లేకుండా సామాజిక అణిచివేత కొనసాగుతున్న నేపథ్యంలోనే పెట్టుబడుల ప్రవాహం, మార్కెట్ విస్తరణతో కొత్త రూపంలో అదే స్థితిని కొనసాగించేలా 'ఉత్సవ' నినాదాలు ఊపందుకున్నాయి. భారతదేశ సందర్భంలో అయితే స్త్రీని దేవతీకరించి, ఆదర్శీకరించి ఉత్తమ గుణాలు కలిగిన వ్యక్తి అని కీర్తించే బ్రాహ్మణీయ సంస్కృతి వారిని మరింతగా ఒంటింటి కుందేళ్లుగా మార్చి వేసింది. ప్రశ్నించడాన్ని, స్వేచ్ఛకై ఎలుగెత్తడాన్ని బరితెగింపుగా ప్రచారం చేస్తూ మరింత అణిచివేతను అమలు చేస్తున్నది. మరోవైపు నూతన ఆర్థిక విధానాల అమలు తర్వాత వినియోగదారీ సంస్కృతి విచ్చలవిడిగా పెరిగిపోయి మహిళలపై మరింతగా ఇంటాబయటా హింస పెరిగి పోయింది. ప్రభావంతమైన సినిమా మాధ్యమంలో, మీడియా వ్యాపార ప్రకటనల్లో స్త్రీల చిత్రీకరణ వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా, కేవలం పురుషున్ని సంతోషపెట్టే శారీరక నిర్మాణంగానే చూపించడం పెరిగిపోయింది. ఐటమ్ సాంగ్స్ సంస్కృతి వికృతి రూపం తీసుకుని స్త్రీని కేవలం వినోద వస్తువుగా స్థిరపరిచే వ్యాపార ధోరణి ప్రమాదకర స్థితికి చేరుకున్నది. యాసిడ్ దాడులు, పెట్రోల్ పోయడాలు, నడి బజారులో నరికి వేయడాలు, లైంగికదాడుల ఘటనలు యథావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి.

మైదాన ప్రాంతాల్లో స్త్రీలపై జరిగే అనేక ఘోర వృత్తాంతాలు కొన్నైనా వెలుగు చూసే అవకాశమున్నా అడవుల్లో ఆదివాసీ పల్లెల్లో ఆదివాసీ మహిళలపై మిలటరీ బలగాలు ఒక అణిచివేత సాధనంగా రేప్‌ను ప్రవేశపెట్టిన దుర్మార్గం బయటి ప్రపంచానికి పూర్తిగా తెలియడం లేదు. 'నిర్భయ' చట్టం వచ్చిన తర్వాత మహిళలపై ఇరవైఏడు శాతం లైంగికదాడులు అధికంగా నమోదయ్యాయి. ఇన్ని దుర్మార్గాలు ఇంటా బయటా మహిళలపై జరుగుతుంటే పాలకులు నినాదాలకు పరిమితమయ్యారు.' బేటీ బచావో..బేటీ పడావో' నినాదమిచ్చిన మోడీ అనుచరగణం అంతా స్త్రీలు కురుచ దుస్తులు ధరిస్తున్నారనో, దేశ సంస్కృతిని మంటగలుపుతున్నారనో వీధుల్లో వీరంగం సృష్టిస్తూ సాంస్కృతిక పోలీసింగ్‌కు పాల్పడుతున్నారు. సనాతన వాదులంతా పితృస్వామ్య బ్రాహ్మణీయ విలువలు మరింత బలపడేలా తమ ఎజెండాకు పదును పెడుతున్నారు. 'నస్త్రీ స్వాతంత్ర మర్హతి' అని చెప్పిన శాస్త్రాల సంఘపరివార్ పెద్దలు స్త్రీలు వంటింటికే పరిమితం కావాలని బాహాటంగానే ఘోషిస్తున్నారు.

వ్యక్తులుగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవించే హక్కులను నిరాకరించి 'శాస్త్రాల'నుసారం, మతం విధించిన పరిమితులకు లోబడి నడుచుకోవాలని ఈ శక్తులు నిర్దేశిస్తున్నాయి. శిశు మందిరాలల్లో చదువులు స్త్రీలకు శిలాశాసనాలను విధిస్తున్నాయి. జాతీయ వాదం పేరుతో హిందూ బ్రాహ్మణీయ ఫాసిజంను అమలు పరుస్తూ మహిళల సాంస్కృతిక హక్కుల్ని అణిచివేస్తున్నాయి. ప్రతి ప్రభాతాన టీవీ ఛానళ్ల నుండి ప్రవహించే ప్రవచనాలన్నీ స్త్రీల చుట్టూ సనాతన ఇనుప కంచెలను వేస్తున్నాయి. భక్తి పేరుతో సృజనాత్మకత లేకుండా పారాయణాలను చేయిస్తూ మహిళ మనోవికాసానికి అడ్డుగోడల్ని నిర్మిస్తున్నారు. శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధ వైఖరిని అలవర్చుకొని ఆధునిక జీవన శైలిని ప్రదర్శించే మహిళలను ప్రాశ్చాత్య సంస్కృతికి బానిసలయ్యారంటూ ప్రచారం చేస్తున్నారు. స్వతంత్ర వ్యక్తిత్వాన్ని, ఉన్నతమైన అభిప్రాయాలను కలిగి ఉండి తమ జీవితాన్ని తామే నిర్దేశించుకుంటామంటే సహించని 'సంఘ్' జీవులు వీరు. ఫ్లవర్ వాజ్‌లో పువ్వుల్లా, షోకేసుల్లో బొమ్మల్లా ఉండాలని అనుకువ, వినయం, విధేయతల చాటున స్త్రీలను తోలుబొమ్మలుగా ఆడించే ఈ శక్తులకు స్త్రీలు స్వేచ్ఛగా ఆలోచించడం, స్వేచ్ఛాయుత జీవితం గడపడం కంటగింపుగా మారింది.

ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి స్థితి నెలకొని ఉంటే పాలకులకు, వాళ్ల ఊడిగం చేస్తున్న కార్పొరేట్స్‌కి ప్రతి సందర్భంలోంచి పైసలు పిండుకోవడం కావాలి. 'ఉత్సవ విగ్రహం' అనే మాట ప్రజా బాహుళ్యంలో బహుళ ప్రచారం పొందినది. ఉత్సవ విగ్రహమనేది ప్రయోజనకరమైనది కాదని, అది ఉత్త విగ్రహమేనని దాని సారాంశం. ఏదైన చారిత్రక సన్నివేశాన్ని, పోరాట స్ఫూర్తిని, చైతన్యాన్ని, విముక్తి పథాన్ని చూపించే శక్తి ఉన్న ఏ సందర్భాన్నైనా వక్రీకరించి, బలహీనపరిచి తమ ప్రయోజనాలకు, తాము రక్షణగా నిలబడ్డ వారి ప్రయోజనాలకు విఘాతం కలుగకుండా చూసుకుంటారు పాలకులు. సరిగ్గా మార్చ్ 8ని కూడా అలాగే మార్చి వేశారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఆర్భాటం చేస్తున్నారు. కార్పొరేట్స్, ఆస్తిపర వర్గాల మహిళలు, ఉన్నతోద్యోగ స్థానంలో ఉన్నవాళ్లు, అధికార పీఠాల్లో వారందరికి ఇది ఏనాడో ఉత్సవమైంది. న్యూ ఇయర్ లాగానో, వాలైంటైన్స్ డేలాగానో మార్చివేసి కేక్ కట్ చేయడానికి, అభినందనలు చెప్పుకోవడానికి పార్టీలు చేసుకునే స్థాయికి దిగజార్చారు. ఫ్యాషన్ పరేడ్లు, వంటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహించి స్త్రీని 'దేవత' అని, భూదేవంత 'సహనశీలి' అని కుటుంబ బరువును, బయటి భారాన్ని నెత్తిన వేస్తున్నారు. పావలా వడ్డీలు, కుట్టు మిషన్లు, బ్యూటీ పార్లర్లు, ఫ్యాషన్ డిజైనింగ్లను నేర్పి వాటినే 'మహిళా సాధికారత'గా ప్రచారం చేసుకుంటున్నారు. వీటికి తోడు 'ఉత్సవం' అయితే కాస్మోటిక్స్, ఫ్యాషన్ దుస్తులను ఉత్పత్తి చేసే కార్పొరేట్స్‌కి అది కాసులపంటగా మారుతుంది. పండుగలా జరుపుకునే రోజులు పోరాటాలను, త్యాగాలను, విముక్తి పథాలను గుర్తుకు తెస్తాయంటారా?

రెక్కలు ముక్కలు చేసుకొని కంపెనీల్లో కాలిపోతున్న మహిళా కార్మికులు, అసంఘటిత రంగంలో కునారిల్లుతున్న అసంఖ్యాక మహిళలు, కుదేలైన వ్యవసాయంలో రుణగ్రస్తులై బతుకులెల్లదీస్తున్నవారు ఇంటికే పరిమితం చేయబడి బయటి ప్రపంచాన్ని కనే అవకాశం లేనివాళ్లంతా తమ చుట్టూ అల్లుకున్న దోపిడీ కంచెల్ని బద్దలుకొట్టి విముక్తి గీతం పాడుకోవడం కోసం ఉద్దేశించబడినది ఈ శ్రామిక మహిళా పోరాట దినం. మహిళల్ని పరాయీకరించి బానిసలుగా చేసిన, వారి శ్రమ శక్తిపై పురుషులకు అధికారమిచ్చిన కుల, మత, పితృస్వామిక చట్రా లను కూల్చివేయకుండా ఉండడం కోసం, వస్తు వ్యామోహపు ప్రవాహంలో కొట్టుకుపోయేలా చేయడం కోసమే పోరాట దినం ఉత్సవమైంది. శ్రమ విముక్తి పోరాటంతోనే మహిళా విముక్తి దాగి ఉందన్న సత్యాన్ని మరుగున పరిచేందుకు పోరాటాన్ని నీరుగార్చి 'వేడుక'ను చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే గనుక అన్ని దినోత్సవాల్లాగే మార్చి8 కూడా మారిపోతుంది. దీన్ని ప్రతిఘటించడమే మహిళల కర్తవ్యం కావాలి.

ఏదైన చారిత్రక సన్నివేశాన్ని, పోరాట స్ఫూర్తిని, చైతన్యాన్ని, విముక్తి పథాన్ని చూపించే శక్తి ఉన్న ఏ సందర్భాన్నైనా వక్రీకరించి, బలహీనపరిచి తమ ప్రయోజనాలకు, తాము రక్షణగా నిలబడ్డ వారి ప్రయోజనాలకు విఘాతం కలుగకుండా చూసుకుంటారు పాలకులు. సరిగ్గా మార్చ్ 8ని కూడా అలాగే మార్చి వేశారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఆర్భాటం చేస్తున్నారు. కార్పొరేట్స్, ఆస్తిపర వర్గాల మహిళలు, ఉన్నతోద్యోగ స్థానంలో ఉన్నవాళ్లు, అధికార పీఠాల్లో వారందరికి ఇది ఏనాడో ఉత్సవమైంది. న్యూ ఇయర్ లాగానో, వాలైంటైన్స్ డేలాగానో మార్చివేసి కేక్ కట్ చేయడానికి, అభినందనలు చెప్పుకోవడానికి పార్టీలు చేసుకునే స్థాయికి దిగజార్చారు. ఫ్యాషన్ పరేడ్లు, వంటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహించి స్త్రీని 'దేవత' అని, భూదేవంత 'సహనశీలి' అని కుటుంబ బరువును, బయటి భారాన్ని నెత్తిన వేస్తున్నారు.

మహిళా సాధికారత - సమానత్వం


జి. నాగమణి



శతాబ్దాల కాలంగా సమానత్వ సాధనకై జరిగిన ఉద్యమాలను, పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకొనే రోజు మార్చి8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి, వివిధ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో మహిళలు సాధించిన విజయాలకిది ప్రతీక. ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వారోత్సవాలుగా, పక్షోత్స వాలుగా జరుపుకుం టున్నాము. ఈ సందర్భంగా ఇంటా బయట మహిళలెదు ర్కొంటున్న సమస్యలు, వారిపై జరుగుతున్న శారీరక మానసిక దాడులు, వాటిని అధిగమించే చర్యల గురించిన అనేక విషయాలపై చర్చలుంటాయి. ప్రతి సంవత్సరం ఒక థీమ్‌ను ఈ సందర్భంగా ప్రకటిస్తారు. 2025 సంవత్సర థీమ్ " మహిళలు, బాలికలందరికీ హక్కులు, సమానత్వం, సాధికారత" మహిళల సమాన హక్కులు, అధికారం, అవకాశాలను వాడుకోవడానికి తగిన చర్యలు తీసుకోవా లని కోరుతుంది. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, బాలికల పురోగతిని అడ్డుకునే వ్యవస్థాగత అవరోధాలను తొలగించడానికి తక్షణ చర్యలను హైలైట్ చేస్తుంది.

మనదేశంలో మహిళలు నాటినుండి నేటిదాక పనికి గుర్తింపు విలువ కట్టని ఈ అసమసమాజంలో అన్నీ తానై, అన్నింటా తానై అవిశ్రాంతంగా శారీరక, మేధో శ్రమచేస్తూనే సమాజాభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు వాటికి సంబంధించిన చట్టాల పట్ల అవగాహన కలిగి పురుషులతో సమానంగా ముందుకుపోతున్నారు నేటి మహిళలు. పురుషులతో సమానంగా తమను గుర్తించాలని, తమ వాటా తమకు ఇవ్వాలనే స్పృహతో ఉద్యమిస్తున్నారు. నింగీనేల మాదేనంటు ఆటంకాలను, ఆంక్షలను ఎదిరిస్తూ దూసుకుపోతున్నా కంటికి కనిపించని అద్దాలగోడలు వారి అభివృద్ధిని నిరోధిస్తూనే ఉన్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో, నిర్ణాయక పదవుల్లో వారి శాతం 10-20గానే ఉంటున్నది. విద్య, వైద్యం, సేవ, తదితర రంగాల్లో సంఖ్యాపరంగా అధికమైనా నేతృత్వ స్థాయికి చేరడంలో వివక్షతకు గురవుతూనే ఉన్నారు. మహిళా సాధికారతలో 15 - 18 సం.రాల వయసు అమ్మాయిలు 40శాతం వరకు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు. 1997 నేషనల్ సర్వే ప్రకారం కేవలం కేరళ, మిజోరాం రాష్ట్రాలు మాత్రమే అక్షరాస్యత శాతాన్ని చేరుకున్నాయి జాతీయ కుటు ంబ సర్వే ప్రకారం ప్రపంచ అక్షరాస్యత రేటు భారత దేశంలో స్త్రీలు 70.3శాతం ఉంది. అంగన్ వాడీలు, ఆశావర్కర్లు, ఐకెపి, ఐటి, ప్రయివేటు, కాంట్రాక్టు, కెజిబివి టీచర్లు, ఔట్ సోర్సింగ్ పేరుతో చాలామంది శ్రమదోపిడీకి గురవుతున్నారు.

'ఆకాశంలో సగం.. అవనిలో సగం.. సమాజంలో సగం" అన్నట్టు నేడు మహిళలున్నా రెండవ శ్రేణి పౌరులుగానే పరిగణింపబడుతున్న తరుణంలో హక్కులకై ఉద్యమిస్తున్న ఘట్టాలు ఒక భాగమైతే, జీవించే హక్కును సైతం కాలరాస్తూ ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని పరిహాసంచేసే విధంగా లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, పశ్నిస్తే పనిష్మెంట్లు నానాటికీ పెరుగుతున్న దుస్థితి. బిల్కిస్ బానో రేప్ కేసులో నేరస్తులకు క్షమాభిక్ష పెట్టి సన్మానించడం, దేశానికి ప్రతిష్టాత్మక పథకాలు సాధించిన మహిళా రెజ్లర్ల ఆక్రందనలు, మణిపూర్ మారణహోమం ఇన్ని జరుగుతున్నా పాలకవర్గాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం మనల్ని మళ్లీ మనువాద ప్రమాదపు అంచులకు నెట్టివేస్తున్నట్టు స్పష్టమౌతుంది. ఆయా రంగాల్లో మొదటి స్థానంలో చెప్పుకోదగిన మహిళలెందరో ఉన్నారు. ఈ సందర్భంగా వారిని మనం గుర్తుచేసుకోవాలి. మన మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ, వైద్యురాలు ఆనందీబాయి జోషి, ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలె, మహిళా దినోత్సవ వ్యవస్థాపకురాలు క్లారా జెట్కిన్, తొలి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు, ఆటోరిక్షా డ్రైవర్ షీలా దావ్రే, ఢిల్లీ నగరంలో బస్సు నడిపిన తెలంగాణ బిడ్డ సరిత మొదలైన వారు. నాటినుండి నేటిదాక ఎందరో మహిళామణులు వివిధ రంగాల్లో కృషిచేసి మనకు ఆదర్శమూర్తులు, మార్గదర్శకులుగా నిలిచారు. ప్రజాసంక్షేమాన్ని, మహిళా సంక్షేమాన్ని, బాలికల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ, రాజ్యాంగ హక్కులను అమలుచేసే దిశగా చట్టాలు చేస్తే ప్రస్తుత పరిస్థితులలోమార్పు సాధ్యమౌతుంది. సొంత ఎజెండా అమలుకై చాపకింద నీరులా ప్రత్యామ్నాయ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పాలకులు సిద్ధమౌతున్న పరిస్థితి కనిపిస్తున్నా పౌరసమాజం గుర్తించలేకపోవడం గమనార్హం.

నేడు మతం కళ్లతో మనుషుల్ని చూస్తూ, విడదీస్తూ వివాదాలు సృష్టిస్తున్న పాలకులు మహిళలను మనువాద దృష్టితోనే చూస్తున్నారు. దేశప్రజలంతా సమానులేనన్న భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మతధర్మాన్ని మనుధర్మాన్ని బోధిస్తున్నారు. సామాన్యులు ఉన్నత చదువులు చదువుతున్న యువతులు సైతం మతాచార వేడుకల్లో ఇబ్బడిముబ్బడిగా పాల్గొంటున్నారు. పని ప్రదేశాల్లా కూడా ఈ ఆచారాలను విస్తరింపచేస్తూ జనామోదాన్ని పొందుతున్నారు. ఇది ప్రమాదకరమైన పరిస్థితి. మహిళల హక్కులు బాధ్యతలకై జరిపే ఉద్యమాల్లో మహిళల వ్యక్తిత్వాన్ని, నాన్ని, వారి క్రియాశీలతను తగ్గించే, ఆంక్షలను విధించే ఆచారాలపై గళమెత్తాలి. శాస్త్రీయ, తార్కిక, హేతువాద దృక్పథాన్ని ప్రచారంచేయాలి. సమాన పనికి సమాన వేతనం, సెలవులే కాదు "మహిళల హక్కులు మానవ హక్కులేనన్న" నినాదాన్ని అందరూ అందుకోవాలి. "దేశ స్వావలంబన అభివృద్ధిలో మేము సైతం ఉన్నాం, మా భాగస్వామ్యాన్ని గుర్తించండి" అని ఎలుగెత్తి చాటాలి. "స్త్రీ పురుష సమానత్వ సాధనను వేగవంతం చేస్తాం. అందుకు అవసరమైన అన్ని చర్యలను చేపడతాం" అని పాలకుల చేత ప్రకటింపచేసే స్థాయిలో మన ఉద్యమ కార్యాచరణ ఉండాలి. ఆ దిశగా మనమంతా సంఘటితంగా పయనిద్దామని ఈ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతినబూనుదాం.

'ఆమె'కు అడుగడుగునా అవమానమేనా?


నాదెండ్ల శ్రీనివాస్
9676407140

స్త్రీ లేనిదే జననం లేదు.స్త్రీ లేనిదే గమనం లేదు.స్త్రీ లేనిదే సృష్టిలో జీవం లేదు.స్త్రీ లేనిదే అసలు సృష్టే లేదు. అలాంటి స్త్రీ నేటికీ సమానత్వాన్ని అందుకోలేకపోతున్నది. ఆమె పట్ల ఆధునికయుగంలోనూ అడుగడుగునా అవమానం, వివక్షే కొనసాగుతున్నది. గృహిణి లేకుండా ఇల్లు నడపడం అసాధ్యం అయినప్పటికీ మహిళ తన ప్రాముఖ్యతను నిరూపించుకోవాల్సి వస్తోంది.ప్రపంచం ఆధునికంగా మారి ఉండవచ్చు కానీ చాలా మంది మహిళలు ఇప్పటికీ పురుషుల నిర్ణయాలపైనే ఆధారపడవలసి ఉంది. 21వ శతాబ్దంలో జీవిస్తున్న నేటి యువత ఆధునిక ఆలోచనలతో ముందుకుసాగాలని భావిస్తోంది. తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది. అయినప్పటికీ నేటికీ ప్రపంచ వ్యాప్తంగా చాలామంది మనస్సులో పురుషాధిక్యత గురించి ఆలోచన ఇప్పటికీ ప్రబలంగా ఉంది. ఇప్పటికీ ఒక మహిళ తనను తాను నిరూపించుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. భారతదేశంలో ఆడపిల్లలు బాల్య వివాహాలకు మాత్రమే కాదు కట్న కానుకలకు కూడా బలిపశువులవుతూనే ఉన్నారు.కొన్నిచోట్ల చదువుకున్న స్త్రీ కూడా తన విలువను చాటుకోవడానికి కష్టపడాల్సి వస్తోంది. స్త్రీ,పురుషుల మధ్య సమానత్వం కేవలం చర్చలు,పేపర్లలో ప్రస్తావనకు, డిబేట్స్‌కు మాత్రమే పరిమితమవ్వడం విచారకరం.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది లింగ సమానత్వం కోసం వాదిస్తూనే మహిళలు సాధించిన సామాజిక,ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించే ఒక ప్రపంచ కార్యక్రమం. ఈ ఏడాది 2025 సందర్భంగా మహిళలపై హింసను అంతం చేయడానికి మద్దతు అనే థీమ్‌తో మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాము. మంచిదే కానీ, మహిళలపై జరుగుతున్న హత్యల్లో 28 శాతం కుటుంబ సభ్యులే చేస్తున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెప్తున్నాయి. 2022లో ఆత్మహత్య చేసుకున్న 45,028 మందిలో సగానికి పైగా గృహిణులే ఉన్నారు. 2022లో భారత్‌లో ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం బాలికలు, మహిళలపై హింసకు సంబంధించి 4,28,000 కేసులు నమోదయ్యాయి. అందులో 7.9 శాతం లైంగికదాడి కేసులు, 21.8 శాతం భౌతిక దాడులు, 31.8 శాతం గృహ హింస కేసులు నమోదైనట్లు నివేదిక తెలుపుతున్నది. నమోదు కాని కేసులు లెక్కకు మించి ఉన్నాయి. 2030 నాటికి మహిళలకు, బాలికలకు సాధికారిత, లింగ సమానత్వాన్ని సాధించాలని ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో ఐదవదిగా పేర్కొంది.స్త్రీ పురుషుల మధ్య ప్రాకృతిక విభజనను సామాజిక కోణం నుంచి అర్థం చేసుకోవటానికి బదులుగా సామాజిక అసమానతలకు ప్రకృతిని అన్వయించి ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అనే ధోరణి సహించరాని విషయం.

ఆధునిక ప్రపంచంలో అవకాశాలను అందిపుచ్చుకోవడంలో సగటుజీవికి పేదరికం అడుగడుగునా అడ్డుపడుతోంది.పేదరికం కోట్ల మందిని కనీస అవసరాలకు దూరం చేసింది. ఫలితంగా మరింత మంది పేదరికంలోకి జారుతున్న పరిస్థితి. ఈ ప్రభావం పురుషులతో పోలిస్తే మహిళలపై అధికంగా ఉందని అనేక అధ్యయనాలు చాటుతున్నాయి.దీనివల్ల రాబోయే రోజుల్లో పరిస్థితులు లింగపరమైన అసమానతలకు దారితీస్తూ, మహిళలు మరింత పేదరికంలోకి జారుకునే ప్రమాదం ఉందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం, ఐరాస అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) 2021 నాటికి దాదాపు 4.7 కోట్ల మంది మహిళలు,బాలికలు తీవ్ర పేదరికంలోకి జారే అవకాశం ఉందని నివేదించింది.ఫలితంగా మహిళల విషయంలో కొన్ని దశాబ్దాలుగా సాధించిన పురోగతి పూర్తిగా తిరోగమనంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా దక్షిణాసియా ప్రాంతంలో ఈ పేదరిక వ్యత్యాసం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని యూఎన్‌డిపి అభిప్రాయ పడింది.25 నుంచి 34 ఏళ్ల వయస్సు కలిగిన మహిళలు,బాలికలు దుర్భర పరిస్థితిని ఎదుర్కోవచ్చని తెలపడంతో పాటు రానున్న దశాబ్దకాలంలో పురుషుల కంటే మహిళలు ఆర్థికంగా వెనకంజ వేస్తారని నివేదిక స్పష్టం చేసింది. ఉద్యోగాలు కోల్పోయింది మహిళలే.ఇటీవల అమెరికాలో పురుషులతో పోలిస్తే ఉపాధిని కోల్పోయిన వారిలో మహిళలే ఎక్కువ ఉన్నారని అక్కడి జాతీయ మహిళా న్యాయ కేంద్రం (ఎన్‌డబ్ల్యుఎల్‌సి) విశ్లేషణ స్పష్టం చేసింది. ఈ అధ్యయనం ప్రకారం డిసెంబరు నెలలో అమెరికాలో పెద్దసంఖ్యలో ఉద్యోగాలు పోయాయి.అవన్నీ మహిళలకు సంబంధించినవే కావడం గమనార్హం. లింగ సమానత్వంలో మెరుగ్గా ఉన్న అమెరికాలోనే ఈ స్థాయిలో మహిళలు ఉపాధిని కోల్పోతే మధ్యస్త, అల్పాదాయ దేశాల పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. అనాదిగా లింగపరమైన అసమానతలు వేళ్లూనుకుని ఉన్న వర్తమాన భారత్‌లో మహిళల పరిస్థితి చెప్పనక్కర్లేదు.



అందుకే ప్రభుత్వాలు ముందుజాగ్రత్తగా మేల్కొని లింగసమానత్వం దిశగా అడుగులేస్తూ ఉద్యోగ, ఉపాధి కల్పనల్లో మహి ళలకు తగిన అవకాశాలు కల్పించాలని యుఎన్‌డిపి సూచించడం ప్రాధాన్యం సంతరించుకుంది.దేశాభివృద్ధిలో పురుషులతో పాటు మహిళల పాత్ర కీలకం.పురుషులతో సమానంగా మహిళలు సామాజిక,ఆర్థిక,రాజకీయ అభివృద్ధి సాధించినప్పుడే పేదరికం అంతమవుతుంది.నేటి సంక్షోభంలో మహిళలకు ఆర్థిక రక్షణ కల్పించి స్వావలంబన దిశగా అడుగులు వేయడానికి ప్రపంచ దేశాలు విభిన్న రీతుల్లో అవకాశాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది.ప్రపంచాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మొదటగా చేయాల్సిన పని స్త్రీలలోని పేదరికాన్ని నిర్మూలించాలన్న సంగతిని ప్రభుత్వాలు గుర్తించాలి. లింగ సమానత్వం కోసం కృషి చేయాలి.

నాడు చేవెళ్ల చెల్లెమ్మ.. నేడు మహేశ్వరం సబితమ్మ



నవతెలంగాణ-దిల్ సుఖ్ నగర్

నాటి చేవెళ్ల చెల్లెమ్మ నేడు మహేశ్వరం సబితమ్మగా మారిపోయారు అంటే అతిశయోక్తికాదు. పాదయాత్ర అంటే గుర్తుకు వచ్చేది స్వర్గీయ వైఎస్సార్ ఆయన ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా చేవెళ్ల నుంచే ప్రారంభించే వారు. ఉమ్మడి రాష్ట్రం అయిన ప్రత్యేక తెలంగాణ అయిన సబితా ఇంద్రారెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రత్యేకం అని చెప్పవచ్చు. స్వపక్షం అయిన విపక్షం అయిన అధికార పార్టీ అయిన ప్రతిపక్ష పార్టీ అయిన పోటీలో సబితా ఇంద్రారెడ్డి ఉంటే విజయం ఖాయం. సాధారణ గృహిణిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి భర్త స్వర్గీయ ఇంద్రారెడ్డి సామాజిక చైతన్య స్ఫూర్తిగా మహిళా రాజకీయ నేతల్లో ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె భర్త ఇంద్రారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సబితా ఇంద్రారెడ్డి రాజకీయ రంగంలో అడుగు పెట్టారు. సుమారు ఇరవై ఐదు సంవత్సరాల క్రితం చేవెళ్ల శాసనసభ స్థానినాకి ఉప ఎన్నికల్లో పోటీ చేసి అనూహ్యమైన విజయాన్ని అందుకున్నారు. తెలుగుదేశం పార్టీలో కీలకమైన హెూంశాఖ, విద్యాశాఖ మంత్రిగా పని చేసిన తెలంగాణ టైగర్ గా పేరున్న ఇంద్రారెడ్డి మాజీ సిఎం స్వర్గీయ ఎన్టీఆర్ మరణానంతరం తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం వైఎస్సార్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇంద్రారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తప్పని పరిస్థితుల్లో సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులు వైఎస్సార్ ఒత్తిడి మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేవెళ్ల చెల్లెమ్మగా విశేష ప్రజాదరణ పొందిన సబితా ఇంద్రారెడ్డి అనూహ్యంగా మహేశ్వరం నియోజకవర్గానికి సబితా అమ్మగా ప్రజల అభిమానాన్ని పొందుతున్నారు. రాజకీయాలకు అతీతంగా మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు ప్రతి ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డికి ఓటర్లు నీరాజనం పడుతున్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ప్రతి సంస్థాగత ఎన్నికల్లో ప్రతిపక్షాలను గెలిపిస్తున్న ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం సబితా ఇంద్రారెడ్డికి పట్టం కట్టడం ఇక్కడ గమనించాల్సిన విషయం.



ఉమ్మడి రాష్ట్రంలోనే కాకుండా ఆర్కేపురం డివిజన్లకు నేటికీ మహిళలు కార్పొరేటర్ లుగా కొనసాగుతున్నారు. అదే విధంగా బడంగ్‌పేట మీర్ పేట మేయర్‌లుగా మహిళలు కొనసాగడం



వెనుక సబితా ఇంద్రారెడ్డి చొరవ ఉందని నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది. మహేశ్వరం నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా మహిళలు సబితా ఇంద్రారెడ్డి పట్ల వ్యక్తిగత అభిమానం చాటుకునే వారు వేల సంఖ్యలో ఉంటారు అంటే అతిశయోక్తికాదు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ బీఆర్ ఎస్ ఉండగా సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ నుంచి విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా అధికారాన్ని దక్కించుకోగా బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన సబితా ఇంద్రారెడ్డి గెలుపొందారు. ఓటమి ఎరుగని ఎమ్మెల్యేగా వరుసగా ఐదు సార్లు విజయం సాధించిన ఘనత సబితా ఇంద్రారెడ్డిది. 2000 ఏడాది వరకు కుటుంబ బాధ్యతలకే పరిమితం అయిన సబితా ఇంద్రారెడ్డి భర్త ఇంద్రారెడ్డి మృతితో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. దేశంలోనే ఒక రాష్ట్రానికి తొలి మహిళా హెూం శాఖ మంత్రిగా నియమితులైన సబితా ఇంద్రారెడ్డి రాజకీయ రంగంలో మహిళాగా తనదైన ముద్ర వేశారు. స్వర్గీయ వైఎస్సార్ ప్రభుత్వంలో గనులు శాఖ హెూంశాఖ మంత్రిగా పని చేసిన సబితా ఇంద్రారెడ్డి.. కేసీఆర్ ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా పని చేశారు.

2000 నుంచి 2009 వరకు చేవెళ్ల చెల్లెమ్మగా ఆ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. శాసనసభ పునర్విభజనలో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్‌డ్‌గా మారడంతో కొత్తగా ఏర్పడిన మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఆమె ప్రస్తుతం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2000, 2004 చేవెళ్ల అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009, 2018, 2023 జరిగిన శాసనసభ ఎన్నికల్లో మహేశ్వరం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2004 నుంచి 2009 వరకు చేనేత, జౌళి, స్పిన్నింగ్ మిల్లులు, గనులు, భూగర్భ గనుల శాఖ మంత్రిగా ఉమ్మడి రాష్ట్రంలో పని చేశారు. అదే విధంగా 2009 నుంచి 2013 వరకు హెూంశాఖ, జైళ్లు, సైనిక సంక్షేమం, అగ్నిమాపక సేవలు, విపత్తు నిర్వహణ, ముద్రణ శాఖ మంత్రిగా ఉమ్మడి రాష్టానికి పని చేశారు. పోటీ చేసిన ప్రతి సారి విజయాన్ని సొంతం చేసుకున్న మహిళా నేతల్లో సబితా ఇంద్రారెడ్డిది అరుదైన ప్రత్యేక రాజకీయ ప్రస్థానం అని చెప్పవచ్చు. గత నాలుగు ఏళ్ల కిందట భారీ వర్షాలు వచ్చి వరదలు కారణంగా అల్మాస్‌గూడకు చెందిన ఒక వ్యక్తి సరూర్ నగర్ చెరువులో కొట్టుకపోయాడు. దీంతో సదరు వ్యక్తిని రక్షించడానికి తీవ్ర వరద ఉన్నప్పటికీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో కలిసి బోటులో సబితా ఇంద్రారెడ్డి ప్రయత్నించారు. వరద సహాయక చర్యల్లో భాగంగా సబితా ఇంద్రారెడ్డి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్పందన బాధితుల్లో ధైర్యాన్ని నింపింది. నిత్యం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండటం ఒక కారణం కాగా మహిళలు వ్యక్తి గత సమస్యలు ఆమె దృష్టికి తీసుకు వస్తుంటారు. మహిళలు సమస్యలు పై తీవ్రంగా స్పందించే సబితా ఇంద్రారెడ్డి పట్ల సహజంగానే మహిళలు ఆదరణ నిరంతరం కొనసాగుతుంది.

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ఉంది

- మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ఉందని, మహిళలు లేనిది సమాజమే లేదని, సమాజానికి మూలం మహిళలే అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ గ్రామంలోని తమ నివాసంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ రిపోర్టర్‌తో ఆమె మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగటానికి కృషి పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. నా జీవితం ప్రజా సేవకు అంకితం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆడది ఆదిశక్తిని అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నట్లు తెలిపారు. మహి శలు విద్య, వైద్య, సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో మహిళా సంఘాల ద్వారా రుణాలు అందచేసి ఆర్థికాభివృద్ధికి ఎంతో మేలు చేస్తున్నారని కొనియాడారు. పూర్వ కాలంలో మహిళలకు చదువుకునే అవకాశం లేదని, మహిళలందరూ మూఢనమ్మకాలతో బాల్య వివా హాలు, సతీసహగమనం పేరుతో ఎంతో ఇబ్బందులకు గుర య్యారని గుర్తుచేశారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే తన జీవితం అంకితం చేసి మహిళలు పురుషులతో సమా నంగా చదువుకోవాలని ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఆనాటి నుండి వంటింటికి పరిమితమైన మహిళలు బయటి ప్రపంచానికి రావడం జరిగిందని తెలి పారు. మహిళలు సరోజినీ దేవి, రాజారాం మోహన్ రాయ్ లాంటి సంఘ సంస్కర్తలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. తాను మహిళా బాలాపూర్ గ్రామ సర్పంచ్‌గా, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పనిచేసి ఉత్తమ గ్రామ పంచా యితీ, మున్సిపల్ కార్పొరేషన్ పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవడం, ప్రజల ఆదరాభిమానాలు పొందడం జరిగిందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రతి నిత్యం అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఇంకా రాజకీయ పదవులను అలంకరిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

సమాజానికి మూలం మహిళనే..

నవతెలంగాణ- బడంగ్‌పేట్



ఆనాటి నుండి నేటి వరకూ సమాజంలో మహిళలు లేనిది సమాజమే లేదని, సమాజానికి మూలం మహిళానేనని, ఉన్నతమైన హెూదా ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సరస్వతి 'నవతెలంగాణ'తో మాట్లాడారు. పూర్వ కాలంలో మహిళలకు చదువుకునే అవకాశం లేదని, మహిళలందరూ మూఢ నమ్మకాలతో ఎంతో ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే పురుషులతో సమానంగా మహిళలు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలు నెలకొల్పడం వలనే నేడు మహిళలు చదువుకొని పురుషులతో సమానంగా సమాజంలో గౌరవింపబడుతున్నారని తెలిపారు. మహిళలు పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలంటే బాగా చదువుకొని తమ పిల్లలను చదివించి.. ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మహిళలపై ఉందని హితవుపలికారు. నేటి సమాజంలో చదువుకున్న ప్రతి ఒక్క మహిళలను చైతన్యం చేయడంతో పాటు రాష్ట్రపతి పదవులను అలంకరించిన, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి ఉన్నత శిఖరాలకు చేరిన మహిళలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. దేశ అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలని సూచించారు. సమాజంలో మహిళలు ఎంతో అభివృద్ధి సాధించినా నేటికీ మహిళలపై పురుషుల దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు రోజురోజుకూ పెచ్చరిల్లిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకవచ్చి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



















10న గ్రూప్-1 ప్రొవిజినల్ మార్కుల ప్రకటన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ ప్రొవిజినల్ మార్కుల వివరాలను ఈనెల పదో తేదీన ప్రకటిస్తామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) తెలిపింది. శుక్రవారం టీజీపీఎస్సీ పాలకమండలి సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న అనేక నోటిఫికేషన్ల స్థితిగతుల గురించి సమీక్షించారు. అనంతరం టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం వివిధ నోటిఫికేషన్లకు సంబంధించిన జీఆర్ఎల్, ఫలితాల విడుదల కోసం షెడ్యూల్‌ను ఆమోదించి ఒక ప్రకటన విడుదల చేశారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గతేడాది ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిందని తెలిపారు. ఈనెల 11న గ్రూప్-2 రాతపరీక్షల జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఈనెల 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను ప్రకటిస్తామని వివరించారు. ఈనెల 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (హెచ్‌డబ్ల్యూవో) రాతపరీక్షల తుది ఫలితాలను విడుదల చేస్తామని తెలిపారు. ఈనెల 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఈవో) పరీక్షలకు సంబంధించిన జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను విడుదల చేస్తామని పేర్కొన్నారు.

ఉద్యోగాలిప్పిస్తామంటే ఫిర్యాదు చేయండి

గ్రూప్-1 నియామకాలకు సంబంధించి ఎలాంటి తప్పుడు, తప్పుదారి పట్టించే సమాచారాన్ని నమ్మొద్దని బుర్రా వెంకటేశం అభ్యర్థులను కోరారు. టీజీపీఎస్సీ రాజ్యాంగబద్ధమైన సంస్థ అనీ, ప్రతిభావంతులైన అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయడానికి సూచించిన అన్ని నియమాలు, విధానాలను పాటిస్తుందని వివరించారు. గతంలో పేర్కొన్న విధంగా ఎవరైనా మధ్యవర్తులు కమిషన్ సిబ్బందితో కానీ మరే అధికారులతో కానీ పరిచయాలు ఉన్నాయనీ, ఉద్యోగాలు కల్పిస్తామనీ, సమాచారాన్ని పొందడంలో సహాయం చేస్తామంటూ ఎవరైనా అభ్యర్థులను సంప్రదిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఆధారాలతో సహా ఫిర్యాదు చేయాలని కోరారు. ఆ సమాచారాన్ని పోలీసు ఫిర్యాదుతో కలిపి కమిషన్‌కు తెలియజేయడానికి 9966700339 మొబైల్ నెంబర్ లేదా జఱస్రఱశ్రీఖఅఎవవీంజూంఎ.స్రశీజ.ఱఅ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఉద్యోగాలను కల్పిస్తామనే తప్పుడు వాగ్దానాలు ఇచ్చిన మధ్యవర్తులు లేదా వ్యక్తుల గురించి ఇప్పటి వరకు కమిషన్‌కు ఒక్క ఫిర్యాదు/సమాచారం కూడా అందలేదని తెలిపారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. కమిషన్‌ను అప్రతిష్టపాలు చేయడం, నిరుద్యోగ యువతలో గందరగోళం/అశాంతి సృష్టించడం అనే ఉద్దేశంతో మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. అటువంటి వ్యక్తులపై దృఢమైన సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి కమిషన్ వెనుకాడబోదని ఆయన హెచ్చరించారు. కమిషన్ పారదర్శకమైన పూర్తిస్థాయి నియామక విధానాలను అనుసరిస్తుందనేది అభ్యర్థులు గమనించాలని సూచించారు. తప్పుదారి పట్టించే వృత్తి/వ్యక్తుల గురించి నేరుగా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. అటువంటి వారిపై కఠినంగా వ్యవహరించడానికి వీలుగా పోలీసు ఫిర్యాదును ఆధారాలతోపాటు కమిషన్‌కు పంపాలని సూచించారు.

టీజీపీఎస్సీ షెడ్యూల్

నోటిఫికేషన్ పేరు	ఫలితాల ప్రకటన/జీఆర్ఎల్
1. గ్రూప్-1	మార్చి 10న అభ్యర్థికి వచ్చిన ప్రొవిజినల్ మార్కుల వివరాల ప్రకటన
2. గ్రూప్-2	మార్చి 11న జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్) విడుదల
3. గ్రూప్-3	మార్చి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్) విడుదల
4. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్	మార్చి 17న తుది ఫలితాల ప్రకటన
5. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్	మార్చి 19న జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్) విడుదల

గొర్రెల మంద పై కుక్కల దాడి

11 గొర్రెలు మృతి, గాయపడ్డ 20 గొర్రెలు

నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలో ఘటన



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గొర్రెల మందపై కుక్కలు దాడి చేసిన ఘటనలో 11 గొర్రెలు మృత్యువాత పడగా, మరో 20 గొర్రెలు తీవ్రంగా గాయపడిన ఘటన నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం నాగపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగపూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బసకొండ బాలమల్లేష్ తన గొర్రెల మందను రోజులాగే గురువారం రాత్రి కొట్టంలో ఉంచాడు. శుక్రవారం తెల్లవారుజామున గొర్రెల కొట్టం వద్దకు వచ్చి చూడగా కుక్కలు మంద పై దాడి చేయడం చూసి వాటిని తరిమేశాడు. అనంతరం కొట్టంలోకి వెళ్లి చూడగా పలు గొర్రెలు మృతి చెందగా, మరి కొన్ని తీవ్రంగా గాయపడి ఉన్నాయి. గొర్రెల కొట్టంలోకి కుక్కలు చొరబడి దాడి చేయగా 11 గొర్రెలు మృత్యువాత పడగా, మరో 20గొర్రెలు గాయపడ్డట్టు బాధితుడు బాల మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడ్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందిన విషయాన్ని ఉదయమే పశుసంవర్ధక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరూ వచ్చి చూడలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని బాల మల్లేష్ వేడుకున్నారు.

గర్ల్స్ హాస్టల్‌లో స్పై కెమెరా

గుర్తించిన విద్యార్థినులు

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఘటన



నవతెలంగాణ-అమీన్‌పూర్

గర్ల్స్ హాస్టల్‌లో రహస్యంగా పెట్టిన స్పై కెమెరాను విద్యార్థినులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. అమీన్‌పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డి పేట పరిధిలోని మైత్రి విల్లాస్‌లో బండారు మహేశ్వర్ 2021 నుంచి లక్ష్మీ గర్ల్స్ హాస్టల్‌ను నిర్వహిస్తున్నారు. అయితే ఈ హాస్టల్‌లో తాజాగా ఓ స్పై కెమెరాను విద్యార్థినులు గుర్తించారు. దాంతో అమీన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగన పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. స్పై కెమెరాలోని పలు చిప్స్‌ను పరిశీలిస్తున్నారు. మరోవైపు హాస్టల్‌లో 35 విద్యార్థినులు ఉంటున్నట్టు తెలుస్తోంది.

సమగ్రసర్వేపై స్వతంత్ర కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. కమిటీ సభ్యులుగా డాక్టర్ సుఖదేవ్, రిటైర్డ్ ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ శాంత సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, ప్రొఫెసర్ భూక్య భంగ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా జీన్ డ్రీజ్ ఉంటారని తెలిపారు. ఈ నిపుణుల కమిటీ సర్వేపై అధ్యయనం చేసి నివేదికను నెల రోజుల్లో ప్రణాళిక శాఖకు అందజేయాలని సూచించారు. సామాజిక న్యాయానికి పునాది వేయాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సర్వే నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్ గా ఏర్పాటు చేసుకొని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పారదర్శకంగా సర్వే జరిపించినట్టు తెలిపారు. దానిపై వస్తున్న విమర్శల్లో నిజమెంతో సామాజిక వేత్తల అధ్యయనంతో తేలిపోనుందని అన్నారు. సమావేశంలో ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

ముస్లిం మహిళలే టార్గెట్


ఏఐతో అశ్లీల చిత్రాలు | సోషల్ మీడియాలో హిందూత్వశక్తుల పైశాచికానందం



- అసభ్య కంటెంట్‌తో ప్రజల మధ్య వైషమ్యాలు
- మోడీ సర్కారు ఉదాసీన వైఖరి
- కఠిన చర్యలు తీసుకోవాలి : సామాజిక కార్యకర్తలు, మేధావుల డిమాండ్



కృత్రిమ మేధ(ఏఐ) ప్రస్తుతం ప్రపంచంపై తన ప్రభావాన్ని చూపెడుతున్నది. ప్రతీ రంగాన్ని శాసించే శక్తి ఏఐకు ఉన్నదన్నది సాంకేతిక నిపుణుల మాట. దీంతో ఇప్పటికే కొన్ని కంపెనీలు ఏఐ వైపు మళ్లటంలో శ్రద్ధ వహిస్తున్నాయి. ఈ సాంకేతిక పరిజ్ఞానం విషయంలో రోజురోజుకూ కొత్త మార్పులు వస్తున్నాయి. అమెరికా,చైనా దేశాలు కృత్రిమ మేధ విషయంలో పోటీ పడుతున్నాయి. పొరుగుదేశం చైనా 'డీప్ సీక్'తో ముందుకొచ్చి ప్రపంచంలో సంచలనం సృష్టించింది. అమెరికా 'చాట్‌జీపీటీ'కి సవాలు విసిరింది.



న్యూఢిల్లీ : భారత్‌లో మాత్రం పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రతి విషయంలోనూ చైనా, అమెరికాలతో పోటీ పడి ముందుకెళ్తున్నామని చెప్పుకునే మోడీ ప్రభుత్వం.. అటు వైపు ప్రభావవంతంగా పని చేయటం లేదన్నది నిపుణుల మాట. ముఖ్యంగా, భారత్‌లో ఈ ఏఐని మంచి విషయాల కంటే చెడు, పనికిరాని విషయాల కోసం ఎక్కువగా వాడుతున్నట్టు వారు వివరిస్తున్నారు.

గత 11ఏండ్ల మోడీ పాలనలో దేశంలో హిందూత్వ శక్తులు చెలరేగిపోతున్నాయి. మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలే లక్ష్యంగా దాడులకు తెగబడుతున్నాయి. వారిపై మానసికంగా, భౌతికంగా ఎన్నో దాడులు చేస్తున్నాయి. హిందూత్వశక్తుల ఈ పైత్యపు చేష్టలు సామాజిక మాధ్యమాలకూ ఎక్కాయి. ముస్లిం మహిళలే టార్గెట్‌గా అసభ్యపు కంటెంట్‌ను సృష్టిస్తున్నాయి. ఇందుకు కృత్రిమ మేధను ఉపయోగిస్తున్నాయి. ఏఐ సహాయంతో సదరు ముస్లిం మహిళలు లేదా ముస్లిం మహిళల రూపంలో ఉన్నటువంటి అశ్లీల చిత్రాలను సృష్టిస్తున్నాయి.

హిందూత్వ శక్తుల ఆగడాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఈ విధమైన అభ్యంరతకరమైన రాతలు, పోస్టులు పెడుతూ సమాజంలో వైషమ్యాలు తీసుకొస్తున్నాయని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "నా ఫాలోవర్ల సంఖ్య పెరుగుతున్నప్పటి నుంచి నా ట్విట్టర్ డీఎంలో హిజాబీ మహిళల పోర్నోగ్రఫిక్ చిత్రాలు వస్తున్నాయి. నా చిత్రాలను కూడా మార్ఫ్ చేస్తామని సదరు మెసేజ్‌లు చేస్తున్న వ్యక్తులు నన్ను బెదిరిస్తున్నారు. ప్రస్తుతం ఏఐ టూల్స్ చాలా అడ్వాన్స్‌డ్‌గా మారాయి. కాబట్టి అలాంటి చిత్రాలను కలిగి ఉన్న మెసేజ్‌లూ పెరిగాయి" అని ఢిల్లీకి చెందిన కవి, సామాజిక కార్యకర్త నబియా ఖాన్ తన ఆందోళనను వ్యక్తం చేశారు. 2021లో సంచలనం రేపిన 'సల్లీ డీల్స్' యాప్‌లో హిందూత్వ శక్తులు టార్గెట్ చేసిన కొందరు ప్రముఖ సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులలో నబియా ఖాన్ కూడా ఒకరు. ఏఐ-పవర్డ్ జనరేషన్ టూల్స్ సహాయంతో హిందూత్వ శక్తులు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వంటి కొన్ని ప్రముఖ సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నాయి. కొన్ని మాత్రం.. తమ ఖాతాలు, పేజీలను ఈ పనుల కోసమే వాడుతూ ఇంటర్నెట్‌లో ముస్లిం మహిళల సెమీ-పోర్నోగ్రఫిక్ చిత్రాలను పోస్ట్ చేస్తున్నాయి. ఇవి చాలా అభ్యంతరకరంగా ఉంటున్నాయి. వేరొక మతానికి చెందిన వ్యక్తితో ముస్లిం మహిళ అత్యంత సన్నిహితంగా ఉన్నటువంటి ఫోటోలను ఏఐ ద్వారా హిందూత్వ శక్తులు తయారు చేస్తున్నాయి. ఇందులో ఆ వ్యక్తి సదరు మతానికే చెందినవాడని చూస్తే చెప్పే విధంగా ఫోటోలు ఉంటాయి. ముస్లిం మహిళలు ధరించే బుర్ఖా, హిజాబ్‌ల గురించి చులకన చేసే విధంగా, వారి సాంప్రదాయాలను అపహాస్యం చేసేలా ఈ పోస్టులు ఉన్నాయి. హిజాబ్, బుర్ఖాల విషయంలో బీజేపీ రాజకీయాలు సర్వసాధారణమే. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కర్నాటక వంటి రాష్ట్రంలో ఈ అంశంపై పెద్ద చర్చే జరిగింది. బీజేపీ, హిందూత్వ శక్తులు ఆ సమయంలో ఈ ఘర్షణల వెనక ఉన్నాయన్నది విశ్లేషకులు చెప్తున్నారు. కాబటి.. ప్రస్తుత విషయంలోనూ వాటి హస్తం ఉన్నదనే విషయాన్ని కచ్చితంగా చెప్పొచ్చని అంటున్నారు. సల్లీ డీల్స్ యాప్ ద్వారా గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని ఈ సందర్భంగా నబియా ఖాన్ గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు ఏఐ ఇమేజ్‌లలో ముస్లిం మహిళలను చూపిస్తున్న విధంగానే నబియా అనే ముస్లిం స్త్రీపై దాడి జరిగిందని వివరించారు. భారత ముస్లింలను అవమానించటమే వారి(హిందూత్వ శక్తులు) లక్ష్యమని ఆమె అన్నారు. ముస్లిం సమాజాన్నే అవమానించేలా కొన్ని సామాజిక మాధ్యమ ఖాతాల పేర్లు ఉంటున్నాయి. వారి ఆచారాలను అవహేళన చేసే విధంగా ఇవి ప్రతిబింబిస్తున్నాయి. ముస్లిం మహిళలను ఒక లైంగిక వస్తువుగా, వేశ్యగా చిత్రీకరిస్తూ వారిని అవమాన పరుస్తున్నాయి. ముస్లిం యువతులను ట్రాప్ చేసి వారిని మతం మార్చేలంటూ మరికొన్ని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ పేజీలు, ఖాతాలు విచ్చలవిడిగా పని చేస్తున్నాయి. అశ్లీల వీడియోలు, చిత్రాలను వాడుకొని ముస్లిం మహిళలు, ఆ సమాజానికి వ్యతిరేకంగా మీమ్స్‌ను తయారు చేస్తున్నాయి హిందూత్వ శక్తులు.

ఇక కొన్ని ఇన్‌స్టా పేజీలలోనైతే.. హిందు మతంలోని కులాల పేర్లు ఉన్నాయి. 'జాలిమ్ పండిట్', 'జాలిమ్ బ్రాహ్మన్', 'జాలిమ్ ఠాకూర్' వంటివి ఇందులో కొన్ని. ఈ పేర్లు పెత్తందారీ కులాలకి చెందినవి. ఈ పేజీలో కొన్ని మాత్రం ముస్లిం మహిళలను అసభ్యకరంగా, అభ్యంతరకరంగా చూపించటానికే పని చేస్తున్నాయి. అయితే, ఓబీసీ, దళిత కులాల పేర్లను జోడిస్తూ పేర్లను కలిగి ఉన్న పేజీలు మాత్రం తమ విశ్లేషణలో ఎక్కడా కనబడలేదని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు.

ఈ మొత్తం తతంగం వెనక పెత్తందారీ కులాలకు చెందినవారి హస్తం కూడా ఉన్నదని వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముస్లిం మహిళలను టార్గెట్ చేసుకోవటం ఇది కొత్తేమీ కాదని సామాజిక కార్యకర్తలు చెప్తున్నారు. 2002 గుజరాత్ అల్లర్లలోనూ ముస్లింలను, ముఖ్యంగా ఆ మతానికి చెందిన మహిళలపై జరిగిన దాడులను గుర్తు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ పరివారమంతా ఆదర్శమూర్తిగా, జాతీయవాదిగా ప్రేమించే వి.డి సావర్కర్ గతంలో చేసిన మాటలనూ వారు ఉటంకిస్తున్నారు. 'హిందూ రాజులు ప్రతీకారచర్యలో భాగంగా ముస్లిం మహిళలపై లైంగికదాడి, వేధింపులకు పాల్పడటం చేసి ఉండాల్సింది' అని సావర్కర్ 'సిక్స్ గ్లోరియస్ ఎపోక్స్'లో చెప్పారని వివరిస్తున్నారు.

వాస్తవానికి భారత్ అనేది ఒక లౌకిక దేశం. అయితే, బీజేపీ కేంద్రంలో, ఇతర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నది. హిందూత్వ శక్తులకు మద్దతు పలుకుతున్నది. వారు చేసే ఇలాంటి దారుణ పనులకు అభ్యంతరం చెప్పటం లేదు. ఐటీ చట్టం, రాజద్రోహం వంటి వాటిని మీడియా, సామాజిక కార్యకర్తలపై ప్రయోగించి భావ ప్రకటనా, పత్రికా స్వేచ్ఛను హరించే మోడీ సర్కారుకు.. సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ విషపు ప్రచారం కనిపించటం లేదా? అని సామాజిక కార్యకర్తలు, మేధావులు ప్రశ్నిస్తున్నారు.

పంట రక్షణే ప్రమాదమై..

విద్యుద్ఘాతంతో అన్నదమ్ములు మృతి

నవతెలంగాణ-జహీరాబాద్

అడవి పందుల నుంచి పంటను రక్షించుకునేందుకు చేపట్టిన ప్రయత్నం విఫలమై అన్నదమ్ములు విద్యుద్ఘాతంతో మృతి చెందారు. బైండింగ్ వైరును పంట చుట్టూ ఏర్పాటు చేసి.. 11 కేవీ విద్యుత్ వైర్ల ద్వారా నేరుగా కరెంట్ షాక్ ఇద్దామని ప్రయత్నిస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇద్దరూ మరణించారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం గోవింద్‌పూర్‌లో గురువారం రాత్రి జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎరుకల జగన్(48), ఎరుకల మల్లేశం అనే అన్నదమ్ములు వారి చెరకు పంటను అడవి పందుల నుంచి కాపాడుకోవడానికి పంట చుట్టూ బైండింగ్ వైరుతో రక్షణ ఏర్పాటు చేశారు. ఆ బైండింగ్ తీగలకు పక్కనే ఉన్న 11కేవీ విద్యుత్ లైన్ ద్వారా కరెంట్ ఇవ్వాలనుకున్నారు. గురువారం సాయంత్రం ఏడు గంటల సమయంలో కొండీల ద్వారా కరెంటు ఇవ్వడానికి జగన్ ప్రయత్నిస్తుండగా విద్యుద్ఘాతంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి అక్కడికక్కడే మృతి చెందాడు. అది గమనించిన మల్లేష్ ఆ వైరును పక్కకు లాగేద్దామని పట్టుకోగానే.. అతడికి కూడా కరెంట్ షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

చాకచాక్యంగా వ్యవహరించిన బాలుడు..

14 ఏండ్ల వయస్సున్న బన్నీ.. మృతులైన తన మామలతో పొలం దగ్గరికి





వెళ్లాడు. ప్రమాదం జరిగిన వెంటనే మామల చేతిలో ఉన్న వైరును పట్టుకోకుండా.. తన వద్ద ఉన్న కర్రతో కొట్టాడు. వారి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో అక్కడే ఉన్న గొడ్డలితో కొట్టి రక్షించడానికి ప్రయత్నం చేశాడు. అయినప్పటికీ స్పందన లేకపోవడంతో వెంటనే ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న వెంటనే చిరాగ్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, 8 నెలల క్రితం అదే పొలం వద్ద మృతుల తండ్రి నాగన్న పాముకాటుతో మృతిచెందారు. మళ్లీ అక్కడే అన్నదమ్ములిద్దరూ మరణించడంతో వారి కుటుంబంతో పాటు.. గ్రామంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు జగన్ మొదటి భార్యకు ఇద్దరు పిల్లలున్నారు. ఆమె మృతిచెందడంతో మరో వివాహం చేసుకోగా.. ఆమెకు కూడా ఇద్దరు పిల్లలు ఉన్నారు. మల్లేష్‌కు ముగ్గురు పిల్లలు. తండ్రుల మృతితో ఆ పిల్లలందరూ అనాథలయ్యారు.

శాఖాపరంగా ఆదుకునేందుకు కృషి : విద్యుత్ శాఖ

పొలం పై నుంచి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ వైర్లే ప్రమాదానికి కారణమని, మృతుల కుటుంబ సభ్యులను ఆదుకోవాలని బంధువులు ఆందోళన చేశారు. దాంతో సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో చర్చలు జరిపి విద్యుత్‌శాఖ పరంగా వారి కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. దాంతో బంధువులు ఆందోళన విరమించారు.

మహిళలను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల

నా తల్లి నాకు మొదటి గురువు :

జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

వికారాబాద్ కలెక్టరేట్‌లో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ప్రముఖ బ్యాట్మింటన్ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వికారాబాద్ కలెక్టరేట్‌లో టీజీఓ జిల్లా కమిటీ, మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి గుత్తా జ్వాల హాజరై మాట్లాడారు.. మహిళలు సమాజంతో పాటు తమ హక్కులపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు విద్యను అభ్యసించడంతోపాటు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకు వెళ్లాలని సూచించారు. సామాజిక మాధ్యమాల వల్ల మంచి చెడులను గ్రహిస్తూ సమాజంలో తోటి వారిని, కుటుంబాల్లో మంచి మార్పులు తీసుకొచ్చే విధంగా ఆలోచన చేయాలని తెలిపారు. అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా చిన్ననాటి నుంచి అమ్మాయిలను ప్రోత్సహించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ.. తన జీవితంలో మొదటి గురువు తన తల్లి అని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన విధంగా సమాజంలో అసమానతలకు గురికాకుండా, మహిళలను సమాన దృష్టితో చూడాలన్నారు. మగవారి విజయం వెనక మహిళల సహకారం తప్పక ఉంటుందన్నారు. జిల్లా యంత్రాంగంలో మహిళా ఉద్యోగులు తమకు అప్పజెప్పిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారి విధిపట్ల ఉన్న అంకితభావానికి గర్విస్తున్నానని తెలిపారు.

మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ సాయి చౌదరి, వైస్ చైర్మెన్ డాక్టర్ సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం చేసిన వారిలో కలెక్టర్ సీసీ నరేందర్, డీపీఆర్ఓ సిబ్బంది సతీష్‌కుమార్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది ఉన్నారు. బొంరాస్‌పేట్ ఆశ్రమ పాఠశాల మహిళా ఉపాధ్యాయులు చేసిన బంజార నృత్యం, భరత నాట్యం చూపరులను ఆకట్టుకుంది. అనంతరం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా క్రీడాకారులకు, కలెక్టరేట్, మున్సిపల్, రెవెన్యూ, విద్య, వైద్య, పోలీస్ మహిళా సిబ్బంది, అంగన్‌వాడీ, మహిళా సంఘాల సభ్యులకు బహుమతులను అందజేశారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన రంగోలి, మ్యూజికల్ చైర్, చెస్ పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు, రక్తదానం చేసిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, డీఎస్ సీడీఓ ఎస్.మల్లేశం, డీటీడబ్ల్యూఓ కమలాకర్‌రెడ్డి, సీడబ్ల్యూసీ చైర్మెన్ వెంకటేష్, డీపీఓ జయసుధ, డీపార్ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆపరేషన్ 'డి'..

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లింది. ఎన్‌డీఆర్ఎఫ్ బృందం 110 మందిని తీసుకొని లోకో ట్రైన్ టన్నెల్‌లోకి వెళ్లింది. పర్యవేక్షణకు డోగ్రా రెజిమెంట్ ఆర్మీ కమాండెంట్ పరీక్షిత్ మెహ్రా, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డా.హర్షిత్ వెళ్లారు. బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌కు చెందిన క్యాడవర్ శునకాలను టన్నెల్ లోపలికి తీసుకెళ్లారు. 15 ఫీట్ల లోపల ఉన్నా.. మృతదేహాలను గుర్తించడం వీటి ప్రత్యేకత అని అధికారులు చెబుతున్నారు. ఇవి కేరళ వాయనాడ్ వరద సమయంలో చిక్కుకున్న వారిని, బురదలో కూరుకున్న మృతదేహాలను పసిగట్టడంలో కీలక పాత్ర పోషించాయి. అక్కడి పరిస్థితులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ బాదావత్ ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తున్నారు. ఉబికి వస్తున్న నీరు, పేరుకుపోతున్న బురదతో కార్మికుల ఆనవాళ్ల గుర్తింపు సవాలుగా మారింది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సెక్రెటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ శుక్రవారం టన్నెల్‌ను సందర్శించారు. ఢిల్లీ నుంచి వచ్చిన అయనకు రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ టన్నెల్‌కు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులను వివరించారు. సిస్మాలజీ బృందం పరీక్షల ద్వారా టన్నెల్ లోపల 13.6 కిలోమీటర్ల ప్రాంతంలో టీబీఎంపై రాళ్లు, మట్టి పడి యంత్రం ధ్వంసమైందని అధికారులు తెలిపారు. అందులోనే 8 మంది చిక్కుకుపోయుంటారని వివరించారు. సిస్మాలజీ అధికారుల బృందం దోమలపెంట రేంజ్‌లోని తాటిగుండాల సెక్షన్ పరిధిలోని కుడ్తిపెంట ప్రాంతంలో భూ అంతర్గత పరిస్థితిని అంచనా వేసి పరీక్షలు నిర్వహించింది. దీని ఆధారంగా తదుపరి సహాయక చర్యలు కొనసాగించనున్నారు. నలుగురు సభ్యులతో కూడిన అన్వీ రోబోటిక్ నిపుణుల బృందం టన్నెల్‌లోకి వెళ్లింది. రోబోటిక్ నిపుణులతోపాటు ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ కూడా లోపలకు వెళ్లారు. సొరంగంలో కనిపించకుండా పోయిన వారిని క్యాడవర్ శునకాలు గుర్తించే పనిలో ఉన్నాయి. ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్, రోబోటిక్ నిపుణులు టన్నెల్‌లో పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. శుక్రవారం రోబోటిక్ సహాయంతో మరింత ముందుకు కదిలారు. టన్నెల్ లోపల బ్యాటరీ సమస్య ఉందని, రోజ్‌కట్టర్ అవసరం అని సమాచారం అందించిన వెంటనే లోకో మోటార్‌లో అధికారులు లోపలికి పంపారు.

21 నుంచి 'పది' పరీక్షలు

- వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు
- ప్రభుత్వ పరీక్షల విభాగం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షలు ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదోతరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపొజిట్ కోర్సు, సైన్స్ సబ్జెక్టులకు మాత్రం ఈ సమయం వర్తించబోదని వివరించారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపొజిట్ కోర్సు సబ్జెక్టు పరీక్ష ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. సైన్స్ సబ్జెక్టును రెండు విభాగాలుగా నిర్వహిస్తామనీ, పార్ట్-1 ఫిజికల్ సైన్స్, పార్ట్-2 బయలాజికల్ సైన్స్‌గా నిర్వహిస్తామని పేర్కొన్నారు. వాటిని వేర్వేరు రోజుల్లో ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తామని వివరించారు. పదో తరగతి విద్యార్థుల హాల్‌టికెట్లను ఇప్పటికే సంబంధిత పాఠశాలలకు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) ద్వారా పంపించామని తెలిపారు. హాల్‌టికెట్లను విద్యార్థులు సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ ద్వారా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకునేందుకు www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో కూడా హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచామని వివరించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం కోసం ప్రభుత్వ పరీక్షల విభాగం కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామనీ, విద్యార్థులకు ఏమైనా సందేహాలు, సమస్యలుంటే 040-23230942 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఇంటర్ పరీక్షలకు మూడోరోజు 15,787 మంది గైర్హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల్లో భాగంగా మూడోరోజు 15,787 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ సబ్జెక్టు పరీక్షను నిర్వహించామని తెలిపారు. 5,03,104 మంది దరఖాస్తు చేయగా, 4,87,317 (96.87 శాతం) మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 15,787 (3.13 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. సూర్యాపేట్‌లో ఒకరు, నాగర్‌కర్నూల్‌లో ఐదుగురు చొప్పున ఆరు మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులను నమోదు చేశామని తెలిపారు. ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులు సూర్యాపేట్, నిజామాబాద్, నాగర్ కర్నూల్, వికారాబాద్, మెదక్, హైదరాబాద్ జిల్లాల్లో పర్యటించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారని పేర్కొన్నారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయనీ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తలేదని పేర్కొన్నారు.

ఇంటర్ బోర్డులో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బహుముఖ పాత్రలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజానికి నిజమైన శిల్పులుగా నిలుస్తున్నారని చెప్పారు. మహిళలకు సాధికారత కల్పించడం ద్వారా కుటుంబాల్లో, కార్యాలయాల్లో, సమాజంలో వినూత్న మార్పులు తీసుకురావొచ్చని అన్నారు. ఇంటర్ బోర్డు లింగ సమానత్వానికి కట్టుబడి ఉండి మహిళలకు అనుకూలమైన పని వాతావరణాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఇంటర్ బోర్డులోని మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ పరీక్షల నియంత్రణాధికారి జయప్రదబాయి, అధికారులు మోహన్, జ్యోత్స్నరాణి, వసుంధరాదేవి తదితరులు పాల్గొన్నారు.

25న జీఆర్ఎంబీ భేటి

గోదావరి-కావేరి అనుసంధానంపై 12న చర్చ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ) సమావేశం ఈనెల 25న జరగుంది. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగే సమావేశం వివరాలను బోర్డు రెండు రాష్ట్రాలకు పంపింది. ఈ మేరకు చైర్మెన్ తెలుగు రాష్ట్రాలకు లేఖ రాశారు. ఇప్పటికే బోర్డు ఎజెండాల అంశాలను పంపింది. అలాగే గోదావరి-కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టుపై చర్చించేందుకు ఈనెల 12న ఢిల్లీలో జాతీయ నీటి అభివృద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ) కార్యదర్శుల స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎజెండాను

కూచిపూడి బహుముఖ మాస్త్రో ఎస్. షణ్ముఖి

నవతెలంగాణ-ముషీరాబాద్

భారతీయ శాస్త్రీయ నృత్యంలో ఎస్.షణ్ముఖి ప్రతిభ, అంకితం ఆవిష్కరణలతో వెలిగే ఒక ప్రతిష్టాత్మక వ్యక్తిత్వంగా నిలుస్తున్నారు. ప్రసిద్ధ కూచిపూడి నృత్యకారిణి, ఉపాధ్యాయురాలు, పారిశ్రామికవేత్తగా, షణ్ముఖి ఈ పురాతన నృత్యకళను సంరక్షించడానికి, ప్రోత్సహించడానికి మరెన్నో ముఖ్యమైన చర్యలు తీసుకున్నారు. ఆరు సంవత్సరాల వయసు నుంచి కూచిపూడిలో శిక్షణను అభ్యసించి కూచిపూడి నృత్యంలో మాస్టర్స్ డిగ్రీ, పవర్ ఎలక్ట్రానిక్స్‌లో ఎం.టెక్ నాటువంగం (నృత్యాన్ని నిర్వహించడం బోధించడం)లో డిప్లొమా పొందారు. 2016లో హైదరాబాద్ భారతదేశంలో ఆమె కూచిపూడి నృత్య అకాడమీ స్థాపించి, తన నృత్యమా ప్రేమ జ్ఞానాన్ని భవిష్యత్తు తరగతులకు అందించడానికి అంకితమయ్యారు. అరంగ్రేటం తర్వాత షణ్ముఖి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఇతర ప్రాంతాలలో విస్తృతంగా ప్రయాణించి, ప్రదర్శనలు పోటీలలో పాల్గొన్నారు. ఆమె భావోద్వేగభరితమైన వ్యక్తీకరణలు, సాంకేతిక నైపుణ్యాలతో ప్రేక్షకులను ఆకర్షించే సామర్థ్యం ఆమెకు కళాభిమానుల నుంచి ప్రశంసలు గౌరవం తెచ్చిపెట్టింది. 'మీ నృత్యాన్ని బయటకు తీసుకురా' అనే ప్రేరణాత్మక నినాదంతో ఆమె యూట్యూబ్ చానల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు అందిస్తున్నాయి, ఇందులో యూరప్, జపాన్, యుఎస్ఏ, కతార్, దుబాయ్ , ఆస్ట్రేలియా ఉన్నాయి. ఆమె విద్యార్థులు ఓరియెంటల్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ, లండన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి పట్టాలు పొందారు. షణ్ముఖి బహుముఖమైన వ్యక్తిత్వం నృత్యకారిణి, ఉపాధ్యాయురాలు సాంకేతిక నైపుణ్యాలున్న పారిశ్రామికవేత్త ఆమెని భవిష్యత్తులో కళాకారుల కోసం ఒక ఆదర్శంగా నిలిపింది. కూచిపూడి పట్ల ఆమె అంకితభావం బోధనలోని ఆవిష్కరణాత్మక దృష్టికోణం ఈ శాస్త్రీయ కళను పదిలంగా ఉంచి, అభివృద్ధి చెందడాన్ని నిర్ధారిస్తుంది. ఆమె నిరంతర ప్రయత్నాలతో షణ్ముఖి కేవలం ఒక సంప్రదాయాన్ని సంరక్షించడం మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్త ప్రేక్షకులకు అందుబాటులో ఉంచేందుకు దోహదం చేస్తుంది.

మహిళా దినోత్సవం రోజున మహిళలు చేయాల్సినవి ఏమిటి? సంబరాలు చేస్తే సరిపోతుందా. లేదా మహిళా శ్రేయస్సుతో పాటు మహిళలను చైతన్యవంతం చేయాలా

షణ్ముఖి : ముందుగా మహిళాదినోత్సవ శుభాకాంక్షలు... అన్ని అనుకున్నట్టు గా ఉంటే ప్రతి నిత్యం మహిళలకు పండుగే, పురుష అహంకార సమాజంలో ఇప్పటికి పూర్తి స్థాయిలో మహిళా





ఎదుగాల్సినంతగా ఎదగలేదు.. అవిద్య అమాయకత్వం చైతన్యం మూఢ నమ్మకాలు, వరకట్నభయంతో పైచదువులకు వెళ్ళనివ్వకపోవడం నేటికి మన సమాజంలో చాలా చోట్ల చూస్తున్నాం.. వింటున్నాం.. నిత్య అవగాహనా కార్యక్రమాలు చేసి స్పూర్తి నింపాలి. సావిత్రి బాయిపూలే, చాకలి ఐలమ్మ, జీజీయాబాయి, ఫాతిమా షేక్ ఇలాంటి వారి చరిత్రలు తెలియ చెప్పాలి. మన గతం ఎంతో ఘనమైనది. మనం చరిత్ర సృష్టించాము ఆ శక్తి నీలో ఉంది తెలుసుకో ఓ మహిళా రత్నమా అని చెప్పాలి ఇది ఒక్కరోజుతో కాదు.. నిరంతరం సాగాలి ఉప్పెనలా మారాలి.. అపుడే మార్పు వస్తుంది.. ఇందుకు అందరి భాగస్వామ్యం ఉండాలి..

నేటి సమాజంలో మహిళల పై జరుగుతున్న దాడుల పై మీ స్పందన

షణ్ముఖి : నేను అబల కాదు సబల అనేది మనస్సులో నిలవాలి.. అప్పుడే ప్రతి మహిళా నిలిచి పోరాడి గెలుస్తుంది.. మానసిక స్థైర్యం శారీరకబలంను దృఢత్వం ను పెంచుతుంది. ఎదుర్కొనే శక్తి రెట్టింపు అవుతుంది. మొదట దాడి అనేదే జరగవద్దు, సమాజంలోకి అప్పుడప్పుడు క్రూర జంతువులు వస్తుంటాయి వేటాడే శివాంగిలు ఫిరంగీలు ఆడపులులు కావాలి,

నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. ఇటువంటి తరుణంలో కూడా వారిపై దాడులు జరగడం పై మీ స్పందన

షణ్ముఖి : ఎంత ఎదిగినా ఆడపిల్లను ఆస్తిగా, బొమ్మగా, మగవాళ్ళు తాను చూసే విధానంలో మార్పు రానంత కాలం ఇంకో దశాబ్దం అయినా మార్పు రాదు.. లైంగికదాడులు హింస జరుగుతూనే ఉంటాయి. నైతిక ధర్మం, పాటించనంత వరకు, విలువలు తెలుసుకోలేక జరుగుతున్నాయి. మహిళలలో అమ్మను అక్కను చూడాలి కానీ ఆడతనం చూస్తున్నారు. ఇంటి నుండే మార్పు రావాలి.. సంస్కారం సంస్కృతి అక్కడే బాల్య పాఠాలు.. మొదలవ్వాలి.. ఇలాంటి సంఘటలు నిరోధించవచ్చు.

మహిళలు నేటి మోడ్రన్ యుగంలో ఏ విధంగా ఉండాలి ఏ విధంగా ఉంటే మహిళా శ్రేయస్సు సాధ్యమవుతుంది

షణ్ముఖి : మహిళా ఏ కాలంలో ఉన్నా ముందు తాను అమ్మ ఆ తరువాతే ఏదైనా, మాతృత్వం అన్ని ఇస్తుంది నిలబెడుతుంది, దానిలో ఉండే కుటుంబ సంకల్పం గౌరవ మర్యాదలు రక్షణ ఇస్తుంది. ఇంట్లో ఆఫీస్ లో తన ధర్మం తాను పాటిస్తూ అందరికి ఆదర్శప్రాయురాలు అవుతుంది. క్రమశిక్షణ వృత్తి ధర్మం మహిళలకు 100 మార్కులు వేసాయి చాలా కార్యాలయాలలో వారి నిబద్ధత కూ కూడా..

మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు చేయవలసిన ఏంటి

షణ్ముఖి : సమాన అవకాశాలు ఇవ్వాలి, కల్పించాలి, ప్రోత్సాహక పథకాలు, గౌరవ చిహ్నాలు, ప్రభుత్వాలు మహిళా ఫ్రెండ్లీగా ఉండాలి తండ్రిగా అన్నగా మంచి చెడు అన్ని చోట్ల ఉంటుంది.

మహిళలు పరిణితితో వ్యవహరించాలి

● డాక్టర్ సుజాత

నవతెలంగాణ-సిటీబ్యూరో



మహిళలకు సహనంతో, సంయమనంతో, పరిణితితో వ్యవహరించాలని హైదరాబాద్ నారాయణ గూడలోని శివాని స్కాన్ సెంటర్ డాక్టర్ సుజాత సూచించారు. అలాంటి లక్షణాలు కలిగిన స్త్రీలు ఉన్న ఇల్లు బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు సామాజిక భద్రత అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని గుర్తు చేశారు. పిల్లలను చిన్నప్పటి నుంచే సంప్రదాయం, విలువలతో పెంచితే మెరుగైన సమాజం నిర్మాణం అవుతుందని తెలిపారు. ఇందులో స్త్రీల పాత్రే కీలకమనీ, చిన్నప్పటి నుంచి పిల్లలను ఏ విధంగా పెంచాలనే విషయంలో ఆమెపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుందని చెప్పారు.





మార్చి 8 అంతర్జాతీయంగా
మహిళలకు గౌరవం, గుర్తింపునిచ్చిన దినం

- అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం
- మహిళలకు 33శాతం రిజర్వేషన్ల సాధనకు 'ఐద్వా' నిరంతర కృషి..
- ఐద్వా సౌత్ జిల్లా కార్యదర్శి పి.శశికళ

నవతెలంగాణ-ధూల్ పేట్



మహిళల హక్కుల రక్షణకు చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల సాధనకు 'ఐద్వా' నిరంతర కృషి చేస్తున్నామని ఐద్వా (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి పి.శశికళ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. గత 114 ఏండ్లుగా మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవాలను జరుపుకుంటు న్నామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరా బాద్ పార్లమెంట్ పరిధిలోని జంగం మెట్, సైదాబాద్, జియగూడా, గోషా మహల్, చార్మినార్, సంతోష్ నగర్, కార్వాన్ తదితర ప్రాంతాల్లో ర్యాలీలు, సభలు, జరుపుతున్నట్లు పేర్కొన్నారు. వీటిలో మహిళా హక్కుల సాధనకు, జరిగిన పోరాటాలు, నేటి పాలక వర్గాలు మహిళకు ఇచ్చిన వాగ్దానాల అమలు కొరకు భవిష్యత్ కార్యాచరణను ఐద్వా ఆధ్వర్యంలో మహిళ లకు అవ గాహన కల్పిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ప్రత్యేక ఇంట ర్వ్యూలో మాట్లాడుతూ.. మహిళల ఇంటిపనిని, బయటి పనిని గౌరవించడం, గుర్తించడం ప్రతి పురుషుడు చేయాలని అప్పుడే సమాజ పురోభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సామాజిక సమానత్వం దిశగా భారత సమాజం అడుగులు వేస్తుందని ఆమె ఆశాభావ వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్ల హామీని గడువులోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు.


మన భారతదేశంలో ప్రతి 9 నిమిషాలకి ఒక మహిళ
గృహ హింసకు గురవుతోంది
గృహ హింస అనేది ఒక సామాజిక సమస్య,
దానిని నాలుగు గోడల మధ్య
నా బంధించకండి, చర్చించండి,
మిమ్మల్ని మీరు కాపాడుకోండి,
ప్రతి ఆడపిల్లకు స్వీయ రక్షణ
చిన్నతనం నుండి నేర్పడం చాలా ముఖ్యం,
ప్రతి మహిళకు, విద్య , ఉద్యోగం, సాధికారిత,
సామాజిక బాధ్యత చాలా చాలా అవసరం,
అప్పుడే స్త్రీ తన కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని,
ముందుకు తీసుకెళ్ళగలుగుతుంది,
జై మహిళా దినోత్సవం.. జై జై మహిళా దినోత్సవం
అందరికీ 2025 అంతర్జాతీయ
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.



- డాక్టర్ కే.పద్మజా,
ఏంబీబీఎస్, డీఎల్ఓ,డీపీహెచ్ఏం,
అడిషనల్ డైరెక్టర్ మెడికల్ అండ్
హెల్త్ డిపార్టుమెంట్, జీహెచ్ఎంసీ
చీఫ్‌మెడికల్ ఆఫీసర్.



























బడ్జెట్‌లో యువజనరంగానికి అధిక నిధులు కేటాయించాలి

- యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి : డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2025-26 వార్షిక బడ్జెట్‌లో యువజన రంగానికి అధిక నిధులను కేటాయించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని కోరింది. శుక్రవారం హైదరాబాద్‌లో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ హామీనిచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నిరుద్యోగ భృతి గురించి ఊసెత్తడం లేదని విమర్శించారు. రాబోయే వార్షిక బడ్జెట్‌లో నిరుద్యోగ భృతిని అమలు చేసేందుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని కోరారు. యూత్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. యువతకు స్వయం ఉపాధి రుణాలిచ్చి ప్రోత్సహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాక నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ఫిబ్రవరిలో జాబ్ క్యాలండర్‌ను ప్రకటించినా ఇప్పటి వరకు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉద్యోగ నియామకాలను చేపట్టాలని తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ భృతి రూ.నాలుగు వేలు ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా నిరుద్యోగ యువతకు నమ్మకం కలిగించేలా పారదర్శకంగా ఉద్యోగాల నియమకాలను చేపట్టాలని కోరారు. యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని ప్రభుత్వం అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి తిరుపతి, గడ్డం వెంకటేష్, జావెద్, శివవర్మ, క్రిష్ణనాయక్, జి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పునర్విభజన ప్రక్రియపై సమైక్య పోరు

(మొదటిపేజీ తరువాయి)

బలహీనపడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఆయన గురువారం పలువురు ముఖ్యమంత్రులకు, మాజీ ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న ఈ పునర్విభజన ప్రణాళికలు సమాఖ్యవాదంపై దాడి అని ఆయన అభివర్ణించారు. భారతదేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి అంతా దాని సమాఖ్య స్వభావంపైనే ఆధారపడి వుంది. ఈ వ్యవస్థలో ఒక దేశంగా వుండాల్సిన మన పవిత్ర ఐక్యతా భావనను గౌరవిస్తూనే ప్రతి ఒక్క రాష్ట్రానికి తన వాణిని వినిపించే హక్కు వుందని స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు. కానీ ఈనాడు ఈ సమతుల్యతకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతోందని, మన దేశ భవిష్యత్తును రూపుదిద్దడంలో తమిళనాడు వంటి రాష్ట్రాల ప్రాబల్యం శాశ్వతంగా తగ్గిపోవడానికి ఇది దారి తీస్తోందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ విభేదాలను పక్కనబెట్టి అన్ని పార్టీలు కూడా తమిళనాడు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోయే పరిస్థితులపై అఖిల పక్షంలో ఆందోళన వ్యక్తం చేస్తూ కేంద్రానికి తీర్మానం పంపిన నేపథ్యంలో స్టాలిన్ లేఖ వెలువడింది. తమిళనాడుకు సీట్ల సంఖ్య తగ్గిపోతుంటే, ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలకు వారిజనాభా దామాషాను బట్టి ప్రాతినిధ్యం పెరుగుతందని స్టాలిన్ పేర్కొన్నారు. పునర్విభజన జరుగుతుందా లేదా అనేది ఇప్పుడు ప్రశ్న కాదని, కానీ మన జాతీయ ప్రాధాన్యతలను ముందుకు తీసుకెళ్ళిన రాష్ట్రాలు అందించిన సేవలను ఎప్పు గుర్తిస్తారనేది ఇక్కడ ప్రశ్న అని స్టాలిన్ పేర్కొన్నారు. పునర్విభజనకు తాము వ్యతిరేకం కాదని, కానీ జాతీయ కర్తవ్యాలను విజయవంతంగా నిర్వర్తించిన రాష్ట్రాలపై ఒక ఆయుధంగా ఉపయోగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. సమస్య తీవ్రంగా వున్నప్పటికీ దాన్ని పట్టించుకోకుండా కేంద్రం స్పష్టతను ఇవ్వడంలో విఫలమవుతోందని విమర్శించారు. ప్రొ రేటా ప్రాతిపదికను అనుసరిస్తామని చాలా అస్పష్టంగా చెబుతున్నారని ఆ ప్రొ రేటాను లెక్కించడానికి ఉపయోగించే ప్రాతిపదిక ఏమిటనేది వివరించడం లేదని విమర్శించారు. మన ప్రజాస్వామ్యమే ముప్పులో పడుతున్నపుడు ఇటువంటిఅస్పష్టమైన హామీలను మనం ఆమోదించగలమా అని ఆయన ఆ లేఖలో ప్రశ్నించారు. కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్ సీఎంలకు ఆయన లేఖ రాశారు. ప్రతిఘటనా పోరాటాన్ని సమన్వయం చేసేందుకు సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ)ని ఏర్పాటు చేయడంలో చేతులు కలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సవాలు యొక్క రాజ్యాంగ, చట్టబద్ధమైన, రాజకీయ పార్శ్వాలను మనందరం కలిసికట్టుగా పరిశీలించాల్సి వుందన్నారు. అప్పుడు మాత్రమే మన ప్రస్తుత ప్రాతినిధ్య స్థాయిపై రాజీపడకుండా జాతి నిర్మాణంలో మన పాత్రను గౌరవించేలా పునర్విభజన ప్రక్రియను సాధించుకోగలమని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సారైనా న్యాయం జరిగేనా?

బడ్జెట్‌లో వాటా కోసం రజక వృత్తిదారుల ఎదురు చూపులు

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రిక్తహస్తం
కేటాయింపులు రూ.451 కోట్లు, ఖర్చు రూ.31 కోట్లు
రాబోయే బడ్జెట్‌పై గంపెడాశలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రజక వృత్తిదారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వమైనా బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయిస్తుందా? లేదంటే గత బీఆర్ఎస్ సర్కార్ మాదిరిగానే మాటలు ఘనంగా చెప్పి, అరకొర నిధులు కేటాయించి, వాటిని కూడా ఖర్చు చేయకుండా దారిమళ్లిస్తుందా? అనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతున్నది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రేవంత్ సర్కార్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో ఈసారైనా తమకు న్యాయమైన వాటా దక్కుతుందా? లేదా? అనే ఆందోళన రజక వృత్తిదారుల్లో వ్యక్తమవుతోంది.

రజకుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు ఘనం..చేతలు శూన్యమన్నట్టుగా వ్యవహరించింది. వారి సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసింది. పైగా కేటాయించిన అరకొరా నిధులను సైతం ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేయకుండా వివక్ష చూపింది. 2014 నుంచి 2024 వరకు తెలంగాణ రజక సహకార సంఘాల సమాఖ్యకు రూ.451.04 కోట్లు కేటాయించింది. ఇందులో రూ. 71.52 కోట్లనే విడుదల చేసింది. అందులో రూ. 31.21 కోట్లు మాత్రమే ఖర్చు చేయటం గమనార్హం. దోభీఘాట్ల విషయంలోనూ అదే జరిగింది. కమ్యూనిటీ సేవలు-దోభీఘాట్ల నిర్మాణానికి రూ.180.30 కోట్లు కేటాయించిన బీఆర్ఎస్ సర్కార్ రూ. 30.98 కోట్లు విడుదల చేసి, కేవలం రూ.14.85 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.

లాండ్రీలు, దోభీఘాట్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా పథకం కింద 2021-22 నుంచి 2023-24 వరకు రూ.210.50 కోట్లు కేటాయించి రూ.75.80 కోట్లను విడుదల చేసింది. రూ.75.86 కోట్లు ఖర్చు చేసింది.

కాంగ్రెస్ సర్కార్ సైతం...

బీఆర్ఎస్ సర్కారు రజకులకు ఆ రకంగా అన్యాయం చేస్తే... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో నడుస్తున్నట్టు కనబడుతోంది. 2024-25 వార్షిక బడ్జెట్‌లో వృత్తిదారుల సంక్షేమ రుణాల కోసం కేవలం రూ.30 కోట్లు మాత్రమే కేటాయించటం గమనార్హం. రాష్ట్రంలో 3,400కు పైగా రజక వృత్తిదారుల సొసైటీలున్నాయి. వీటి నిర్వహణకు కనీసం రూ.వెయ్యి కోట్లయినా అవసరమవుతాయి. ప్రభుత్వం ఆ దిశగా కేటాయింపులు చేయలేదని వృత్తిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రజక సహకార సంఘాల సమాఖ్యకు 2014-15 నుంచి 2023-24 వరకు కేటాయింపులు, విడుదలైన నిధులు, ఖర్చు వివరాలు (రూ.కోట్లలో)

సంవత్సరం	కేటాయింపు-	విడుదల	ఖర్చు
2014 -15	16.54	0	0
2015-16	16.43	0	0
2016-17	18.07	4.52	4.50
2017-18	200	15.00	1.27
2018-19	200	52	25.44
2019-20	0	0	0
2020-21	0	0	0
2021-22	0	0	
2022-23	0	0	0
2023-24	0	0.01	0
మొత్తం	451.04	71.52	31.21

వ్యవసాయ భూమి కార్పొరేట్ కంపెనీల వశం

గ్రామీణ పేదలను నయా బానిసలుగా మారే ప్రమాదం



ఉపాధి, భూమి, ఆహారభద్రత, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మేలో గ్రామీణ సమ్మె : అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలోని వ్యవసాయ భూమి క్రమంగా కార్పొరేట్ కంపెనీల వశమవుతున్నదనీ, దాని ఫలితంగా గ్రామీణ పేదలు నయా బానిసలుగా మారే ప్రమాదం పొంచి ఉందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ హెచ్చరించారు. ఉపాధి, భూమి, ఆహారభద్రత, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మే నెలలో దేశవ్యాప్తంగా గ్రామీణ సమ్మె చేయనున్నట్టు ప్రకటించారు. దాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదలు, కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కర్నాటక రాష్ట్రంలోని కొప్పల్‌లో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం జరిగింది. అందులో వెంకట్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. లేబర్‌కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికులు కూడా నయా బానిసలుగా మారాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలన్ మస్క్ కంపెనీకి దేశంలో అవకాశం ఇవ్వటం ద్వారా అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లు మరింత దోచుకునే అవకాశాన్ని కేంద్రం కల్పించిందని విమర్శించారు. తన సంస్థలోని లక్షలాది మంది ఉద్యోగులను తీసేసిన మస్క్ ఇక్కడకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పడమంటే ప్రజల మొఖాలకు ముసుగు వేయటమేనన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు అంటే అదానీ, అంబానీ, కార్పొరేట్లు-హిందుత్వ శక్తుల పాలన అని విమర్శించారు. గ్రామాల్లో ఉపాధి హామీకి నిధులివ్వకుండా, భూపంపిణీ చేయకుండా ప్రజల వద్దకు డబ్బు ఎలా వస్తుంది? డబ్బు లేకుండా కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుంది? కొనుగోలు లేకుండా పరిశ్రమలు నడుస్తాయా? ఉపాధి ఎలా పెరుగుతుంది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధి బూటకమనీ, దాని పేరుతో భూముల కబ్జా జరుగుతున్నదనీ, అందుకే భూసేకరణలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కోర్టులు కూడా అందుకు వంత పాడటం దురదృష్టమన్నారు. భూ బ్యాంకుల పేరిట పేదలు సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నదని విమర్శించారు. దేశంలో దళితులకు, ఆదివాసీలకు, మహిళలకు, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. హిందుత్వ శక్తులు గ్రామాల్లోకి చొరబడి ప్రజల మధ్య మతం పేరుతో చీలికలు తెస్తున్న తీరును ఎండగట్టారు. ఉత్పత్తి శక్తులు ఐక్యం కాకుంటే మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోలేమని స్పష్టం చేశారు. అందరం కలుద్దాం..మోడీ సర్కారుపై పోరాడుదాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చంద్రప్ప, ముని వెంకటప్ప, నిర్మాతి, బాబు పాల్గొన్నారు

ఉద్యోగుల సేవలు మరువ లేనివి

సీసీఎల్ఏ కార్యదర్శి నవీన్ మిట్టల్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఉద్యోగుల సేవలు మరువలేనివని సీసీఎల్ఏ కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి కృషి చేసినందుకు ఆయనతో పాటు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డిని శుక్రవారం ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిట్టల్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఉద్యోగులు వారధిగా పని చేయాలని ఆకాంక్షించారు. మెరుగైన సేవలు అందిస్తూ నిబద్ధతతో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో 10,954 జీపీఓలు, కొత్త డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల భర్తీ వల్ల రెవెన్యూ విభాగం మరింత బలోపేతమవుతుందని అభిప్రాయపడ్డారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి, ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులకు ఈ సందర్భంగా లచ్చిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, మహిళా అధ్యక్షురాలు రాధ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సీసీఎల్ఏలో మహిళా దినోత్స వేడుకలను రెవెన్యూ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఉత్తమ్‌తో కరీంనగర్ ప్రజాప్రతినిధుల భేటీ

జిల్లా అభివృద్ధిపై సమీక్ష
ప్రణాళికబద్ధంగా ముందుకెళతాం : మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఆ జిల్లాకు సంబంధించి ప్రజాప్రతినిధులు భేటీ అయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ అంశాలను మంత్రితో చర్చించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, విద్యా వైద్యం, మౌళిక సమస్యలు పరిష్కారం చేసుకుంటూ ముందుకు పోవాలని నిర్ణయం తీసుకోవడం తీసుకున్నట్టు సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ చెప్పారు. జిల్లా మంత్రులుగా నాతోపాటు శ్రీధర్‌బాబు , శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు కలిసి త్వరలోనే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిని కలిసి వారి దృష్టికి తీసుకుపోతామని వివరించారు. గతంలో తెలంగాణ నినాదానికి పరిమితమైన కరీంనగర్ గత పదేండ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం మాటలకే పరిమితమైన పరిస్థితి ఉందన్నారు. అధికారంలో ఉన్న పార్టీ సభ్యులంగా జిల్లా అభివద్ధిని ముందుకు తీసుకుపోతున్నామని వ్యాఖ్యానించారు.

ప్రయాణీకుల భద్రత మా ప్రాధాన్యత

మెట్రో నిర్మాణంలో అనేక సవాళ్లను అధిగమించాం
ప్రజలకు గొప్ప రవాణా వ్యవస్థను అందించాం
ఎన్ఆర్ఎస్‌సీ 54వ జాతీయ భద్రతా వారోత్సవాల్లో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెట్రో స్టేషన్లలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన భద్రతా చర్యలు చేపడుతున్నామని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా ఆవిష్కరణలు, శాస్త్రీయమైన ఇంజినీరింగ్ విధానాలతో ముందుకు వెళ్లడం వల్ల హైదరాబాద్ మెట్రో రైల్‌ను ప్రపంచ దేశాల సాంకేతిక పరిజ్ఞానానికి దీటుగా నిలపగలిగామని చెప్పారు. బాలానగర్‌లో ఉన్న నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌లో(ఎన్ఆర్ఎస్‌సీ) 54వ జాతీయ భద్రతా వారోత్సవాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

మెట్రో రైల్ నిర్మాణాన్ని ఒక ఇంజినీరింగ్ కోణంలోనే కాకుండా, ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్న సామజిక అంశంగా చేపట్టామని తెలిపారు. పీపీపీ విధానంలో చేపట్టిన ప్రపంచంలోనే మొట్టమొదటిదైన హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ నిర్మాణంలో అనేక క్లిష్టతరమైన సవాళ్లను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ, ప్రజలకు ఒక గొప్ప రవాణా వ్యవస్థను అందించగలిగామని చెప్పారు. భద్రత అంటే నిబంధనలకు అనుగుణంగా ఉండటం మాత్రమే కాదు.. బాధ్యత, నిబద్ధతలతో ఈ ప్రాజెక్టను మెరుగైన సాంకేతిక వ్యవస్థతో తీసుకురాగలిగామని చెప్పారు. ప్రాజెక్ట్ ప్రతి దశలో, ప్రమాద విశ్లేషణ, అంచనా వేయడం వల్ల డిజైన్ దశలోనే చాలా ప్రమాదాలు రాకుండా నివారించగలిగామని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రోలో నిర్మాణం సమయంలో కానీ, ఆ తర్వాత కానీ ఇప్పటి వరకు ఒక్క ప్రమాదమూ జరగలేదని, ఇది ఒక రికార్డని అన్నారు.

అది క్యాబినెట్ కాదు..కుస్తీల పోటీ

పొంగులేటి కబ్జాల మంత్రి..భట్టి కమీషన్ల మంత్రి..ఉత్తమ్ ప్యాకేజీల మంత్రి
సీఎం సీటుపై ఉత్తమ్ కన్ను : బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'నిన్న జరిగింది క్యాబినెట్ కాదు. అది కుస్తీల పోటీ. ఆరు గంటల పాటు జరిగిన క్యాబినెట్‌లో మంత్రులు ఒకరికొకరు కుస్తీలు పట్టుకోవడానికే సరిపోయింది. అది కలహాల క్యాబినెట్. నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులపై సీఎం ప్రతిపాదనలు పెడితే మంత్రులందరూ వ్యతిరేకించారని సమాచారం. క్యాబినెట్‌లో పంపకాల పంచాయతీలపైనే జరిగింది. పొంగులేటికి సంబంధించిన రాఘవ కంపెనీ విషయంలో మంత్రుల మధ్య కుస్తీలాట జరిగింది. మంత్రుల స్వార్థం కోసం, మంత్రుల పంపకాల కోసం క్యాబినెట్ పెట్టినట్టు ఉంది. మంత్రులు సమావేశంలోనే రచ్చరచ్చ చేయడం ఎప్పుడూ చూడలేదు.' అని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కమీషన్ల మంత్రిగా భట్టి విక్రమార్క మారారనీ, ప్రతిబిల్లులోనూ కాంట్రాక్టర్లు పర్సంటేజీ ఇస్తేనే నిధులు రిలీజ్ చేస్తున్నారని ఆరోపించారు. కమీషన్ ఇస్తే నేల రోజుల్లోనే బిల్లు విడుదలవుతున్నదనీ, ఇవ్వకపోతే ఏడాదైనా గడపదాటడం లేదని విమర్శించారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంత్రి అనాలా? కాంట్రాక్టర్ అనాలా? అనేది అర్థం కావడం లేదన్నారు. పొంగులేటికి 50 శాతం కమీషన్ ఇస్తే ఏ లిటికేషన్ భూమినైన క్లియర్ చేస్తున్నారని ఆరోపించారు. ఉద్దండపూర్ ప్రాజెక్ట్‌లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి కంపెనీ రాఘవ కన్‌స్ట్రక్షన్‌కి కాస్ట్ ఎస్కలేషన్ చేసారనీ, పొంగులేటి మంత్రిగా ఉండి ప్రాజెక్ట్ రివైజ్ ఎస్టిమేట్ చేసుకుంటారా?అని ప్రశ్నించారు. క్యాబినెట్ మంత్రులు స్వార్థం కోసమా? ప్రజల సంక్షేమం కోసమా? అని నిలదీశారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్యాకేజీల మంత్రిగా మారారనీ, ఇరిగేషన్‌లో ప్యాకేజీ లేనిదే పని కావడం లేదని ఆరోపించారు. ఆయన కన్ను సీఎం సీటుపై పడిందని చెప్పారు. కేవలం దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై దృష్టి పెడుతూ ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించడం న్యాయమా? అని ప్రశ్నించారు. ఉత్తమ్, పొంగులేటి, రేవంత్ రెడ్డి మధ్య గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోందని బాంబు పేల్చారు. మంత్రుల చేతుల్లో రాష్ట్రం దోపిడీకి గురవుతున్నదనీ, తన దగ్గర అన్ని ఆధారాలున్నాయని చెప్పారు.

దక్షిణాదిపై బీజేపీ ప్రతీకారం

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి.. అలా ఆ తరువాత ఇప్పుడు నేను ఉన్నా. 450 ఏండ్లకుపైగా చరిత్ర తెలంగాణ, హైదరాబాద్‌కు ఉంది. చార్మినార్, గోల్కొండ కోట చంద్రబాబు కట్టారా? సికింద్రాబాద్ కంటోన్మెంట్ రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు కట్టారా..? హైదరాబాద్‌లో ప్రముఖ కట్టడాలన్నీ 450 ఏండ్ల నుంచే ప్రారంభమయ్యాయి. ప్రభుత్వాలు మారినా ముఖ్యమంత్రులు మారినా అభివృద్ధి కొనసాగింది. మీరు హైదరాబాద్ రండి.. ప్రపంచంలోనే అత్యుత్తమమైన గాజులు, ముత్యాలు చార్మినార్ వద్ద దొరుకుతాయి. ఇప్పుడు డాలర్ల మార్పిడి చేస్తున్నాం. 400 ఏండ్ల క్రితమే అక్కడ నగదు మార్పిడి ఉంది. ప్రపంచంలోని ఎక్కడి నగదు (నోట్) తీసుకువచ్చినా అక్కడ మార్చుకోవచ్చు" అని అన్నారు. "మోడీ గిఫ్ట్ సిటీని తీసుకెళ్లారు. గిఫ్ట్ సిటీలో పెట్టుబడులు పెట్టేవారికి ఎన్నో ప్రత్యేక అవకాశాలు, రాయితీలు ఇచ్చారు. నిబంధనలు అతిక్రమించి గిఫ్ట్ సిటీలో ప్రయోజనాలు కల్పిస్తున్నారు. హైదరాబాద్‌కు ఎందుకు ఇవ్వరు? గిఫ్ట్ సిటీలో యూనివర్సిటీ, పరిశ్రమ ఏ పెట్టుబడి వచ్చినా లాభాలు ఆయా దేశాలకు తీసుకెళ్లే అవకాశం ఇచ్చారు. ఆ లాభాలు ఇతర రాష్ట్రాలకు ఎందుకు పంచరు? హైదరాబాద్‌కు ఆ అవకాశం ఎందుకు ఇవ్వరు? అని ప్రశ్నించారు.

వ్యక్తిగతంగా మోడీతో విభేధాల్లేవ్.. విధానపరంగానే...

"మోడీతో నాకు వ్యక్తిగతంగా ఎటువంటి విభేదాలు లేవని, నేను మోడీ విధానాలతో విభేదిస్తున్నాను. మోడీ దేశానికి ప్రధానమంత్రి ఆయనకు గౌరవం ఇవ్వాలి. ఆయనను కలిసి మా రాష్ట్రానికి కావాల్సినవి అడగడం నా హక్కు, బాధ్యత. ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఎన్నికల్లో గెలిపించి ముఖ్యమంత్రిని చేశారు" అని అన్నారు.

తెలంగాణ అప్పులు రూ. ఏడులక్షల కోట్లు

"తెలంగాణ అప్పులు రూ. 3.50 లక్షల కోట్లు కాదు. రూ.7 లక్షల కోట్లు. 2014లో మేం తెలంగాణ ఏర్పాటు చేసినప్పుడు రాష్ట్రానికి ఉన్న అప్పులు రూ.69 వేల కోట్లు. కేసీఆర్ పదేండ్ల కాలంలోనే రూ.6 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి వెళ్లారు. మా రాష్ట్రానికి ఇప్పుడు నెలకు ఉన్న ఆదాయం రూ.18,500 కోట్లు. జీతాలు,పింఛన్లకు నెలకు రూ.6,500 కోట్లు, ఈ అప్పులకు వడ్డీలకు రూ.6,500 కోట్లు నెలకు మేం కట్టాలి. మేం తిన్నా తినకపోయినా.. టీ తాగినా, తాగకపోయినా ప్రతి నెల పదో తేదీ లోపు రూ.13 వేల కోట్ల చొప్పున కట్టాలి. మిగిలిన రూ.5,500 కోట్లతో మేం అభివృద్ధి, సంక్షేమం చేపట్టాలి" అని అన్నారు.



"నేను అప్పులకు తిరిగి చెల్లించే గ్యారంటీల గురించి చెబుతున్నా. నేను గ్యారంటీలు చేయమని చెప్పడం లేదు. మా పరుగు సాగుతోంది. మా పరుగును సాగనివ్వండి. మోడీ ఢిల్లీలో అనేక గ్యారంటీలు ఇచ్చారు. ఎవరూ మోడీని ప్రశ్నించడం లేదు. మోడీ గ్యారంటీలకు వ్యతిరేకమైతే ఢిల్లీలో ఎందుకు గ్యారంటీలు ఇచ్చారు? మేం 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణాలను మూడు నెలల్లోపు మాఫీ చేశాం. దేశంలో తొలిసారి నేను ఇంత రుణమాఫీ చేశా. ఇప్పటి వరకు ఎవరూ చేయలేదు" అని అన్నారు.

"ఒకే దేశం - ఒకే ఎన్నిక, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై చర్చ జరగాలి

"ఒకే దేశం - ఒకే ఎన్నిక, నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలపై చర్చ జరగాలి. మూల ధన వ్యయంపై (క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్) చర్చ జరగాలి. నేను నెలకు రూ.500 కోట్లు కూడా క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్‌పై పెట్టలేకపోతున్నా. రానున్న రోజుల్లో రాష్ట్రం, దేశం ఏం కావాలి" అని అన్నారు. "ఏం చేసినా బీజేపీకి దక్షిణాదిలో ఏం రావడం లేదు. దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకోవాలని బీజేపీ భావిస్తోంది. ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని బీజేపీ ఎంచుకుంది. దక్షిణాది ప్రాతినిధ్యాన్నితగ్గించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది" అని అన్నారు. "ఈ దేశంలో ప్రతి రాష్ట్రానికి కొన్ని హక్కులున్నాయి. ఇది రాష్ట్రాల సమాఖ్య. దక్షిణాదిలో బీజేపీకి అధికారం లేదు. ప్రాతినిధ్యం లేదు. కొత్త కొత్త మార్గాల ద్వారా దక్షిణాదిని శిక్షించే పనులు చేయకూడదు. దక్షిణాది రాష్ట్రాలే కాదు పంజాబ్ నుంచి మనీశ్ తివారి ఏం చెబుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకూ నష్టమే. బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలే ఎక్కువగా లబ్ధిపొందుతున్నాయని చెబుతున్నారు. అందుకే దక్షిణాది రాష్ట్రాలే కాదు, ఉత్తరాది రాష్ట్రాలు కూడా కలిసి రావాలి" అని తెలిపారు.

మోడీ సర్కారులో మైనార్టీలు ఎంతమంది ఉన్నారు..?

"మోడీ ప్రభుత్వంలో ఎంత మంది మైనారిటీలు ఉన్నారో మీరు చెప్పండి. స్వాతంత్ర్య ఉద్యమంలో మైనారిటీలు పాల్గొనలేదా? అమరులు కాలేదా? ప్రధానమంత్రి ఎందుకు ఇవ్వలేదో అడగండి? ప్రధానమంత్రి ఏ ఒక్క మతానికీ అన్యాయం చేయకూడదు కదా..?" అని పేర్కొన్నారు. "ప్రతి మత విశ్వాసాన్ని మేం గౌరవిస్తున్నాం. మనం దసరా, నవరాత్రి జరుపుకోవడం లేదా? తిరుపతి వెళ్లే వారికి రాయితీలు ఇస్తున్నాం. ఈ దేశంలో ఉన్న ప్రతి మతంలోని వ్యక్తి విశ్వాసాలను మనం గౌరవించాలి. హిందూ, ముస్లిం, క్రైస్తవం ఎవరివైనా...? 200 ఏళ్లకుపైగా పాలించిన బ్రిటిషర్లు వెళ్లిపోయిన తర్వాత ఆంగ్లో ఇండియన్లకు పార్లమెంట్, అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఇచ్చాం" అని తెలిపారు.

బీజేపీకి అనుబంధ సంస్థలుగా ఈడీ, సీబీఐ, ఐటీ

"మాకు అనుబంధ సంస్థలుగా యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెస్ ఉన్నాయి. బీజేపీకి అనుబంధ సంస్థలుగా ఈడీ, సీబీఐ, ఐటీ ఉన్నాయి. వారు నైస్ ఆర్ ఐస్‌తో పోరాడుతున్నారు. నైస్ అంటే నార్కొటిక్స్, ఇన్‌కంటాక్స్ బ్యూరో, సీబీఐ, ఐడీ... ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారికి బీజేపీవారి నుంచి నైస్ కావాలా. ఐస్ కావాలా అని ఫోన్ వస్తుంది. నైస్ వస్తే జైలుకు పోతారు. ఐస్ వస్తే బీజేపీ టిక్కెట్ వస్తుంది" అని ఎద్దేవా చేశారు.

భద్రాచలానికి రమ్మంటే...

"నేను భద్రాచలం రావాలని మోడీ, అమిత్ షాను ఆహ్వానించినా రాలేదు. భద్రాచలం పరమ పవిత్ర క్షేత్రమని నేను నమ్ముతా. అయినా మోడీ, అమిత్ రావడం లేదు" అని అన్నారు. "ఒలింపిక్స్ గేమ్స్ నిర్వహణకు హైదరాబాద్‌కు అవకాశం ఇవ్వాలని ప్రధానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రపంచ సుందరి పోటీలు మేలో హైదరాబాద్‌లో జరగబోతున్నాయి. ప్రపంచ సుందరి పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నప్పుడు ఒలింపిక్స్ ఎందుకు జరగకూడదు" అని ప్రశ్నించారు.

75 ఏండ్లైనా ఏ కులం ఎంతో లెక్కతేలలేదు..

75 ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఏ కులం లెక్క ఎంతో తెలియకపోతే ఎలా? జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీ లెక్కలు చేస్తున్నప్పుడు బీసీ లెక్కలు ఎందుకు చేయకూడదు. మేం అందుకే జన గణనలో కుల గణన చేపట్టాలని శాసనసభలో తీర్మానం పెట్టాం" అని అన్నారు. "రిజర్వేషన్లు ఎందుకు ఆపాలి.

మేం అందుకే రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటున్నాం. బీసీలకు బీజేపీ అన్యాయం చేసిందనేది మేం చెబుతున్నాం. ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చింది. ఇప్పుడు ఓబీసీలకు ఇవ్వాలనుకుంటున్నాం. ఎలాగైనా మేం రిజర్వేషన్లు ఇస్తాం. మండల్ కమిషన్ 29 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది. మేం వాటిని ఇంకా పెంచాలనుకుంటున్నాం" అని అన్నారు.





(ఫైల్)

నవతెలంగాణ ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్‌కు పితృవియోగం

• అనారోగ్యంతో 'గురువు' ఆర్.జనార్దన్ మృతి • నివాళులు అర్పించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, పలువురు నేతలు

- భౌతిక కాయం మెడికల్ కాలేజీకి అప్పగించిన కుటుంబ సభ్యులు
- సంతాపం ప్రకటించిన సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

సంతాపం ప్రకటించిన నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్, సిబ్బంది

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నవతెలంగాణ ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్‌కు పితృవియోగం కలిగింది. మాజీ వెయిట్ లిఫ్టర్, ఏఐఐఈఏ యూనియన్ మాజీ నేత, అందరినోటా 'గురువు' అని అప్యాయంగా పిలిపించుకునే రూపనగుంట జనార్దన్ (93)ఇక లేరు. శుక్రవారం తెల్లవారుజామున 2:15 గంటలకు హైదరాబాద్‌లోని గాంధీనగర్‌లో గల తన స్వగృహంలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు సతీమణి ఆర్.ఇంద్రావతి, ఇద్దరు కుమారులు ఆర్.సుధాభాస్కర్, ఆర్.రఘు, కుమార్తె సరళ ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు ఆర్. సుధాభాస్కర్ నవతెలంగాణ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మరో కుమారుడు ఆర్.రఘు ఆంధ్రపదేశ్ వామపక్ష ఉద్యమాల్లో ఉన్నారు. జనార్దన్ పాత గుంటూరు జిల్లాలో పేద కుటుంబంలో జన్మించారు. ఆరుగురు సోదరులు, సోదరి ఉండటంతో చిన్నతనం నుంచే కుటుంబ బాధ్యతలను తలకెత్తుకున్నారు. అయినప్పటికీ ఆ కాలంలోనే ఎస్ఎస్ఎల్‌సి వరకు విద్యనభ్యసించారు. గుంటూరులో జాతీయ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు శ్రీహరిరావు వద్ద శిష్యరికం చేశారు. ఆ తర్వాత పలు రాష్ట్రాల్లో జరిగిన పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొన్నారు.

ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడేవారు. కుటుంబ బాధ్యతలు మీద పడటంతో వ్యవసాయ శాఖలో రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు డెమానిస్ట్రేటర్‌గా పనిచేశారు. ఆ తర్వాత ఆంధ్రా ఇన్సూరెన్స్ కంపెనీలో చేరారు. జాతీయకరణ తర్వాత అది ఎల్ఐసీగా మారింది. ఎల్ఐసీలో సుదీర్ఘకాలం పాటు పనిచేశారు. మచిలీపట్నంలో వివేకానంద మందిరం అనే సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరు. దాని ద్వారా చాలా మంది నిరుపేదలకు వైద్యం, ఆహారం అందించడం వంటి సేవలను అందించారు. బ్రాహ్మణుడైనప్పటికీ ఆ కాలంలోనే కుల కట్టుబాట్లను తెంచేసి దళితుని పాడె మోసి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు. సుదీర్ఘ కాలం పాటు ఏఐఐఈఏలో కీలక పాత్ర పోషించారు. ఆ సంఘం మచిలీపట్నం డివిజన్ అధ్యక్షులుగా సేవలందించారు. యూనియన్‌కు దూరం కావద్దనే ఉద్దేశంతో ప్రమోషన్లను కూడా తీసుకోలేదు. కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్‌గా సేవలందించి దాని విస్తరణలో కీలక భూమిక పోషించారు. యూనియన్ నేతగా ఉన్నప్పటికీ ఏనాడూ తన బాధ్యతలను విస్మరించ లేదు. పనిలో అందరికీ ఆదర్శంగా ఉండేవారు. మచిలీపట్నంలో మారుతీ వ్యాయామశాలను ఏర్పాటు చేసి ఎంతో మంది యువకులకు వెయిట్ లిఫ్టింగ్‌లో తర్ఫీదునిచ్చారు. అందరినోటా గురువు అని పిలిపించుకునే స్థాయికి ఎదిగారు. ఆయన కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడు తున్నారు. హైదరాబాద్‌లోని పెద్దకుమారుడు సుధాభాస్కర్ వద్ద ఉంటున్నారు. శుక్రవారం తెల్లవారుజామున మరణించారు. ఆయన మృతదేహం కూడా నలుగురికీ ఉపయోగపడాలనే ఉద్దేశంతో గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించాలని వారి కుటుంబసభ్యులు నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యం లోనే శుక్రవారం మధ్యాహ్నం తర్వాత జనార్ధన్ భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధనల నిమిత్తం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు.

పలువురి నివాళి...

జనార్దన్ భౌతికకాయానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, నవతెలంగాణ సీజీఎం పి.ప్రభాకర్, ఇన్‌చార్జి ఎడిటర్ ఆర్.రమేశ్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్కరాములు, పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్, టి.సాగర్, జ్యోతి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు, ఐలూ ఉపాధ్యక్షులు పార్థసారథి, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బాబూరావు, ఎస్‌వీ.రమ, భూపాల్, జె.వెంకటేశ్, ఏఐఐఈఏ మాజీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, పీఎన్ఎమ్ రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ్మ, తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఎ.నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్.మూర్తి, టి.నాగరాజు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, అధ్యక్షులు మామిడి సోమయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిగ రఘు, స్టేట్ బ్యూరోచీఫ్ బీవీఎన్. పద్మరాజు, సీనియర్ జర్నలిస్టులు ఎం.కోటేశ్వరరావు, రాజకుమారి, జనరల్ మేనేజర్లు వెంకటేశ్, నరేందర్‌రెడ్డి, శశిధర్, రఘు, మేనేజర్ వీరయ్య, బోర్డు సభ్యులు కె.ఎస్.హరి, సలీమా, అజయ్, మోహన్‌కృష్ణ, హెచ్‌యూజే కార్యదర్శి బి.జగదీశ్, తదితరులు నివాళులు అర్పించారు. సుధాభాస్కర్, రఘు, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఆయన మరణం బాధాకరం

జనార్దన్ మృతికి సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్, సీజీఎం అచ్యుతరావు, వేర్వేరు ప్రకటనల్లో సంతాపం ప్రకటించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం బాధాకరమని పేర్కొన్నారు.

జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం కమిటీ ఏర్పాటు చేయండి

దేవాదాయ శాఖ సమీక్షలో నిర్ణయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలనీ, తక్షణ పనుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, ఆలయ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్‌రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, ఆగమా శాస్త్ర పండితులు గోవింద హరి తదితరులు సమావేశమయ్యారు. ఆలయ సమగ్రాభివృద్ధి కోసం తాత్కాలిక పనులు, దీర్ఘ కాలిక పనుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. తాత్కాలిక పనుల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో లైటింగ్, పార్కింగ్, ఆలయ చరిత్రతో ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అందుకు బస్సు స్టాండ్స్, రైల్వే‌స్టేషన్స్, ముఖ్య ప్రదేశాలను అందుకు ఎంపిక చేయాలని సూచించారు. దీర్ఘకాలిక పనుల్లో బోటింగ్, టూరిజం అభివృద్ధి, అతిథి గృహాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఆర్చిల ఏర్పాటు వంటి పనులు చేపట్టాలని నిర్ణయించి నట్టు తెలిపారు. సూర్యనారాయణమూర్తి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

జైలు నుంచి విడుదల కానున్న దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్



సియోల్ : అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ జైలు నుంచి విడుదల కానున్నారు. ఆయనను జైలు నుండి విడుదల చేయాల్సిందిగా సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించినట్టు జాతీయ మీడియా పేర్కొంది. దేశంలో సైనిక పాలన విధించడంపై క్రిమినల్ విచారణను ఎదుర్కొంటున్న యూన్ నెల రోజులకు పైగా జైల్లో వున్న అనంతరం ఈ ఆదేశాలు వెలువడ్డాయి. న్యాయస్థానం తీసుకున్న నిర్ణయంతో యూన్‌ను భౌతికంగా నిర్బంధించకుండానే విచారణ చేసేందుకు వీలు వుంటుంది. ఫిబ్రవరి చివరిలోనే అభిశంసనపై విచారణ ముగిసింది. ఆయనను అధ్యక్ష పదవిలో కొనసాగించాలా లేదా అనే అంశంపై కోర్టు త్వరలో రూలింగ్ ఇస్తుందని భావిస్తున్నారు. కాగా ఈ తీర్పును యూన్ తరపు డిఫెన్స్ బృందం స్వాగతించింది. జనవరి 19న యూన్‌కి జారీ చేసిన వారెంట్ చెల్లదని, ప్రాసిక్యూటర్లు దాఖలు చేసిన అభ్యర్థన విధానపరంగా లోపభూయిష్టంగా ఉందని యూన్ న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. దేశ వ్యతిరేక శక్తులను నిర్మూలించేందుకంటూ డిసెంబర్ 3న యూన్ సైనిక పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. పార్లమెంటు తిరస్కరిస్తూ ఓటు వేయడంతో ఆరుగంటల తర్వాత ఆ ఉత్తర్వులను ఎత్తివేశారు. సైనిక పాలన విధించి తన రాజ్యాంగ విధిని ఉల్లంఘించారంటూ ప్రతిపక్ష నేతృత్వంలోని పార్లమెంటు ఆయనను అభిశంసించింది.

భారత్, చైనా సంబంధాల్లో సానుకూల పురోగతి

సహకార భాగస్వామ్యం సరైన ఎంపిక అని చైనా విదేశాంగ మంత్రి వ్యాఖ్య

బీజింగ్ : భారత్, చైనా సంబంధాల్లో గతేడాది కాలంగా సానుకూల పురోగతి చోటు చేసుకుందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి చెప్పారు. లడఖ్‌లో నాలుగేళ్ళ సైనిక ప్రతిష్టంభనకు స్వస్తి చెబుతూ గతేడాది అన్ని స్థాయిల్లో ప్రోత్సాహకరమైన ఫలితాలు సాధించామని తెలిపారు. వార్షిక పత్రికా సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. సరిహద్దు సమస్య లేదా నిర్దిష్ట అంశంపై విభేదాలనేవి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను ప్రభావితం చేయవని చెప్పారు. సంబంధాల్లో సుదీర్ఘ ప్రతిష్టంభన అనంతరం ద్వైపాక్షిక సంబంధాలను చైనా ఏ విధంగా చూస్తోందని మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా స్పందించారు. రష్యాలోని కజన్‌లో గతేడాది ఇరు దేశాల అధినేతలు సమావేశమైనపుడు సంబంధాల మెరుగుదలకు వారు వ్యూహాత్మక మార్గనిర్దేశాన్ని అందించారని వాంగ్ చెప్పారు. ఆ తర్వాత ఉభయ పక్షాలు కీలకమైన ఉమ్మడి అవగాహనను అనుసరించాయని తెలిపారు.

అన్ని స్థాయిల్లో పరస్పర మార్పిడిని బలోపేతం చేయడం, ఆచరణాత్మక సహకారంతో సానుకూల ఫలితాలు సాధించామని తెలిపారు. రెండు ప్రాచీన నాగరికతలు కలిగిన దేశాలుగా సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలు కొనసాగించేందుకు అవసరమైన విచక్షణ, వివేచన ఇరు దేశాలకు వున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. సరిహద్దు సమస్యలు లేదా ఇతర అభిప్రాయ బేధాల కోణంలో ద్వైపాక్షిక సంబంధాలను నిర్వచించడానికి అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. రెండు పెద్ద దేశాలుగా ఇరు దేశాలు కూడా ఒకరి విజయంలో మరొకరి భాగస్వామ్యం వుండాలని చైనా కోరుకుం టుందని అన్నారు. సహకార భాగస్వామ్యం ఉభయ పక్షాలకు సరైన ఎంపిక అని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రామిక మహిళల కోసం సీఐటీయూ పోరాడుతోంది

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- మహిళలు, బాలికలకు రక్షణ కోరుతూ ర్యాలీలు



నవతెలంగాణ - ముషీరాబాద్/విలేకరులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్ర స్ఫూర్తితో శ్రామిక మహిళల హక్కుల కోసం సీఐటీయూ పోరాడుతోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు, బాలికలకు రక్షణ కల్పించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ గోల్కొండ క్రాస్ రోడ్డు నుంచి ఆర్టీసీ ఎక్స్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం వచ్చిందంటే పాలక పార్టీల నేతలు ఆ రోజుకే మహిళలను ప్రత్యేకంగా గౌరవించినట్టు శాలువలు, సన్మానాలు, స్వీట్ల పంపకాలు చేస్తున్నారని తెలిపారు. నిజమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్ర తెలిసిన వాళ్లు ఈ రకంగా చేయరన్నారు. మహిళలు తమకు హక్కులు కావాలని పోరాటం చేసిన ఫలితంగానే మహిళా దినోత్సవం వచ్చిందని తెలిపారు. అనేక దేశాల్లో ఓటు హక్కు కోసం పోరాడి మహిళలు సాధించుకున్నారని గుర్తు చేశారు. మహిళలంటే కేవలం వంటింటికే పరిమితం కాదు అనేక రంగాల్లో తాము సైతం ముందుకు వస్తామంటూ పనిచేస్తున్నారని.. సమాన వేతనం, గౌరవం దక్కాలని నేటికీ పోరాటం చేస్తున్నారని చెప్పారు.

మహిళలపై లైంగికదాడులు పెరిగి పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అంటుంది తప్ప ఆచరణలో ఎక్కడా మహిళలను రక్షించే చట్టాలను తయారు చేయడం లేదన్నారు. అలాగే, మహిళల రక్షణ చర్యలను తొలగించే లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పని ప్రదేశాల్లో వేధింపులకు గురవుతున్నారని, మహిళా రక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని, ఫిర్యాదుల బాక్సులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రానున్న కాలంలో శ్రామిక మహిళల హక్కుల కోసం జరిగే పోరాటంలో మహిళలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నగర శ్రామిక మహిళా కన్వీనర్ కిరణ్మై మాట్లాడుతూ.. మహిళకు కుటుంబం నుంచే గౌరవం ప్రారంభం కావాలన్నారు. మహిళలకు ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం దక్కాలన్నారు. సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. నగరంలో అనేక చోట్ల మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయన్నారు. ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుని వాటిని అరికట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్షులు జె.కుమారస్వామి, నగర నాయకులు జి.రాములు, కె.అజయ్ బాబు, ఎం.అజయ్ బాబు, టి.మహేందర్, ఎం.సత్యనారాయణ, టి.యాదమ్మ, శ్రీనివాస్, వివిధ యూనియన్ల నాయకులు పి.గీత, రమావేని, రాధిక, రాజు తదితరులు పాల్గొన్నారు. మహిళలపై హింసను అరికట్టాలని సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా నాయకులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ టౌన్ హాల్ నుంచి క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. హనుమకొండ కాజీపేటలో జరిగిన ర్యాలీలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్ మాట్లాడారు.

61 ఏండ్లు దాటిన వీఆర్ఏ వారసులకు వీఎల్‌వో పోస్టుల్లో అవకాశమివ్వాలి

సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 61 ఏండ్లు దాటిన వీఆర్ఏ వారసులకు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో నియమిస్తున్న విలేజ్ లెవెల్ ఆఫీసర్ (వీఎల్‌వో) పోస్టుల్లో అవకాశం కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం ఆయన లేఖ రాశారు. గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి 10,950 విలేజ్ లెవెల్ అధికారుల (వీఎల్‌వో)ను నియమించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ నియామకాల్లో అతి తక్కువ వేతనాలతో తరతరాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు సేవలందిస్తూ 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏ వారసులకు కూడా అవకాశం కల్పించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలిస్తామనీ, 81, 85 జీవోలను 2023, జులై, ఆగస్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిందని గుర్తు చేశారు. జీవోలు వచ్చి రెండేండ్లు కావస్తున్నా 61 ఏండ్లు దాటిన 3,797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వకుండా కాలయాపన జరిగిందని తెలిపారు. తండ్రి ఉద్యోగం కొడుకుకు తప్పకుండా వస్తుందనే ఆశతో, ఆస్తి పంపకాల్లో భాగంగా ఉన్న కొద్దిపాటి భూమి అన్నదమ్ములకు ఇచ్చారని పేర్కొన్నారు. భూమి లేనివారు లక్షలాది రూపాయలు వడ్డీలకు అప్పులు తెచ్చి ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం అప్పులు కట్టలేక, ఉద్యోగాలు రాక ఆర్థిక ఇబ్బందులతో, మనోవేదనతో వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. దీనికి కారణం వారసులకు ఉద్యోగాలిస్తామని తెచ్చిన జీవోను ప్రభుత్వాలు అమలు చేయకపోవడమేనని తెలిపారు.

వారి సమస్యల అధ్యయనం కోసం ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా కమిటీని నియమించి ఏడాది దాటినా సమస్య నేటికీ పరిష్కారం కాలేదని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వారిపట్ల మానవతా దృక్పథంతో స్పందించి 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏ వారసులను ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో నియమంచబోయే వీఎల్‌వో ఉద్యోగాల్లో అవకాశమివ్వాలని కోరారు.

ఆ చట్టంపై మోడీ అవాస్తవాలు

• డీపీఏపై తప్పుదోవ పట్టించే ప్రధాని ప్రకటనలు
• రాజ్యాంగ విరుద్ధమని గతంలోనే అలహాబాద్ హైకోర్టు తీర్పు

ప్రధానమంత్రి వంటి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మోడీ.. కొన్ని విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్నారు. తమ ప్రభుత్వానికి క్రెడిట్ దక్కటం కోసం వాస్తవాలను కప్పి పుచ్చుతూ మాట్లాడుతున్నారు. ఇటీవల ఒక వార్తా ఛానెల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ప్రభుత్వం సమస్యాత్మకంగా భావించే ఏదైనా నాటక ప్రదర్శనను నిరోధించటానికి అనుమతించే వలసపాలన కాలంనాటి చట్టాన్ని రద్దు చేసిన ఘనత తమదేనని చెప్పకొచ్చారు. అయితే, దీనిని కొందరు విశ్లేషకులు తప్పుబడుతున్నారు. కొన్ని నిజాలను దాచిపెడుతూ మోడీ మాట్లాడారని అంటున్నారు.

- ఆ చట్టం 1956 నుంచి దేశంలో వాడుకలోనే లేదు
- కేంద్రం అధికారికంగా మాత్రమే రద్దు చేసింది : రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు


న్యూఢిల్లీ : బ్రిటీశ్ ప్రభుత్వం 1876లో అమలు చేసిన నాటక ప్రదర్శనల చట్టం (డీపీఏ) గురించి మోడీ ప్రస్తావించారు. దేశంలో ప్రదర్శించబడిన జాతీయవాద నాటకాల శ్రేణికి ప్రతిస్పందనగా ఈ చట్టం వచ్చింది. వాస్తవానికి 1956 నుంచి ఈ చట్టం వాడుకలో లేదని విశ్లేషకులు చెప్తున్నారు. అలహాబాద్ హైకోర్టు ఈ చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వాడుకలో లేని ఈ చట్టాన్నే 2018లో కేంద్రం రద్దు చేసిందని వివరిస్తున్నారు. దీంతో ప్రధాని మోడీ ప్రకటనపై వారు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

గతవారం ఒక వార్తా ఛానెల్ ప్రారంభోత్సవానికి మోడీ వెళ్లారు. అక్కడ భారత్ మండపంలో జరిగిన 'ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్'లో మాట్లాడారు. బ్రిటీశ్ సర్కారుకు వ్యతిరేకంగా థియేటర్ వాడకాన్ని నిరోధించటానికి డీపీఏను ఉపయోగించిన విధానాన్ని మోడీ ప్రస్తావించారు. "ఒక పెండ్లి బరాత్‌లో పది మంది డ్యాన్స్ చేస్తే.. పోలీసులు వారిని వరుడితో పాటు అరెస్ట్ చేయొచ్చు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్ల తర్వాత కూడా ఈ చట్టం ఉన్నది. మన(ఎన్డీఏ) ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసింది" అని ప్రధాని అన్నారు. ఇది తప్పుదారి పట్టించే ప్రకటనగా కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. 'బరాత్'లకు వ్యతిరేకంగా ఉపయోగించ బడలేదనీ, 75 ఏండ్ల తర్వాత కూడా ఈ చట్టం వాడుకలో లేదని వివరిస్తున్నారు. "డీపీఏ భారత రాజ్యాంగానికి విరుద్ధం. వాక్‌స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛపై పరిమితులను విధిస్తుంది" అని ఆర్టికల్ 19లోని నిబంధనను వివరిస్తూ 1956, మే 10న అలహాబాద్ హైకోర్టు తీర్పునిచ్చిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. "ఆ కాలపు ప్రభుత్వానికి నేను ఏమీ చెప్పలేను. 'లుటియన్స్ జమాత్', 'ఖాన్ మార్కెట్ గ్యాంగ్' 75 ఏండ్లుగా అలాంటి చట్టంపై ఎందుకు మౌనంగా ఉన్నాయో నాకు ఆశ్చర్యంగా ఉన్నది. అప్పుడప్పుడు కోర్టులను సందర్శించేవారు, 'పిల్'ల కాంట్రాక్టర్లు ఎందుకు మౌనంగా ఉన్నారు? అప్పట్లో స్వేచ్ఛ వారి మనసులోకి రాలేదు" అని మోడీ తన ప్రసంగంలో అన్నారు. అయితే, మోడీ చెప్పినదాంట్లో నిజం లేదనీ, డీపీఏకు వ్యతిరేకంగా గతంలో అనేక నిరసనలు జరిగాయని విశ్లేషకులు చెప్తున్నారు. సంబంధిత వర్గాల నుంచి ఈ చట్టంపై విమర్శలు రాలేదన్నది అవాస్తవమని వివరిస్తున్నారు.

వలసవాద కాలం నాటి చట్టాల గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్న మోడీ.. కొత్త క్రిమినల్ చట్టాలలో దేశద్రోహ చట్టం గురించి ప్రస్తావిస్తున్నారు. దేశద్రోహ చట్టాన్ని అలాగే ఉంచి, నిబంధనలు వేరే పేరుతో విస్తరించబడ్డాయని అంటున్నారు. దేశద్రోహ చట్టాన్ని ప్రతిబింబించే కొత్త నిబంధన అస్పష్టంగా ఉన్నదనీ, అసమ్మతిని నేరంగా పరిగణిస్తున్నదని విమర్శిస్తున్నారు. డీపీఏ రద్దు విషయంలో క్రెడిట్ తమదేనంటూ చెప్తున మోడీ.. దేశంలోని పౌరుల భావప్రకటనా స్వేచ్ఛ విషయంలో మాత్రం ప్రతికూలంగా వ్యవహరిస్తోందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. మోడీ పదేండ్ల పాలనలో పత్రికా స్వేచ్ఛ క్షీణించిందన్నారు. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్(ఆర్‌డబ్ల్యూబీ) విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత స్థానం 159గా ఉన్నది. ప్రముఖ తమిళ న్యూస్ వెబ్‌సైట్ 'వికటన్'పై మోడీ సర్కారు వ్యవహించిన తీరును కూడా కొందరు విశ్లేషకులు తప్పుబడుతున్నారు. మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో కూడిన కార్టూన్‌ను ప్రచురించిన తర్వాత కేంద్రం వికటన్ వెబ్‌సైట్‌ను బ్లాక్ చేసిందని గుర్తు చేస్తున్నారు.

డీపీఏకు వ్యతిరేకంగా పలు నిరసనలు

సఫ్దర్ హష్మీ మెమోరియల్ ట్రస్ట్(ఎస్ఏహెచ్ఎంఏటీ) 1989లో ఈ చట్టానికి వ్యతిరేకంగా ఒక ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది తర్వాత సెప్టెంబర్ 1989లో చౌరాహా అనే మొదటి ఆల్ ఇండియా స్ట్రీట్ థియేటర్ ఫెస్టివల్‌గా మారింది. 'ఆన్ ది డ్రామాటిక్ పెర్ఫార్మెన్స్ యాక్ట్: సెన్సార్‌షిప్ ఇన్ థియేటర్' అనే వ్యాసాన్ని థియేటర్ ప్రాక్టిషనర్ రాతీ బార్తోలోమేవ్ రాశారు. ఈ చట్టాన్ని రద్దు చేయడానికి ప్రయత్నాలు దశాబ్దాల కాలం నాటివని బార్తోలోమేవ్ ప్రస్తావించారు. రాజ్యసభ సభ్యుడు, ప్రఖ్యాత ఉర్దూ నాటక రచయిత హబీబ్ తన్వీర్ డీపీఏ రద్దు కోసం 1972లో ఒక ప్రయివేటు బిల్లును ప్రవేశపెట్టారు. అయితే, ఈ బిల్లు ఆయన పదవీకాలంలో ఎప్పుడూ చర్చకు రాకపోవటం గమనార్హం. 1974లో ఢిల్లీలోని 'మార్చ్ గ్రూప్'.. వినోధ పన్ను, డీపీఏలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసింది.



లక్షమందితో నేడు మహిళా దినోత్సవం

పరేడ్ గ్రౌండ్ వేదికగా మంత్రి సీతక్క అధ్యక్షతన భారీ బహిరంగ సభ

ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి
హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు
ఇందిరా మహిళా శక్తి మిషన్ - 2025 ఆవిష్కరణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సదస్సును నిర్వహిస్తోంది. సభకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వక్షతన సాయంత్రం ఆరు గంటలకు సభ జరగనుంది.అదే వేదికగా లక్ష మంది మహిళల సమక్షంలో 'ఇందిరా మహిళా శక్తి మిషన్-2025' ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారు. మహిళా సంఘాలు ఈ ఏడాది సాధించిన విజయాలతో పాటు, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలను ఈ మిషన్‌లో పొందు పరిచారు. అయితే ఇందిరా మహిళా శక్తి మిషన్-2025 ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు 32 జిల్లాల నుంచి మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశాలుండటంతో..పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అన్ని జాగ్రత్తలు తీసుకుంది. సభ ఏర్పాట్లపై మంత్రి సీతక్క శుక్రవారం పరేడ్ గ్రౌండ్‌ను సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. మీటింగుకు వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం జరక్కుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ నిరంతరాయంగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో జిల్లా డీఆర్డీఏ, జిల్లా మహిళా సమాఖ్య సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎండా కాలం కాబట్టి జాగ్రత్తలు పాటించాలని కోరారు. వాటర్ బాటిల్స్, టవల్స్ ప్రతి ఒక్కరి వద్ద ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

కార్యక్రమ వివరాలు

- మహిళా సాధికారత, ప్రభుత్వ కృషి, మహిళా సంఘాల విజయాలపై కల్చరల్ ప్రోగ్రాంలు, పాటలు
- మండల మహిళా సమైక్య సంఘాలచే నడిచే 150 ఆర్టీసీ అద్దె బస్సులను పచ్చా జెండా ఊపి సీఎం, మంత్రులు ప్రారంభిస్తారు.
- మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్ల సందర్శిస్తారు.
- సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల ప్రసంగాలు
- వేదికపై 31 జిల్లా సమాఖ్యలచే 31 జిల్లాల్లో పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం ఆయిల్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటారు
- మహిళా సంఘ సభ్యులకు లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులను అందచేస్తారు
- మహిళా సంఘాలకు రుణ సదుపాయిన్ని కల్పిస్తూ చెక్కును జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులకు అందచేస్తారు.
- జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు యునిఫాం చీరల పంపిణి కార్యక్రమం ఉంటుంది.

సోదరీ మణులకు శుభాకాంక్షలు :మంత్రి సీతక్క

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళా లోకానికి మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా తమ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించామని గుర్తు చేశారు.

19.91 లక్షల మందికి యూనిఫారాలు

మహిళా సంఘాలకు బాధ్యతల అప్పగింత
కుట్టు కూలీ కోసం రూ.29.87 కోట్లు
బట్ట పంపిణీ చేయాలని టెస్కోను కోరిన విద్యాశాఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సర్కారు బడుల్లో చదివే 19,91,986 మంది విద్యార్థులకు వచ్చే విద్యాసంవత్సరం (2025-26)లో యూనిఫారాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం 85.31 లక్షల మీటర్ల బట్ట అవసరమవుతుందని అంచనా వేసింది. విద్యార్థులకు యూనిఫారాలను కుట్టే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ బట్టను మహిళా సంఘాలకు పంపిణీ చేయాలని టెస్కోను పాఠశాల విద్యాశాఖ కోరింది. ఈ బట్టకు కొనుగోలుకు రూ.90 కోట్లు ఖర్చవుతుందని భావిస్తున్నది. కుట్టు కూలీ కోసం మరో రూ.29.87 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. అంటే ఒక్కో విద్యార్థికి రెండు జతల యూనిఫారాలను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. ఇందుకోసం ఒక్కో విద్యార్థి యూనిఫారాన్ని కుట్టేందుకు కూలి రూ.75 చెల్లిస్తున్నది. అంటే ఒక్కో విద్యార్థికి రెండు జతలకు రూ.150 ఇవ్వాల్సి ఉంటుంది. అంటే యూనిఫారాలకు మొత్తం రూ.119.87 కోట్లు ఖర్చవుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం చొప్పున రూ.71.92 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం చొప్పున రూ.47.95 కోట్లు భరించాలి. పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫారాలను విద్యార్థులకు పంపిణీ చేయాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తున్నది. అయితే ఇంత వరకు యూనిఫారాలకు కావాల్సిన బట్ట మహిళా సంఘాలకు చేరకపోవడం గమనార్హం. ఇంకోవైపు యూనిఫారాలను కుట్టే విధానంలో స్వల్ప మార్పు చేసింది. గతంలో విద్యార్థుల అంగీ (చొక్కా) మెడ భాగం, చేతుల వద్ద పట్టీలు ఉండేలా చూసింది. వచ్చే విద్యాసంవత్సరంలో ఆ పట్టీలను తొలగించి సాధారణంగా అంగీ ఉండేలా కుట్టించాలని నిర్ణయించింది. అయితే యూనిఫారాల రంగు విద్యార్థులకు ఇచ్చిన తర్వాత ఒకటి, రెండు సార్లు ఉతికిన తర్వాత వెలిసిపోతున్నాయని ఉపాధ్యాయ సంఘాల నేతలు చెప్తున్నారు. నాణ్యమైన బట్టను టెస్కో ఇవ్వడం లేదన్న అభిప్రాయం వినిపిస్తున్నది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి నాణ్యమైన బట్ట వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

ఎన్నికలు ఎప్పుడో రెండు వారాల్లో చెప్పండి

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల షెడ్యూల్‌ను రెండు వారాల్లో నివేదించాలని హైకోర్టు అఖిల భారత బార్ కౌన్సిల్‌ను ఆదేశించింది. విచారణ రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్టు జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ ప్రస్తుత సభ్యుల పదవీకాలం ముగిశాక పొడిగింపు కాలం కూడా అయ్యిందనీ, అయినా ఎన్నికలు నిర్వహించడం లేదంటూ కె. అశోక్ అనే లాయర్ పిటిషన్ వేశారు. ఎన్నికలు నిర్వహించకపోవడంపై గతంలోనే హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఎన్నికల షెడ్యూల్‌ను తదుపరి విచారణ నాటికి తెలపాలంటూ ఆదేశాలు జారీ చేసింది.

ఫోన్ ట్యాపింగ్‌పై వివరాలు ఇవ్వకపోడంపై రిట్

తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారంటూ 2015లో చేసిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు చెప్పాలంటూ అడిగితే (సమాచార హక్కు చట్టం కింద) పోలీసులు చెప్పటం లేదంటూ హైదరాబాద్‌కు చెందిన పర్వాత్ ఇబ్రహీం హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిని శుక్రవారం హైకోర్టు విచారించింది, ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. సమాచార హక్కు చట్టం కింద వివరాలు ఎందుకు ఇవ్వలేదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది. డీజీపి వద్ద అప్పీల్ చేస్తే కూడా వివరాలు ఇవ్వలేదని పిటిషనర్ లాయర్ చెప్పారు. ఇదే అంశంపై పిటిషన్ కూడా హైకోర్టులో ఉందన్నారు

సెక్రెటేరియట్ టైమింగ్స్‌పై పిల్

సచివాలయం సందర్శన వేళలు మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే ఉన్నాయనీ, వీటిని ఉదయం 11 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పెంచాలంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఇదే తరహాలో సెక్రటరేయట్ గేటు వద్ద ఒక కౌంటర్ ఏర్పాటు చేసి ప్రజల వినతిపత్రాలు తీసుకునేలా చేయాలని చంద్రసేన్‌రెడ్డి అనే మాజీ ఉద్యోగి పిల్ వేశారు. దీనిని యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ జస్టిస్ యారా రేణుకలతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారించింది. పిల్‌లో కోరిన విషయాలను పిటిషనర్ వినతిపత్రం ఇచ్చారనీ, దీనిపై తీసుకునే చర్యలు చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించి విచారణను వాయిదా వేసింది.

మార్గదర్శి కేసులో వాదనలు

మార్గదర్శి ఫైనాన్సియర్ సంస్థపై దాఖలైన కేసుకు సంబంధించి హైకోర్టులో శుక్రవారం ఇరుపక్షాల వాదనలు జరిగాయి. చందాదారుల నుంచి అక్రమంగా డిపాజిట్ల సేకరించటం చట్ట వ్యతిరేకమని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ వాదించారు. డిపాజిట్ల సేకరణ చేయరాదనీ, అయితే, మార్గదర్శి పెద్ద మొత్తంలో డిపాజిట్లను సేకరించి చట్టాన్ని ఉల్లంఘించిందని వాదించారు. రామోజీ అక్రమాలకు హెచ్‌యూఎఫ్ సభ్యులు కూడా బాధ్యుల న్నారు. మార్గదర్శి, దాని కర్త రామోజీరావుపై డిపాజిటర్ల పరిరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలనే వివాదం నాంపల్లి కోర్టు నుంచి హైకోర్టుకు , ఆపై సుప్రీం కోర్టుకు చేరింది. చివరికి ఈవివాదాన్ని తెలంగాణ హైకోర్టు విచారించి పరిష్కరించాలని సుప్రీం చెప్పింది. ట్రయల్ కోర్టులోని ఫిర్యాదును కొట్టివేస్తూ ఉమ్మడి హైకోర్టు 2018, డిసెంబర్ 31న తీర్పు చెప్పింది. ఈ తీర్పుపై దాఖలైన అప్పీళ్లను హైకోర్టు కొట్టేసింది. తర్వాత కేసు సుప్రీం కోర్టు నుంచి తిరిగి హైకోర్టుకు చేరింది. మార్గదర్శి ఫైనాన్షియర్స్ కార్యకలాపాలను చేపట్టిన రామోజీరావే దీనికి బాధ్యులని, ఆయన చనిపోయినందున రామోజీ కుటుంబ సభ్యులకు బాధ్యత ఉండదంటూ మార్గదర్శి వేసిన మధ్యంతర పిటిషన్‌పై న్యాయమూర్తులు జస్టిస్ శ్యామ్ కోషి, జస్టిస్ కె.సుజనతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ ముగించింది. తీర్పు తరువాత వెలువరిస్తామని పేర్కొంది.



ఆస్ట్రేలియా కంపెనీలతో కలిసి పనిచేస్తాం

సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరామ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బొగ్గు తవ్వకాల్లో అధికోత్పత్తి, యంత్రాలు, ఆధునిక రక్షణ, సాంకేతికత వినియోగంలో ఆస్ట్రేలియా కంపెనీలతో కలిసి పనిచేస్తామని సింగరేణి కాలరీస్ సీఎమ్‌డీ ఎన్ బలరామ్ తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం 13 ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నదని చెప్పారు. దానికోసం భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలు, అత్యాధునిక రక్షణ, భద్రత వ్యవస్థలను సమకూర్చుకునే ఉద్దేశం తో ఉన్నామని తెలిపారు. సోలార్ విద్యుదుత్పత్తి పెంపు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంల ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా సింగరేణి వ్యాపార విస్తరణ ప్రణాళికల్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో డైరెక్టర్లు డీ సత్యనారాయణరావు, ఎల్.వి.సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్, జీఎం కో-ఆర్డినేషన్ ఎస్‌డీఎమ్ సుభాని, జీఎం (సిపిపి) మనోహర్‌తో పాటు ఒరిసెంట్, విల్సన్ మైనింగ్ సర్వీసెస్, మైన్వైట్, డీటీఎస్ ఏసియా పసిఫిక్, ఆర్ఎంతీ గ్లోబల్, మినరల్ టెక్నాలజీస్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే మహిళలకు హక్కులు

టీజీవో క్రీడా కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరామ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


మహిళ లేనిదే చరిత్ర లేదని ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు. ఆకాశంలో సగం, అవనిలో సగమైన మహిళలు అవకాశాల్లోనూ సమానత్వం అందిపుచ్చుకోవాలని కోరారు. రెండ్రోజులపాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని దోమల్‌గూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన మహిళా దినోత్సవ క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ మహిళలకు ఆపాదించిన ఆంక్షలు, మూఢనమ్మకాలు, వివక్షతపై శతాబ్దాల కాలంగా పోరాటం జరిగిందని గుర్తు చేశారు. ఆ త్యాగాల ఫలితం ప్రస్తుతం మహిళలు అనుభవిస్తున్న హక్కులని వివరించారు. మహిళల కోసం పని చేసిన సంఘ సంస్కర్తలు, సంస్థలు, సంఘాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. ఉద్యోగులు, అధికారులుగా భాద్యతల్లో ఉన్న మహిళలు అంకిత భావంలో పనిచేయాలని కోరారు. పరిపూర్ణమైన సమానత్వం కోసం చాలా దూరం నడవాలని చెప్పారు. ఈ క్రమంలో నాయకత్వ స్థానాలలో విధానాల రూపకల్పనలో ఆహార భద్రతలో సుస్థిర వ్యవసాయంలో వ్యాపార, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యం కోసం నిత్యం కృషి చేయాల్సిన అవసరముందని అన్నారు. పిల్లలకు సమానత్వ విలువలను అందించడంలో మహిళలు ప్రత్యేక కృషి చేయాలనీ, అప్పుడే అణచివేత లేని సమాజం ఏర్పడుతుందని చెప్పారు. మహిళా దినోత్సవ స్ఫూర్తిని ప్రతి మహిళా అధికారి ఆచరణలో పెట్టాలన్నారు. టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో ఉండే మహిళలు, సంక్షేమ పథకాల లబ్దిదారులు, సామాన్యులు ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వచ్చినపుడు మహిళా అధికారులుగా వారికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రెండురోజులపాటు నిర్వహించిన క్రీడా సాంస్కృతిక పోటీల్లో విజేలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో మహిళా విభాగం నేతలు డాక్టర్ దీపారెడ్డి, జక్కంపూడి సుజాత, వనజా రెడ్డి, సునీత, శిరీష, టీజీవో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సహ అధ్యక్ష్యుడు బి శ్యామ్, ఉపాధ్యక్షుడు మల్లేశం, సహదేవ్, శ్రీనివాస మూర్తి, నవీనా జ్యోతి, సురేష్, కార్యదర్శి హరి కృష్ణ, పరమేశ్వర్ రెడ్డి, హైద్రాబాద్ నగర అధ్యక్షుడు గండూరి వెంకట్, జిల్లా అధ్యక్షుడు కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



తుర్లపాటి రాజేశ్వరికి కేంద్రసాహిత్య అకాడమీ అనువాద పురస్కారం

నవతెలంగాణ - న్యూఢిల్లీ

డాక్టర్ తుర్లపాటి రాజేశ్వరికి కేంద్రసాహిత్య అకాడమీ అనువాద పురస్కారం లభించింది. ఒడిశా రాష్ట్రంలో వెనుకబడిన కొరాపుట్ జిల్లా, అక్కడి కొండకోనల్లోని అడవిబిడ్డల వెతల గాథ 'ఈతచెట్టు దేవుడు'ను సుప్రసిద్ధ ఒడియా రచయిత, జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత గోపీనాథ్ మహంతి 'దాది బుఢా' నవలకు డాక్టర్ తుర్లపాటి రాజేశ్వరి తెలుగు అనువాదంగా తీసుకొచ్చారు. ఇదివరకే ఈ నవల 'ది ఏన్సెస్టర్' పేరిట ఇంగ్లీష్‌లోకి అనువాదమైంది. ఒడిశా అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారిగా కొరాపుట్ జిల్లాలో కొంతకాలం పనిచేసిన గోపీనాథ్ మహంతి అక్కడి ఆదివాసీల జీవితాలను దగ్గరగా గమనించారు. ఉల్లా గ్రామంలోని గిరిజనుల బతుకు వెతలను కండ్లకు కట్టే గాథ ఇది. ఉల్లాను వదిలిపెట్టి, మరో ప్రాంతంలో గ్రామాన్ని ఏర్పాటు చేసుకోవడానికి దారితీసిన పరిస్థితులు పాఠకులను కదిలిస్తాయి. ఒడియా భాషా సాహిత్యాలతో సుదీర్ఘ పరిచయం గల రచయిత్రి డాక్టర్ తుర్లపాటి రాజేశ్వరి ఈ నవల మూలంలోని ఒరవడిని ఒడిసి పట్టుకుని అనువదించిన తీరు ప్రశంసనీయం. నవలలోని గిరిజనుల సంభాషణలకు ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని కళింగసీమ మాండలికాన్ని ఎంచుకోవడం సముచితం. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా గుడివాడ సమీపంలో మాడికోళ్ల గ్రామానికి చెందిన తుర్లపాటి నాగేశ్వరరావు, సావిత్రిల కుమార్తె డా.తుర్లపాటి రాజేశ్వరి. ప్రాథమిక విద్య స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి చేశారు. తిరుపతి వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ (తెలుగు) పట్టా అందుకున్నారు. పెండ్లి తర్వాత ఒడిశా రాష్ట్రం బరంపురంలో విద్యాశాఖ తెలుగు ఉపన్యాసకురాలిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి సీనియర్ రీడర్‌గా పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం ఒడిశా రాష్ట్రం బరంపురంలో తెలుగు సమాఖ్య ఉపాధ్యక్షురాలిగా, ఆంధ్రభాషావర్ధిని సమాజం, ఆంధ్ర విజ్ఞాన మిత్ర మండలి కార్యవర్గంలో సభ్యురాలిగా ఉంటూ తెలుగు భాషాభివద్ధికి పాటుపడుతున్నారు.



నక్సలైట్ల సిద్ధాంతంపై చర్చించండి

చంపేయడం సరికాదు

ప్రొఫెసర్ సాయిబాబా స్మారక సమావేశంలో బాంబే హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ కోల్స్‌పాటిల్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"నక్సలైట్ల అజెండా అని మనుషుల్ని కాల్చిచంపేస్తారా? వాళ్ల సిద్ధాంతంపై వాళ్లతోనే చర్చించండి. వాదనల ద్వారా దానిలోని లోపాల్ని ఎత్తిచూపండి. అర్బన్ నక్సలైట్ అనే పదాన్ని సృష్టించి, ఏండ్ల తరబడి వ్యక్తుల్ని జైళ్లలో నిర్బంధించడం సరైంది కాదు" అని బాంబే హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ కోల్స్‌పాటిల్ అన్నారు. కమిటీ ఫర్ ది డిఫెన్స్ అండ్ రిలీజ్ ఆఫ్ డాక్టర్ జీఎన్ సాయిబాబా ఆధ్వర్యాన శుక్రవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా స్మారక సమావేశంలో ఆయన ప్రధాన వక్తగా మాట్లాడారు. దేశంలోని న్యాయవ్యవస్థే ప్రొఫెసర్ సాయిబాబాను చంపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుడైన ఓ విద్యావేత్తను ఎలాంటి ఆధారాలు లేకుండా పదేండ్లు జైలుకే పరిమితం చేయడం, కింది కోర్టు ఇచ్చిన బెయిల్‌ను పై కోర్టులు కొట్టేయడం వంటి అనేక చిక్కులు ఈ కేసులో ఉన్నాయని వివరించారు. ప్రధాని మోడీ హయంలో రాయడం, మాట్లాడటం కూడా నేరాలుగా మారాయనీ, రాజ్యాంగం గురించి ఎలాంటి ప్రస్తావనలు చేయరాదనే ఆంక్షలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా ప్రజల కోసం పనిచేసి, జీవితాన్ని త్యాగం చేశారనీ, దానికి ఆయన శారీరక వైకల్యం ఏమాత్రం అడ్డుకాలేదని విశ్లేషించారు. రాజ్యాంగం ప్రకారం ప్రజలకు సంక్రమించిన హక్కుల్ని హరిస్తుంటే, దాన్ని ఎత్తిచూపితే సీబీఐ వంటి దర్యాప్తు సంస్థల్ని పంపుతున్నారని చెప్పారు. ముస్లిం, దళిత, ఆదివాసీల రాజ్యాంగ హక్కులు హరించబడుతున్నాయని, వారి పక్షాన చివరి వరకు నిలిచి పోరాడిన ధీశాలి ప్రొఫెసర్ సాయిబాబా అని కొనియాడారు. దేశంలో వర్ణవ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థలను నిర్మూలించడం కష్టమనీ, ఆర్ఎస్ఎస్ వాటికి బలమైన మద్దతుదారు అని చెప్పారు. విచారణా సంస్థల దర్యాప్తులన్నీ ఆర్ఎస్ఎస్‌కు అనుకూలంగానే సాగుతున్నాయని అభిప్రాయపడ్డారు. డిఫెన్స్ కమిటీ చైర్మెన్ ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సాయిబాబా జీవితం ఉద్యమకారులకు మార్గదర్శనమని అన్నారు. రాజ్యహింసకు వ్యతిరేకంగా చివరివరకు పోరాడి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తివంతంగా నిలిచారని చెప్పారు. కార్యక్రమానికి ప్రొఫెసర్ లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. అంతకుముందు 'మరణాన్ని ధిక్కరించిన వాడు' పేరుతో ప్రొఫెసర్ సాయిబాబా రాసిన వ్యాసాల సంకలనాన్ని జస్టిస్ కోల్స్ పాటిల్ ఆవిష్కరించారు. వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్ ఆ పుస్తక సమీక్ష చేశారు. కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు సజయ, న్యాయవాది సురేష్‌కుమార్, ప్రొఫెసర్ సాయిబాబా కుమార్తె మంజీరా తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలోని ఆడబిడ్డలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళా సాధికారత కోసం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని తెలిపారు. మహిళామణులు చాకలి ఐలమ్మ, ఈశ్వరీభాయి, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి హేమాహేమీలు నడిచిన నేల తెలంగాణ గడ్డ అని గుర్తుచేశారు. తెలంగాణలో ప్రతి మహిళా ఒక వీరనారే అనీ, మహిళలు గడ్డపారలని నిరూపించిన ఉదంతాలెన్నో ఉన్నాయని గుర్తుచేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న తలంపుతో వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను అమలు పరుస్తోందని పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరా క్రాంతి పథకం ద్వారా ఐకేపి సెంటర్లు ఇచ్చామనీ, ఇప్పుడు రైస్ మిల్లులు నడుపుకునే విధంగా శిక్షణ ఇవ్వబోతున్నామని తెలిపారు. ఆదాని, అంబానీ లకే పరిమితం అయిన సోలార్ విద్యుత్ ప్లాంట్ల ను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

నియోజకవర్గాల పునర్విభజన జరిగి తీరుతుంది

మహిళా రిజర్వేషన్లను అమలు చేసి తీరుతాం
నా గెలుపులో మహిళలదే కీలక పాత్ర : కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగి తీరుతుందనీ, మహిళా రిజర్వేషన్లను వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేసి తీరుతామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల్లో రానున్న ఎన్నికలకు ముందే మహిళల రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయనున్నట్టు తెలిపారు. రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న పార్టీలు సీట్లు తగ్గుతాయని అసత్య ప్రచారాలకు దిగుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని సూచించారు. దక్షిణాది రాష్ట్రాల సీఎంలు అఖిలపక్ష సమావేశం పెట్టుకుంటామని బెదిరింపు ధోరణికి దిగుతున్నారనీ, అందుకు తమకు అభ్యంతరం ఏమీ లేదని చెప్పారు. 2009లో పునర్విభజన ఏ రకంగానైతే జరిగిందో అదే రకంగా పునర్విభజనలో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ నగర కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను శక్తిగా కొలిచే అద్భుతమైన సాంప్రదాయం కేవలం భారతీయ జీవన విధానంలోనే ఉందన్నారు. బీజేపీ మహిళా మోర్చా ఎంపీ, శాసనసభ, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కీలకపాత్ర పోషించిందని ప్రశంసించారు. తన ఎంపీ నియోజకవర్గంలో బూతుల వారీగా ఐదువేలమంది మహిళలు పనిచేసి తన గెలుపులో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తమ ప్రభుత్వం రాగానే త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసిందన్నారు. ప్రసూతి సెలవులను 26 రోజులకు పొడిగించిన విషయాన్ని గుర్తుచేశారు. 33 శాతం రిజర్వేషన్ల కోటాను తమ పార్టీలో అమలు చేస్తున్నామనీ, అత్యధిక మహిళా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజ్యసభ సభ్యులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌లు, మేయర్లు బీజేపీ నుంచే ఉన్నారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం మహిళా మంత్రి లేకుండా పాలించిన విషయాన్ని గుర్తుచేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యారంటీలు, హామీల పట్ల ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ నేతలను పిడికిలి బిగించి నిలదీయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో మార్పు రావాలని సామాజిక సమస్యలపై పోరాటం చేసే మహిళలకే రాజకీయ అవకాశాలు దక్కాలనీ, ఆ దిశగా పోరాటంలో మహిళలు సిద్ధంగా ఉండాలని కోరారు.

ఇంటర్నేషనల్ ఒలింపియాడ్‌లో నారాయణ జైత్రయాత్ర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ క్యాంప్ ఎంపికలో నారాయణ విద్యాసంస్థల జైత్రయాత్ర కొనసాగింది. ఈ మేరకు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్, కేంద్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఓరియెంటేషన్, ఎంపిక క్యాంప్ కోసం, ఇంటర్నేషనల్ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ శిక్షణ క్యాంప్ కోసం అత్యధికంగా 65 మంది నారాయణ విద్యార్థులు ఎంపికయ్యారని వివరించారు. ఆస్ట్రానమీ క్యాంప్ కోసం 14 మంది, ఫిజిక్స్ కోసం తొమ్మిది మంది, జూనియర్ సైన్స్ కోసం తొమ్మిది మంది, జూనియర్ ఆస్ట్రానమీ కోసం ఏడు మంది, కెమిస్ట్రీ కోసం ఏడు మంది, బయాలజీ ఓసం ఏడు మంది కలిపి మొత్తం 53 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఇంటర్నేషనల్ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ శిక్షణ క్యాంప్ కోసం 12 మంది కలిపి మొత్తం 65 విద్యార్థులు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ శిక్షణ క్యాంప్ కోసం ఎంపికైన ప్రతి నలుగురిలో ఒరు నారాయణ విద్యార్థి కావడం ఎంతో గర్వకారణమని తెలిపారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పోటీ పరీక్ష ఏదైనా నెంబర్‌వన్ స్థానాన్ని నారాయణ విద్యార్థులే కైవసం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా నారాయణ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఈ ఘనవిజయం సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.



ఏసీబీ అధికారులంటూ వచ్చే కాల్స్ నమ్మకండి

ఏసీబీ డీజీ విజయకుమార్ విజ్ఞప్తి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

అవినీతీ నిరోదక శాఖ అధికారులమంటూ కొందరూ మోసగాళ్లు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రయివేటు వ్యక్తులకు ఫోన్లు చేసి డబ్బులు దండుకునే ప్రయత్నాలు చేస్తున్నారని తెలంగాణ ఏసీబీ డీజీ విజయకుబార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఫేక్ కాల్స్‌ను నమ్మరాదని సూచించారు. నగరంలోని కొందరు ప్రభుత్వ అధికారులకు ఈ విధంగా వచ్చిన ఫోన్‌కాల్స్‌పై సైబరాబాద్‌లో ఫిర్యాదు నమోదైందని తెలిపారు. నిజానికి ఏ ఏసీబీ అధికారి మీపై కేసులు నమోదు చేశాం, తమకు డబ్బులిస్తే చర్యలు తీసుకోమని ఎవ్వరికి ఫోన్ చేయరని గుర్తు చేశారు. ఈ విధందా వచ్చే ఫోన్ కాళ్ల గురించి తమకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

ఏప్రిల్ 20న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

దరఖాస్తు గడువు 20 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2025-26 విద్యాసంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశాలతోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే గడువును ఈనెల 10 నుంచి 20వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష వచ్చేనెల 13 నుంచి 20వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. ఆరో తరగతిలో ప్రతి పాఠశాలలో వంద సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లను భర్తీ చేస్తామని తెలిపారు. ఇప్పటి వరు 32,900 మంది దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. వచ్చేనెల 15 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశముంటుందని వివరించారు. అదేనెల 20వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తరగతి, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏడు నుంచి పదో తరగతి వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు రాతపరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్థానిక మండలాల్లోనే పరీక్షా కేంద్రాలుంటాయని వివరించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125, ఓసీలు రూ.200 దరఖాస్తు ఫీజు చెల్లించాలని కోరారు. ఇతర వివరాల కోసం http://telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

డ్రగ్స్‌పై సమిష్టి పోరు

సదరన్ నార్కొటిక్ బ్యూరో అధికారుల సమావేశంలో నిర్ణయం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

దక్షిణ భారతంలో మాదక పదార్థాలను అరికట్టడానికి సమిష్టి పోరు చేయాలని సదరన్ నార్కొటిక్ బ్యూరో ఉన్నత స్థాయి సమావేశంలో అధికారులు నిర్ణయించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌లో శుక్రవారం జరిగిన మాదక పదార్థాల నిరోదక విభాగాల అదికారుల సమావేశలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నార్కొటిక్ బ్యూరో సదరన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ టిజీ వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణతో పాటు ఆంధ్ర, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన యాంటి నార్కొటిక్ బ్యూరో సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మాదక పదార్థాల నిరోదకానికి సంబధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇచ్చిపుచ్చుకోవాలని నిర్ణయించారు. డ్రగ్స్ స్మగ్లర్లు, వాడకం దారక్లపై సమీష్టిగా దాడులు నిర్వహించి అరెస్టులు చేయడంలో పరస్పరం సహకరించుకోవాలని అభిప్రాయపడ్డారు. యువత పట్ల మహమ్మారిలా మారిన వినియోగాన్ని సకాలంలో అరికట్టక పోతే అది సమాజంలో పెడ దోరణలకు దారి తీసుందని అధికారులు అన్నారు. ఈ సమావేశలో తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కొటిక్ బ్యూరో డీజీ సందిప్ శాండిల్య, ఎస్పీ సాయి చైతన్య, డీఎస్పీ కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ యాంటి నార్కొటిక్ బ్యూరో డైరెక్టర్ రవికృష్ణ, తమిళనాడు యాంటి నార్కొటిక్ ఫోర్స్ ఉన్నతాధికారి మణివన్నన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సదరన్ నార్కొటిక్ బ్యూరో డిప్యూటీ రైడెరెక్టర్ ఆధ్వర్యంలో మాదక పదార్థాల నిరోదకంపై డైరెక్టర్ రెవెన్యూ ఇంటిలిజెన్స్, యాంటి నార్కొటిక్ బ్యూరో. ఐటీ, అధికారుల సమావేశం జరిగింది.

ఇంజినీరింగ్ కోర్సులపై అనాసక్తి

ఆసక్తి చూపని విద్యార్థులు - తక్కువ ప్లేస్‌మెంట్ రేటే కారణం ● ఖాళీగా మిగిలిపోతున్న లక్షలాది సీట్లు : ఏఐసీటీఈ డేటా ● ప్రత్యామ్నాయ కోర్సుల వైపు స్టూడెంట్స్ చూపు

దేశంలోని సాంకేతిక రంగంలో ఇంజినీరింగ్ విద్య అనేది చాలా కీలకం. ప్రపంచంతో పోటీ పడే విధంగా దేశ భవిష్యత్తును ఈ కోర్సులు తీర్చి దిద్దుతాయనటంలో ఎలాంటి సందేహమూ లేదు. అంతేకాదు.. కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులు ఎక్కువ జీతాలతో ఉద్యోగాలను పొందేందుకు దారిని కూడా చూపిస్తాయి. అందుకే.. గత కొన్నేండ్ల క్రితం వరకు ఇంజినీరింగ్ కోర్సులకు డిమాండ్ ఎక్కువ. ఈ కోర్సుల్లో చేరటానికే విద్యార్థులు ఆసక్తి చూపేవారు.



తగ్గిన ప్లేస్‌మెంట్లు

న్యూఢిల్లీ : ప్రస్తుతం దేశంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. విద్యార్థుల ఆలోచన తీరు మారింది. ఒకప్పుడు ఇంజినీరింగ్ కోర్సుల్లో ఎన్‌రోల్‌మెంట్ ఎక్కువగా ఉండేది. ప్లేస్‌మెంట్ రేట్లు కూడా చక్కగానే ఉండేవి. అయితే, భారత్‌లోని ఇంజినీరింగ్ కాలేజీలలో మాత్రం ఎన్‌రోల్‌మెంట్, ప్లేస్‌మెంట్ రేట్లు తగ్గాయి. ఒకప్పుడు వెలుగువెలిగిన ఇంజినీరింగ్ కోర్సులు.. ఇప్పుడు వెలవెలబోతున్నాయని విద్యావేత్తలు, నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు. భారత్‌లో టెక్నికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటర్ అయిన ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) సమాచారమూ ఇదే విషయాన్ని వివరిస్తుండటం గమనార్హం. దేశంలో ఇంజినీరింగ్ కోర్సులకు డిమాండ్ తగ్గిందనీ, గత కొన్నేండ్లుగా ఇదే పరిస్థితి ఉన్నదని ఏఐసీటీఈ డేటా వివరిస్తున్నది. ఒకప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకమైన వృత్తి విద్యగా ఇంజినీరింగ్ కోర్సుకు మంచి గౌరవం, డిమాండ్ ఉండేది. అయితే, గత కొన్నేండ్లుగా మాత్రం ఈ కోర్సులో చేరేవారి సంఖ్య మాత్రం తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా 2019-20 నుంచి 2023-24 మధ్య మూడువేలకు పైగా ప్రభుత్వ అనుబంధ, ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలలో 64 లక్షల సీట్లకు గానూ 45.50 లక్షల సీట్లు భర్తీ అయ్యాయి. దాదాపు రెండు లక్షల బీటెక్ సీట్లు అంటే 30 శాతం భర్తీ కాకుండా ఖాళీగానే ఉన్నాయి. ఇంజినీరింగ్ కోర్సుల వైపు విద్యార్థులు ఆసక్తి చూపకపోవటానికి గల ప్రధాన కారణం.. తక్కువ ప్లేస్‌మెంట్లేనని విద్యావేత్తలు, నిపుణులు చెప్తున్నారు. అలాగే, మంచి కెరీర్‌ను అందించే ఇతర కోర్సులూ అందుబాటులోకి రావటమూ ఈ పరిస్థితికి దారి తీసిందని అంటున్నారు. అంతేకాకుండా, అధిక ఫీజులు, కాలం చెల్లిన పాఠ్యాంశాలు, పలు ప్రయివేటు కాలేజీలలో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవటం వంటి అంశాలను ఇతర కారణాలుగా నిపుణులు వివరిస్తున్నారు.

> ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు సవాల్‌గా మారాయి. దేశవ్యాప్తంగా 2019-20 నుంచి 2022-23 మధ్య దాదాపు 34.30 లక్షల మంది విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరారు. అయితే, 16.4 లక్షల మందికి, అంటే 47.7 శాతం మంది విద్యార్థులు మాత్రమే ప్లేస్‌మెంట్‌లో విజయం సాధించటం గమనించాల్సిన అంశం.

ఏఐసీటీఈ మెంబర్ సెక్రెటరీ రాజీవె కుమార్ మాట్లాడుతూ.. ప్రయివేటు ఇన్‌స్టిట్యూట్‌లలో సీట్లు తరచూ ఖాళీగా ఉంటాయని అన్నారు. ప్రత్యేకించి గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఉన్న సంస్థల్లో ఈ పరిస్థితి ఉంటుందని చెప్పారు. టైర్2, టైర్ 3 నగరాల్లో ఉపాధి అవకాశాలను కల్పించటం తాము పరిష్కరిస్తున్న సవాళ్లలో ప్రధానమైనదని వివరించారు. దీని ఫలితంగా విద్యార్థులు ఇంజినీరింగ్ అడ్మిషన్ల కోసం పెద్ద నగరాలకు వెళ్లటాన్ని నిరోధిస్తుందని చెప్పారు. ఫలితంగా.. ఈ నగరాల్లో ఉండే ఇంజినీరింగ్ కాలేజీలలోని సీట్లు భర్తీ అవుతాయని వివరించారు. సమస్యను పరిష్కరించటం కోసం.. బీటెక్‌తో పాటు బీబీఏ, బీసీఏ వంటి అదనపు ప్రోగ్రామ్‌లను ఆఫర్ చేస్తున్న గ్రామీణ ప్రాంతాల్లోని ఇన్‌స్టిట్యూషన్లను ప్రోత్సహించటానికి, కోర్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఏఐసీటీఈ స్కాలర్‌షిప్‌లను ప్రవేశపెడుతన్నదని రాజీవె కుమార్ చెప్పారు



ప్రజా ప్రభుత్వం అంటే పలాయనం చిత్తగించడమేనా?

మాజీమంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా ప్రభుత్వం అంటే పలాయనం చిత్తగించడమేనా? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ప్రశ్నించారు. బకాయిలు చెల్లించాలని కాంట్రాక్టర్లు సచివాలయానికి వస్తే ఎందుకు పోలీసులను అడ్డు పెట్టుకొని వెనుక గేటు నుంచి వెళ్లిపోయారు. ఎందుకు ముఖం చాటేశారు? అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కమిషన్ల కక్కుర్తి సచివాలయం సాక్షిగా బయటపడిందని విమర్శించారు. తమ పెండింగ్ బిల్లులపై సర్పంచ్‌లు రోడ్డెక్కినా కాంగ్రెస్ ప్రభుత్వం కరుణించడం లేదు ..కానీ కమీషన్ల కు ఆశపడి మంత్రులు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైనం కాంట్రాక్టర్ల సచివాలయంలో చేసిన ఆందోళనతో నిరూపితమైందని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ. 6 వేల కోట్ల రూపాయలు బాకీ పడిందనీ, చెప్పులు అరిగేలా తిరుగుతున్నా ఆ బకాయిలు చెల్లించేందుకు



ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల తరహాలోనే ఉద్యోగులు కూడా తమ బకాయిలు తాము పొందేందుకు కమిషన్లు ఇవ్వాల్సిందేనా? బకాయిలు చెల్లించాలంటూ కొందరు సెల్ఫీలు తీసి వీడియోలు పెడితేనో, కోర్టులకు వెళ్తేనో ఉద్యోగుల బకాయిలు చెల్లిస్తున్నారే తప్ప నిబంధనల ప్రకారం రావాల్సిన వాటిని కూడా పెండింగ్‌లో పెడుతున్నారని తెలిపారు. సచివాలయంలోని ఆర్థిక మంత్రి ఛాంబర్ ముందు చేసిన ధర్నా ఆ లంచాల ఆరోపణలు నిజమే అని నిరూపించిందన్నారు. 20 శాతం కమిషన్ తీసుకుంటున్నారంటూ కాంట్రాక్టర్లే స్వయంగా సచివాలయానికి వచ్చి ధర్నా చేయడం గతంలో కనీ విని ఎరుగని ఘటన. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టకు మాయని మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే స్కాములు, కమిషన్ల ప్రభుత్వమని మరోసారి రుజువు అయిందని తెలిపారు. రాహుల్ గాంధీ తాను చెప్పే నీతి సూత్రాలపై ఏమాత్రం నమ్మకం ఉన్నా తక్షణమే సచివాలయంలో కాంట్రాక్టర్లు మంత్రులపై చేసిన అవినీతి ఆరోపణలపై స్పందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు చేస్తున్న తీవ్రమైన అవినీతి ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు సుమోటోగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి వేదిక మీద కాంగ్రెస్ అవినీతిని సాక్ష్యాధారాలతో సహా నిరూపించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దిన మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకపోవడం అమానుషమనీ, తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థిక శాఖ నుంచి జరిగిన అన్ని చెల్లింపుల పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ లెక్క తేలిపోద్ది...

ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను చూసి ఎగిరెగిరి పడుతున్న బీజేపీ లెక్క రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తేలిపోద్దని కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చెప్పారు. ఈ ఫలితాలతోనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తామంటూ కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇంకా పదేండ్లుగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాకుండా కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు అడ్డుపడుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి నిధులు రాకుండా వారు



అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఎనిమిది స్థానాలను దక్కించుకుందని గుర్తు చేశారు. అంత మాత్రనా బీజేపీ అధికారంలోకి వచ్చిందా?తెలంగాణలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ 103 సీట్లలో డిపాజిట్ కోల్పోయిందని తెలిపారు. 2023లో 68 స్థానాల్లో పార్టీకి డిపాజిట్ రాలేదన్నారు. బీఆర్ఎస్ నేతల కేసులను కాపాడుతూ ఆ పార్టీ లబ్ది పొందుతుందని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందం వల్లే ఆ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కమలం పార్టీ గెలుచుకుందని విమర్శించారు. బీజేపీ ఎంపీలు ఏనాడూ తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి మాట్లాడలేదన్నారు. పబ్లిసిటీ కోసం లిక్కర్ డాన్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు.



నేడు హైదరాబాద్‌లో 'ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్

హాజరు కానున్న కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మత్స్య రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి శనివారం హైదరాబాద్‌లో ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0 మత్స్య విభాగం ఆధ్వర్యంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్‌పీ. సింగ్ బఘేల్ హాజరు కానున్నారు. చేపలు, రొయ్యల పెంపక రంగంలో అంకుర సంస్థలకు, ఈ-కామర్స్ అవకాశాలపైనా ఈ సమావేశంలో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోనున్నారు. చేపలు పట్టే వృత్తికి సంబంధించిన సేవలు, వనరుల వినియోగంపై రూపొందించిన నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం (ఎన్‌ఎఫ్‌డీపీ) మొబైల్ యాప్‌ను ఈ కాన్‌క్లేవ్‌లో ఆవిష్కరించనున్నారు. 'ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0'ను కూడా ఈ సందర్భంగా ప్రకటించనున్నారు. మత్స్య రంగంలో సాంకేతిక మార్పులను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఈ రంగంలో ఆసక్తి ఉన్న నూతన వాణిజ్య సంస్థలను గుర్తించడంతోపాటు వాటికి అవసరమైన మద్దతును అందించడానికి సమావేశం తోడ్పడనుంది.

వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

డీహెచ్ డాక్టర్ రవీందర్ నాయక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆయన 33 జిల్లాల వైద్యారోగ్యశాఖ అధికారులు (డీఎంహెచ్ఓలు)తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటల పాటు ర్యాపిడ్ రెస్పాన్స్ టీంను జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆశా, ఏఎన్ఎం, అంగన్ వాడీ వర్కర్ల వద్ద ఓఆర్ఎస్‌ను అందుబాటులో పెట్టాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఐవీ ఫ్లూయిడ్స్ తదితర అత్యవసర మందులున్నాయో? లేదో? అనే విషయాలను పరిశీలించాలని కోరారు. వేడి పెరగడంతో వచ్చిన వ్యాధుల వివరాలను ఏ రోజుకు ఆ రోజు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ కోసం అన్ని క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కోరారు.



ఎల్ఐసీ అత్యంత బలమైన బ్రాండ్

- బీమా రంగంలో ప్రపంచంలోనే 3వ స్థానం
- విలువలో ఎస్‌బీఐ లైఫ్‌కు 76వ ర్యాంక్ : బ్రాండ్ ఫైనాన్స్ రిపోర్ట్

ముంబయి : ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ప్రపంచంలోనే బీమా రంగంలో మూడో అత్యంత బలమైన కంపెనీగా గుర్తింపును పొందింది. బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్ (బీఎస్ఐ)లో 100కు గాను 88 స్కోర్ పొందినట్టు బ్రాండ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ 100 రిపోర్ట్-2025లో వెల్లడించింది. పోలాండ్‌కు చెందిన పీజడ్‌యూ సెక్యూర్ 94.4 బీఎస్ఐ స్కోర్‌తో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత చైనా లైఫ్ ఇన్సూరెన్స్ 93.5 బీఎస్ఐ స్కోర్‌తో రెండో స్థానంలో ఉంది. మూడో స్థానంలో భారత బీమా దిగ్గజం ఎల్ఐసీ నిలవడం విశేషం. బ్రాండ్ ఫైనాన్స్ రిపోర్ట్ ప్రకారం..

బ్రాండ్ విలువ ప్రకారం మాత్రం ఎల్ఐసీ 12వ స్థానంలో అత్యంత విలువైన బీమా బ్రాండ్‌గా నిలిచింది. ఇందులో ఎస్‌బీఐ లైఫ్ 76వ ర్యాంక్‌ను పొందింది. గ్లోబల్ టాప్ 100లో ఈ రెండు భారత కంపెనీలు మాత్రమే చోటు దక్కించుకున్నాయి. అధిక రాబడి, మెరుగైన ఫలితాలు, పెరుగుతున్న వడ్డీ రేట్లు, లాభదాయకత పరంగా 2025లో టాప్ 100 బీమా కంపెనీల బ్రాండ్ విలువలో 9 శాతం పెరిగింది. అన్ని రకాల బీమా ఉత్పత్తులకు డిమాండ్ పెరగడంతో అగ్రశ్రేణీ బీమా బ్రాండ్‌ల మార్కెట్ క్యాపిటలైజేషన్ పెరిగింది. ఆర్థిక పునరుద్ధరణ, సానుకూల మార్కెట్ సెంటిమెంట్ ఈ రంగంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలపరిచాయి. వ్యూహాత్మక విలీనాలు, కొనుగోళ్లు, సాంకేతిక పురోగమనాలు పరిశ్రమ వృద్ధిని వేగవంతం చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఎల్ఐసీ నికర లాభాలు 17 శాతం పెరిగి రూ.11,056 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.9,444.42 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ3లో ముఖ్యంగా ఉద్యోగుల వ్యయాలు తగ్గడంతో ప్రధానంగా నిర్వహణ వ్యయాలు తగ్గి సంస్థ మెరుగైన లాభాలకు దోహదం చేశాయి.



30వేల మందికి విదేశాల్లో ఆస్తులు

- విలువ రూ.29వేల కోట్లు



న్యూఢిల్లీ : దేశంలోని 30,000 పైగా పన్ను చెల్లింపుదారులు తమకు విదేశాల్లో ఆస్తులు ఉన్నట్లు వెల్లడించారని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్స్ (సీబీడీటీ) వెల్లడించింది. వారు మొత్తంగా రూ.29,000 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారని పేర్కొంది. పన్ను చెల్లింపుదారులను క్లీన్‌గా మార్చడానికి సీబీడీటీ ప్రచారాన్ని ప్రారంభించిన తర్వాత 30,000 మంది పన్ను చెల్లింపుదారులు రూ.29వేల కోట్లకు పైగా విదేశీ ఆస్తులను ప్రకటించారు. అదే విధంగా కొత్తగా 6,734 మంది నివాసితులు తాము ప్రవాసేతరులుగా ప్రకటించుకున్నారు. దీంతో అదనంగా రూ.1,090 కోట్ల విదేశీ ఆదాయం లెక్కల్లోకి వచ్చిందని వెల్లడించింది. పన్ను చెల్లింపుదారులు విదేశాల్లో సగటున రూ.1 కోటి విలువ చేసే ఆస్తిని కలిగి ఉన్నారు. 2018 నుండి విదేశీ బ్యాంకు ఖాతాల వివరాలు, వాటిలోని బ్యాలెన్స్, డివిడెండ్‌లు, స్వీకరించిన వడ్డీ, స్థూల చెల్లింపులతో కూడిన సమాచారాన్ని సీబీడీటీ సమీకరిస్తోంది. విదేశాల్లో భారీగా ఆస్తులు కలిగిన 19,500 మందికి ఐటీ శాఖ ఇమెయిల్ ద్వారా నోటీసులను పంపించింది. వారి ఆస్తులను వివరాలను వెల్లడించాలని కోరిన విషయాన్ని తెలిపింది.

క్యాస్ట్రోల్‌కు షారుఖ్ ఖాన్ కొత్త ప్రచారం

న్యూఢిల్లీ : ప్రముఖ లూబ్రికెంట్ క్యాస్ట్రోల్ ఇండియాకు బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ ప్రచారం చేయనున్నారు. ఇంజిన్ వేడెక్కకుండా అత్యుత్తమ మూడు రెట్ల రక్షణను అందించడానికి రూపొందించిన నూతన క్యాంపెయిన్‌లో ఆయన పాల్గొంటారని ఆ కంపెనీ తెలిపింది.

10 రోజులు ఆఫీసుకు రావాల్సిందే

- ఉద్యోగులకు ఇన్ఫీ ఆదేశాలు

బెంగళూరు : నెలలో 10 రోజులు తప్పకుండా ఆఫీసుకు రావాల్సిందేనని దేశంలోనే రెండో అతిపెద్ద టెక్ కంపెనీ ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసింది. కరోనా తర్వాత ఐటి సంస్థలు ఇంటి వద్ద నుంచి పని సౌలభ్యాన్ని కల్పించాయి. ఇప్పటికీ అనేక సంస్థలు హైబ్రిడ్ పద్ధతిని అవలంభిస్తున్నాయి. వారానికి కనీసం రెండు, మూడు రోజులైనా కార్యాలయాలకు వచ్చి పని చేయాల్సిందేనని స్పష్టం చేస్తున్నాయి. దిగ్గజ సంస్థలు టీసీఎస్, విప్రో సంస్థలు దాదాపు ఆఫీసుకు రావడాన్ని తప్పనిసరి చేశాయి. ఇన్ఫోసిస్ కూడా గతంలో తమ ఉద్యోగులకు ఇలాంటి సూచనే చేసినప్పటికీ పూర్తిగా ఫలించలేదు. దీంతో ఓ దశలో ఉద్యోగులు వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసుకు రావాలని ఆదేశించింది. తాజాగా మార్చి 10 నుంచి నెలకు 10 రోజుల తప్పనసరి చేసిందని తెలుస్తోంది.

వంద రైల్వే స్టేషన్లలో స్విగ్గీ డెలివరీ సేవలు

న్యూఢిల్లీ : ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ తాజాగా ఐఆర్‌సీటీసీతో కలిసి మరిన్ని స్టేషన్లకు తన సేవలను విస్తరించింది. 20 రాష్ట్రాల పరిధిలోని 100 స్టేషన్లల్లో ఫుడ్ డెలివరీ సేవలను అందించనున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. రానున్న రోజుల్లో మరిన్ని చోట్ల ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తామని స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ వైస్ ప్రెసిడెంట్ దీపక్ మాలూ తెలిపారు. రైల్వే ప్రయాణికులకు ఆహార పదార్థాలను అందించేందుకు ఐఆర్‌సీటీసీ 2024 మార్చిలో తొలిసారి స్విగ్గీ ఒప్పందం కుదుర్చుకుంది. మరో ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో కూడా రైల్వే స్టేషన్లలో ఇదే తరహా సేవలను అందిస్తోంది.

లెక్సస్ కొత్త ఎల్‌ఎక్స్ 500డి

బుకింగ్స్ షురూ..

న్యూఢిల్లీ : ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ లెక్సస్ ఇండియా తన కొత్త ఎల్‌ఎక్స్ 500డిల కోసం బుకింగ్స్‌ను తెరిచినట్లు ప్రకటించింది. 3.3 లీటర్ వి6 ట్విన్ టర్బో డీజిల్ ఇంజిన్ కలిగిన ఈ కారు అర్బన్ వేరియంట్ ఎక్స్‌షోరూం ధరను రూ.3 కోట్లుగా నిర్ణయించింది. మరో వేరియంట్ ఓవర్‌ట్రైల్ ధరను రూ.3.12 కోట్లుగా ప్రకటించింది. దీనికి గరిష్టంగా ఎనిమిదేండ్లు లేదా 1.60 లక్షల కిలోమీటర్ల వరకు వారంటీ అందిస్తున్నట్టు పేర్కొంది.



టొయోటా నుంచి హైలక్స్ బ్లాక్ ఎడిషన్

బెంగళూరు : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) కొత్తగా హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను శుక్రవారం భారత మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.37.90 లక్షలుగా నిర్ణయించింది. ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రత, ప్రీమియం సౌకర్యాలతో దీన్ని డిజైన్ చేసినట్లు ఆ కంపెనీ తెలిపింది. 2.8 లీటర్ ఫోర్ సిలిండర్ టర్బో డీజిల్ ఇంజిన్‌ను ఇందులో ఉపయోగించింది. ఆధునాతన భద్రత కోసం ఇందులో ఏడు ఎస్ఆర్ఎస్ ఎయిర్‌బ్యాగ్‌లను అమర్చింది.

వారాంతం మార్కెట్లలో ఊగిసలాట

ముంబయి : వరుసగా రెండు రోజులు లాభాల్లో సాగిన మార్కెట్లకు మళ్లీ వాణిజ్య యుద్ధ భయాలు పట్టుకున్నాయి. వారాంతం సెషన్‌లో తీవ్ర ఊగిసలాట మధ్య తుదకు నష్టాలు చవి చూశాయి. శుక్రవారం సెషన్‌లో బిఎస్ఇ సెన్సెక్స్ 7.51 పాయింట్లు తగ్గి 74,333కు పడిపోయింది. ఇంట్రాడేలో 246 పాయింట్లు లాభపడిన సూచీ.. మధ్యాహ్నం సమయంలో అమ్మకాలను ఎదుర్కొంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 7.80 పాయింట్లు పెరిగి 22,552 వద్ద ముగిసింది. ఈ సూచీ ఇంట్రాడేలో 89 పాయింట్లు రాణించింది. సెన్సెక్స్-30లో జొమాటో, ఇండస్ఇండ్ బ్యాంక్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టైటాన్, పవర్ గ్రిడ్, హెచ్‌యూఎల్, టెక్ మహీంద్రా సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ తదితర స్టాక్స్ అధిక నష్టాలను చవి చూశాయి. గురువారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 2,377.32 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు.

సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంచుకోవాలి

- గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి



నవతెలంగాణ-ధూల్‌పేట్

అడ వారు, అడ పిల్లలు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంచుకోవాలని గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధన లక్ష్మి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. పిల్లలకు స్కూల్ స్థాయి లో నుండే ఈ పోటీ ప్రపంచంలో రాణించేలా విద్యతో పాటు ఆత్మ స్థైర్యాన్ని పెంచాలి. ప్రధానం గా మహిళలు ఇంట్లో పిల్లలు మంచి అలవాట్లు అలవర్చుకునేలా చూడాలన్నారు.

సమాజంలో ఆడపిల్లలు భయపడే రోజులు పోవాలి

- డాక్టర్ డీకే వీణ, స్పీచ్ పెథాలజిస్ట్ అండ్ ఆడియాలజిస్ట్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఒక ఆడపిల్ల జీవితమంతా ఆంక్షలతో కూడి ఉంటుంది. ఎన్నో ఆంక్షలు, ఎన్నో అవమానాలు, ఎన్నో ఆధిపత్యాలు. అవన్నీ దాటుకొని అవకాశాల కోసం ఇప్పుడిప్పుడే బయటికి వస్తుంటే, కొంతమంది క్రూరమృగాలకు, వారి అరాచకాలకు బలి అవుతున్నారు. ఆడపిల్లగా పుడితే అదృష్టంగా భావించే రోజులు పోయి, ఆడపిల్ల పుడితేనే భయపడేంత దుస్థితికి దిగజారిన సమాజంలో, జీవిస్తున్నామని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నాం. సమాజంలో ఆడపిల్లలు భయపడే రోజులు పోయి, భయపెట్టే రోజులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని డాక్టర్ డీకే వీణ అన్నారు.



మహిళలూ మీకు జోహార్లు..

- అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-సిటీబ్యూరో

లాలించే అమ్మగా.. ఆప్యాయతను పంచే సోదరిగా.. జీవితాంతం తోడుండే సహచరిగా.. ఇలా ఎన్నో పాత్రలు పోషిస్తూ.. సృష్టికి ప్రతి రూపంగా నిలుస్తున్నారు మహిళలు. ఎన్నో కష్టాలు, బాధలను తట్టుకుంటూ ముందుకు సాగుతున్నారు. అందివచ్చిన అవకాశాలను సద్వి నియోగించుకుంటూ.. వ్యాపారం, రాజకీయం, విద్య, వైద్యం, ఉద్యోగం, క్రీడలు, సామాజిక, సేవా రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. అటు కుటుంబానికి, ఇటు వృత్తికి సమాన ప్రాధాన్యతనిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్నారు. పురుషులు మాత్రమే చేయగల రనే భావనను పటాపంచలు చేస్తూ.. అవలీలగా అన్ని పనులను చేయగలమని మహిళలు నిరూపిస్తున్నారు. తమదైన శైలిలో అన్ని రంగాల్లోనూ రాణిస్తూ పురుషులతో పోటీపడుతున్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం.



1857 సమ్మెకు గుర్తుగా మహిళా దినోత్సవం..

1857లో జరిగిన సమ్మెకు గుర్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు. శాంతి, సమాజ పురోగతి, మానవ హక్కుల పూర్తి వినియోగం, ప్రాథమిక హక్కుల పరిరక్షణ లాంటివి సాధ్యమవ్వడానికి మహిళల ప్రమేయం కీలకమని గుర్తించారు. మహిళలను ప్రోత్సహించి వారికి సమాన హోదా కల్పించేందుకు 1910లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మహిళల కంటూ ఓ ప్రత్యేక రోజును కేటాయించారు.

అన్ని రంగాల్లోనూ మహిళల హవా

మహిళలు వేగంగా దినదినాభివృద్ధి చెందుతున్నారు. దశాబ్దం క్రితం మహిళలకు నేటి మహిళలకు ఎంతో వ్యత్యాసం ఉంది. నేడు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ దూసుకెళ్తున్నారు. ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లోనూ కీలక పాత్ర పోషిస్తూ పురుషులతో సమానంగా సత్తా చాటుతున్నారు. అంతరిక్షం, విమానయానం, మెట్రో, క్రీడలు లాంటి సాహసోపేత రంగాల్లోనూ మహిళా శక్తి పెరుగుతోంది.

పురుషులతో సమానంగా పోటీ..

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతూ అన్ని రంగాల్లో తమదైన శైలిలో సత్తా చాటుతున్నారు. అవని నుంచి అంతరిక్షం వరకూ ప్రతీ చోట తమ దైన ముద్ర వేస్తూ ముందుకెళ్తున్నారు. పలుచోట్ల లింగ వివక్ష ఆనవాళ్లు ఉన్న ఘటనలు నేటికీ వెలుగు చూస్తూనే ఉన్నా.. అవేమీ లెక్క చేయ కుండా ముందుకు సాగుతున్నారు. సామాజికం గా వెనుకబాటును తరిమికొట్టే శక్తిగా మహిళా లోకం స్వశక్తమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడు తున్నారు. సమాజ నిర్మాణంలో సగ భాగమైన స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలం. ఈ నినాదంతో ఐక్యరాజ్య సమితి ప్రతి ఏటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. సామాజికాభివద్ధిలో మహిళల శ్రమకు సరైన ప్రాధాన్యత లేకపోతే సమాజం అభివద్ధి చెందదని పలువురి సామాజికవేత్తల అభిప్రాయం.

మహిళల కోసం ప్రత్యేక చట్టాలు

మహిళలపై ప్రత్యక్ష, పరోక్ష దాడులు, లైంగిక దాడులను అరికట్టేందుకు, వారి హక్కులను రక్షించడానికి కాలక్రమేణా చాలా చట్టాలు రూపుదిద్దుకున్నాయి. ఈ చట్టాలను ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేస్తే దేశంలో మహిళలపై వివక్ష, లైంగిక దాడులు ఇప్పటికే కనుమరుగయ్యేవి. కానీ నేడు అలా జరగడం లేదు. రోజు రోజుకూ మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వాలు కూడా పట్టించుకోకపోవడంతో అతివల ఆర్తనాదాలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి.

కొన్ని చోట్ల తప్పని వివక్ష

రాజకీయాల్లో మహి ళల కోటా పెరిగినా ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉంది. పదవులు సతులవే.. కానీ పెత్తనం మాత్రం పతులే కొనసాగిస్తున్నారనేది అక్షర సత్యం. మహిళలు అన్ని రంగాల్లో మరింత సాధికారిత సాధించాలంటే వారు చైతన్యవంతుల వుతూ మార్పు కోసం మనోధైర్యంతో ముందడు గు వేస్తేనే ఇది సాధ్యమవుతుందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికీ తప్పని కష్టాలు

గర్భస్థ శిశువు దశ నుంచి వద్ధాప్య దశ వరకూ మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. అమ్మ కడుపులోనే తొలి గండాన్ని దాటలేకపోతున్న ఆడ బిడ్డలు కొందరుండగా.. భూమ్మీదకు వచ్చాక జీవితాంతం బాధ పడుతున్నవారు ఎందరో ఉన్నారు. ఎదిగే వయస్సులో ఇంట్లో వ్యత్యాసం, ఎదిగాక ప్రేమ పేరుతో వేధింపులు, అంగీకరించకపోతే దాడులు, పని చేసే ప్రదేశంలో తోటివారు, పెండ్లయ్యాక అత్తింటివారి వేధింపులు.. ఇలాంటి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి నేడు కనిపిస్తోంది. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేసి చట్టాలపై అవగాహన కల్పిస్తే ఈ పరిస్థితుల నుంచి మహిళలకు కొంత వరకైనా విముక్తి కలిగే అవకాశం లేకపోలేదు. స్త్రీ, పురుషులకు సమానమైన వేతనాలు, మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మహిళా ఎంపవర్ ముఖ్యం

- డాక్టర్ కీర్తనా యాదవ్, అనస్థీషియా



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. మహిళా సాధికారత ఉంది. ఉన్నత చదువులు, ఉద్యోగాలు, రాజకీయాలు, వ్యాపారాల్లోనూ మహిళలు రాణిస్తున్నారు. మహిళలు అన్ని రంగాల్లో నిలదొక్కుకుని పురుషులతో సమా నంగా సంపాదిస్తున్నా.. ఫైనాన్షియల్‌గా మ్యానేజ్ చేయ లేకపోతున్నారు. చివరికి భర్త, తల్లిదండ్రులు, బంధువుల మీద ఆధార పడా ల్సి వస్తోంది. మహిళా ఎంపవర్ చాలా ముఖ్యం.

మహిళలు ఇండిపెండెంట్‌గా ఉండాలి



ఐ.విజయకుమారి, విద్యాధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

మహిళలకు సెల్ఫ్ మోటివేషన్ ముఖ్యం. ఎవరిపైనా ఆధారపడకుండా ఇండిపెండెంట్‌గా ఉండాలి. ఫ్యామిలీ వీక్‌నెస్‌ను స్ట్రెంత్‌గా మార్చుకుని ముందుకు సాగాలి. చదువును మధ్యలోనే ఆపేసి ఇప్పటికీ అక్కడక్కడ చైల్డ్ మ్యారేజెస్ చేస్తున్నారు. ఉన్నత చదువులు చదివితే ఎప్పటికీ ప్రమోషన్ లాగా ఉంటుంది. మహిళలు అన్ని రంగాల్లోనూ మరింత రాణించాల్సిన అవసరం ఉంది. మహిళలు ఉన్నత చదువులతో అన్ని రంగాల్లో రాణించాలి.

ఒక్క రోజు సంబురాలేమీ వద్దు..

డాక్టర్ ఉమాగౌరీ, డీఎంఅండ్‌హెచ్‌ఓ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా



మహిళలకు ప్రత్యేకంగా దినోత్సవాలు, ఒక్క రోజు సంబురాలేమీ వద్దు. మమ్మల్ని మహిళలుగా ఉండనిస్తే చాలు. మమ్మల్ని మహిళలు అని గొప్పగా చూడొద్దు.. చిన్న చూపూచూడొద్దు. మమ్మల్ని గాయపర్చకుంటే చాలు. మేం పుట్టగానే అబ్బో ఆడపిల్ల అనే వేడుకలొద్దు.. అయ్యో ఆడ పిల్ల అనే నిట్టూర్పులూ వద్దు. మమ్మల్ని పుట్టని స్తే చాలు. సమాజంలో మహిళల్ని మహిళ్లలా చూసి గౌరవిస్తే చాలు. మహిళలకు వారి పని వారు చేసుకునే సత్తా ఉంది. ప్రతి క్షణం ఒకరు ఎక్కువ.. ఒకరు తక్కువ అనే తారతమ్యాల్లేకుండా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

ఉప్పుగూడలో స్థానిక సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఉప్పుగూడలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. లక్ష్మమ్మ, ఎల్.కోటయ్యలు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పార్టీ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పుగూడ, అరుంధతి నగర్, సాయిబాబా నగర్ ప్రాంతాలలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఎంతో మంది అర్హులైన వాళ్లకి ఇండ్ల సమస్య పెన్షన్ల సమస్య ఉందని, స్థానికంగా స్ట్రీట్ లైట్ల స్తంభాలకు కరెంటు షాక్ సమస్య ఉందని స్థానికులు పార్టీ బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప్పుగూడ, అరుంధతి నగర్, సాయిబాబా నగర్ ప్రాంతాలలో ఎంతోమంది పేదలు రోజు కూలీలు ఇండ్లలో పనిచేసే వాళ్లు, అసంఘటిత రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో నివసిస్తున్నారన్నారు. ఉప్పుగూడలో చాలా ఏండ్లుగా పెండింగ్ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య మీద పలు దపాలుగా ఎమ్మార్వో, కలెక్టర్ స్థాయిలో ధర్నా, ర్యాలీలు ఉద్యమాలు నిర్వహించామని ఐనా సమస్యలు పరిష్కారించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉప్పుగూడ సభ్యులు శంకర్, లక్ష్మమ్మ కవిత, చంద్రకళ, కే. చంద్రకళ, ఎం.సావిత్రి, స్వరూప, సత్యవతి, మున్నావి, కురుమమ్మ, శ్రీశైలం, సంధ్య, సత్తయ్య తదితరులున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ డైరెక్టరెట్‌ను ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పని చేస్తున్న అర్హత కలిగిన నర్సింగ్ ఆఫీసర్‌లందరికీ ప్రమోషన్‌లు కల్పించా లని తెలంగాణ గెజిటెడ్ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సుజాత రాథోడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్యశాఖ నర్సింగ్ డైరెక్టరెట్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నర్సింగ్ డైరెక్టరెట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని మెడికల్ కాలేజీలు, అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగిన నర్సింగ్ సిబ్బంది ఉండేటట్లు నర్సింగ్ రిక్రూమెంట్ చేయాలన్నారు. ఎన్నో ఖాళీ పోస్టులు ఉన్నాయని వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న నర్సింగ్ ఆఫీసర్స్ అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికులకు రూ.26 వేల వేతనం చెల్లించాలి

తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు గత ప్రభుత్వం టెండర్ షెడ్యూల్‌లో జీవో మెన్షన్ చేసినప్పటికీ జీవో ప్రకారం జీతాలు ఇవ్వకుండా అతి తక్కువ జీతాలు ఇస్తూ గత మూడేండ్లుగా కార్మికులను శ్రమదోపిడికి గురి చేయడం జరిగిందని, వారికి కనీస వేతనాల చట్టం ప్రకారం నెలకు జీతం రూ.26వేలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రుల కార్మికుల సమస్యలపై ప్రభుత్వం చొరవ తీసుకుని రాబోయే టెండర్లలో వీరికి కనీస వేతనాలు, కార్మిక చట్టం ప్రకారం రావాల్సిన సెలవులు అమలు చేయాలని, అధికారుల వైఫల్యాన్ని అడ్డం పెట్టుకుని కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారం కార్మికులకు తక్కువ జీతాలు చెల్లించి శ్రమను దోచుకుంటున్నారన్నారు. వెంటనే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.లక్ష్మీబాయి, ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం, కార్మికులు వినోద, రాజేశ్వరి, మంజుల, సంపూర్ణ, రేణుక తదితరులున్నారు.

స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటడమే అసలైన మహిళా దినోత్సవం

- సైబర్ క్రైమ్ మహిళా అధికారి వాణి ప్రసాద్
- భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్స్ మహిళా విభాగం



నవతెలంగాణ-ముషీరాబాద్

స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటడమే అసలైన మహిళా దినోత్సవం అని సైబర్ క్రైమ్ మహిళా అధికారి వాణి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిపారు. మహిళలు తమ ఆటపాటలతో రాణించారు. ఈ వేడుకలకు సైబర్ క్రైమ్ మహిళా అధికారి వాణి ప్రసాద్, కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ జమిలి సుజాత, రాష్ట్రపతి అవార్డు గ్రహీత క్రీడాకారిణి స్వాతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని విభాగాలలో రాణించి మహిళా శక్తిని ప్రపంచానికి చాటినప్పుడే అసలైన మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకోవాలని కోరారు. మహిళల శక్తి స్వరూపాలై అన్యాయాన్ని అధర్మాన్ని ఎదిరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు కేఎస్ సుఫల, సెక్రటరీ తులసి పద్మజ, ట్రెజరర్ రోహిణి, వైస్ ప్రెసిడెంట్ జెమిలి అనురాధ ,వరద సుబ్బలక్ష్మి, అరుణా, విజయ లక్ష్మి ,పద్మ, రేణుక, భాగ్యనగర్ బ్రాంకర్స్ గ్రూప్ అధ్యక్షులు టీఎస్‌వీ. ప్రసాద్ సెక్రెటరీ తులసి కృష్ణమూర్తి, ట్రెజరర్ వరద రాజయ్య మహిళా విభాగం కన్వీనర్ లక్ష్మణ కుమార్, జాయింట్ ట్రెజరర్ జేపీ సుధాకర్, తదితరులున్నారు.

ఘనంగా 'సెలబ్రేటింగ్ ఉమెన్ హుడ్' ఛాయాచిత్ర ప్రదర్శన



నవతెలంగాణ-ధూల్‌పేట్

తెలంగాణ నేల సాంస్కృతిక సింగిడి అని, సామాన్యుల జీవితాలలోని విభిన్న కోణాలను తన కెమెరా కన్నుతో బంధించే వైవిధ్యమైన ఫోటోగ్రాఫర్ కందుకూరి రమేశ్ అని సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.విప్లవ దత్ శుక్లా అభినందించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిటీ కాలేజీలో 'సెలబ్రేటింగ్ ఉమెన్ హుడ్' పేరిట ఏర్పాటు చేసిన రమేశ్ బాబు ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు దశా బ్దాలుగా జర్నలిస్టు, రైటర్, ఫోటోగ్రాఫర్‌గా బహుము ఖీనంగా కృషి చేస్తున్న రమేశ్ సామాన్యశాస్త్రం పేరుతో తీస్తున్న చిత్రాలతో సామాన్యులను సెలబ్రిటీలుగా నిలబెట్టాయన్నారు. పేద ప్రజలే సాంస్కృతిక సంపన్నులని కం దుకూరి రమేశ్ బాబు ఫోటోలు చాటి చెబుతున్నాయ న్నారు. ఐక్యూఏసి కన్వీనర్ డాక్టర్.నీరజ మాట్లాడుతూ.. శ్రామిక మహిళల ఆత్మగౌరవం, ప్రతిఘటనాత్మక దృష్టి రమేశ్ బాబు చిత్రాల్లో దర్శనమిస్తుందన్నారు. తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్. కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. తెలంగాణ గ్రామీణ మహిళల వస్త్రధారణ, సహజ సిద్ధమైన అలంకరణ, ఆభరణ విశేషాలు తదితర అంశాల ను రమేశ్ బాబు అత్యంత సూక్ష్మంగా తన ఛాయా చిత్రాల్లో పొందుపరిచారన్నారు.



ఆంగ్ల ఆచార్యులు డాక్టర్.శ్రీకాంత్ మాట్లాడుతూ.. రమేశ్ బాబు చిత్రాలు అనేక కథలు చెప్తా యని, కవిత్వానికి ఛాయా చిత్ర రూపమే అతని ఫొటోగ్రఫీ అన్నారు. తెలంగాణ గ్రామీణ ప్రజలు సాంస్కృతిక రాయబారులనీ, సామాన్యుల బతుకుల్లోని అసామాన్య కళాతత్వాన్ని విశ్వానికి తెలియజేయాలనే సంకల్పంతోనే పాత్రికేయుడిగా రచయితగా ఉన్న తాను ఫోటో గ్రాఫర్ గా మారినట్లు కందుకూరి రమేశ్ బాబు తెలియ జేశారు.

బోధన బోధనేతర సిబ్బంది అత్యంత ఆసక్తిగా ప్రదర్శన తిలకించి రమేష్ బాబును అభినందిం చారు. చాయా చిత్ర ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ గ్రామీణ మహిళల జీవన స్ఫూర్తిని చాటి చెప్పే ప్రదర్శన నిర్వహించడం బాగుందని విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

విద్యతోనే అభివృద్ధి..

ఆర్.రోహిణి, డీఈవో, హైదరాబాద్

మహిళ విద్యావంతురాలు అయినప్పుడు కుటుంబంతో పాటు దేశం అభివృద్ధి చెందుతుంది. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలి. అప్పుడే వాళ్లు పురుషులతో సమానం గా సమాజంలో గౌరవంగా జీవించగలుగు తారు. అన్నింట్లో మహిళలు స్వతహాగా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను కల్పించినప్పుడే మహిళ సాధికారతకు అవకాశం ఏర్పడు తుంది.



ప్రతిఒక్కరికి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు.

'శ్రామిక మహిళల పోరాటాలకు చిహ్నం'

సౌత్ సెంట్రల్ జోన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (తెలంగాణ, ఏపీ, కర్ణాటక) ఉపాధ్యక్షురాలు పి.సుజాత



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రపంచ వ్యాప్తంగా మహిళలు విస్తృతంగా నిర్వహించే రోజు అంతర్జాతీయ మహిళా దినోత్స వమని, ప్రతి సంవత్సరం మార్చి 8న ఎన్నో దేశాలు నిర్వహించే ఈ మహిళా దినోత్సవం దోపిడీతో కూడిన, పెట్టుబడిదారీ వ్యవస్థను సవాలు చేస్తూ మహిళలు ముఖ్యంగా శ్రామిక మహిళలు జరిపిన పోరాటాలకు చిహ్నంగా నిర్వహిస్తారని సౌత్ సెంట్రల్ జోన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (తెలంగాణ, ఏపీ, కర్ణాటక) ఉపాధ్యక్షురాలు పి.సుజాత తెలిపారు. ఓటు హక్కును 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ సోషలిస్టు విప్లవాత్మక మహిళలు అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడాన్ని ప్రారంభించారనే విషయాన్ని గమనంలో ఉంచుకోవడం ముఖ్యమని, ప్రజల విముక్తికి మహిళా విముక్తి అవసరమని, అలాగే మహిళల విముక్తికి ప్రజా విముక్తి అవశ్యకం. పెట్టుబడి దారీ విధానం, పితృస్వామ్య వ్యవస్థపై పోరాడేందుకు మహిళా ఉద్యమం, వామపక్ష ఉద్యమ అవ శ్యకతను మహిళా దినోత్స వానికి పునాదులు వేసిన కమ్యూనిస్టు, కార్మికవర్గ మహిళల చరిత్రను మనం ఈ సందర్భంగా జ్ఞాప కం చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. మహిళలు తమ హక్కులు, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాలను, భవిష్యత్ పోరాటాల కోసం వేసుకున్న ప్రణాళికలను మ నందరం మననం చేసుకోవడానికి ఉద్దేశించిందే అంతర్జాతీయ మహిళా దినోత్సవమన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలంటే విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీ యాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరని, మహిళా సాధికారత అనేది ఒక రోజులో సాధించలేమని, కానీ ప్రతిరోజు ఒక ముందడుగు వేస్తే ఖచ్చితంగా లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. ఈ సందర్భంగా మహిళామణులందరికీ అంతర్జాతీ య మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

బాలికల ఉన్నత విద్యతోనే మహిళ సాధికారత

కాకుమాను శశి శ్రీ, వైద్య ప్రజా ఆరోగ్య అదనపు డైరెక్టర్ (అడ్మిన్) హైదరాబాద్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బాలికల ఉన్నత విద్యతోనే మహిళా సాధికారత సాధ్య పడుతుంది. ఆకాశమే హద్దుగా ఎదిగిన, ఎదుగుతున్న మహిళామణు లను స్ఫూర్తిగా తీసుకుని నేటి విద్యార్థినులు, యువతులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకు అనుగుణంగా క్రమశిక్షణ, పట్టుదల తో లక్ష్యాన్ని చేరుకోవాలని కుటుంబ వ్యవస్థలో తల్లిగా, చెల్లిగా, భార్యగా, కూతురుగా, అత్తగా, కోడళిగా వివిధ పాత్రలతో పాటు కుటుంబ, ఉద్యోగ బాధ్యతలను సైతం సమర్థవంతంగా నిర్వహిస్తున్న మహిళ అన్ని రంగాలను శాసించే స్థాయికి చేరుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభావంతమైన పాత్ర పోషిస్తూ సాధారణ మహిళలు సాధించిన, సాధిస్తున్న విజయాలు, వారి ధైర్యం, ధృఢ సంకల్పం భావి తరాలకు స్ఫూర్తిదాయకమకం. మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. ప్రతినిత్యం ఇంటి పను లతో పాటు ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున్న గృహిణులు తమ ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

విద్యతోనే లక్ష్య సాధన

దుబ్బాక లావణ్య, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, అబిడ్స్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మహిళలు విద్యతోనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మహిళలు ఒత్తిడికి లోనై మానసికంగా ఇబ్బంది పడకుండా స్వయం కృషితో ముందుకు సాగాలన్నారు. పాతకాలంలో కుటుంబ వ్యవస్థలో అన్ని బంధాల విలువ తెలిసేది. సోషల్ మీడియా వల్ల యువత చెడు దారి పట్టే ప్రమాదం అధిక శాతంగా ఉంది. దీనిని యువతి, యువకులు అధిగమించాలి. సినిమాల ప్రభావం కూడా అధికంగా ఉంది. ఒత్తిడిని మానసిక కుంగుబాటును ఎదుర్కొనాలంటే యోగా, ధ్యానం మెడిటేషన్ చేయాలి. మహిళలు ముఖ్యంగా ధైర్యంతో అన్ని సమస్యలను ఎదుర్కోవాలి

ఘనంగా అంతర్జాతీయ జాతీయ మహిళా దినోత్సవం

- సీఐటీయు నగర అధ్యక్షులు జె.కుమార్ స్వామి



నవతెలంగాణ-అంబర్‌పేట

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయు నగర అధ్యక్షులు జె.కుమార్ స్వామి అన్నారు. సీఐటీయు అంబర్‌పేట జోన్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంబర్‌పేట వైభవ్‌కాలనీలో సీఐటీయు ఆఫీసులో సదస్సు నిర్వహించడం జరిగింది. సీఐటీయు అంబర్‌పేట జోన్ కన్వీనర్ జి.రాములు అధ్యక్షత వహించగా ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సీఐటీయు నగర అధ్యక్షులు జె.కుమార్ స్వామి హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే ఆ ఒక్కరోజు మహిళలను గౌరవించి మిగిలిన 364 రోజులు మహిళలను అగౌరవపరిచే విధంగా మహిళలను చిన్నచూపు చూసే విధంగా మహిళలను వంటింటికీ పరిమితం చేసే విధంగా సమాజంలో స్వేచ్ఛగా తిరగకుండా స్వేచ్ఛగా మాట్లాడకుండా మహిళలపై అనేక ఆంక్షలు విధిస్తున్నారని, తన భర్త తనకు ప్రత్యక్ష దైవం అని ప్రచారం చేస్తున్నారని వారు విమర్శించారు. ఆధునిక యుగంలో టెక్నాలజీ విస్తరించి అనేక ప్రయోగాలు చేస్తున్న అనేక రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నా కానీ మహిళలకు పని ప్రదేశాల్లో ఇంట్లో సమాజంలో వేధింపులు తప్పడం లేదని, 75 ఏండ్ల స్వతంత్ర భారతంలో ఇప్పటికీ మహిళలలో అక్షరాస్యత శాతం 50 శాతం నుంచి కూడా లేదని అది కూడా అరకొర చదివేనని వారు వివరించారు. మహిళాలపై వేధింపులకు కఠినమైన చట్టాలు తీసుకువచ్చి మహిళలకు రక్షణ కల్పించినప్పుడే నిజమైన అంతర్జాతీయ దినోత్సవంగా అభివర్ణించాలని చెప్పి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నగర సహాయ కార్యదర్శి కిరణ్మయి, బస్తీల నాయకులు ఆదిలక్ష్మి, మారక్క, రేణుక, సృజన, ఇందిరా, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ అదృశ్యం



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆటో డ్రైవర్ అదృశ్యమైన ఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ నకిరేకల్ ప్రాంతానికి చెందిన పి.సోమయ్య తన భార్య నాగలక్ష్మి ఇద్దరు పిల్లలతో కలిసి ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ విద్యానగర్ టీఆర్టీ కాలనీ కోటర్స్‌లో నివాసం ఉంటు న్నాడు. సోమయ్య ప్రతిరోజు తన ఆటోలో స్కూల్ పిల్లలను ఉదయం సమయంలో వదిలి సాయంత్రం సమయంలో తీసుకురావడం చేసేవాడు. యధా విధిగా ఆటోను తీసుకొని బయటికి వెళ్లిన సోమయ్య గత రాత్రి ఎంత గడిచిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేసిన ఎంతకు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం కుటుంబ సభ్యులు స్థానిక నల్లకుంట పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎల్ఆర్ఎస్ చెల్లింపునకు మార్చి 31వరకు గడువు

- గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్



నవతెలంగాణ- మేడ్చల్

ఎల్ఆర్ఎస్ చెల్లింపునకు మార్చి 31చివరి తేదీ అని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ తెలిపారు. 2020 ఏడాదిలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్ యజమానులు ఈనెల 31లోగా చెల్లిస్తే 25శాతం రాయితీ లభిస్తుందని, ఈ అవకాశాన్ని మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ పరిధిలో 2,440 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇప్పటివరకు కేవలం 35మంది మాత్రమే ఎల్ఆర్ఎస్ చెల్లించారని మిగతావారు గడువులోగా చెల్లించాలన్నారు. ఆస్తి పన్ను సైతం చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆస్తి పన్ను సైతం ఈనెల 31లోగా చెల్లించాలని తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లిస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా నేడు ఉచిత వైద్య శిబిరం

- సీఐఏ ఫేజ్-3 అధ్యక్షుడు మియ్యపురం రమేష్



నవతెలంగాణ - చర్లపల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఫేజ్-3 ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు మియ్యపురం రమేష్ తెలిపారు. శుక్రవారం నవ తెలంగాణతో అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.. ఆర్ఆర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్, డెంటల్ క్యాంపును ఉదయం 10 గంటల ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరవుతున్నారని, ఈ వైద్య శిబిరంలో జనరల్, కార్డియాలజి, గైనకాలజీకి సంబంధించిన పరీక్షలు అందిస్తున్నట్లు వారు తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి : బండారి



- సూర్యనగర్‌లో రూ.15లక్షల నిధులతో
భూగర్భ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ - చర్లపల్లి

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీలో రూ.15 లక్షల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రయినేజీ పనులకు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

డివిజన్ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మల్లాపూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్, మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీవాసులు పద్మారెడ్డి, యాదగిరి, ప్రభాకర్ రెడ్డి, ముత్యాలు, అంజయ్య, సోమిరెడ్డి, దశరథ్, రవీందర్, చిన్న కృష్ణారెడ్డి, వెంకట్ చారి, జనార్దన్, కుందన్, బీఆర్ఎస్ నాయకులు తండా వాసుగౌడ్, ఫైళ్ల ప్రవీణ్, మన్నెం సత్తిరెడ్డి, సంతోష్ యాదవ్, పరమేష్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, ఉస్మాన్, రఘు, సీతాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.


లార్వా నిర్మూలనకు డ్రోన్‌తో మందు పిచికారీ



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి అందులో మస్కిటో లార్వా వృద్ధి చెందకుండా డ్రోన్ సహాయంతో మందు పిచికారి చేశారు. మురుగునీటిలో ఆయిల్ బాల్స్‌ను వేశారు. శుక్రవారం సాకేత్ కాలనీలోని పార్క్ రెసిడెన్సీతోపాటు గోకుల్ రెసిడెన్సి అపార్ట్‌మెంట్ పక్కన గల మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దోమ లార్వా నిర్మూలనలో భాగంగా జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ జగన్, కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటామాలజిస్ట్ డి. రమేష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయిల్ బాల్స్ వల్ల ఆయిల్ మొత్తం నీటిపైన ఒక పొరలాగా ఏర్పడి నీటిలోని లార్వాకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందన్నారు. ఆక్సిజన్ అందకపోవడంతో లార్వా చనిపోతుందన్నారు. దీనివల్ల దోమల బెడద తగ్గి, వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. మధ్యలో ఉన్న నీటిలో మలేరియా సిబ్బంది వెళ్ల లేని ప్రదేశంలో డ్రోన్ సహాయంతో స్ప్రే చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్, అపార్ట్‌మెంట్ వాసులు వినోద్, ప్రసాద్, శ్రీనివాస్, టీవీ.శర్మ ఇన్‌చార్జి ఈఎఫ్ఏ అనిల్, ఎంటమాలజి సిబ్బంది పాల్గొని దోమలతో వ్యాపించే వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను చేపట్టారు.

ఎస్ఆర్‌డీజీ హైస్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన




నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు నాయకత్వంలో ప్రముఖ విద్యా సంస్థ ఎస్ఆర్‌డీజీ హై స్కూల్ ఆవరణలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను వీక్షించి విద్యార్థులను పలువురు అభినందించారు. ఎస్ ఆర్‌డీజీహై స్కూల్ విద్యార్థులు ఎన్నో విభిన్న అంశాలపై ప్రయోగాల రూపంలో ప్రదర్శనలు చేసి వాటిని వివరించారు. ఆర్యభట్ట నుండి సుశ్రుతుడు చేసిన వైజ్ఞానిక కృషిని, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని కండ్లకు కట్టినట్టుగా చూపించారు. భారతదేశంలో జరిగిన అనేక పోరాటాలను, స్వాతంత్ర పోరాటాన్ని ప్రదర్శనలు చేశారు. ఎన్నికల ప్రక్రియను ఓటింగ్ చేసే విధానాన్ని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా నచ్చిన పార్టీకి ఓటు వేయడాన్ని, నల్ల సిరాచుక్కతో సహా ఏర్పాటు చేసి ఆచరణలో చూపించారు. సోషల్ మీడియాతో వచ్చే లాభనష్టాలను ప్రాక్టికల్‌గా చూపించారు. తెలంగాణ పండుగలను, సమ్మక్క సారలమ్మ పోరాట దృశ్యాలను, శ్రీకృష్ణదేవరాయలు ఆస్థానం వైభవాన్ని కండ్లకు నుల కట్టినట్టుగా చూపించారు. పాకిస్తాన్, ఇండియా బోర్డర్‌లో రెండు వైపులా జవాన్లు పోరాట విన్యాసాలను అద్భుతంగా ప్రదర్శించారు. శాస్త్రజ్ఞుల కృషిని, వాళ్ల పట్టుదలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో జీవించాలని, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా నిలవాలని సూచించారు. ప్రతి విషయాన్ని ప్రశ్నించే తత్వంతో విద్యాభ్యాసం చేయాలని, కొత్త విషయాలను కనుక్కొని దానికి సమాధానం పరుచుకుంటూ ముందుకెళ్లాలని చెప్పారు. స్ఫూర్తి గ్రూప్ నాయకులు గద్దల నరసింహారావు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. అంతకుముందు ఈ కార్యక్రమాన్ని డీజీఎం రాధికా రెడ్డి ప్రారంభించారు. రెబ్బాక ప్రశాంతి, ప్రిన్సిపాల్ శోభారెడ్డి విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భాగస్వామ్యులయ్యారు. ప్రిన్సిపాల్ శోభారెడ్డి వందన సమర్పణతో కార్యక్రమం ముగించారు.

అగ్నిప్రమాదానికి గుడిసెలోని వస్తువులు దగ్ధం

- రూ.30వేల నగదు, తులం బంగారం అగ్నికి ఆహుతి



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో దాండ్ల మలయ్య, దాండ్ల సత్తెమ్మ భార్యాభర్తలు గత కొన్నేండ్లుగా గ్రామంలో ఓ పూరి గుడిసెలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కాగా శుక్రవారం ఉదయం మల్లయ్య భార్య సత్తెమ్మ గుడిసెలోని దేవుడి ఫొటో వద్ద దీపం వెలిగించి కూలీ పనుల కోసం బయటికి వెళ్లారు. ప్రమాదవశాత్తు దీపం వల్ల మంటలు గుడిసెకు అంటుకొని గుడిసెలోని బీరువా, రూ.30వేల నగదు, తులం బంగారం, బట్టలు, వస్తువులు, ఇంటి పత్రాలు, ఇతర సామగ్రి మొత్తం పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని సదరు బాధితులు వేడుకున్నారు.

వెల కట్టలేని శ్రమ..

- ఆమెలేని సమాజాన్ని ఊహించలేం



'పట్టు విడవకుండా చేసే ప్రయత్నం చివరికి విజయాన్ని సాధించి పెడుతుంది. అయితే దీనిని ఒక రోజులో సాధించలేం' అని స్వామి వివేకానంద అన్న మాటలు మగువలు నెరవేర్చి చూపారు. అన్నింటా సాధికారిత దిశగా అడుగులు వేసుకుంటూ ముందుకు సాగుతోన్న మహిళలు.. మహిళా దినోత్సవం సాధించుకోవడానికి దశాబ్దాలపాటు పోరాడారు. అలా పోరాడి సాధించుకున్న విజయమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈ సంవత్సరం 2025 మార్చి 8న ఈ దినోత్సవ 113 వసంతాలు పూర్తి చేసుకుంది. మహిళా దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు, హక్కుల కోసం ప్రారంభమైంది.

ప్రతి ఇంట్లో మహిళలు పొద్దున లేచింది మొదలు సాయంత్రం నిద్రపోయే వరకు కుటుంబపరమైన అన్ని పనులు చేస్తూ కుటుంబ సభ్యుల అన్ని అవసరాలను తీరుస్తూ చక్కని ఆహారాన్ని వండి వడ్డిస్తున్నారు. కుటుంబ సభ్యుల అందరి ఆరోగ్యాన్ని కాపాడుతూ, ఆనందాన్ని పంచుతూ ఆయుష్షుని పెంచుతున్నారు. ప్రతి ఇంట్లో స్త్రీలు వెల కట్టలేని శ్రమ చేస్తున్నారు. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజెప్పుతూనే ఉన్నారు. విద్య, వైద్యం, క్రీడలు , ఉద్యోగాలలో, వ్యాపారాలు, రాజకీయాలు, అంతరిక్షం, టెక్నాలజీ, వంటి పలు రంగాల్లో చివరికి కఠినమైన రక్షణ, సైనిక విభాగాలలో రాణిస్తూ మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారు. మానవ వనరుల సంపూర్ణ వినియోగంలో వీరి పాత్ర చాలా కీలకం.

ఈ ప్రపంచంలో వీర నారీమణులెందరినో చూసాం, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, కల్పనా చావ్లా, ప్రస్తుత రాష్ట్రపతి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రు లు, క్రీడాకారులు ఉన్నా కూడా, కొన్ని చోట్ల అవమానాలు జరుగుచున్నాయి. అయినా మహిళలపై చిన్న చూపు వారి చిరునామాగా మారింది.

"అన్నీ మారుతున్నాయి. మహిళల పట్ల మనిషి ఆలోచనా ధోరణి తప్ప", అవును 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత' అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని. కాని దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తిపై గృహహింస, సామాజిక హింస, హత్యలు, అఘాయిత్యాలు, అత్యాచారాలు, వేధింపులు రోజురోజుకి పెరుగుతూనే ఉన్నాయి. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం.

మహిళలకు సమాన అవకాశాలు కల్పించడంలో సమాజంతో పాటు ఇప్పటివరకు విఫలమయ్యాయి. మహిళా సాధికారిత ఎండమావి గానే మిగిలి పోయింది. వివిధ హోదాల్లో ఉన్న పురుషులు ప్రపంచ మహిళా దినోత్సవం రోజున సభలు సమావేశాలు పెట్టి మహిళలను ఘనంగా సన్మానిస్తూ, పొగుడుతూ ఆకాశానికి ఎత్తుతున్నారు. ఆ మరుక్షణమే సమాజంలో, కుటుంబంలో మహిళల పట్ల వివక్షత, అణిచివేతకు పాల్పడుతూ పురుషాధిక్యతను ప్రదర్శిస్తున్నారు. స్త్రీ పురుషుల సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన గుర్తింపు అనేవి చట్టాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. సమాజాన్ని, ప్రజలను చేరలేకపోయాయి.

ఎక్కడ చూసినా స్త్రీ శక్తి వంచనకు గురి అవుతూనే ఉంది. సభ్య సమాజ చైతన్యాన్ని, సామాజిక బాధ్యతలను సవాలు చేస్తూ స్త్రీలపై జరుగుతున్న దారుణ అఘాయిత్యాలకు అంతులేకుండా పోతోంది. వీటిని నియంత్రించేందుకు ఎంతటి కఠిన చట్టాలను తీసుకువచ్చినా నిర్వీర్యమైపోతున్నాయి. ఇందుకు కారణాలలేమిటో ఈ సమాజం గుర్తించాలి.

రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష ఆధిపత్య శక్తికి తాము సరిపోతామని చాటిచెపుతోంది స్త్రీ శక్తి. తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా విజయాలు సాధిస్తున్నారు. ఒక స్త్రీ తన స్త్రీ తత్వాన్ని కాపాడుకోవడాని కోసం అణిగివుంటుంది తప్ప, నిజానికి స్త్రీ, పురుషునికన్నా చాలా స్ట్రాంగ్. కొన్ని కొన్ని సందర్భాలలో పురుషుడు ఆత్మ విశ్వాసం కోల్పోతా డు, కానీ స్త్రీ మాత్రం ఆ పురుషుడికి ధైర్యం చెబుతుంది. మనం ప్రపంచంలో సాధారణంగా చూస్తూ ఉంటాం, కొన్ని సందర్భాలలో స్త్రీ పురుష దంపతులతో ఒక వేళా స్త్రీ , పురుషుని కంటే ముందే శివలోకం చెందితే, ఆ పురుషుడు చాలా తొందరగా మానసికంగా కంగిపోతాడు. కానీ, ఒక వేళా పురుషుడు ముందే కోల్పోయిన స్త్రీ మాత్రం, తన పిల్లలకు ధైర్యం చెబుతూ, తాను ధైర్యంగా జీవిస్తుంది. 'కార్యేషు దాసీ.. కరణేషు మంత్రీ.. భోజ్యేషు మాతా.. శయనేషు రంభా' అని కవి చెప్పినట్టుగా కష్టకలంలో, బాధలో స్నేహితురాలిగా ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతడికి, సృష్టి మనుగడే లేదు.

మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివద్ధి చెందదు. ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు' అన్న స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరిస్తూ.. 'జయహో... జనయిత్రి' అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొదటగా మా అమ్మకు, నా సతీమణికి, నాతో పాటు చదువుకున్న మహిళా మిత్రులందరికీ, సహ ఉద్యోగినులందరికీ శుభాకాంక్షలు.

ఈ మార్చి 8 ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఇంటింటా జరుపుకుందాం. ప్రతి ఇంట్లో ప్రతి మహిళను గౌరవంగా సన్మానిద్దాం. మా ఇంట్లో మేము సిద్ధం, మరి మీ ఇంట్లో మీరు సిద్ధమేనా! ?

-వాటర్‌బోర్డు ఎండీ పర్సనల్ సెక్రటరీ మహేష్ కుమార్

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి



- కాంగ్రెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కాంగ్రెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలారెడ్డి అన్నారు. శుక్రవారం చిల్కా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు పెన్స్, పెన్సిల్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, ఇతర స్టేషనరి పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నిర్మలా రెడ్డి ముఖ్య అతిథురాలుగా హాజరై మాట్లాడారు. చదువు అనేది మనకి పెద్ద ఆస్తి.. పిల్లలు బాగా చదువుకునేలా టీచర్స్‌కు, తల్లిదండ్రులకు సహకరించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులందరు తమ గోల్‌లో సక్సెస్ అయ్యి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. మీ శక్తి సామర్థ్యాలను ఉత్తమంగా ప్రదర్శిస్తే విజయం వరిస్తుందన్నారు. గొప్ప ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని చెప్పారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి ఒక్కరికీ ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి పరిశోధనలకు ప్రాధాన్యతనివ్వాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రతీ విద్యార్థి పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకొని ప్రాధాన్యతనిచ్చినప్పుడే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టవచ్చని హోలీ ఫెయిత్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ డి. జితేందర్ రెడ్డి తెలిపారు. ఘట్కేసర్ పట్టణంలోని హోలీ ఫెయిత్ గ్రామర్ హై స్కూల్ ఆవరణలో శుక్రవారం సైన్స్ ఎక్స్‌పో-2025 నిర్వహించారు. ఈ సందర్భంగా యంగ్ మాస్టర్ మైండ్స్ వారి అద్భుతమైన ప్రాజెక్టులను వినూత్నమైన నమూనాలతో ప్రదర్శించింది. మొక్కలు నాటడం, కార్బన్ శుద్ధి, చమురు శుద్ధి పరిశ్రమ, మానవ శరీరం, రక్త ప్రసరణ, జీర్ణ వ్యవస్థ, చంద్రయాన్-3, రెయిన్ డిటెక్టర్, వాక్యూమ్ క్లీనర్, మంకీ గన్, వాటర్ అలారం, భూకంప అలారం, వ్యవసాయం, సూర్య, చంద్ర గ్రహణం, గ్లోబల్ వార్మింగ్, బయోగ్యాస్, కాలుష్య రకాలు, నీటి చక్రం, కిడ్నీ పనితీరు, గురుత్వాకర్షణ శక్తి తదితర ప్రయోగాలను ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రదర్శనలు ప్రదర్శించిన విద్యార్థులను ఆయన అభినందించారు. దర్గా సునీతా రెడ్డి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారం ప్రభుత్వ స్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కీసర

నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అఖిల భారత ఉపాధ్యక్షులు జ్యోతి, హెచ్ఎం పీసీ రాములు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యతిథి జ్యోతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నూతన సంవత్సరం లాంటి సరదాగా చిందులేసే సందర్భం కాదనీ, ఈరోజు మనం అనుభవిస్తున్న మెరుగైన జీవన ప్రమాణాలకు ఎందరెందరో బలై, త్యాగాలు చేశారో గుర్తుచేసుకునే సందర్భం అన్నారు. ఇప్పటికీ సమానత్వానికి నోచుకోని అభాగ్యుల కోసం ఏమి చేయగలమన్న ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటంలో పాల్గొన్న చాకలి ఐలమ్మ మనకు ఆదర్శం అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ఉంటేనే ఆడపిల్లల చదువు ఉంటుందన్నారు. బడ్జెట్‌లోవిద్యకు కేటాయింపులు తగ్గిస్తున్నారని వాపోయారు. గ్రామీణ వలసలు తగ్గించడానికి ఉపాధి హామీ చట్టం చేశారని, దానికి కూడా బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తే వాళ్లు ఎలా బతకాలని ప్రశ్నించారు. పని ప్రదేశంలో రక్షణ కల్పించాలన్నారు. హెచ్ఎం రాములు మాట్లాడుతూ మహిళలకు సమున్నత గౌరవాన్ని ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ, సమానత్వం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద్ కుమార్, అజీజ్ పాషా , మాలోత్ నాయక్ , పాండురంగా రెడ్డి, వనజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళావతి, రమా సత్యశ్రీ, సుమతి, కమల, విమల, సంధ్యారాణి, సరిత, పద్మ, గాయత్రి, భారతి లక్ష్మీ, సంజయ్ రాణిలు, సంతోషమ్మ, శైలజ, వనిత, వాలంటీర్స్ స్వప్న, శ్రీవిద్య అల్కా,శ్రావణిలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కీసర మండలాధ్యక్షుడిగా మంచాల మహేందర్





నవతెలంగాణ-కీసర

ఎమ్మార్పీఎస్ కీసర మండల నూతన అధ్యక్షుడిగా మంచాల మహేందర్ మాదిగ ఏకగ్రీవ ఎన్నిక అయ్యారు. శుక్రవారం కీసరగుట్టలో ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడి ఎన్నిక కోసం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగా ప్రణయ్ మాదిగ, కీసర మండల ఇన్‌చార్జి బుడిగె జగన్ మాదిగ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు బక్కని కుమార్ ఉన్నత విద్య కోసం అధ్యక్షుడి పదవి నుండి తప్పుకున్నారు. దీంతో రాంపల్లి గ్రామానికి చెందిన మంచాల మహేందర్ మాదిగను కీసర మండల అధ్యక్షుడిగా నియమించారు. ఉపాధ్యక్షుడిగా తుడుం బాలరాజు, మహిళా ఎమ్మార్పీఎస్ అధ్యక్షురాలిగా నాగాయపల్లి సుజాతని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కీసర మాజీ అధ్యక్షుడు బక్కని కుమార్ మాదిగ, మంచాల పెంటయ్య, కీసర ఎమ్మార్పీ ఉపాధ్యక్షులు తుడుం శ్రీనివాస్, కంచమీది సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి కర్రీ గణేష్, మండల అధికార ప్రతినిధి గంగి ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు పొడవల్ల రవి, కీసర మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మొరుగు రవీందర్, రాంపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బందెల పరమేష్, ఉపాధ్యక్షులు మీసాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగ్‌రావు, నీరుడు మధుబాబు , మీసాల శ్రీశైలం, కొమ్ము ఎల్లం, మంచాల రాహుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు డ్రోన్ సహాయంతో మందు పిచికారీ

- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నవతెలంగాణ - చర్లపల్లి

దోమల నియంత్రణకు డ్రోన్ల ను వినియోగిస్తున్నామని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం పటేల్‌కుంట చెరువులో పేరుకు పోయిన గుర్రపు డెక్క వల్ల తీవ్రమైన దోమల సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల నివారణ కోసం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఎంటమాలజీ విభాగం అధికారులు పటేల్ కుంట చెరువులో డ్రోన్ యంత్రం సహాయంతో దోమల నివారణ రసాయనాలను శుక్రవారం పిచికారి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చెరువుకు ఆనుకుని ఉన్న మసీదులో రంజాన్ మాసం సందర్భంగా పెద్ద ఎత్తున ప్రార్థనలు జరుగుతాయి కాబట్టి దోమలు సమస్య లేకుండా చూడాలని అధికారులకు తెలియజేశానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ రమేష్, సూపర్వైజర్ నర్సింగ్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేకర్, జియా సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అనురాగ్ విశ్వవిద్యాలయంలో వరల్డ్ ఉమెన్స్ డే



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపురంలో అనురాగ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ముందుగా ప్రముఖ ప్రదర్శనగా చందన, భార్గవీలు స్వాతంత్ర నృత్యం చేశారు. అనంతరం మీటరైజ్ సొసైటీని సందర్శించారు.

ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త డీఆర్డీఓ సరిత చిలకపాటి, సీఓ డైరెక్టర్ డాక్టర్ అర్చన మంత్రి, సరిత చిలకపాటి ఆమె విజయాలను, ప్రేరణాత్మక ప్రయాణాన్ని వెల్లడింఅఎచరు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

- మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
- కార్పొరేటర్ బన్నాల గీత




నవతెలంగాణ-ఉప్పల్

మహిళా సాధికారతతోనే దేశం అభివృద్ధి చెందుతుందని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆమె మాట్లాడారు. మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, ఇంట్లో ఒక పురుషుడు చదువుకుంటే ఆ ఇఅమాత్రమే అభివృద్ధి చెందుతుందన్నారు. అదే ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించినపుడే దేశాభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

- జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ వసంత



నవతెలంగాణ - జవహర్ నగర్

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని ఒడిదుడుకులను అధిగమించి నిలబడినప్పుడే విజయం సొంతం అవుతుందని జవహర్ నగర్ మున్సిపల్ కమిషన ర్ వసంత అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆడంబరాలు, వ్యక్తిత్వాలు కంటే ఆత్మవిశ్వా సంపై ఎక్కువ శ్రద్ధ వహించాల న్నారు. మహిళలు పురుషులతో సమానంగా ప్రస్తుత కాలానికి అనుగుణంగా రాణిస్తు న్నారని చెప్పారు. చదువుకోలేని స్థితిలో ఉన్న వారికి సహకరించి మన వంతుగా మానవ దృక్పథంతో ప్రోత్సహించడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువు చదివి బాధ్యతగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు ఇవ్వాలి

- సమాజ సేవలో మహిళలు ముందుండాలి
- మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా



నవతెలంగాణ - జవహర్ నగర్

మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించి వాళ్లను ప్రోత్సహించడం ద్వారానే సమాజం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారమైనప్పటికి, తన భర్త రాజు ముదిరాజ్ ప్రోత్సాహంతో రాజకీయాలలో చురుకుగా పాల్గొనడంతో కాంగ్రెస్ పెద్దలు తనకు మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత లభిస్తుందని చెప్పారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా తాను ఉండటం తనకి ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రతీ ఒక్క మహిళ అధైర్య పడకుండా తన కాళ్ల మీద తాను నిలబడి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు సమాజ సేవ చేయడంలో ముందు ఉండాలని, ఒకప్పుడు మహిళలు ఇంటికి పరిమితమై ఉండేవాళ్ళని, మారుతున్న రోజులకు అనుగుణంగా మహిళలు కూడా మారాలని పిలుపునిచ్చారు. ఇంటికే పరిమితం కాకుండా సమాజ సేవ కోసం కూడా ముందుకు రావాలన్నారు. అలాగే భర్తలు కూడా వారి భార్యలు సమాజ సేవ చేసేందుకు ప్రోత్సాహించాలని కోరారు.

యువకుడు మృతి



నవతెలంగాణ-పెట్ బషీరాబాద్

కొంపల్లి, పెట్ బషీరాబాద్ పరిధిలోని సెంట్ ఆన్స్ స్కూల్ ఎదురుగా మంగళవారం సాయంత్రం 04 గంటల సమయంలో రెండు స్కూటీలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో సాయి సుబ్రహ్మణ్యం అనే యువకుడికి (వయస్సు (20 సం॥రాలు) తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని చికిత్స నిమిత్తం కిమ్స్ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో గురువారం రాత్రి సుమారు 8.52 నిమిషాలకి బ్రెయిన్ డెడ్ అయ్యి మరణించినట్టు డాక్టర్లు నిర్ధారించారు. ఈ యొక్క యువకుడి అవయవాలు దానం చేసినట్టు పేట్ బషీరాబాద్ పోలీసులు శుక్రవారం తెలియజేశారు.

సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మూసాపేట వై జంక్షన్ వద్ద గల అభినందన్ గ్రాండ్ హెూటల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంస్థ అధ్యక్షురాలు అరుణను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆకాశం సగం, అవకాశాల్లో సగం ఇవ్వమనే స్థాయి నుంచి, ఆకాశమే హద్దుగా ఎదిగిన మహిళ తీరు అద్భుతమని కొనియాడారు. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష పదవికి సైతం పోటీ పడే స్థాయికి మహిళ ఎదగడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మెన్ పుష్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను అరికట్టండి

- పోచారం మున్సిపాల్టీ పరిధిలో అనుమతిలేని నిర్మాణాలు
- వెంటనే చర్యలు తీసుకోవాలి
- అదనపు కలెక్టర్‌కు సీపీఐ(ఎం) ఫిర్యాదు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఘట్‌కేసర్ మండలం పోచారం మున్సిపాల్టీ పరిధిలోని అనేక గ్రామాల్లో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయనీ, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ (ఎం) ఘట్‌కేసర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) సీనియర్ నాయకులు చింతల యాదయ్య, ఘట్‌కేసర్ మండల కార్యదర్శి ఎస్.సబిత, చల్లగొండ అరుణ మాట్లాడుతూ ఈ అక్రమ కట్టడాల గురించి పోచారం మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. సెల్లార్ అనుమతి తీసుకోకున్నా.. సెల్లార్ నిర్మిస్తున్నారని తెలిపారు. కొంత మంది జీ ప్లస్ 1 అనుమతి తీసుకుని జీ ప్లస్ 3 బిల్డింగులు కడుతున్నారనీ, జీ ప్లస్ 3 అనుమతి తసుకున్న వారు పెంట్ హౌస్ నిర్మిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే విచారణ జరిపించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కొన్ని అక్రమ కట్టడాలు ఇలా..

☞ వెంకటాపురం చెరువు కట్ట పక్కనే ఇదే తరహాలో అనేక ఇండ్లు నిర్మిస్తున్నారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌ను లెక్క చేయకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. పోచారం మున్సిపాల్టీ పరిధిలోని ప్లాట్ నెంబర్ 270, సర్వే నెంబర్ 751, 752, ఓయూ కాలనీలో హెచ్ఎండీఏ నుంచి ఎల్ఆర్ఎస్ లేకుండా ఎలాంటి సాంకేతిక అనుమతుల్లేకుండా సెట్‌బ్లాక్ కాకుండా పెంట్ హౌస్ నిర్మాణం చేస్తున్నారు. దీనిపై వెంటనే విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలి.

☞ వెంకటాపురం గ్రామంలో సర్వే నెంబర్ 810, ప్లాట్ నెంబర్ 74కు హెచ్ఎండీఏ అనుమతుల్లేవు. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోలేదు. కానీ జీ ప్లస్ 3 పెంట్ హౌస్ నిర్మిస్తున్నారు. సెట్ బాక్స్ కూడా లేదు.

☞ నారపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 28 లే అవుట్‌లో స్కూల్ ఏరియా 100 గజాలు, పార్కు ఏరియా 2353 గజాలు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.

☞ పోచారం మున్సిపాల్టీ పరిధిలోని ఇన్‌ఫోసిస్ కంపెనీ ముందు సర్వే నెంబర్ 58లో ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు.

ఓ మహిళా మీకు వందనం..!

- మహిళా చట్టాల అమలు ఏది
- పట్టించుకోని ప్రభుత్వం - మహిళలకు రక్షణ కరువు
- నేడు ప్రపంచ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-బాలానగర్

మహానగరంలో మహిళామణులు వేకువ జామున లేచి ఇంటి పని వంటపని పిల్లలను స్కూలుకు పంపించి.. భర్త ఆలన పాలన చూసుకుంటూ పచ్చడి మెతుకులు బాక్స్‌లో వేసుకుని పరుగు పరుగన వెళ్లి విధులకు హాజరైన ఓ మగువా! మహిళలకు రక్షణకు ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా పని ప్రదేశాల్లో మాత్రం రక్షణ లేకుండా పోతుంది. మహిళలను అత్యాచారాల నుంచి రక్షించడం కోసం ప్రభుత్వం చట్టాలు తీసుకొచ్చింది. బాల్య వివాహాలను రద్దు చేసింది. వరకట్న నిరోధ చట్టాన్ని, సతీ సహగమన నిరోధ చట్టాన్ని తెచ్చింది. ఎన్నిచట్టాలు చేసినా మహిళలపై హత్యలు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. చట్టాలున్నా అమలుకు నోచుకోలేదు. అమలు చేయాల్సిన్నా ప్రభుత్వమూ పట్టిపట్టనట్టు వ్యవహరిస్తోంది. దీంతో మహిళల పట్ల వివక్ష, గృహహింస, దాడులు, దౌర్జన్యాలు మరింత పెరిగిపోయాయి. ప్రస్తుత సమాజంలో వినమయ సంస్కృతి విస్తారంగా వ్యాపించింది. మన కుటుంబవ్యవస్థలో స్త్రీ పురుషులిరువురూ సమానంగా అన్ని రంగాల్లోనూ తమ ప్రతిభా పాటవాలను ప్రదరిశిస్తున్నప్పటికీ సమాజంలో రెండో శ్రేణి పౌరులుగానే మహిళలు గుర్తించబడుతున్నారు. నిజానికి పురుషులతో పోలిస్తే మహిళలే ఎక్కువ శ్రమిస్తారన్నది నగ్నసత్యం. ఒక వైపు ఇంటి పనులు, పిల్లల పెంపకం సైతం చేయాల్సి వస్తోంది. మరోవైపు మహిళలపై అత్యాచా రాలు, హింస, వేతనాల్లో వివక్ష, వృత్తి ఉద్యోగాల్లో పక్షపాతంలాంటి వాటితోపాటు అణచివేత, పీడన పలు రూపాల్లో హెచ్చుస్థాయిలో ఉంది. సంపాదిస్తున్న మహిళకు సైతం ఆర్థిక స్వాతంత్య్రం లేదు.

గృహహింస చట్టం ఏమి చెబుతోంది..

సమసమాజ నిర్మాణం కోసం మహిళలకు వారి ఇండ్లలో రక్షణ కల్పించడం కోసం, పిల్లలను ఆరోగ్యవంతమైన వాతావరణం లో పెంచడం కోసం, గృహ ప్రశాంతత కోసం గృహ హింస చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. ఈచట్టం మహిళలకు రక్షణ కవచంలా పని చేయాలని ఎన్నో మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామికవాదుల పోరాట ఫలితంగా 2005 అక్టోబర్ 26 నుంచి చట్టం అమల్లోకి వచ్చింది. అయితే మన సమాజంలో గృహహింసపై పరస్పర భిన్నమైన అభిప్రాయాలున్నాయి. అందుకు కారుణమెవరు? ఎవరు ప్రోత్సహిస్తున్నారు? పురుషులా? స్త్రీలా? గృహహింసకు గురయ్యేది మహిళలే. అయినా అందుకు కొంతమంది మహిళలే బాధ్యులు కావడం విచారకరం. మన వ్యవస్థలో అవసరాన్ని బట్టి, పరిస్థితులను బట్టి సామాజక విలువలు మారుతుంటాయి. అందుకు వరకట్న దురాచారమే నిదర్శనం. కూతురు పెళ్లి చేసిన తర్వాత వరకట్నం తీసుకురాలేదని కోడళ్లను రాచి రంపాన పెడుతుంటారు. పిల్లలను నిర్లక్ష్యం చేసినపుడు, చెప్పకుండా వెళ్లినప్పుడు, భర్తలతో వాదనకు దిగినప్పుడు, సంసారానికి సహకరించనప్పుడు, పర పురుషులతో మాట్లాడినప్పుడు అధికంగా మహిళలు గృహ హింసకు గురువుతున్నారు. గృహహింస చర్య పరిధిలో అనుసరించి మహిళలను ఆర్థికంగా, మౌఖికంగా, నేరం, చట్ట ప్రకారం భార్యను కాని, ఆమె తరపు బంధువులను వరకట్నం కోసం వేధించడం గృహహింస నిరోధక చట్టం కింద వస్తుంది.

అనివార్యమైన పరిస్థితుల్లో అవసరమైన సాక్షాదారాలను చూపించి బాధిత మహిళ తన భర్తను గృహింస చట్టం ద్వారా నిలువరించవచ్చు.

గృహహింస చట్టం అమలు బాధ్యత రాష్ట్రాన్నిదే....

ఈ చట్టం అమలుపరిచే బాధ్యతలు ప్రొటెక్షన్ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖలు నిర్వర్తిస్తాయి. బాధిత స్త్రీలకు న్యాయ స్థానంలో జాప్యం లేకుండా త్వరగా భరణం లభించేలా ఆయా శాఖలు గృహహింస బారిన పడ్డ వారికోసం హెల్ప్ లైన్‌లు కూడా ఏర్పాటు చేశాయి. గృహహింస చట్టం గురించి మహిళలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వంతో పాటు మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఇతర సంస్థలు ఈ చట్టం ప్రాముఖ్యాన్ని మహిళలకు వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ప్రజా సంక్షేమం కోసం ముఖ్యంగా బడుగు బలహీనవర్గాల మహిళ, బాలికల అభివృద్ధి కోసం వివాహనంతరం ఏడు సంవత్సరాల లోపు వివాహిత అనుమానాస్పదంగా మరణిస్తే మృతిపై విచారణ జరపాలి. గృహహింస అనేది ఒక సామాజిక సమస్య చట్టాల ద్వారా దీన్ని పూర్తిగా రూపుమాపడం కష్ట సాధ్యమవుతుంది. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో, ప్రజల ఆలోచనా సరళి ఆవరణలో మార్పు రావాలి. రెండేండ్ల పసివాడి నుండి, ముసలి వారిపై కూడా విచక్షణ కోల్పోయి మనిషి పశువుగా మారి అత్యాచారాలకు పాల్పడుతున్న సంఘటనలు ఇటీవల అనేకం వేడుక చూస్తున్నాయి. సమాజంలో రెండవ భార్యల స్థానంలో ఉన్నవారికి గౌరవప్రదమైన స్థానం లేదు. కుటుంబంలోని సమీప బంధువులే మహిళలను పలు సందర్భాలలో హింసకు గురి చేస్తున్నారు. ఎన్ని చట్టాలు చేసినా మహిళలకు అన్ని విధాలుగా నష్టం జరుగుతూనే ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు కూడా మహిళల కోసం వరకట్న నిషేధ, గృహహింస వంటి చట్టాలను చిత్తశుద్ధితో అమలు చేసినప్పుడే ఆశించిన ఫలితం లభిస్తుంది.

నిందితుడిపై అట్రాసిటీ కేసు పెట్టాలి



- ఆశావర్కర్‌పై లైంగికదాడి నిందితుడిని కఠినంగా శిక్షించాలి
- సీఐటీయు మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపూరం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్ నుంచి ప్రశాంత్ నగర్ వరకు మహిళా కార్మికుల ఆధ్వర్యంలో.. జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్‌పై అత్యాచారం చేసిన నిండితున్ని కఠినంగా శిక్షించాలని సీఐటీయూ ఐలాపూరం రాజశేఖర్ అన్నారు. అతని పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితురాలుకు మద్దత్తుగా నిలవాలన్నారు. స్థానిక పోలీస్‌పై చర్యలు తీసుకోవాలని హెచ్చ రించారు. ఫిర్యాదు చేసినా స్థానిక పోలీసులు పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ అనిత, సబియా, భాషమ్మ, దీప్తి, జినా మౌనిక, భాగ్య లక్ష్మి, సంతోష్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఆర్ఐటీఎంలో అంతర్జాతీయ సదస్సు



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఎంఎల్ఆర్ఐటీఎం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అప్లికేషన్స్ ఏఎల్. ఇన్ స్మార్ట్ టెక్నాలజీస్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఏఐఎస్టీఎం - 2025 అనే అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సును ఎం.ఎల్.ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి అధికారికంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. మురళి ప్రసాద్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ యు.సుధాకర్ కన్వీనర్ డాక్టర్ ఎస్.పి. జానీ , కో-కన్వీనర్ డాక్టర్ కే. శ్రావంతి, ట్రెజరర్ డాక్టర్ రఘువులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సూర్య ప్రకాష్ సముదాయాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్.కిషోర్‌నాథ్, సైంటిస్ట్ జి.వేద, ప్రాజెక్ట్, డిఆర్‌డిఓ, హైదరాబాద్ పాల్గొని రక్షణ రంగంలో ఆల్ అన్వయాలు ఆధునిక పరిశోధనల గురించి విలువైన విశ్లేషణను అందించింది. అతిథిగా డాక్టర్ ఎర్డెమ్ కుచె, రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ యూనివర్సిటీ, టర్కీ పాల్గొని సస్టైనబుల్ ఎనర్జీ టెక్నాలజీస్ స్మార్ట్ మానుఫ్యాక్చరింగ్‌లో తాజా పరిణామాలపై ప్రసంగించారు. విశిష్ట వక్తగా డాక్టర్ రంజీ మనోహరన్, ప్రొఫెసర్, ఐఐటి హైదరాబాద్ పాల్గొని కాంపోజిట్ స్ట్రక్చర్స్, మెటీరియల్ క్యారెక్టరైజేషన్ ఫ్రాక్చర్ మెకానిక్స్‌లో తాజా పరిశోధనలను వివరించారు.

ఈ ఏడాది ఏఐఎస్ టిఎం - 2025 కి విశేషమైన స్పందన లభించింది. 270 పరిశోధనా పత్రాలు సమర్పించబడగా, 130 పత్రాలు సమీక్షా ప్రక్రియలో అంగీకరించబడ్డాయి, యుఎస్ఏ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, మహారాష్ట్ర వంటి 13 ప్రాతినిధ్య ప్రాంతాల నుండి పరిశోధకులు పాల్గొన్నారు. ఏఐఎస్టీఎం - 2025 సదస్సు ద్వారా పరిశ్రమ-అకడమిక్ భాగస్వామ్యాలను బలోపేతం చేయడం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన విద్యార్థులు, పరిశోధకులు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, స్పాన్సర్ సంస్థలు, మీడియా ప్రతినిధులు , యాజమాన్యానికి ఎంఎల్ఆర్ ఐటీఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో, పిజేర్ నగర్ యువశక్తి, మహిళా మండలి హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో, మల్లారెడ్డి హాస్పిటల్స్ వారి సహకారంతో,ఉచిత మెగా వైద్య శిబిరానికి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు. వైద్య పరీక్షల ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని, వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. వైద్య శిబిరం నిర్వహించిన మహిళా మండలి వారికి మరియు హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పాండుగౌడ్, జి.రవి, పోశెట్టిగౌడ్, మహిళా మండలి సభ్యులు గణిత (అధ్యక్షురాలు), విజయ్ కుమార్ హెల్పింగ్ హార్ట్స్ సొసైటి ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్, ఫణి కుమార్, జోహార్ సింగ్, రవి,తదితరులు పాల్గొన్నారు.

అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



- నార్త్ సిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కె. రమాదేవి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని కుటుంబం, సమాజంలో మహిళల పాత్ర చాలా కీలకమని నార్త్ సిటీ హై స్కూల్ కె రమాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఒక ఉపాధ్యా యు రాలుగా జన్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్ని వృత్తుల్లో కెల్లా పరమ పవిత్రమై నది ఉపాధ్యాయ వృత్తి. అన్ని దానల కన్నా గొప్ప దానం విద్యా దానం. దేశ అభివృద్ధిలో పాలుపంచుకునే భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని రమాదేవి అన్నారు. ఉపాధ్యాయులు అంటే తరాల తయారీదారులు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది తెలిపారు. తనకంటే ఎదిగిన వారిని చూస్తే అసూయ కలగడం మానవ నైజం కానీ ఉపాధ్యాయ వృత్తిలో మాత్రం తన శిష్యులు ఎంత ఎదిగితే ఆ ఉపాధ్యాయుడు అంత సంతోషపడరన్నారు. సమాజంలో గొప్ప పేరు కీర్తి ప్రతి ష్ఠలు తన శిష్యులు పొందితే గురువుకు అంతకన్నా కావా ల్సింది ఇంకేముంటుంది? అప్పుడు ఉపాధ్యాయుని జీవితం సార్థకమైనట్లే అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలోకి యువత అభిలాషతో అడుగుపెట్టి ఆలోచనలకు పదును పెడుతూ దేశ భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు :

జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, విద్యాధికారి విజయ్ కుమారి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి మహిళలదే

- సరస్వతి నీరజ (ఎం.ఏ.) అంగన్వాడీ ఉపాధ్యాయురాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఏ రంగంలోనైనా అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి మహిళలకు ఉందని అంగన్వాడి ఉపాధ్యాయురాలు సరస్వతి నీరజ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పురుషులతో సమానంగా స్త్రీలు మేము సైతం అంటూ ముందడుగు వేస్తున్నారని తెలిపారు. ధైర్యే సాహసే లక్ష్మీ అన్న చందంగా మహిళలు వారి నైపుణ్యాన్ని ప్రతి రంగంలో కనబరుస్తూ లక్ష్యాలను అవలీలగా ఛేదిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మహిళల పట్ల వివక్ష చూపకుండా సమన్యాయం కల్పించాలని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని వ్యాఖ్యానించారు. దివి నుంచి భువికి ఎదుగుతున్న నేటి మహిళలు అత్యంత సాహసోపేతంగా దూసుకెళ్తున్నారని ఆమె అన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో అద్భుత ప్రతిభ కనబరుస్తూ మహిళలు,యువతులు శక్తి యుక్తులను చాటుతున్నారన్నారు. భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా మనోధైర్యంతో మహిళలు సత్తా చాటాలన్నారు. సమస్త మహిళ లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

చట్టసభల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

- మాజీ కౌన్సిలర్, గూడ వరమ్మ ఐలయ్య గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళలకు చట్టసభలలో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని జగద్గిరిగుట్ట మాజీ కౌన్సిలర్, ఉద్యమ నాయకురాలు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడ్ అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ మక్దుమ్ నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె నవ తెలంగాణతో మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని పరిపాలన వ్యవస్థ కూడా చక్కపెట్టే ధైర్యం మహిళలకు ఉంటుందని చట్టసభలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్ తోనే సాధ్యమ ని పునరుద్ఘాటించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును ఆమోదించాలని అన్నారు. రాష్ట్రంలో సీఎం.ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలకు మనో ధైర్యాన్ని పెంచారని, ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. మహిళా జ్యోతి వెంటనే అమలు చేసి మహిళల ఆత్మగౌరాన్ని పెంచాలని అది కాంగ్రెస్‌తో సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆత్మస్థైర్యంతో ప్రతి రంగంలో రాణించాలని అప్పుడే దేశం పురోగతి సాధిస్తుందన్నారు. మహిళలు తలుచుకుంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరని పేర్కొన్నారు. సమస్త మహిళ లోకానికి మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలు లక్ష్యాలను చేరుకోవాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆడపడుచులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లోనూ మహి ళలు పురుషులతో సమానంగా, రాణిస్తూ ముందుకు వెళుతున్నారని తెలిపా రు. స్త్రీ లేనిదే జననమే లేదని, భూదేవి అంత ఓర్పు ఉన్న ఆ స్త్రీ మూర్తికి మనం ఏమి ఇచ్చినా కూడా రుణం తీర్చుకోలేమని అన్నారు. ఈ సందర్భంగా మహిళలందరూ తమ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరుకుంటూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- బి.బి.సి.ఎస్ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ ఏ ఉష



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బ్లూమింగ్ బడ్స్ కాన్వెంట్ స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ ఎ.ఉష అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఉష మాట్లాడుతూ... ప్రతి కుటుంబంలో మహిళ ప్రాధాన్యతను వివరించారు. అమ్మాయిలు చదువు మధ్యలో బడి మానవేయకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కత్తి పట్టి కదనరంగంలో కాలు దువ్విన ఝాన్సీ లక్ష్మీబాయి, కలం పట్టి కదం తొక్కిన కవయిత్రులు, అంతరిక్షం దాకా వెళ్లి వచ్చిన మహిళలు, ప్రతి రంగంలోనూ దూసుకోపోతున్నారని కొనియాడారు. మహిళలు సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికం గా ఎదుగుతూ రాష్ట్రపతులు, ప్రధానమంత్రులుగా ఎదిగిన వారి స్ఫూర్తితో ప్రతి విద్యార్థిని ఆదర్శ మహిళగా నిలవాలని పిలుపునిచ్చారు.

స్త్రీ లేనిదే సమాజం ముందుకు నడవదు



- బాలానగర్ సీఐ నర్సింహారాజు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ పరిధిలోని శ్రీశ్రీ నగర్ సీఐటీయు భాస్కర్ రావు భవన్‌లో అంతర్జాతీయ శ్రమిక మహిళా దినోత్స వం సందర్భంగా మహిళా కార్మికుల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య వక్తగా బాలానగర్ సీఐ నర్సింహారాజు, సీఐటీయు మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్‌లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల అభివృద్ధిలో మహిళా పాత్రనే కీలకం. మార్పు అనేది ఎక్కడ నుండో కాదు మన ఇంటి నుండే మొదలు కావాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని అన్నారు. మన కడుపులో పుట్టిన అమ్మాయిని, అబ్బాయి అయినా ఇద్దరినీ ఒకేలా పెంచాలని తెలిపారు. ఇద్దరికి సమాజ పరిస్థితిలు చెప్పుతూ ఉండాలని అన్నారు. లింగ వివక్షకు అవకాశం ఇవ్వకూడదన్నారు. అనంతరం శ్రామిక మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ అనిత, సబియా, భాషమ్మ, దీప్తి, జినా మౌనిక, భాగ్యలక్ష్మి, సంతోష్ భాయ్, వినోద, జైథున్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీగల కృష్ణారెడ్డి మనవడు మృతి



నవతెలంగాణ-సిటీబ్యూరో/హయత్‌నగర్

మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మనవడు, ముసారాంబాగ్ మాజీ కార్పొరేటర్ తీగల సునరిత రెడ్డి కుమారుడు కనిష్క్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ శివారులోని గొళ్లపల్లి కలాన్ వద్ద ఓఆర్ఆర్ పై గురువారం రాత్రి కనిష్క్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు లారీని వెనక నుంచి ఢీకొట్టింది. దాంతో కనిష్క్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని మలక్‌పేట యశోద ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం అతను మృతిచెందాడు.

చిన్నారిపై కుక్కలు దాడి.. తీవ్రగాయాలు

నవతెలంగాణ-అంబర్‌పేట

ఇంటిముందు ఆడుకుంటున్న చిన్నారిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలోని గోల్నాక డివిజన్ పరిధిలో కమలానగర్ బస్తీకి చెందిన మమత కుమార్తె శ్రీలక్ష్మి(19 నెలలు) శుక్రవారం రాత్రి ఇంటి ముందు ఆడుకుంటోంది. అదే సమయంలో పక్కనే ఉన్న మూసీ నది నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన కుక్కలు చిన్నారిపై ఒక్కసారిగా దాడి చేసి పక్కనే పొదల్లోకి లాక్కుపోయాయి. ఈ దాడిలో బాలిక తల, మెడ, కడుపుపై తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు చిన్నారిని హుటాహుటిన నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం బాలిక పరిస్థితి విషమంగా ఉంది. ఇదిలా ఉండగా అధికారుల నిర్లక్ష్యంతోనే చిన్నారు లపై కుక్కల దాడి జరిగిందని బాధిత కుటుంబానికి అండగా ఉంటానాని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. చిన్నారి వైద్యానికి ప్రభుత్వం కార్పొరేట్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కుక్కల బెడదను నివారించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆదేశించారు.

విద్య ద్వారానే మహిళల అభివృద్ధి

- ఆత్మస్థైర్యంతోనే మహిళా సాధికారత
- ఐఎస్ విద్యా సంస్థల చైర్మెన్ టి.ఎన్.వెంకటస్వామి, డైరెక్టర్ డా. వినోద వెంకటస్వామి



నవతెలంగాణ-ఓయూ

విద్యా ద్వారానే మహిళలు అభివృద్ధి చెందుతారని, సమాజం పురోగతి చెందుతుందని ఐఎస్ విద్యా సంస్థల చైర్మెన్ టి.ఎస్. వెంకటస్వామి, డైరెక్టర్ డా. వినోద వెంకటస్వామి తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ఆత్మస్థైర్యంతోనే మహిళ సాధికారత అని చెప్పారు. మహిళలకు విద్య అనేది వ్యక్తిగత, సామాజిక పురోగతి అని, ప్రతి మహిళ జీవితంలోని సంక్లిష్టతలను నావిగేట్ చేయడానికి, తన సొంత నిధిని రూపొందించుకోవడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను కూడా విద్య పెంపొందిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వీయ-రక్షణ శిక్షణను ప్రామాణిక పాఠ్యంశాల్లో చేర్చడం, కీష్టమైన ప్రాముఖ్యతను వివరించారు. ఆత్మరక్షణ విద్య అనేది మహిళలకు భద్రతనిస్తుందన్నారు. శారీరకంగా, మానసికంగా తమను తాము రక్షించుకోవడానికి అమూల్యమైన సాధనాలను సమకూర్చుతుందన్నారు. అటువంటి రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, సమాజంలో మహిళలు తమ స్వయం ప్రతిపత్తి, భద్రతను ఆత్మ విశ్వాసంతో బలపరుస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అన్ని వర్గాల మహిళలు తమ సంకల్పానికి లొంగకుండా తమకు ఎదురయ్యే ఎలాంటి అడ్డంకినైనా అధిగమించగలిగి సాధికారతతో కూడిన భవిష్యత్తుకు బాటలు వేసేందుకు సమిష్టి చర్యలు తీసుకోవాలన్నారు. తమ విద్యా సంస్థల్లో గర్ల్స్‌కు విద్య, ఉపాధి, రక్షణతో పాటుగా వివిధ అంశాలపై వారికిచ్చే ప్రాధాన్యతను వివరించారు. ఒక సామాజిక దృక్పథంతో, విద్యా వికాసానికి తోడ్పాటునిస్తూ కృషి చేస్తున్నట్టు చెప్పారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- యూసుఫ్ గూడా జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

"అటెండర్లు మనమే- కలెక్టర్లు మనమే- యుద్ధ విమానాలు నడిపేది మనమే.మన రాజ్యాంగం చాలా గొప్పది- మనదేశంలో ఉన్న వనరులు ఏ దేశంలో లేవు. ఇండియాలో పుట్టినందుకు మనం అందరం గర్వించాలి. మహిళలు అన్ని రంగాలలో రాణించాలి" అని యూసుఫ్ గూడా జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు.


తాను మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జన్మించానని, తన తల్లి- తండ్రి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులని, తాను పల్లెటూరులో తెలుగు మీడియంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఉన్నత విద్య పూర్తి చేశానని తెలిపారు. తన తల్లిదండ్రులు ఉన్నత చదువులకు ఎంతో తోడ్పాటు అందించారని, ఉద్యోగం రాకముందే వివాహం చేసుకున్నానని, తనకు ఇద్దరు పాపలు, ఒక బాబు ఉన్నారని, ముగ్గురు ఉన్నత చదువులు చదివారని చెప్పారు. తన భర్త స్కూల్ టీచర్ అని, తన భర్త సహకారంతో మహబూబ్‌నగర్ జిల్లాలో ఎంపీడీవో, పంచాయతీరాజ్ డెవలప్మెంట్ ఆఫీసర్‌గా ఎక్కువ కాలం పని చేసి జిల్లాను అభివద్ధి చేశానని అన్నారు. మహబూబ్‌నగర్ నుంచి ఎల్బీనగర్‌కు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌గా వచ్చానని, అక్కడనుండి జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్‌గా ఫిబ్రవరి 2024న బాధ్యతలు చేపట్టినట్టు తెలి పారు. తల్లిదండ్రులు అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను చదివించాలని, భర్తలపై ఆధారపడకుండా మహిళలు జీవించేందుకు తోడ్పాటును అందించాలని, అప్పుడే వివాహాలు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆడపిల్లలు సొసైటీలో ఎలాంటి సమస్యలు వచ్చిన ధైర్యంగా తట్టుకొని నిలబడా లని, సమస్యలు వచ్చినప్పుడు నిర్భయంగా తల్లిదండ్రులకు, తోబుట్టువులకు ,స్నేహితులకు తెలియపరచి వారి సహకారం తీసుకోవాలన్నారు. సమస్యలకు భయపడి ఆత్మహత్యలు చేసుకోకూడదు. మహిళల రక్షణ కొరకు న్యాయస్థానాలు ,పోలీసులు అండగా ఉంటున్నారు .చట్ట ప్రకారం ఎలాంటి సమస్యలు అయినా పరిష్కరించుకోవాలి.

సమస్యలు వచ్చినప్పుడు మహిళలకు ధైర్యం చెప్పేవారు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమస్యలు వచ్చినప్పుడు తల్లిదండ్రులు, అన్నదమ్ములు, స్నేహితుల సహాయ సహకారాలు తీసుకోవాలి. ఆత్మహత్యలు చేసుకుని ఎన్నో ఆశలతో చదివించి, ఉన్నత స్థానంలోనికి తీసుకొని వచ్చిన తల్లిదండ్రులకు అన్యాయం చేయకూడదు.ఇండియాలో జనాభా ఎక్కువ మంది ఉన్నా, పేదరికం లేదు. ఇతర దేశాలతో పోలిస్తే మనదేశంలో అందరూ సుఖంగా జీవిస్తున్నారు. ఇండియాలో ఉన్న ఆర్థిక వనరులు ఏ దేశంలో లేవు. ఇండియాలో మహిళలకు ఉన్న రక్షణ, స్వేచ్ఛ ఏ దేశంలో లేదు. అందుకే ఇండియాలో పుట్టినందుకు గర్విద్దాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం. ఈ నెల 8వ తారీకు పెరేడ్ గ్రౌండ్లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేద్దాం.



డివిజన్ ప్రజలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఒకరోజు వేడుకలకు మహిళా దినోత్సవం పరిమితం కావదు. అందుకు ఉదాహరణ తానే. ఓ సాధారణ గృహిణి గా ఉన్న తనకు అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో పాటు ఓటు వేసి గెలిపించిన సోమాజిగూడ డివిజన్ ప్రజలందరికీ మహిళా శక్తినీ గుర్తించినందుకు ధన్యవాదాలు.

- వనం సంగీత శ్రీనివాస్ యాదవ్,సోమాజిగూడ కార్పొరేటర్



మహిళలు పురుషులతో సమానం అంటూ వ్యాఖ్యలు చేసేవారు సమాన హక్కులు కావాలని అడిగినప్పుడు మాత్రం ఆలోచిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉన్న విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు రాజకీయ అవకాశాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతేనే సాధ్యమవుతుంది.

-మన్నే కవితా రెడ్డి, వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియ జేయునది ఏమనగా మా క్లయింటు పి.వి.లక్ష్మణ్ తండ్రి పి.వి.నరసింహచారి వయస్సు 38 సం|| ఇంటి నెంబరు 1-57/39/సి, ప్లాట్ నెంబరు 39సి శ్రీరామ్ నగర్, కొండాపూర్, శేరిలింగంపల్లి. 200 చ.గ|| లేదా 167.2 చ|| మీ|| విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెంబరు 39సి భూమికి సంపూర్ణ యజమాని మరియు యజమానులు. జి.హెచ్.ఎం.సి, శేరిలింగంపల్లి సర్కిల్, ఆర్.ఆర్.డిస్ట్రిక్ట్ పరిధిలోని శ్రీరామ్ నగర్, కొండాపూర్, శేరిలింగంపల్లి మండలం వద్ద ఉంది. పి.వి.నరసింహచారి తేది 27.02.2013 న జారీ చేసిన గిఫ్ట్ డీడ్ నంబరు 2837/13 ప్రకారం నా క్లయింటు చెప్పిన షెడ్యూల్ ఆస్తి యొక్క అసలు లింకు పత్రాన్ని పోగొట్టుకున్నారని అంటే 12.02.1989 తేది నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.1954/1990, (1) వరికూటి సుదర్శనం,(2)ఇతరులు వారి GPA హోల్డర్ V.వారాయణరావు ద్వారా పి.వి.నరసింహచారి అనుకూలంగా సమర్పించారని నా క్లయింటు చెప్పిన పత్రాన్ని కనుగొనడానికి అన్ని ప్రయత్నాలు చేసాడు కాని ఎంత ప్రయత్నించినా కనుగొనలేకపోయాడు. ఆస్తి షెడ్యూల్ పై ఎవరైనా వ్యక్తి/లు, బ్యాంకు, సంస్థ మొదలైన వారికి ఏవైన అభ్యంతరములు, క్లెయింలు, లీజు, ఈఎంమెంటు, తనఖా టైటిల్ మొదలైనవి ఉంటే ఈ ప్రచురణ తేది నుండి 15 రోజులలోగా అన్ని డాక్యుమెంటరీ రుజువులతో క్రింద సంతకం చేసిన వారిని సంప్రదించమని ఇందుమూలముగా కోరు తున్నాము. లేకుంటే మాక్లయింటు అమ్మకపు లావాదేవి/ రుణప్రక్రియను పూర్తి చేస్తారు. మరియు ఆ తరువాత లేవనెత్తిన ఏవైనా క్లెయింలు, అభ్యంతరములు పరిగణన లోకి తీసుకోనబడవు మరియు చెల్లవు.

అస్తి వివరాలు

శ్రీరామ్ నగర్, కొండాపూర్, శేరిలింగంపల్లి మండలము జి.హెచ్.ఎం.సి శేరిలింగంపల్లి సర్కిల్, ఆర్.ఆర్.డిస్ట్రిక్ట్ పరిధిలోని సర్వే నెం.200 లో ప్లాట్ నెంబరు 39సి 200 చ.గ|| లేదా 167.2 చ|| మీ|| విస్తీర్ణంలో ఉన్న ఆస్తి సరిహద్దులు:

ఉత్తరం: ప్లాట్ నెం:38
దక్షిణం: ప్లాట్ నెం:40
తూర్పు: 30'-0" రోడ్డు
పడమర: ప్లాట్ నెం:42

కె.ఉమామహేశ్వరరావు, ఎల్.ఎల్.ఎం
అడ్వకేట్,
H.No.1-7-100/1/8, రెడ్డి ఎన్‌క్లేవ్,
ఓల్డ్ అల్వాల్, సికింద్రాబాద్-10
Ph.9394766138

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO.3397 OF 2024

BETWEEN:
CANARA BANK HSE Branch, Himayathnagar, Hyderabad ....Plaintiff
AND
Mr.VARUGURU KIRAN KUMAR and another ...Defendants

TO
1.Mr.VARUGURU KIRAN KUMAR, S/o.VaruguruRamachandraiah, Aged 43 Years, Occ: Software Engineer, R/o.H.No.6-3-609/140/1, First Floor,Anandnagar Colony, Khairataabad,HYDERABAD-500004.
2.Ms.KANAPARTHI VENKATA RAMADEVI,D/o.K.Ramabrahma Chary, Aged 32 Years, Occ: Software Engineer, H.No.8-30, Shri Shiva NarayanaPuram,Badangpet, Saroornagar,HYDERABAD-500058..

Take notice that the Plaintiff filed Suit against you for recovery of Rs.2,44,956-05ps. The suit stands posted to 11-04-2025 for your appearance before the above Court and if you fail to appear in person or by an Advocate on 11-04-2025 at 10-30 A.M before the above Court, you will be set ex-parte and the suit will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
R.MANI KUMAR & P.SUSEELA
Advocates
H.No.3-4-376/6/2
Basanthnagar Colony, Lingampally, Kachiguda, HYDERABAD-27
Mobile:98491 88516

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGAREDDY DISTRICT: AT: HAYATH NAGAR
OS No.133 OF 2025

Between:
Arroju Subhashini & others ...Plaintiffs
AND
Tahsildar Hayath Nagar, & All Concerned ...Defendants

To,
1.Tahsildar. Hayath nagar
2.All Concerned

Take notice that above named plaintiffs filed the above suit for declaration against all concerned to declare the plaintiffs as the legal representatives and to represent the estate of Late Arroju Rajagopala Chary. The above suit is posted on 21.03.2025 at 10.30 A.M. for your appearance of all concerned before the Hon'ble Court, falling which matter will be heard and decided in your absence. Given under the hand and seal of this Court on this the 3 rd day of March , 2025.

(By order of the Court)
A.BASAWESHWAR
Advocate
Flat No. 501, H.no. 11-13-570/4, Krishna Manasa Emerald, Road no.2, Opp: Haripuri Colony Park, Haripuri Colony, R.K. Puram, Hyderabad-102.

BEFORE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL FORUM – I, AT: HYDERABAD
C.C No.598 of 2024

Between:
Bade Gopikrishna ...Complainant
AND
H.P.India Sales Private Limited (HYE) ...Opposite Party

To,
HP India Sales Private Limited (HYE), Rep., by its Authorized person, 1st Floor, Road No. 1, Midtown Plaza, Banjara Hills, Hyderabad – 34

Take notice that Complainant has filed above complaint i.e., C.C No. 598 of 2024 on the file of Hon'ble District Consumer Disputes Redressal Commission, Hyderabad against and Hon'ble Commission was pleased to permit complainant to publish case summons through this newspaper against Opposite Party i.e., H.P India Sales Private Limited (HYE). Take further notice that above case C.C No. 598 of 2024 is posted on 24 th March, 2025 and the Hon'ble Court directed all concerned to appear in person or through advocate on said date at 10:30 a.m. and if failed to do so will be said ex-parte and matter will be decided according to law and procedure.

// BY ORDER OF COMMISSION //
SUDHAKAR RAO KULKARNI
RAJESH KULKARNI
RAKESH KULKARNI
ADVOCATES
H.No. 5-1-193, JAMBAGH, HYDERABAD – 95, TELANGANA
+91-9959360401 +91-7799116901
+91-9885792197, 040-24600575

IN THE COURT OF HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT : KUSHAIGUDA
O.S.No.57 of 2025

BETWEEN :
Between:
Smt.Tirumani Bharathi & another ...Plaintiffs
AND
The Tahsildhar, Malkajgiri Mandal, & all Concerned ...Defendants

PLEASE TAKE NOTICE THAT THE ABOVE NAMED PLAINTIFFS HAVE FILED THE ABOVE SUIT SEEKING TO DECLARE THEM AS LEGAL HEIRS OF LATE TIRUMANI RAVI KUMAR WHO DIED ON 26-10-2022 AND THE SAME IS POSTED TO 18-03-2025 FOR YOUR APPEARANCE BEFORE THE SAID HON'BLE COURT AT 10.30 AM. ANY PERSON OR PERSONS WHO HAVE INTEREST IN THE ABOVE SUIT MAY IMPLEAD THEMSELVES IN THE AFORESAID SUIT AS LEGAL HEIR(S) OF LATE TIRUMANI RAVI KUMAR MAY ENTER THEIR APPEARANCE EITHER IN PERSON OR THROUGH THEIR COUNSEL ALONG WITH DOCUMENTARY PROOF, FAILING WHICH THE MATTER WILL BE DECIDED EX-PARTE.

K. ROHIT
Advocate
Off: 1-32, Flat. No.108, First Floor, Sai Ram Apts, Main Road, Near Anutex, Malkajgiri, Hyderabad–500047.
Cell : 8121828998

BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION: RANGAREDDY DISTRICT AT: L.B.NAGAR
C.C.NO.562 OF 2024

BETWEEN:
K.Padmaja Rep.by K V V N Satya Prasad ...COMPLAINANT
AND
1. Okaya Electric Vehicle
2. Hyderabad-E-Vehicle ..OPP. PARTIES

To,
1. Okaya Electric Vehicle D-8, Udyog Nagar, Rohtak road, New Delhi-110041
Email: helpline@okayapowerltd.com
Mobile No.: 8377909090, 9313141414.

2.Hyderabad-E-Vehicle Shop No.200 Lower Ground Floor, 5-9-62, KLK (KHAN LATEEF KHAN) Estate, Opp LB Stadium, Abids, Hyderabad-500001
Email: His. Director1226@gmail.com
Mobile No.: 8555887552,9391999645

NOTICE

Please take notice that the above complaint filed under section 35 of Consumer protection Act before the Hon'ble District Consumer Disputes Redressal Commission, Rangareddy District at L.B.Nagar. The matter is posted on 26-03-2025 at 10.30 A.M. for your appearance either in person or through Counsel, failing which the matter will be declared as per the law.

(BY ORDER OF THE COURT)
Sd/-
N.Sailesh Naik,
Advocate,
R/o. H.No. 13-20-5/1, P&T Colony, Dilsukhnagar, Hyderabad-500060.
Cell: 8099381947

IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST. AT: KUKATPALLY
O.S.No.951 of 2023

Between:
M/s. Canara Bank, Rep. by its branch Manager, Sri.Y.Rajesh, Miyapur, Hyderabad ...Plaintiff.
And
M/s Designing and Printing Solutions, rep. by its Prop: Ms.Nammi Praveena and another. ...Defendants.

NOTICE

To
2.Ms.Nammi Praveena, d/o Nammi Murthy, Occ: Business, r/o Flat No.425, Neelima Heights, Neelima Greens, Pragath Enclave, Miyapur, Hyderabad.

Take notice that, above named plaintiff has filed the above suit against you for recovery of money and other reliefs. The above suit is posted on 24-03-2025 at 10.30 A.M for your appearance before the Hon'ble Court. Therefore you are hereby directed to appear before the Hon'ble Court either in person or through your pleader on the said date and time, failing which the matter will be heard and decided in your absence.

(PUBLISHED AS PER THE ORDERS OF THE HON'BLE COURT)
Cherukuri Anjaneyulu, Shaik Mohin Pasha, A.Divya Dathri,
Advocates.
R/o# Plot No.B-34, Panchavati Colony, Manikonda, Hyderabad-089.
Cell No 99595 23232,

IN THE COURT OF THE HONOURABLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.64 of 2024

Between:
Smt.Bandi Amala ...Plaintiff
And
Sri Kattamidi Santosh Reddy ...Defendant

To
Sri Kattamidi Santosh Reddy, S/o. Sri K.Sankara Reddy, aged about 40 years, Occ: Business, R/o. Flat No.104, Challa Pride, Sanathnagar Main Road, Hyderabad-500 018

Please take notice that the above suit is filed for recovery of monies of Rs.75,68,000/-(Rupees seventy five lakhs sixty eight thousand only) together with interest and future interest at 24% per annum on Rs.75,68,000/- (Rupees seventy five lakhs sixty eight thousand only) from the date of filing of the suit till realization of the same against you. In this regard you are hereby directed to appear before the Honourable IX Additional Chief Judge, City Civil Courts at Hyderabad on 28.03.2025 at 10.30 A.M. either in person or through counsel when the matter is called. If you fail to appear on the above said date and time the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
YW.VIJAYA KUMAR
Advocate
#5/4, Shiva Arun Colony, West Marredpally, Secunderabad-500 026-
Mobile: 9849478503

IN THE COURT OF THE HONOURABLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
I.A.No.588 of 2024
in
O.S.No.64 of 2024

Between:
Smt.Bandi Amala ....Petitioner/Plaintiff
And
Sri Kattamidi Santosh Reddy and another ...Respondents/Defendants

To
Smt.K.Brundha, W/o.Sri.K.Shankar Reddy, aged about 66 years, Occ: Household, R/o. Flat No.104, Challa Pride, Sanathnagar Main Road, Hyderabad-500 018

Please take notice that the above petition is filed to amend the cause title of the plaint by incorporating/adding the name of Smt. K. Brundha, W/o. Sri. K. Shankar Reddy, aged about 66 years, Occ: Household, R/o. Flat No.104, Challa Pride, Sanathnagar Main Road, Hyderabad -500 018 as 2nd defendant. In this regard you are hereby directed to appear before the Honourable IX Additional Chief Judge, City Civil Courts at Hyderabad on 28.03.2025 at 10.30 A.M. either in person or through counsel when the matter is called. If you fail to appear on the above said date and time the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
YW.VIJAYA KUMAR
Advocate
#5/4, Shiva Arun Colony, West Marredpally, Secunderabad-500 026-
Mobile: 9849478503

BEFORE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL FORUM - I, AT: HYDERABAD
C.C No.598of 2024

Between:
Bade Gopikrishna ......Complainant
AND
H.P India Sales Private Limited (HYE) ......Opposite Party

To,
HP India Sales Private Limited (HYE), Rep., by its Authorized person, 1st Floor, Road No. 1, Midtown Plaza, Banjara Hills, Hyderabad - 34

Take notice that Complainant has filed above complaint i.e., C.C No. 598 of 2024 on the file of Hon'ble District Consumer Disputes Redressal Commission, Hyderabad against and Hon'ble Commission was pleased to permit complainant to publish case summons through this newspaper against Opposite Party i.e., H.P India Sales Private Limited (HYE). Take further notice that above case C.C No. 598 of 2024 is posted on 24th March, 2025 and the Hon'ble Court directed all concerned to appear in person or through advocate on said date at 10:30 a.m. and if failed to do so will be said ex-parte and matter will be decided according to law and procedure.

// BY ORDER OF COMMISSION //
SUDHAKAR RAO KULKARNI
RAJESH KULKARNI
RAKESH KULKARNI
Advocates
H.No. 5-1-193, JAMBAGH, HYDERABAD - 95, TELANGANA
+91-9959360401, +91-7799116901
+91-9885792197, 040-24600575

IN THE COURT OF THE HONOURABLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
I.A.NO.585 of 2024
in
O.S.No. 64 of 2024

Between:
Smt.Bandi Amala ....Petitioner/Plaintiff
And
Sri Kattamidi Santosh Reddy ....Respondent/Defendant

To
Sri Kattamidi Santosh Reddy, S/o. Sri K.Sankara Reddy, aged about 40 yrs, Occ: Business, R/o. Flat No. 104, Challa Pride, Sanathnagar Main Road, Hyderabad-500 018

Please take notice that the above petition is filed to grant ad-interim injunction directing the respondent not to sell/alienate the Petition Schedule of Property to the third parties bearing open Plot No.1250, admeasuring about 400 Square yards, in Survey Nos. 1623, 1624, 1627 and 1629, situated at Venugopal Nagar, Nandigaon Village & Gram Panchayat, Kothur Mandal, Mahabubnagar District, Telangana, bounded by: North: 33' Feet Road, South Plot No.1251, East: 33' Feet Road and West: Plot No.1265. In this regard you are hereby directed to appear before the Honourable IX Additional Chief Judge, City Civil Courts at Hyderabad on 28.03.2025 at 10.30 A.M. either in person or through counsel when the matter is called. If you fail to appear on the above said date and time the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
YW.VIJAYA KUMAR
Advocate
#5/4, Shiva Arun Colony, West Marredpally, Secunderabad-500 026-
Mobile: 9849478503

BEFORE THE HON'BLE CO-OPERATIVE TRIBUNAL HYDERABAD, CHANDRA VIHAR COMPLEX, AT: HYDERABAD
I.A.No.201 OF 2024
IN
O.P.No.16 OF 2019

BETWEEN:
THE ANDHRA PRADESH STATE MUTUALLY AIDED BUILDERS FINANCE CO-OPERATIVE SOCIETY LTD., Rep. by its Secretary Mr. M.Premanatha Rao, S/o M.Vitoba Rao. ...Petitioner
AND
M.Suresh Kumar Reddy & others ...Respondents

To,
1)M.Suresh Kumar Reddy, S/o.Sri M.Pratap Reddy, Aged about 41 years, Occ: Business, R/o.H.No.3-5-784/2/8/A, Sri Sai Sri Heights, Kind Kothi, Opp: Pardhagate, Hyderabad-500029. ...Respondent No.1
2)Smt.M.Sai Leela, W/o.Sri Siva Mohan Reddy Aged about 46 years, Occ: Housewife R/o.Flat No.401, 12th Block, Hill Ritz ISB Road, Gachi Bowli, Hyderabad-500032 ...Respondent No.2
3)Sri S.Narasimha Reddy, S/o.Sri S.Parvath Reddy, Aged about 55 years, Occ: Business, R/o.Plot No.57, B.N.Reddy Colony, Road No.14, Banjara Hills, Hyderabad-500034. ...Respondent No.3

Sir/Madam,
Please take notice that on behalf of our client, we filed an application under Order IX Rule IX, R/w Section 151 of C.P.C vide I.A.No.201 of 2024 in O.P.No.16 of 2019, for restoration of petition. The Hon'ble Court ordered notice to you by way of paper publication and adjourned the case to 19.03.2025 for your appearance and reply if any, either in person or through an Advocate duly authorized, failing which the case will be decided ex parte.

(BY ORDER OF THE COURT)
T. NATRAJ,
R.Pavan Kumar
Smt.K.Rajani
Advocates
Plot No.5, Phase-1, Kamalapuri Colony, Hyderabad-500073. (M): 8008884261

IN THE COURT OF THE HONOURABLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
I.A.No.258 of 2024
in
O.S.No.64 of 2024

Between:
Smt.Bandi Amala .....Petitioner/Plaintiff
And
Sri Kattamidi Santosh Reddy ....Respondent/Defendant

To
Sri Kattamidi Santosh Reddy, S/o. Sri K.Sankara Reddy, aged about 40 years, Occ: Business, R/o. Flat No.104, Challa Pride, Sanathnagar Main Road, Hyderabad-500 018

Please take notice that the above petition is filed to attach the petition schedule property before judgment bearing open Plot No.1250, admeasuring about 400 Square yards, in Survey Nos. 1623, 1624, 1627 and 1629, situated at Venugopal Nagar, Nandigaon Village & Gram Panchayat, Kothur Mandal, Mahabubnagar District, Telangana, bounded by: North: 33' Feet Road, South Plot No.1251, East: 33' Feet Road and West: Plot No.1265. In this regard you are hereby directed to appear before the Honourable IX Additional Chief Judge, City Civil Courts at Hyderabad on 28.03.2025 at 10.30 A.M. either in person or through counsel when the matter is called. If you fail to appear on the above said date and time the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
YW.VIJAYA KUMAR
Advocate
#5/4, Shiva Arun Colony, West Marredpally, Secunderabad-500 026-
Mobile: 9849478503

BEFORE THE HON'BLE CO-OPERATIVE TRIBUNAL HYDERABAD, CHANDRA VIHAR COMPLEX, AT: HYDERABAD
I.A.No. 202 OF 2024
IN
O.P.No. 16 OF 2019

BETWEEN:
THE ANDHRA PRADESH STATE MUTUALLY AIDED BUILDERS FINANCE CO-OPERATIVE SOCIETY LTD., Rep. by its Secretary Mr. M.Premanatha Rao, S/o M.Vitoba Rao. ...Petitioner
AND
M.Suresh Kumar Reddy & others. ...Respondents

To,
1)M.Suresh Kumar Reddy, S/o.Sri M.Pratap Reddy, Aged about 41 years, Occ: Business, R/o.H.No.3-5-784/2/8/A, Sri Sai Sri Heights, Kind Kothi, Opp: Pardhagate, Hyderabad-500029. ...Respondent No.1
2)Smt.M.Sai Leela, W/o.Sri Siva Mohan Reddy Aged about 46 years, Occ: Housewife R/o.Flat No.401, 12th Block, Hill Ritz ISB Road, Gachi Bowli, Hyderabad-500032 ...Respondent No.2
3)Sri S.Narasimha Reddy, S/o.Sri S.Parvath Reddy, Aged about 55 years, Occ: Business, R/o.Plot No.57, B.N.Reddy Colony, Road No.14, Banjara Hills, Hyderabad-500034. ...Respondent No.3

Sir/Madam,
Please take notice that on behalf of our client, we filed an application under Rule 32 of Civil Rules of Practices R/w Section 151 of C.P.C vide I.A. No. 202 of 2024 in O.P.No.16 of 2019, for authorized representative on behalf of petitioner society. The Hon'ble Court ordered notice to you by way of paper publication and adjourned the case to 19.03.2025 for your appearance and reply if any, either in person or through an Advocate duly authorized, failing which the case will be decided ex parte.

(BY ORDER OF THE COURT)
T. NATRAJ,
R.Pavan Kumar
Smt.K.Rajani
Advocates
Plot No.5, Phase-1, Kamalapuri Colony, Hyderabad-500073. (M): 8008884261

IN THE COURT OF THE Hon'ble II Addl.JUNIOR CIVIL JUDGE, AT :SANGAREDDY
O.S.No. 366 of 2024

Between:
Smt. A. Bhavani & Others ...Plaintiffs
AND
A.Narasimlu& Others ....Defendants

NOTICE

To,
1. Smt. Mandavas Sujatha @ Krishnaveni,W/o.Sair Kumar, Age 28 Yrs, Occ. Housewife, R/o. H.No.8-2-684/60/A, NBT Nagar, Road No.12, Khairathabad, Hyd-500034.
2. M/s.Anjali Agros Private Limited, Regd.Office at 3-2-80,NimboliAdda, Kachiguda, Hyderabad, Represented by its Director, Sri.NooluLingamurthy, S/o.Malleswara Rao, age Major, R/o. Dr No.21-1-40, Fifth Cross Lane, Tummalava,Rajahmundry, East Godavari District,AP.

Please take Notice that this case is posted on 12/03/2025 before the Hon'ble court at 10:30 A.M. for your Appearance, to answer the claim and as the day fixed for your appearance, you are directed to produces on the day all the documents upon which you intend to reply in support of your defence. Take notice that in default of appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence exparte.

//By order of the Court//
P.Jaipalreddy,
B.COmm, LLB, LLM
Advocate,
Sangareddy
Cell: 944 000 3620; 9182862662

IN THE COURT OF THE HONOURABLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
I.A.No.586 of 2024
in
I.A.No.585 of 2024
in
O.S.No.64 of 2024

Between:
Smt.Bandi Amala ....Petitioner/Petitioner/Plaintiff
And
Sri Kattamidi Santosh Reddy and another ...Respondents/Respondents/Defendants

To
Smt.K.Brundha, W/o.Sri.K.Shankar Reddy, aged about 66 years, Occ: Household, R/o. Flat No.104, Challa Pride, Sanathnagar Main Road, Hyderabad-500 018

Please take notice that the above petition is filed to amend the cause title of the petition by incorporating/adding the name of Smt. K. Brundha, W/o. Sri. K. Shankar Reddy, aged about 66 years, Occ: Household, R/o. Flat No.104, Challa Pride, Sanathnagar Main Road, Hyderabad -500 018 as 2nd respondent. In this regard you are hereby directed to appear before the Honourable IX Additional Chief Judge, City Civil Courts at Hyderabad on 28.03.2025 at 10.30 A.M. either in person or through counsel when the matter is called. If you fail to appear on the above said date and time the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
YW.VIJAYA KUMAR
Advocate
#5/4, Shiva Arun Colony, West Marredpally, Secunderabad-500 026-
Mobile: 9849478503

CAUTION NOTICE LOST OF DOCUMENT
PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Shri Raman Naidu M, S/o Allenna M.R/o.H.No.3-55/1, Yamampet, Ghattkesar, Hyd-501301, while he shifting the house he had lost at Wanaparthy, Mahabubnar Dirst. One of the original link document regarding. Gift Settlement Deed No.20440/2006. Date of document 20-11-2006

The general Public is hereby called up on that, if anyone found said original document or anyone found said original document or anyone, Bank/NBFC/ are having any objections. Claims, right, lien, title over the above referred property,
may handover/contact the undersigned within 7 days from the publication of this notice with relevant documents in support of their claim, otherwise my client will treated that there are no claims/objections from general public and my client will not be bind by any clams made thereafter on this property

(K. RAJENDER)
ADVOCATE
Office/Residence:
H. No.10-37, Plot No.72, Prem Vijay Nagar Colony, Malkajgiri, Hyderabad -47.
Cell: 9908860392.

IN THE COURT OF THE HONOURABLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
I.A.NO.587 of 2024
in
I.A.No.258 of 2024
in
O.S.No.64 of 2024

Between:
Smt.Bandi Amala ....Petitioner/Petitioner/Plaintiff
And
Sri Kattamidi Santosh Reddy and another ...Respondents/Respondents/Defendants

To
Smt.K.Brundha, W/o.Sri.K.Shankar Reddy, aged about 66 years, Occ: Household, R/o. Flat No.104, Challa Pride, Sanathnagar Main Road, Hyderabad - 500 018

Please take notice that the above petition is filed to amend the cause title of the petition by incorporating/adding the name of Smt. K. Brundha, W/o. Sri. K. Shankar Reddy, aged about 66 years, Occ: Household, R/o. Flat No. 104, Challa Pride, Sanathnagar Main Road, Hyderabad -500 018 as 2nd respondent. In this regard you are hereby directed to appear before the Honourable IX Additional Chief Judge, City Civil Courts at Hyderabad on 28.03.2025 at 10.30 A.M. either in person or through counsel when the matter is called. If you fail to appear on the above said date and time the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
YW.VIJAYA KUMAR
Advocate
#5/4, Shiva Arun Colony, West Marredpally, Secunderabad-500 026-
Mobile: 9849478503

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: AT SANGAREDDY
O.S.NO. 475 OF 2023

Between:
Talari Ashok Kumar ... Plaintiff
AND
1. Talari Ramulu and others ... Defendants

NOTICE

To,
1. M.Shyam Kumar S/o. M. Venkata Raju, Age about : 46 Yrs, Occ: Business, R/o.H.No.15-31-38/1, Dharmareddy Colony, KPHB Colony, Kukatpally, Rangareddy District.
2. Peddala Bhaskar Reddy S/o. P.Rami Reddy, Age about : 51 Yrs, Occ: Private service, R/o. LIG-46/8 Phase - IV, , Dharmareddy Colony, KPHB Colony, Kukatpally, Rangareddy District.
3. Medak Mohan S/o. M. Narayana, Age about : 51 Yrs, Occ: Private service, R/o.H.No: 142-10/J, Hydernagar, Kukatpally, Rangareddy District.
4. Sangaraju Chandra Raju S/o. S.Chinnabba Raju, Age about : 57 Yrs, Occ: Private service, R/o. Flat No. G -1, Block-3, Prajay City Apartments, Opp: Allwyn Colony, Miyapur, Hyderabad.
5. M/S. Sree Gaja Laxmi Builders, Office at . Plot No..507/A/Part, Vandanapuri Colony, Isukabavi, Ameenpur Town and Mandal, Sangareddy District. Rep. by its Managing Partners.
i). M.CH.Raghava Rao S/o. M. Narayana Rao, Age about : 67 Yrs, Occ: Business, R/o. H.No. 660, C-handanagar, Hyderabad-500 050.

Sir,
Please take notice that the plaintiff filed the above Suit for declaration of title, mandatory injunction to dismantle the illegal structures raised over the suit schedule property and recovery of possession and consequential injunction against the defendants in respect of agricultural land bearing Sy.No. 15/E2/3 Admg. Ac. 0-01 Gts situated at Patelguda village, Ameenpur Mandal, Sangareddy District. In which the Hon'ble court was pleased to order issue summons to you and the above suit is posted on 17-03-2025 at 10-30 a.m. for your appearance, hence you please appear before the Hon'ble court in person or

Contd...2

through counsel without fail, otherwise above suit will be decided in your absence.

(By order of the court)
Sd/-
M. Narsimlu Advocate
H.No. 12-198/A, Sri Nagar Patancheru Town and Mandal, Sangareddy District. 9440477482

మహిళలే సమాజానికి మూలం..



నేటి గ్లోబలైజేషన్‌లో మహిళా సాధికారత మరింత వృద్ధి చెందాలి



- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- గ్రామీణ భారతంలో మహిళలను ప్రోత్సహించాలి
- లింగ వివక్ష లేని చోట మహిళా సాధికారత

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

నాగరికత అభివృద్ధి చెందే కొద్దీ స్త్రీ పరిణతి చెందుతూ వస్తుందని అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీడీఓ శ్రీవాణి ఎంపీడీ అన్నారు. శతబ్దాలుగా అణచివేతకు, కుటుంబ బహిష్కరణ/బంధాలకులోనై సవాళ్ళను, ప్రతి సవాళ్ళను, అడ్డంకులను ఎదుర్కొంటూ అనంతమైన సహనం, పట్టుదలతో సమాజంలో బలంగా నిలబడిందని తెలిపారు. బిడ్డగా, భార్యగా, తల్లిగా ఆడజన్మను మనస్సు నిండా ఆస్వాదించిందని వివరించారు. ఆర్థిక, సామాజిక అణచివేతకు లోనైనా సమాజంలో తన పాత్రను పోషిస్తూ ముందడుగు వేసిందని కొనియాడారు. క్రమంగా సమాజంలో స్త్రీ, పురుషా సమానత్వం కోరుతూ గౌరవం పొందారని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే స్త్రీ తానేందో ప్రపంచం ముందు నిరూపించుకుంటుందని అన్నారు. గ్రామీణ భారతంలో మహిళలు కుటుంబ బహిష్కరణ, సాంఘిక, సామాజిక దురాగాతాలకు గురైనప్పటికి వాటిని తట్టుకొని ఆర్థిక స్వతంత్ర్యం పొంది ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారు. ఇంకా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉపాధి, పారిశ్రామిక, ఆర్థిక, సామాజిక రంగాల్లో ఇంకా రాణించాలని సూచించారు. అందుకు ప్రోత్సాహం అవసరం ఉందన్నారు. లింగవివక్ష లేకుండా సామాజిక సమానత్వంతో పాటు, మానవత్వం పరిమలించినప్పుడు స్త్రీ సాధికారత ఎల్లలు దాటుతుందన్నారు. ఒక దేశ జీడీపీ పురోభివృద్ధిలో స్త్రీల పారిశ్రామిక, ఆర్థిక పాత్ర ఉందన్నారు. ఇప్పటికీ ప్రభుత్వాలు స్త్రీలను ప్రోత్సహిస్తే ఎంతో ఉన్నత శిఖరాల మైళ్ల గీటు రాయిని దాటుతారని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు లేని సమాజం శూన్యం, సృష్టికి మూలం స్త్రీ..అందుకే మహిళలను గౌరవించాలని సూచించారు.

మహిళలకు సాధికారత కల్పించడం బాధ్యత



- సంధ్యారెడ్డి తిప్పని

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలకు సాధికారత కల్పించడం గొప్ప బాధ్యత అన్ని ఎడ్యుస్మార్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ సంధ్యారెడ్డి తిప్పని అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె మాట్లాడుతూ గతంలో మహిళలు ఇంటికే పరిమితం చేయబడ్డారని, పని కోసం ఇంటి నుండి బయటకు అడుగు పెట్టడానికి అనుమతి లేదని అన్నారు. కాలక్రమేనా సమాజంలో చాలా మార్పులను చూసింది. ఇంకా ఈ తరం గొప్ప బాధ్యతను కలిగిందని, ఇప్పుడు మహిళలకు పనిలో సమాన అవకాశాలు లభిస్తున్నాయన్నారు. అనేక రంగాలతో పాటు కొన్నిసార్లు పురుషుల కంటే ముందుగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు తమ బలాలు మరియు సామర్థ్యాలను గ్రహించడం ప్రారంభించారని చెప్పారు. ఇప్పుడు మహిళలు పురుషులపై ఆధారపడడం లేదని, ప్రతి అంశాల్లోనూ స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో ఉంటున్నారని పేర్కొన్నారు. మనం వారిని మహిళా అని తక్కువ చూడకుండా సొంత గుర్తింపు కోసం గౌరవించాలని సూచించారు. మహిళలు ముఖ్యంగా పిల్లలను పెంచడంలోనూ మరియు ఇంటిని చక్కదిద్దడంలోనూ వారు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. పిల్లలకు చిన్నప్పటినుండి మహిళలను గౌరవించడం, బాధ్యతలను పంచుకోవడం నేర్పాలని సూచించారు.

మన ఆలోచన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-ఎల్బీనగర్

మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళలను, వారి సేవలను గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.



గునుగంటి లలిత సభకు అధ్యక్షురాలుగా వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని తెలిపారు. చట్ట సభల్లోకి మహిళలు వచ్చినప్పుడు సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలకు చట్ట సభలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము ఉమాదేవి యాదవ్ (రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్), కార్పొరేటర్ చింతల అరుణ యాదవ్, మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీ ప్రసన్న గౌడ్ , దాసోజు లలిత (రచయిత), సుజాత నాయుడు , పన్యాల మమతా గౌడ్, కటకం సుప్రియ, పసికంతం హేమలత, పట్నల సావిత్రి, లక్ష్మీ ప్రసాద్, నాంపల్లి సుజాత (రచయిత్రి), శ్యామల ఉపేంద్ర యాదవ్, శారద గౌడ్ (అడ్వకేట్), రేణుక (వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి), రమాదేవి (సింగర్) డా" కాకునూరు జ్యోతి , ఎం. స్వరూప పాల్గొన్నారు.

అన్ని రంగాలలో రాణిస్తున్న మహిళలు

నవతెలంగాణ -నాగోల్



పురుషులతో సమానంగా నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని నాగోల్ రవాణా శాఖ అధికారి సీతా మహాల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. మహిళలకు సంకల్ప శక్తి అధికంగా ఉంటుందని, దీంతో ఏదైనా సాధించగలుగుతారని అన్నారు. ఏ తల్లిదండ్రులైన ఆడపిల్ల భారం అని భావించకుండా వారిని చదువుకోవడానికి సరైన మార్గాలను చూపిస్తే.. వారు చదివి తమ జీవిత లక్ష్యాలు ఎంచుకొని ఉన్నత స్థానాలను సాధిస్తారని అన్నారు. దేశంలో అన్ని రంగాలలో రాణిస్తూ లాయర్లుగా, పోలీసు అధికారులుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, శాస్త్రవేత్తలుగా, రవాణా శాఖ అధికారులుగా, విద్యావేత్తలుగా మరెన్నో ఇతర రంగాలలో పనిచేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని కనబరిస్తూ తమ వృత్తి ఉద్యోగాలలో ముందు వరుసలో నిలుస్తున్నారని తెలిపారు. కిందిస్థాయి సిబ్బంది నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు.. ఒక వైపు ప్రైవేటు సంస్థల్లో గాని ప్రభుత్వ సంస్థలలో గాని మహిళకంటూ ప్రత్యేకమైన వసతులు లేకపోవడం పట్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థల యజమానులు మహిళలకు సరైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.



కఠోర శ్రమ, నిబద్ధత ఉంటే మహిళలు ఏదైనా సాధించవచ్చు

నవతెలంగాణ-హయత్‌నగర్



మహిళలు పురుషులకు ధీటుగా రాణించాలంటే నిరంతరం కఠోర శ్రమతో కూడిన నిబద్ధత ఉంటే మనం నిర్మించుకున్న లక్ష్యాన్ని చేరాలంటే సులువుగా చేరవచ్చని హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరా సూచించారు. మహిళలకు కుటుంబం నుండి ఆర్థిక సపోర్ట్ లేనప్పుడు ప్రభుత్వ సహకారం ఉంటే ప్రతి రంగంలో పురుషులకు ధీటుగా మహిళలు రాణించడానికి ఆస్కారం ఉంటుందన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

నవతెలంగాణ-చంపాపేట్



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ.. తనదైన ప్రతిభను సమాజంలో నిరూపించుకుంటూ ముందుకు దూసుకెళ్తుందని సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే. మహేశ్వరి తెలిపారు. అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ మహిళలు ముందుకెళుతున్నట్టు తెలిపారు. స్థానిక పీఎస్ పరిధిలో ఇంటర్, కళాశాలల వద్ద ఉదయం సాయంత్రం వేళలో అక్కడ గస్తీ పెంచినట్టు తెలిపారు. పలు కళాశాలలు, స్కూల్స్ వద్ద అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామమన్నారు.

కాలానికి అనుగుణంగా మారుతున్న మహిళల ఆలోచన

నవతెలంగాణ- నాగోల్



కాలానికి అనుగుణంగా మహిళల ఆలోచన, ధైర్యం మారుతున్నదని నాగోల్ పోలీస్ స్టేషన్ ప్రొబేషనరీ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ హీనా అన్నారు. ఈ కాలంలో ప్రతి అమ్మాయిలు స్వతంత్రంగా తన కాళ్ళ మీద తాను, తన ఖర్చులను తానే స్వయంగా సంపాదించుకొని ఎన్నో కష్ట నష్టాలకు ఒర్చుకుంటూ ధైర్యంగా ముందుకు సాగుతుందన్నారు. అంతేకాదు పురుషుల కన్న ఏమాత్రం తక్కువ కాదన్న ఆలోచనతో మహిళలు ముందుకు సాగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో సక్సెస్ ఫుల్‌గా రాణిస్తున్నారని అన్నారు. తాను ప్రస్తుతం నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. పోలీస్ శాఖలో చేరేటప్పుడు నాకెందుకు రాదు అని ఇష్టంతో చేయడమే నా స్వభావం అని అన్నారు. యువతులు ధైర్యంతో, పట్టుదలతో చదివి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.

నందికొండ ఫౌండేషన్‌తో పేదలకు అండగా గీతారెడ్డి

నవతెలంగాణ- హయత్‌నగర్





ఆమె పార్టీలోకి ఆలస్యంగా వచ్చింది. అయినా సరే తను చేసే సేవా కార్యక్రమాలతో పార్టీలోనూ, ప్రజల్లోనూ చురుగ్గా పాల్గొంటూ తనదైన శైలిలో అందరిని మెప్పించి, ఫౌండేషన్ ఏర్పాటుతో ప్రజల్లోకి మరింత చేరువైంది.. ఆమె నందికొండ గీతా రెడ్డి. ఈమె 2019లో బీజేపీ చేరాక రంగారెడ్డి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైంది. ఇక అప్పటి నుండి బీజేపీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని తనదైన శైలిలో రాణించగలుగుతున్నారు. రామ మందిరం నిధి సేకరణ, హైదరాబాద్‌లో జరిగిన కార్పొరేటర్ ఎన్నికలు, అదే సమయంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఎంపీ బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొని 5విడతల్లో మొత్తం 1470కిలోమీటర్లు పాదయాత్రలో, నగరంలో జరిగిన ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో పాల్గొన్నారు. యూపీలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో, హుజురాబాద్, దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లో సైతం ప్రచారం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఎల్బీనగర్‌లోని న్యూ నాగోల్‌లో నివాసం ఉంటున్నారు. రెడ్డి జాగృతి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కూడా కొనసాగుతున్నారు. కరోనా సమయంలో నందికొండ ఫౌండేషన్ పేరుతో పేదలకు, అనాథలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. నిరుపేదలు చదువుకోలేక ఇబ్బంది పడితే వారికి నందికొండ ఫౌండేషన్ నేనున్నానంటూ ముందుకు వచ్చి చదువు ఖర్చులను భరించే విధంగా సేవా కార్యక్రమాలు చేశారు.

అన్ని రంగాల్లో పోటీ పడుతున్న మహిళలు

నవతెలంగాణ-నాగోల్

నేటి సమాజంలో మహిళలు..పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని నాగోల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ టి.మౌనిక అన్నారు. పోలీస్ శాఖలో పని చేస్తున్న మహిళలు తీసుకున్న శిక్షణ వలన వృత్తి రీత్యా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నారని తెలిపారు. ఉద్యోగాలు చేసే మహిళలకు వృత్తిలో త్రీవమైన ఒత్తిడి ఉన్నప్పటికీ కుటుంబ పరంగా వారు తమ బాధ్యతలను కూడా సమర్థవతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. నేటి సమాజంలో ఎంతో మంది మహిళలు అనేక సమస్యలను ఎదుర్కుంటూ ఎవరికి చెప్పుకోలేని స్థితిలో ఉన్న సమయంలో పోలీస్ శాఖ తరఫున ఏర్పడిన షీ టీం ఆధ్వర్యంలో ఎంతో మంది సమస్యలను పరిష్కరించి సహాయం చేయడం జరిగిందన్నారు. అలాగే భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, వివాహితులకు కౌన్సిలింగ్ ద్వారా వారి కుటుంబంలోని సమస్యలను పరిష్కరించినట్టు తెలిపారు.

ఫ్యామిలీ, సమాజం సపోర్ట్ ఉంటే మహిళకు ఏదైనా సాధ్యమే

నవతెలంగాణ-హయత్‌నగర్



ప్రస్తుతం సమాజంలో కుటుంబం, సొసైటీ అండగా ఉంటే మహిళలు సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని హయత్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెంట్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఉమాదేవి అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించలేక పోవడానికి కారణం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం కారణం అని అన్నారు. వైద్య, విద్య, ఆర్థికంగా సొసైటీ సపోర్ట్ ఉంటే సాధించలేనిది ఏది లేదని, సునీత విలియమ్స్ లాంటి మహిళ ఏరోస్ ను అధిరోహించిన విషయాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. మహిళలపై, ఆడపిల్లలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరగకుండా ఉండాలంటే సైకాలజికల్ కౌన్సిలింగ్ ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మెగా సిటీ హైస్కూల్‌లో కల్చరల్ ఫెస్ట్

స్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హయత్‌నగర్‌లోని మెగా సిటీ హైస్కూల్లో కల్చరల్ ఫెస్ట్ నిర్వహించినట్టు స్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డర్ పివి రావులు హాజరై విద్యార్థులు నిర్వహించిన ఫుడ్ స్టాల్స్, స్కేర్ హౌస్ ఫన్ గేమ్స్, పజిల్ ట్రాక్ థీమ్ బేస్డ్ క్లాస్ రూమ్స్, టాటూ డిజైన్స్, వర్కింగ్ మోడల్స్ వర్చువల్ రియాల్టీ ఫోటో బూత్ రకరకాల కార్యక్రమాలను పరిశీలించినట్టు తెలిపారు. చిన్నప్పటినుండి విద్యార్థులు నేర్చుకోవాలనే ఆసక్తి కనబరచాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, స్కూల్ ప్రిన్సిపాల్ సంకోజు వాసు, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, హై స్కూల్ ఇంచార్జ్ వెంకటనారాయణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'చంద్రన్న హట్స్‌లో సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-చంపాపేట్

చంద్రన్న హట్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జోన్ కార్యదర్శి ఎం.బాలు నాయక్ అన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గం జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కుర్మాకూడా డివిజన్ చంద్రన్న హట్స్‌లో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ గతంలో బస్తీల్లో నాలా వర్షపు నీరు వెళ్లడానికి డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దాదాపు 40 సంవత్సరాల కిందట నుండి ఈ నాలాల పైకప్పులు కూలిపోయాయని చెప్పారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వక్తం చేశారు.



కొన్ని సందర్భాలలో ఆ నాలాలో పిల్లలు పడి కాళ్లు, చేతులు విరగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని వెల్లడించారు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి.. వాటికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ(ఎం) నాయకులు నాగరాజు, వెంకటేష్, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

జనరిక్ మెడికల్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ - మీర్‌పేట్

జన ఔషధ దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్‌లో చంద్రకళ మల్లేష్ ఏర్పాటు చేసిన జనరిక్ మెడిసిన్ షాప్‌ను చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కొలన్ శంకర్ రెడ్డి, మీర్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసీ ముకేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, జిల్లా నాయకులు మద్ది రాజశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు ముత్తంగి కరుణానిధి, నీలా రవి నాయక్, ఇంద్రావతి రవి నాయక్, గౌరీ శంకర్, అరుణ ప్రభాకర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ కథనానికి స్పందించిన ఫారెస్ట్ అధికారులు

నవతెలంగాణ- హయత్‌నగర్



పచ్చదనం తరిగిపోతుంది.. వెచ్చదనం పెరిగిపోతుంది..అనే కథనానికి ఫారెస్ట్ అధికారులు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం చెట్లు కొట్టి వేసిన ఘటనా స్థలానికి ఫారెస్ట్ అధికారులు చేరుకొని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. తర్వాత చెట్లను ఎందుకు కొట్టేస్తున్నారు.. దానికి గల కారణాలను కాలనీవాసులను అడిగి తెలుసుకుని ఆరా తీశారు. రోజురోజుకూ నగరంలో వేడి పెరిగిపోతుందని, వాతావరణంలో కాలుష్య శాతం కూడా మరింత పెరిగిపోతుందని, ప్రతి ఒక్కరీపై చెట్లను సంరక్షించాల్సిన బాధ్యత ఉందని హరిణ వనస్థలి ఫారెస్ట్ అధికారులు తెలిపారు. సుమారు 10 నుండి 15 సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన చెట్లను నరికి వేసిన ఘటనపై ఆరాతీసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మీ ఆరోగ్యమే మీ కుటుంబానికి మహాభాగ్యం

- కామినేని ఆస్పత్రి సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ మేనక
- మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్యాకేజి విడుదల

నవతెలంగాణ -హయత్‌నగర్

మహిళల ఆరోగ్యమే వారి కుటుంబానికి మహాభాగ్యం అవుతుందని, ఇంట్లో మహిళలు ఒంట్లో బాగోలేదని పడుకుంటే ఇల్లంతా అస్తవ్యస్తం అయిపోతుందని, అందువల్ల ప్రతి ఒక్క మహిళా తమ ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ చూపిస్తూ ఎప్పటికప్పుడు తమ వయసుకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్టు డాక్టర్ బి. మేనక సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో మహిళల కోసం ఒక ప్రత్యేక ప్యాకేజిని ఆమె శుక్రవారం ఆవిష్కరించారు. మార్చి నెల మొత్తం అమలులో ఉండే ఈ ప్యాకేజి కేవలం మహిళలకు మాత్రమేనని, అన్ని వయసుల వారు తమకు అవసరమైన వైద్య పరీక్షలను ఈ ప్యాకేజిలో చేయించుకుని తమ ఆరోగ్య సంబంధిత విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్యాకేజి వివరాలు..

- 20 సంవత్సరాల లోపువారికి.. రాండమ్ బ్లడ్ షుగర్, సీబీపీ, సీరం క్రియాటినైన్, యూరిన్ రొటీన్, గైనకాలజీ కన్సల్టేషన్ ఉంటాయి. వీరికి రూ.1870 విలువ చేసే ఈ పరీక్షలను రూ.999కే చేస్తున్నారు.

-21 నుంచి 30 సంవత్సరాల లోపువారికి.. రాండమ్ బ్లడ్ షుగర్, సీబీపీ, సీరం క్రియాటినైన్, యూరిన్ రొటీన్, గైనకాలజీ కన్సల్టేషన్‌తో పాటు రొమ్ము పరీక్ష, పాప్‌స్మియర్, డైటీషియన్ కన్సల్టేషన్ ఉంటాయి. వీరికి రూ.2,700 విలువ చేసే పరీక్షలను రూ.1499కి చేస్తున్నారు.

-31 నుంచి 40 ఏళ్ల లోపు వారికి రాండమ్ బ్లడ్ షుగర్, సీబీపీ, సీరం క్రియాటినైన్, యూరిన్ రొటీన్, గైనకాలజీ కన్సల్టేషన్‌తో పాటు రొమ్ము పరీక్ష, పాప్‌స్మియర్, డైటీషియన్ కన్సల్టేషన్, టీసీహెచ్ ఉంటాయి. రూ.3,490 విలువ చేసే ఈ పరీక్షలను రూ.1999కే చేస్తున్నారు.

-41 నుంచి 50 ఏళ్లలోపు వారికి రాండమ్ బ్లడ్ షుగర్, సీబీపీ, సీరం క్రియాటినైన్, యూరిన్ రొటీన్, గైనకాలజీ కన్సల్టేషన్‌తో పాటు రొమ్ము పరీక్ష, పాప్‌స్మియర్, డైటీషియన్ కన్సల్టేషన్, టీసీహెచ్, మమ్మోగ్రామ్, అల్ట్రాసౌండ్ (అబ్డామిన్, పెల్విస్) ఉంటాయి. రూ.7,230 విలువ చేసే ఈ పరీక్షలను రూ.2499కే చేస్తున్నారు.

-51 సంవత్సరాలు దాటిన వారందరికీ రాండమ్ బ్లడ్ షుగర్, సీబీపీ, సీరం క్రియాటినైన్, యూరిన్ రొటీన్, గైనకాలజీ కన్సల్టేషన్‌తో పాటు రొమ్ము పరీక్ష, పాప్‌స్మియర్, డైటీషియన్ కన్సల్టేషన్, టీసీహెచ్, మమ్మోగ్రామ్, అల్ట్రాసౌండ్ (అబ్డామిన్, పెల్విస్), ఈసీజీ, జెనెటిక్ స్పెషలిస్టు కన్సల్టేషన్ ఉంటాయి. రూ. 7720 విలువ చేసే ఈ పరీక్షలను వారికి రూ.2,999కే చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ గైనకాలజిస్టు, సంతానసాఫల్య నిపుణురాలు డాక్టర్ అర్చన దినేష్ బిడ్డ, సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్టు, సంతానసాఫల్య నిపుణురాలు డాక్టర్ ఎ. ప్రసన్న లత, సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్టు డాక్టర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.



మిడిల్‌లో అతడు మెరిస్తేనే!

అతడు ఓ సెంచరీ సాధించలేదు. ఏ మ్యాచ్‌లోనూ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గానూ నిలువలేదు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపు తిప్పే ప్రదర్శన సైతం చేయలేదు. పరుగుల వేట కష్టమైన దుబాయ్ పిచ్‌పై ఇన్నింగ్స్‌కు ఇరుసులా మారి.. టీమ్ ఇండియాను గెలుపు బాట పట్టిస్తున్నాడు. ఆదివారం జరిగే చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్‌కు ఎక్స్ ఫ్యాక్టర్‌గా నిలుస్తున్న ఆ ఆటగాడు శ్రేయస్

సహజశైలిలో విధ్వంసక ఇన్నింగ్స్‌లు బాదే శ్రేయస్ అయ్యర్.. దుబాయ్ పిచ్ పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్‌ను మార్చుకున్నాడు. మిడిల్ ఓవర్లలో స్పిన్‌ను అలవోకగా ఆడుతూ.. ప్రత్యర్థులతో ఆటాడుకుంటున్నాడు. ఆదివారం టైటిల్ ఫైట్‌లో భారత్‌కు శ్రేయస్ అయ్యర్ అత్యంత కీలకం.





మిడిల్‌లో మొనగాడు శ్రేయస్ అయ్యర్

- ఫైనల్లో భారత్ ఎక్స్ ఫ్యాక్టర్ శ్రేయస్ అయ్యర్
- ఇన్నింగ్స్‌కు ఇరుసులా నిలుస్తున్న నయా నం.4
- ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీ

నవతెలంగాణ క్రీడావిభాగం

భారత్, ఇంగ్లాండ్ ద్వైపాక్షిక వన్డే సిరీస్. తొలి వన్డేకు విరాట్ కోహ్లి దూరం కావటంతో అనూహ్యంగా తుది జట్టులోకి వచ్చాడు శ్రేయస్ అయ్యర్. విరాట్ కోహ్లి గాయంతో అనుకోని అవకాశం అందుకున్న అయ్యర్ ఇప్పుడు చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు అత్యంత కీలక ఆటగాడిగా మారాడు. బ్యాటింగ్ లైనప్‌లో నాలుగో స్థానంలో క్రీజులోకి వచ్చి.. ఇన్నింగ్స్ స్వరూపాన్నే మార్చివేస్తున్నాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలోనూ అయ్యర్ అదిరే జోరు కొనసాగుతుంది. గ్రూప్ దశలో మూడు మ్యాచులు సహా సెమీఫైనల్లోనూ అయ్యర్ అదరగొట్టాడు.

సూపర్ షో

గ్రూప్ దశ చివరి మ్యాచ్. న్యూజిలాండ్‌పై తొలుత భారత్ బ్యాటింగ్. తొలి రెండు మ్యాచుల్లో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా ఇది పరీక్ష. న్యూజిలాండ్ పేసర్లు మాట్ హెన్రీ, కైల్ జెమీసన్ పేస్ సవాల్‌కు భారత టాప ఆర్డర్ తలొంచింది. శుభ్‌మన్ గిల్ (2), రోహిత్ శర్మ (15), విరాట్ కోహ్లి (11) పవర్‌ప్లే ముగియకుండానే పెవిలియన్‌కు చేరుకున్నారు. 6.4 ఓవర్లలో 30/3తో పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న తరుణంలో క్రీజులోకి వచ్చిన బ్యాటర్ శ్రేయస్ అయ్యర్. అక్షర్ పటేల్ (42) తోడుగా నాల్గో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నమోదు చేసిన శ్రేయస్ అయ్యర్ కెరీర్‌లో అత్యంత నెమ్మదైన అర్థ సెంచరీ సాధించాడు. మిడిల్ ఓవర్లలో నాణ్యమైన స్పిన్నర్లు మిచెల్ శాంట్నర్, రచిన్ రవీంద్ర, మైకల్ బ్రాస్‌వెల్ త్రయాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. శ్రేయస్ అయ్యర్ 98 బంతుల్లో 79 పరుగులు చేశాడు. అందులో ఏకంగా 46 బంతులు డాట్ బాల్సే కావటం గమనార్హం. టాప్ ఆర్డర్ వైఫల్యంతో కుప్పకూలుతున్న ఇన్నింగ్స్‌ను చక్కదిద్దిన అయ్యర్.. లోయర్ ఆర్డర్ బ్యాటర్ల ధనాధన్‌కు మార్గం సుగమం చేశాడు. అయ్యర్ నిలబెట్టిన ఇన్నింగ్స్‌ను హార్దిక్ పాండ్య, కెఎల్ రాహుల్ ముందుకు తీసుకెళ్లారు. 30/3తో ఉన్న టీమ్ ఇండియా.. 249/9 పరుగులు చేసింది. ఆస్ట్రేలియాతో సెమీఫైనల్లోనూ అయ్యర్ 45 పరుగులు బాదాడు. పాకిస్థాన్‌పై 56 పరుగులతో అర్థ సెంచరీ సాధించాడు. 48.75 సగటుతో రాణించిన శ్రేయస్ అయ్యర్ భారత మిడిల్ ఆర్డర్ కష్టాలు మాయం చేశాడు. ఇంగ్లాండ్‌తో తొలి వన్డే ఆరంభం వరకు భారత్‌కు మిడిల్ ఆర్డర్ సమస్య ఎదుర్కొంది. శ్రేయస్ అయ్యర్ తుది జట్టులో నిలువటంతో మిడిల్ ఆర్డర్ ఇప్పుడు బలంగా తయారైంది. అందుకు కారణం, శ్రేయస్ అయ్యర్.



ప్రాక్టీస్ సెషన్లో రోహిత్, హార్దిక్, జడేజా, అర్షదీప్, శ్రేయస్ సరదా సన్నివేశం

టెక్నిక్‌లో మార్పులు..

శ్రేయస్ అయ్యర్ పరుగుల వేటలో మెరవటం ఇది తొలిసారి కాదు. భారత జట్టు తరఫున గతంలోనూ అయ్యర్ మెరిశాడు. ఐపీఎల్, దేశవాళీలోనూ తన దమ్ము చూపించాడు. కానీ, దుబాయ్ పిచ్, స్వభావానికి అనుగుణంగా బ్యాటింగ్, టెక్నిక్‌లో మార్పులు చేసుకోవటం అయ్యర్‌ను ప్రత్యేకంగా నిలిపింది. దుబాయ్ పిచ్ నెమ్మదిగా ఉండటంతో సహజంగానే స్పిన్‌కు అనుకూలిస్తోంది. ఇక్కడ మిడిల్ ఓవర్లలో బంతి టర్న్ అవుతుంటే ఆడటం కష్టసాధ్యం. స్పిన్‌ను ఎదుర్కొనేందుకు శ్రేయస్ పాత టెక్నిక్‌ను పట్టుకున్నాడు. స్పిన్నర్ బంతి విసిరేందుకు రనప్ మొదలెట్టగానే.. అయ్యర్ వికెట్లను పూర్తిగా వదిలేస్తున్నాడు. వికెట్లను వదిలేస్తూ స్పిన్నర్లను ఊరిస్తూ.. అలవోకగా పరుగులు పిండుకుంటున్నాడు. పేసర్లను ఆడేటప్పుడు షార్ట్ బాల్ బలహీనత అయ్యర్‌కు ఉండేది. చాంపియన్స్ ట్రోఫీలో ఆ బలహీనతను సైతం అధిగమించాడు. షార్ట్ బాల్‌ను సమర్థవంతంగా ఆడేందుకు బ్యాట్‌ను పట్టుకునే విధానం, బ్యాట్‌ను ఊపుతూ షాట్‌కు సిద్ధపడటం వంటి మార్పులు చేసుకున్నాడు.

మిడిల్‌లో మెరుపులు

చాంపియన్స్ ట్రోఫీలో భారత్ నాలుగు మ్యాచులు దుబాయ్‌లో ఆడింది. ఆదివారం టైటిల్ పోరు సైతం దుబాయ్‌లోనే జరుగనుంది. ఇక్కడ జరిగిన మ్యాచుల్లో మిడిల్ ఓవర్లలో (11-40 ఓవర్లు) పరుగులు, వికెట్లే మ్యాచ్ గమనాన్ని నిర్దేశించాయి. గ్రూప్ దశ తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తో మినహా మిగతా మూడు మ్యాచుల్లోనూ మిడిల్ ఓవర్లలో భారత్‌దే పైచేయి. బంగ్లాదేశ్ మిడిల్ ఓవర్లలో వికెట్లేమీ నష్టపోకుండా 126 పరుగులు చేయగా.. భారత్ 3 వికెట్లకు 120 పరుగులు చేసింది. కానీ ఆసీస్, కివీస్, పాక్‌పై మిడిల్ ఓవర్లలో భారత్ పైచేయి సాధించింది. సెమీస్‌లో ఆసీస్ 4 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేయగా.. భారత్ 2 వికెట్లే కోల్పోయి 145 పరుగులు చేసింది. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో భారత్ 2 వికెట్లకు 148 పరుగులు చేయగా.. కివీస్ 5 వికెట్లు కోల్పోయి 121 పరుగులే చేసింది. పాకిస్థాన్ సైతం 3 వికెట్లకు 131 పరుగులు చేయగా.. భారత్ 2 వికెట్లకు 159 పరుగులు చేసింది. మిడిల్ ఓవర్లలో స్ట్రయిక్ రొటేట్ చేస్తూ స్కోరు బోర్డుకు ముందుకు నడిపించటంతో పాటు వికెట్లను సైతం నిలుపుకుంటే.. డెత్ ఓవర్లలో (41-50 ఓవర్లు) లోయర్ ఆర్డర్ బ్యాటర్లు ధనాధన్ మోత మోగించేందుకు స్వేచ్ఛ లభిస్తుంది. శ్రేయస్ అయ్యర్ ప్రతి మ్యాచ్‌లోనూ మిడిల్ ఆర్డర్‌లో తన బాధ్యత నిర్వర్తిస్తున్నాడు. టాప్ ఆర్డర్, లోయర్ ఆర్డర్ బ్యాటర్లు పవర్‌ప్లేలో, డెత్ ఓవర్లలో దంచికొట్టేందుకు ఇన్నింగ్స్‌కు ఇరుసులా వ్యవహరిస్తున్నాడు.

టైటిల్ ఫైట్‌కు సై

2017 చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పరాజయం పాలైన టీమ్ ఇండియా.. ఆ తర్వాత వరుసగా ఐసీసీ టైటిల్ ఫైట్లలో నిరాశకు గురైంది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో రెండు సార్లు, 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో భారత్‌కు భంగపాటు తప్పలేదు. 2024 టీ20 ప్రపంచకప్‌తో ఐసీసీ టైటిళ్ల నిరీక్షణకు తెరదించిన భారత్.. ముచ్చటగా మూడోసారి చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పోటీపడనుంది. టైటిల్ ఫైట్‌కు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్య, కెఎల్ రాహుల్ ఆత్మవిశ్వాసంతో కనిపిస్తున్నారు. బౌలింగ్ విభాగంలో మహ్మద్ షమి, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలు ఉత్సాహంగా ఉన్నారు. నాలుగు మ్యాచుల తరహాలోనే సమిష్టి ప్రదర్శన కొనసాగిస్తే.. భారత్ మరో ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకోవటం ఖాయమే.

మాట్ హెన్రీ అనుమానమే!

కివీస్ పేసర్‌కు భుజం గాయం



దుబాయ్ : గ్రూప్ దశ మ్యాచ్‌లో భారత టాప్ ఆర్డర్‌ను కకావికలం చేసిన న్యూజిలాండ్ పేసర్ మాట్ హెన్రీ ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కు అనుమానంగా మారాడు. బుధవారం లాహోర్‌లో జరిగిన రెండో సెమీఫైనల్లో ఫీల్డింగ్ చేస్తుండగా మాట్ హెన్రీ గాయపడ్డాడు. భుజం గాయానికి గురైన మాట్ హెన్రీ ఫైనల్లో ఆడేది లేనిది ఇప్పుడే చెప్పలేమని న్యూజిలాండ్ కోచ్ గ్యారీ స్టీడ్ తెలుపగా.. కెప్టెన్ మిచెల్ శాంట్నర్ మాత్రం హెన్రీ అందుబాటుపై ఆశావహ దృక్పథంతో ఉన్నాడు. టైటిల్ పోరు కోసం న్యూజిలాండ్ దుబాయ్‌కు చేరుకోగా.. మాట్ హెన్రీ భుజం నొప్పితో బాధపడుతున్నట్టు స్టీడ్ తెలిపాడు. ఆదివారం ఫైనల్‌కు హెన్రీ దూరమైతే.. మరో సీమర్ జాకబ్ డఫ్ఫీ తుది జట్టులో నిలిచే అవకాశం ఉంది.

క్వార్టర్స్‌లో ఆయుశ్



ఓర్లీన్స్ (ఫ్రాన్స్) : భారత యువ షట్లర్ ఆయుశ్ శెట్టి ఓర్లీన్స్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్నాడు. పురుషుల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లో 2-17, 2-17తో హాంగ్‌కాంగ్ షట్లర్ జేసన్ గునవాన్‌పై గెలుపొందాడు. వరల్డ్ నం.38 జేసన్‌పై తొలి గేమ్ నుంచి దూకుడుగా ఆడిన ఆయుశ్ శెట్టి.. ఎక్కడా వెనక్కి తగ్గలేదు. 11-5తో తొలి గేమ్ విరామ సమయానికి ఆయుశ్ మంచి ఆధిక్యంలో నిలిచాడు. ద్వితీయార్థంలోనూ అదే జోరు కొనసాగించాడు. రెండో గేమ్‌లో జేసన్ పుంజుకుని పోటీ ఇచ్చాడు. 7-7 వరకు నువ్వా నేనా అన్నట్టు సాగిన మ్యాచ్‌లో 11-8తో ఆయుశ్ ముందంజ వేశాడు. విరామం తర్వాత జేసన్ పుంజుకునే ప్రయత్నం చేసినా.. ఆయుశ్ ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. నేడు జరిగే సెమీఫైనల్లో డెన్మార్క్ షట్లర్ రాస్మస్ గెమ్కెతో ఆయుశ్ తలపడనున్నాడు. మరో మ్యాచ్‌లో కిదాంబి శ్రీకాంత్ 11-21, 17-21తో టాప్ సీడ్ లీ చేతిలో ఓటమిపాలవగా.. రెండో సీడ్ చున్ లిన్ చేతిలో 18-21, 9-21తో ప్రణయ్ పరాజయం చెందాడు. పురుషుల డబుల్స్‌లో సాయి ప్రతీక్, పృథ్వీలు 16-21, 13-21తో నిరాశపరిచారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్, రుత్విక శివాని జోడీ ప్రీ క్వార్టర్స్ మ్యాచ్ నుంచి వాకోవర్ ఇచ్చింది.

ప్రణయ్, శ్రీకాంత్ ఓటమి
ఓర్లీన్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్

టైటిల్ ముంగిట అరవింద్

ప్రేగ్ మాస్టర్స్ చెస్ ఫెస్టివల్



ప్రేగ్ (చెక్ రిపబ్లిక్) : భారత గ్రాండ్‌మాస్టర్ అరవింద్ చిదంబరం ప్రేగ్ మాస్టర్స్ చెస్ ఫెస్టివల్ టైటిల్ ముంగిట నిలిచాడు. పది మంది గ్రాండ్‌మాస్టర్లు పోటీపడుతున్న టోర్నమెంట్‌లో ఎనిమిది రౌండ్ల పోటీలు అనంతరం అరవింద్ చిదంబరం అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. చెక్ రిపబ్లిక్ జీఎం డెవిడ్ నవారతో ఎనిమిదో రౌండ్ గేమ్‌ను డ్రా చేసుకున్న అరవింద్ 5.5 పాయింట్లతో ముందంజలో కొనసాగుతున్నాడు. భారత మరో గ్రాండ్‌మాస్టర్ రమేశ్‌బాబు ప్రజ్ఞానంద 5 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఎనిమిదో రౌండ్‌లో ప్రజ్ఞానంద, వియత్నాం జీఎం లియాం గేమ్ డ్రాగా ముగిసింది. ఆఖరు రౌండ్లో జురెల్ (టర్కీ)తో అరవింద్, అనీశ్ (నెదర్లాండ్స్)తో ప్రజ్ఞానంద పోటీపడనున్నారు.

తెలుగులో 'కిస్ కిస్ కిస్సిక్'



సుశాంత్, జాన్యాజోషి

బాలీవుడ్‌లో రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ 'పింటు కి పప్పీ'. ఈ సినిమా ఈనెల 21న హిందీ వెర్షన్‌తో పాటు తెలుగు, తమిళం, మలయాళం కన్నడ భాషలలోనూ 'కిస్ కిస్ కిస్సిక్' టైటిల్‌తో విడుదల కానుంది.

మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో గ్రాండ్ రిలీజ్ చేయనుంది. ఈ చిత్ర ట్రైలర్ నేడు (శనివారం) విడుదల కానుంది.

లవ్, కామెడీ, యాక్షన్‌తో ఉన్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ చిత్రం పింటు అనే తుంటరి కుర్రాడి ప్రేమ, జీవితంలోని ఊహించని మలుపులను నావిగేట్ చేస్తూ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. ఎమోషన్, నవ్వులు, సర్‌ప్రైజ్‌లతో రోలర్‌కోస్టర్‌గా ప్రేక్షకులను కట్టిపడేస్తుంది.

నిర్మాత విధి ఆచార్య మాట్లాడుతూ, 'పింటు కి పప్పీ' గురించి మేము చాలా గర్వపడుతున్నాం. ఇది అద్భుతమైన తారాగణం, టీమ్‌ని ఒకచోట చేర్చింది. మేము సృష్టించిన మాయాజాలాన్ని ప్రేక్షకులు ఎక్స్‌పీరియన్స్ చేయడానికి ఎదురుచూస్తున్నాం' అని అన్నారు.

ఈ సినిమా సుశాంత్, జాన్యా జోషి విధిని పరిచయం చేస్తుంది. వీరితో పాటు విజయ్ రాజ్, మురళీ శర్మ, సునీల్ పాల్, అలీ అస్గర్, అజయ్ జాదవ్, పూజా బెనర్జీ, అదితి సన్వాల్, రియా ఎస్. సోని, ఊర్వశి చౌహాన్, ప్యుమోరి మెహతా దాస్, ముక్తేశ్వర్ ఓజా, గణేష్ ఆచార్య వంటి కీలక తారాగణం కూడా ఉంది. శివ్ హరే రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకాన్ని చిత్ర బృందం వ్యక్తం చేసింది.



కిరణ్ అబ్బవరం, క్యాతీ డేవిసన్

హోలీ కానుకగా రిలీజ్

హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'దిల్ రూబా'. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. శివమ్ సెల్యులాయిడ్స్, మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా దీన్ని నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకుడు.

ఈ సినిమా ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు.

> మా సినిమా నుంచి రిలీజ్ చేసిన ప్రతి కంటెంట్‌కు ప్రేక్షకులు ఇస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. ప్రేమ గురించి ఒక కొత్త పాయింట్ ఈ మూవీలో చెప్పాం. లవ్ బ్రేకప్ అయితే లవర్ నుంచి దూరంగా ఉంటాం. శత్రువులా చూస్తాం. కానీ ఈ సినిమా చూశాక మీ అభిప్రాయం మారుతుంది. ఇందులో ఎక్స్‌గర్ల్ ఫ్రెండ్ గురించి ఒక క్యూట్ ఎమోషన్ ఉంటుంది. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఎక్స్ లవర్ ఉంటారు. మీకు వీలైతే ఈ సినిమాను మీ ఎక్స్‌లవర్‌తో చూడండి. థియేటర్ నుంచి బయటకు వచ్చేప్పుడు ఒక మంచి ఫ్రెండ్షిప్ ఫీలింగ్‌తో వస్తారు.
>
> \- హీరో కిరణ్ అబ్బవరం

ప్రొడ్యూసర్ రవి మాట్లాడుతూ,'ట్రైలర్‌కు మీరు ఇచ్చే రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఒక ప్రొడ్యూసర్‌గా, డిస్ట్రిబ్యూటర్‌గా నాకున్న అనుభవంతో చెబుతున్నా ఈ సినిమా కిరణ్ అబ్బవరం కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోయే మూవీ అవుతుంది. ఈ కథని గ్రాండియర్‌గా తెరకెక్కించాలనే ఉద్దేశంతో సారెగమా వారితో అసోసియేట్ అయ్యాం. హీరోయిన్స్ ఇద్దరూ మిమ్మల్ని కంటతడి పెట్టిస్తారు. వాళ్ల పర్‌ఫార్మెన్స్ అంత బాగుంటుంది. దర్శకుడు విశ్వకరుణ్ అద్భుతమైన నెరేషన్‌తో ఆకట్టుకుంటాడు. మాకు ఒక మంచి మూవీ చేశాడు' అని తెలిపారు. 'ప్రేమ గొప్పది కాదు. అది ఇచ్చే వ్యక్తి గొప్పవాడు అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించాను. మీ అందరికీ నచ్చేలా మూవీ ఉంటుంది' అని డైరెక్టర్ విశ్వకరుణ్ చెప్పారు.

హీరోయిన్ క్యాతీ డేవిసన్ మాట్లాడుతూ, 'మ్యాగీ అనే క్యారెక్టర్‌లో నటించాను. ఈ మూవీలో సిద్ధు, మ్యాగీ లవ్ మీకు హార్ట్ టచింగ్‌గా అనిపిస్తుంది' అని తెలిపారు. మరో హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ మాట్లాడుతూ, 'అంజలి క్యారెక్టర్‌లో మిమ్మల్ని ఆకట్టుకుంటాను. ఈ క్యారెక్టర్ నేను చేయగలను అని నమ్మి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ విశ్వకరుణ్‌కు థ్యాంక్స్' అని అన్నారు.

నవచిత్రం

కలర్‌ఫుల్‌గా 'పాబ్లో నెరుడా..' సాంగ్



సిద్ధు జొన్నలగడ్డ

బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో హీరో సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న చిత్రం 'జాక్ - కొంచెం క్రాక్'. అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది.

ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్‌తో అంచనాలు పెరిగాయి. ఫుల్‌లెంగ్త్ ఎంటర్టైన్మెంట్‌తో పాటుగా ఏదో కొత్త పాయింట్‌ను చెప్పబోతున్నారని టీజర్ చెప్పకనే చెప్పింది.

ఇక ఇప్పుడు మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు.

'పాబ్లో నెరుడా' అంటూ హుషారుగా సాగే ఈ ఫస్ట్ సింగిల్‌ను వనమాలి రచించారు. అచ్చు రాజమణి బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఇక జానీ మాస్టర్ కొరియోగ్రఫీ మరింత ఎట్రాక్షన్‌గా నిలిచింది. కలర్‌ఫుల్‌గా కనిపించే ఈ పాటకు బెన్నీ దయాల్ వాయిస్ అద్భుతంగా సెట్ అయింది.

సిద్ధు నుంచి ఎనర్జిటిక్ సాంగ్‌ను చిత్రయూనిట్ రిలీజ్ చేసి, ఆయన అభిమానుల్ని ఫుల్ ఖుషీ చేశారు. హీరో పరిచయం గీతంతో సినిమాపై అంచనాల్ని మరింతగా పెంచేసినట్టు అయింది. సిద్ధు జొన్నలగడ్డకు జోడీగా వైష్ణవి చైతన్య నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ కీలక పాత్రల్ని పోషిస్తున్నారు.

ప్రేక్షకులకు కృతజ్ఞతలు



ఆదిత్య ఓం

గత వారం హీరో ఆదిత్య ఓం 'బంది' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. రఘు తిరుమల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గల్లీ సినిమా బ్యానర్‌పై నిర్మించారు.

ఈ మూవీకి థియేటర్లలో ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా మంచి విజయాన్ని సాధించడంతో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, 'ఈ సినిమా అద్భుతంగా ఉంది. పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశంతో తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాకు ఇంకా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. ఆదిత్య ఓం ఎంతో విలక్షణ నటుడు. ఈ సినిమాలోని విజువల్స్, కెమెరా వర్క్ అద్భుతంగా ఉంది. రఘు తిరుమల మంచి పాయింట్‌తో సినిమాను చేశారు. అందరినీ ఆకట్టుకున్న ఈ చిత్రం మరింత ముందుకు వెళ్లాలి. కమర్షియల్‌గా ఈ సినిమా ఆడటం మరింత ఆనందంగా ఉంది' అని అన్నారు.

'మాలాంటి కొత్త వాళ్లని ఆదిత్య ఓం చాలా బాగా ఎంకరేజ్ చేశారు. ఆయన సహకారంతోనే ఈ మూవీని ఇంత బాగా తీయగలిగాం. ఈ సినిమాలో మ్యూజిక్, విజువల్స్ గురించి అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇంతలా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థ్యాంక్స్' అని రఘు తిరుమల చెప్పారు.

హీరో ఆదిత్య ఓం మాట్లాడుతూ, 'ప్రస్తుతం పర్యావరణ అసమతుల్యత వల్ల ఎలాంటి అనర్థాలు జరుగుతున్నాయో అందరికీ తెలిసిందే. మంచి సందేశాన్ని ఇచ్చే ఈ చిత్రాన్ని ఇంత బాగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇలానే సపోర్ట్ చేస్తూ ఉంటే మరిన్ని మంచి చిత్రాలతో మెప్పించే ప్రయత్నం చేస్తాను' అని అన్నారు.

కమర్షియల్ 'ల్యాంప్'



వినోద్ నువ్వుల, మధుప్రియ, కోటి కిరణ్, అవంతిక, నాగ్ రజినీరాజ్, నాగేంద్ర సీహెచ్, వైవీ రావు కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా 'ల్యాంప్'. ఈ చిత్రాన్ని చరిత సినిమా ఆర్ట్స్ బ్యానర్ పై జీవీఎస్ శేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఎస్.జనార్థన్ రెడ్డి, పి.నవీన్ కుమార్ రెడ్డి కో ప్రొడ్యూసర్స్. రాజశేఖర్ రాజ్ దర్శకుడు. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవు తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ నటుడు, నిర్మాత మురళీమోహన్ మాట్లాడుతూ, 'ఈ సినిమా కంటెంట్ బాగుంది. సినిమా బాగుంటుందనే అనిపిస్తోంది. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న చిత్రాలకు ఆదరణ లేక చీకటి అలుముకుంది. ఇలాంటి చీకట్లను పోగొట్టి, వెలుగు నింపే దీపం ఈ 'ల్యాంప్' సినిమా కావాలి. సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

'ఈ సినిమా విజువల్స్, మేకింగ్ బాగున్నాయి. సినిమా తప్పకుండా మంచి సక్సెస్ కావాలి. చిన్న చిత్రాలు ఆదరణ పొందితేనే కొత్త టాలెంట్ పరిశ్రమకు వస్తుంది' అని నిర్మాత దామోదర ప్రసాద్ చెప్పారు. దర్శకుడు రాజశేఖర్ రాజ్ మాట్లాడుతూ, 'ఈ సినిమా మేకింగ్‌లో ఎన్నో కష్టాలు పడ్డాం. చాలాసార్లు ఈ దీపం ఆరిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినప్పటికీ మా మూవీని థియేట్రికల్‌గా రిలీజ్‌కు తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది. అన్ని ఎలిమెంట్స్ ఉన్న మంచి కమర్షియల్ మూవీ ఇది' అని తెలిపారు. 'ఈ మూవీ ఒక మంచి ప్రయత్నంగా పేరు తెచ్చుకుంటుంది. మా దర్శకుడు రాజ్ మా సంస్థకు ఒక మంచి సినిమా ఇచ్చారు' అని నిర్మాత జీవీఎస్ శేఖర్ రెడ్డి చెప్పారు.

సృష్టికే మహిళ ఒక గొప్ప కానుక

- సమాజంలో మహిళల పాత్ర కీలకం
- నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్, కరస్పాండెంట్ మలిరెడ్డి ఇందిరా రెడ్డి. (ఎం.ఏ.బి.ఎడ్.)



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళ సృష్టికే ఒక కానుక ఆమె శక్తి అపారం.. ఆమె యుక్తి అమూల్యం .. ప్రేరణ ఆమే లాలన ఆమే.. మహిళల శక్తి ముందు ఏ శక్తి నిలబడలేదని, సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్, కరస్పాండెంట్ ఇందిరా రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. ఆడదే ఆధారం మన కథ ఆడనే ఆరంభం.. అవుతుందని ఊహ తెలిసిన నాటి నుంచి బంధాలు, బాధ్యతలు, కుటుంబసంతోషం, వారి బంగారు భవిష్యత్తు.. వీటికోసం అహర్నిశలు కష్టించి ప్రేమ ఆప్యాయత అనురాగాలు పంచి తన ఇంటి తోపాటు సంఘాన్ని, దేశాన్ని నందనవనంగా మార్చే మహిళా మూర్తులందరికి శతకోటి పాదాభివందనాలు తెలిపారు.

"యాత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతా" అని పెద్దలు ఎప్పుడో మహిళలకు దేవతలతో పాటు ఉన్నత స్థానాన్ని కల్పించారు. ప్రస్తుతం మన దేశ రాష్ట్రపతి పదవి తోపాటు దేశ ఆర్థిక వ్యవస్థనీ మహిళలకు అప్పజెప్పారంటే మనం స్త్రీకి ఇచ్చే గౌరవం అర్థమవుతుంది. శాస్త్రవేత్తల అధ్యయనాలు పరిశీలించిన నైపుణ్యాల జాబితాలో మహిళలు ఎంతో ముందంజ లో ఉన్నారని ఆమె తెలిపారు. సృజనాత్మక విధానాలను నిర్మాణాత్మకంగా అమలు చేయడంలో కూడా మహిళలదేపై చేయి అని పునరుద్ఘాటించారు. సహనం నేర్పు, ఓర్పు, ఆప్యాయత, అనురాగం, అభిమానం, విచక్షణాజ్ఞానం, మనోధైర్యం, అనేవి మహిళలకు స్వతహాగా ఉండే ప్రధాన గుణగణాలని అన్నారు. వీటిని చక్కగా అలవర్చుకుంటే ఏ రంగంలోనైనా మహిళలకు తిరుగు ఉండదని స్పష్టం చేశారు.అలాంటి మహిళలు ఉన్న ఏ ఇల్లైనా, ఏ రంగమైనా,ఏ రాష్ట్రమైన, ఏ దేశమైనా సుసంపన్నమవుతుందని వ్యాఖ్యానించారు.ప్రతి పాత్రకు సమన్యాయం చేసే గొప్ప శక్తియుక్తులు కేవలం మహిళలకే ఉన్నాయని యాంత్రిక జీవనంలో పురుషులతో సమానంగా ప్రతి రంగంలో ధైర్యసహసాలు ప్రదర్శిస్తూ ఆడది అబల కాదు సబల అని నిరూపించుకుంటున్నారని వివరించారు.సమస్త దేశ మహిళామూర్తులకు ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతి మహిళకు ఆత్మరక్షణ ఎంతో అవసరం

- ప్రముఖ సీనియర్ న్యాయవాది పుష్పలత



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రస్తుత సమాజంలో మహిళలు, యువతులు ఆత్మరక్షణతో, ధైర్యంతో ముందుకెళ్లాలని ప్రముఖ సీనియర్ న్యాయవాది పుష్పలత తెలిపారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కూకట్పల్లిలోని కమల ప్రసూన నగర్‌లో గల ఆమె తన కార్యాలయంలో నవతెలంగాణతో మాట్లాడారు. ముందుగా యావత్ మహిళా ప్రపంచానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాటల్లోనే...మన దేశంలో పటిష్టమైన చట్టాలు,న్యాయ వ్యవస్థ ఉన్నా కూడా మానవ మృగాల పాషవిక దాడులు రోజురోజుకు తీవ్రతరమవుతున్నాయి.ప్రస్తుత సమాజంలో మహిళలు, యువతులు, అభం శుభం తెలియని చిన్నారులు ఎక్కడో చోట అత్యాచారాలు, దారుణ హత్యలకు బలవుతూనే ఉన్నారన్నారు. తాజాగా నగరంలోని మీర్ పేట ప్రాంతంలో జరిగిన రిటైర్డ్ ఆర్మీ జవాను తన భార్య ను అనుమానంతో శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా నరికి కుక్కర్లో ఉడికించిన మృతి సంఘటన తనను పూర్తిగా కలిసివేసిందని ఆవేదన వ్యక్తపరిచారు.. ప్రతి మహిళ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఎందుకు ఇలా జరిగింది తెలుసుకోవాలని,ఎప్పుడైనా వారికి ఇలాంటి చేదు అనుభవాలు ఎదురైనప్పుడు ఆ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనేది తెలుసుకోవాలని వివరించారు. మీ తోటి స్నేహితులకు కూడా చేయూతనివ్వాలని అంతేగాని వారి జీవితాన్ని చే జేతులా అంతం చేసుకోకూడదని తెలిపారు. అలా చేయడం వల్ల మీ తల్లిదండ్రులు పుత్ర శోకంతో తల్లడిల్లిపోతారన్నారు. ప్రతి మహిళ,యువతి ఎటువంటి విపత్తు వచ్చిన ధైర్యంగా పోరాడి సాధించుకోవాలన్నారు.ఇటువంటి విషయాలు తల్లిదండ్రులతో పంచుకోవాలని,మనోధైర్యం తో ముందడుగు వేయాలని పునరుద్ఘాటించారు. అంతేకాకుండా సమాజంలో ప్రతి మహిళ,యువతి విద్యావంతురాలవ్వాలని చదువులపై అవగాహన పెంచుకుంటూ భవిష్యత్తుపై కార్యచరణ రూపొందించుకుంటూ ఉన్నతులుగా ఎదగాలని సూచించారు.నేడు చదువుకున్న యువత కూడా సత్వర నిర్ణయాలు తీసుకుంటూ ప్రేమించామని, తల్లిదండ్రులు ఒప్పుకోలేదని,ఇతరత్రా చిన్న చిన్న కారణాలతో తొందరపాటుగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది చాలా పొరపాటని బ్రతికి ఏదైనా సాధించాలని పేర్కొన్నారు.మహిళలు, యువతులు పాశ్చాత్య పోకడలకు పోకుండా ఉంటే కొంతమేరకు హత్యలను అరకట్టవచ్చునన్నారు.యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించాలని సలహా సూచనలు చేశారు. సమాజంలో స్త్రీల పాత్ర ఎంతో కీలకమైందని తెలిపారు.పురుషులతో సమానంగా నేడు మహిళలు విద్య,ఉద్యోగ,రాజకీయ అవకాశాల్లో 50 శాతం రిజర్వేషన్ లతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. డిఫెన్స్ ఉద్యోగాలైన ఇండియన్ నేవి, ఇండియన్ఆర్మీ,ఇండియన్ ఎయిర్ఫోర్స్ విమాన రంగాలలో దూసుకెళుతున్నారన్నారు.మహిళలు,పురుషులు సంయమనం పాటిస్తే ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని స్పష్టం చేశారు.

మహిళలు చైతన్యవంతులు కావాలి

- వి.వి.హెచ్.ఎస్. ప్రిన్సిపాల్ మండవ సునీత



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహిళలు చదువుతోపాటు అన్ని రంగాలలో చైతన్య వంతులు కావాలని వివిహెచ్ఎస్ ప్రిన్సిపల్ మండవ సునీత అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయాలలో మరింతగా రాణించాలని తెలిపారు. స్త్రీల పట్ల వివక్షత లేకుండా ఉండే రోజులు రావాలని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక సమస్యలు లేకుండా ఉండేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. పల్లె ప్రాంతాల లో కొంత వెనుకబడిన తనం ఉంది. గ్రామీణ ప్రాంతాల లోని మహిళలు బాగా చదువుకొని ఆర్థికంగా ఉండవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. తను ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలకు ఓర్చుకొని చదివి, ఉపాధాయ వృత్తిలో సిరపడ్డానని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. తాను ఈ స్థాయికి చేరుకోవడానికి కృషి పట్టుదల ఎంతో ఉందన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలన్నారు. ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు తమ వంతు సహకారంగా విద్యను అందిస్తున్నాం అని తెలిపారు. మహిళలు తమ ఎంచుకున్న రంగంలో రాణించి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలి.

మహిళలకు అవకాశం కల్పిస్తేనే దేశానికి కీర్తి



- కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వివక్ష చూపకుండా వారికి సమాన అవకాశాలు కల్పించి, వాళ్లను ప్రోత్సహించడం ద్వారానే సమాజం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని 130 సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆమె మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తన భర్త ఎప్పుడు ప్రజలలో తిరుగుతూ... ఏ ఒక్కరికి కష్టం వచ్చినా .. నేను ఉన్నానంటూ అండగా ఉంటూ.. భరోసానిచ్చే జనహృదయనేత, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సీనియర్ రాజకీయ నాయకుడు కావడంతో ఆయన చేసిన సేవలను గుర్తింపుగా బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తనకు కార్పొరేటర్‌గా పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. మహిళలందరికీ సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే వారికి సరైన న్యాయం చేయగలుగుతామని తెలిపారు. ప్రతి ఒక్క మహిళ అధైర్య పడకుండా తన కాళ్ళ మీద తను నిలబడి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. మహిళలు చదువుకుంటే దేశ అభివృద్ధి సాధ్యమవు తుందని అన్నారు. తనను గెలిపించిన డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని... డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.








































సముచిత స్థానం కల్పించాలి

మహిళకు స్వేచ్ఛ కావాలనే ఉద్దేశంతో మహిళ దినోత్సవం ఏర్పడింది. మహిళ ఇంటి బాధ్యతలతో సమానంగా వృత్తిలో కూడా అదే స్థాయిలో కృషి చేస్తుంది. అన్ని విధాలుగా సమాజంలో భాగం అవుతుంది. నేటి అమ్మాయిలే రేపటి మహిళలు కాబట్టి రేపటి తరాన్ని చైతన్య వంతం చేయాలి. ఆ ఉద్దేశంతోనే మా బాలోత్సవ్ కమిటీ ఈసారి మహిళా దినోత్సవానికి షీరోస్ అనే కార్యక్రమాలు నిర్వహించబోతుంది. పుస్తకంలోని కొంత మంది జీవితాలను తీసుకొని వాటి పాత్రలను చూపించబోతున్నాం. మహిళలకు సమాజం సముచిత స్థానం కల్పించాలి, అనేక రంగాలలో ముందుకు దూసుకుపోతున్న మహిళలను గౌరవించుకోవాలనేదే మా ఉద్దేశం.

- ఇందిరా పరాశరం, బాలోత్సవ్ కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్

స్ఫూర్తి నింపే షీరోస్



మగవారు అత్యంత ధైర్య సాహసాలు చూపిస్తే 'అబ్బా వాడురా అసలైన హీరో అంటే' అంటారు. మరి మహిళలు అదే ధైర్యాన్ని చూపిస్తే... ఎంతో కాలం నుండి ఇదో పెద్ద ప్రశ్నగా మిగిలిపోయింది. దీనికి సమాధానంగానే గత ఏడాది 'షీరోస్' పేరుతో 256 మంది ధీర వనితల స్ఫూర్తిదాయక జీవితాలను మన ముందుకు తీసుకొచ్చింది ఎనిమిదో తరగతి చదువుతున్న అహల. ఇంగ్లీష్‌లో ఉన్న ఈ పుస్తకాన్ని అనువదించి తెలుగు పాఠకులకు అందించారు వంగపల్లి పద్మ. ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదర్భంగా షీరోస్‌లోని కొన్ని పాత్రలను బాలోత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో నేటి తరానికి చూపించబోతున్నారు.

గత ఏడాది డిసెంబర్‌లో షీరోస్ పుస్తకం తెలుగులోకి తీసుకొచ్చారు. ఏబీసీడీ అనే సంస్థ దీన్ని తీసుకొచ్చింది. షీరోస్ అంటే ధీర వనితలు. పాత తరం నుండి నేటి వరకు ఎన్నో విజయాలు సాధించిన మహిళల గురించి ఇందులో ఉంది. స్ఫూర్తిదాయక జీవితాలు వీరివి. అందుకే వీటిని నేటి తరానికి కండ్లకు కట్టినట్టు చూపించాలనే ఉద్దేశంతో ఉమెన్స్‌డే రోజు బాలోత్సవ్ ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. స్కూల్ టీచర్లు, నాట్య గురువులు ఇందులోని పాత్రలు చేయబోతున్నారు. సాధారణ మహిళలు కూడా కొందరు పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నారు.

స్ఫూర్తిని కొనసాగించాలి

సమాజంలో చాలామంది మార్చి 8 అంటే పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ఏదో ఆ ఒక్కరోజు జరిపి చేతులు దులుపుకుంటున్నారు. మహిళకు గిఫ్టులు ఇచ్చి, సన్మానాలు చేసి గొప్పగా ఏదో చేసేశాము అనుకుంటున్నారు. కానీ మహిళ సమస్యలు పరిష్కరించడంలో, వివక్షను రూపుమాపడంలో మాత్రం వెనకబడి పోతున్నారు. నిజమైన మహిళా దినోత్సవ స్ఫూర్తిని కొనసాగించడానికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించడం లేదు. ముఖ్యంగా మన దేశ పాలకులు మహిళా సమానత్వం కోసం కృషి చేయాల్సింది పోయి తిరిగి మహిళలను నాలుగ్గోడలకు పరిమితం చేయాలని చూస్తున్నారు. మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయి. ఎన్ని చట్టాలు వచ్చినా ప్రయోజనం ఉండడం లేదు. అలాగే 33 శాతం రిజర్వేషన్ అని 25 ఏండ్ల నుండి చర్చ జరుగుతూనే ఉంది. కానీ అది ఆచరణ సాధ్యం కాలేదు. పాలకులు గానీ, ప్రజల్లో గానీ దీనిపై ఎలాంటి అవగాహన లేదు. మహిళలకు ఇవ్వాల్సినంత ప్రాధాన్యం ఈ సమాజం ఇవ్వడం లేదు. అందుకే మహిళల్లో చైతన్యం నింపేందుకు బాలోత్సవ్ షీరోస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ▪

మహిళలంటే చిన్న చూపు



మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నా సమాజంలో చిన్న చూపు చూస్తున్నారు. ఆడవాళ్ల బయటకు రాని కాలంలోనే మహిళలు ఎన్నో విజయాలు సాధించారు. కవయిత్రి మొల్ల, ఝాన్సీ లక్ష్మీబాయ్, రుద్రమదేవి వంటి వాళ్ల ఈ కోవలోకే వస్తారు. అలాంటి వాళ్ల జీవితాను చూసి నేటి తరం స్ఫూర్తిపొందుతారు. అలాగే ఈ మధ్య కాలంలో అమ్మాయిలపై అత్యాచారాలు పెరిగిపోయాయి. ఈ సమాజంలో మనం ఎలా ఉండాలి అనే విషయం నేటి ఆడపిల్లలకు తెలియడం లేదు. అది తెలియజేయాల్సిన అవసరం కూడా ఉంది. అందుకే ఉమెన్స్ డే రోజు మేము షీరోస్ కార్యక్రమం చేస్తున్నాము.

- మాఢభూషిణి రమణీ సిద్ధి, కమిటీ సభ్యురాలు



తర్వాతి తరాలకు స్ఫూర్తి



మేము మహిళా దినోత్సవం జరుపుతుంటే చాలా మంది బాలోత్సవ్‌కి మహిళలకు సబంధం ఏంటీ అని అనుకుంటున్నారు. పిల్లలు సామాజిక కార్యక్రమాల్లో భాగం పంచుకోవాలంటే ముందు వాళ్ల తల్లులు చైతన్యం కావాలి. అందు కోసమే మేము మహిళా దినోత్సవం సందర్భంగా షీరోస్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. షీరోస్ అంటే మహిళా ధీరవనితలు. ఈ పుస్తకంలోని అట్టడుగు స్థాయి నుండి పైకి ఎదిగిన 70 నుండి 80 మంది పాత్రలు ఎంపిక చేశాము. వీళ్ళ జీవితాలు తర్వాతి తరానికి స్ఫూర్తిగా నిలబడతారు. ఉపాధ్యాయులు ఈ పాత్రలు చేస్తే వాళ్ల ద్వారా విద్యార్థులు కూడా స్ఫూర్తి పొందుతారు. అందుకే ఉపాధ్యాయులకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాము.

- సుజావతి, బాలోత్సవ్ కమిటీ ఉపాధ్యక్షురాలు

మనలోని ధైర్యాన్ని గుర్తించాలి



నేను టీచర్‌గా వర్క్ చేస్తున్నాను. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షీరోస్ పుస్తకంలోని కొన్ని పాత్రలు ఎంపిక చేసుకున్నాము. టీచర్స్‌తో పాటు ఆసక్తి ఉన్న మహిళలతో ఈ పాత్రలు వేయించాలనుకున్నాం. దీని వల్ల పాత్రలు చేసిన వారు, అలాగే చూసిన వారు కూడా స్ఫూర్తి పొందే అవకాశం ఉంటుంది. అయితే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం మహిళల కోసం ఏం చేస్తున్నది అనేది పెద్ద ప్రశ్న. కాబట్టి మనకు మనమే స్ఫూర్తి పొందాలి. ఆ ఆలోచన నుండే ఈ కార్యక్రమం పుట్టుకొచ్చింది. మహిళ లేనిదే జీవనం లేదు, గమనం లేదు ఈ సృష్టే లేదు. కానీ అలాంటి మహిళ ఈ పురుషాధిక్య సమాజంలో నిత్యం వివక్షకు గురౌతూనే ఉంది. మనకంటూ ఓ రోజు ఉంది. మన హక్కులను, మనలోని ధైర్యాన్ని గుర్తించేలా చేసుకోవాలి. అందుకే ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళల్లోని శక్తిని బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

- అంకమ్మ, బాలోత్సవ్ కమిటీ సభ్యురాలు

ఏడాదికోసారి..

ప్రతిఏటా మార్చి నెలలో ఆమె గుర్తుకొస్తుంది
ఆమె నెత్తిమీద అక్షర అభిషేకం జరుగుతుంది
సభలు సమావేశాలు ఊపందుకుంటాయి
దేవత.. తల్లి..ఇల్లాలు.. ప్రేమ స్వరూపిణి అంటూ
పదాలన్నీ కూర్చి పేర్చిన మాటల గులాబీ మాల
ఆమె మెడలో అందంగా అలంకరించబడుతుంది
ఆమెను వర్ణించేందుకు కలాలన్నీ కొట్లాడుకుంటాయి
కళ్ళతోను కాంక్షతోను చూపుల బాణాలు
సంధించబడతాయి
ప్రశంసల పూల జల్లులతో కీర్తి
కిరీటాలు సిద్ధమవుతాయి
ఏడాదంతా ఇకపై ఆమె కనిపించదు
ప్రతిరోజు విరిసిన కొత్త పూల పరిమళం
రాత్రిపూట మెరిసే నక్షత్రాల వెలుగులు
ఆమెపై ప్రసరింపబడవు..
కానీ..వినిపించేదొక్కటే
ఎండ వానల ప్రమేయం లేని
పని యంత్రపు చప్పుడు
కవులారా గాయకులారా
పదబంధాలను సిద్ధం చేయండి
రాగాలన్నీ ఈరోజే కూర్చండి
కీర్తనలన్నీ ఇప్పుడే పాడండి
రేపటి రోజున అంతా నిశ్శబ్దమే
అంతటా ఆవరించిన శూన్యమే
తాగి వచ్చి గొడ్డులా బాదినా
ఉదయాన్నే ఒంటిమీద గాయాలను
చీర చుట్టులో దాచుకొని పనికి పరిగెట్టాలి
ఆమె పరుగును ఆపకు
తాను తినకున్నా బిడ్డలకు బాక్సులు కట్టి
బువ్వ పెట్టి బూట్లు తొడిగి బడికి సాగనంపినప్పుడు
ఆలస్యం నీ వల్లే అని విసుక్కోకు
కుతకుతా ఉడికే అన్నంతో పాటు ఆవిరయ్యే ఆశలను
గంజి వార్చి మూతపెట్టినప్పుడు
అన్నం మాడ్చేసావని అక్కసు వెళ్ళగక్కకు
పళ్ళెంలో అన్నం పెడుతూ
అడ్డొచ్చిన పచ్చిమిర్చి కరివేపాకు
తీసి మరీ వడ్డించే ఆ ప్రేమను
పక్కనపెట్టి కంచాన్ని విసిరి కొట్టకు
కిక్కురు మనకుండా ఉన్నతనను
ఆత్మాభిమానం నీకెందుకని ఆవేశంతో అరవకు
ఎలా అణగదొక్కాలా అని
పదేపదే పథకాలు రచించకు
ఆమెలేని నీ జీవితం నీ ఊహలలో
ఒకే ఒక్కసారి నింపుకో..
నీ ఆలోచన మారుతుందేమో
నీ చుట్టూ అల్లుకున్న జీవితంలో
అపశృతులను భరించే ఆమెను చూడు
నీవు చూపే ప్రతాపం నీ పెత్తనం
ఎప్పటికీ తనమీదేనని ఆమెకు తెలుసు
ఆ సహనం అలుసుగా ఆవేశపడకు
నీకు ప్రతి రాత్రి చీకటి
ఆమెకు నీతో బ్రతుకంతా చీకటే!
ఆమెపై నీ దృష్టి సాగనంత వరకు
ఆమె కోసం నిన్ను నీవు మార్చుకోనంతవరకు
ఆమెను ఆమెగా చూడనంతవరకు
ఆమెను పొగిడే ప్రతి అక్షరం
నిన్నే ప్రశ్నిస్తుంది
సమాధానాలు చెప్పగలవా
సిద్ధం చేసుకో ఇక మొదలెట్టు..



- డా. సమ్మెట విజయ

కార్మికుల కడుపుకొట్టి

యాజమాన్యాలకు దోచిపెడతారా?

(మొదటిపేజీ తరువాయి)

గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడి 11ఏండ్లయినా నేటికీ వేతనాలు ఎందుకు పెంచలేదో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సమావేశాలకు, ప్రతిపాదనలకే పరిమిత మైందని విమర్శించారు. అడ్వైజరీ బోర్డు నుంచి ప్రతిపాదనలు తీసుకుని ఫైనల్ జీఓలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పాలకుల నిర్లక్ష్యం మూలంగా లక్షలాదిమంది కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు విపరీతంగా పెరిగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో ద్రవ్యోల్బణం సగటున 6శాతంగా ఉందని తెలిపారు. కార్మికుల అవసరాలు కూడా పెరిగాయన్నారు. ఇతర వినియోగవస్తువుల అవసరాలు, ఖర్చులు అదనంగా ఉంటున్నాయని చెప్పారు. వీటిని పరిగణలోకి తీసుకుని 15వ ఐఎల్‌సీ తీర్మానం, ఆక్ట్రాయిడ్ ఫార్ములా, 1992 సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా లెక్కించి వేతనాలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో 2021 జూన్‌లో 5 రంగాల షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాలు సవరిస్తూ ఫైనల్ నోటిఫికేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ.. యాజమాన్యాల ఒత్తిడికి లొంగి గెజిట్ చేయకుండా కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు.దీన్ని బట్టే పాలకులు ఎవరి పక్షమో అర్థమవుతుందని విమర్శించారు. కనీస వేతనాల జీవోలను సవరించటం ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి లోటులేదనీ, అయినా ప్రభుత్వం కార్మికుల వేతనాల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కనీస వేత నాల సవరణ విషయంలో తొందరపాటును ప్రదర్శించిందన్నారు. నెల రోజులు తిరగకముందే అన్ని షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌కు డ్రాఫ్ట్ జీవోలు జారీ చేసిందన్నారు. గత జీవోలోని బేసిక్, విడిఏ పాయింట్ల రేట్లకు కలిపి కొత్త బేసిక్‌గా నిర్ణయించారని వాపోయారు. దీనివల్ల కార్మికులకు వేతనాలు ఒక్కరూపాయికూడా పెరగలేదని చెప్పారు. పైగా గత ప్రభుత్వం పెంచిన వేతనంకన్నా తక్కువ నిర్ణయించటమేంటని ప్రశ్నించారు. ధర్నా అనంతరం యూనియన్ నాయకత్వంతో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాంసుందర్ చర్చలు జరిపారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, కార్యదర్శి జె వెంకటేశ్, ఎం వెంకటేశ్, కె ఈశ్వర్‌రావు, జె.చంద్రశేఖర్, జె.కుమారస్వామి, జి.శ్రీనివాస్, వై.సోమన్న పాల్గొన్నారు.

21మంది ఐపీఎస్‌ల బదిలీలు

ఎస్పీలు, కమిషనర్లకు స్థాన చలనం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో కొన్ని జిల్లాల ఎస్పీలు, నగర కమిషనర్లకు స్థానచలనం కలిగింది. రాష్ట్ర ఎస్పీఎఫ్ డీజీ అనిల్ కుమార్‌ను రాష్ట్ర పోలీస్ పర్సనల్ అదనపు డీజీగా బదిలీ చేశారు. రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాసులును సీఐడీ ఐజీగా, వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను రామగుండం కమిషనర్‌గా, సూర్యాపేట్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌కు డీఐజీగా పదోన్నతి ఇచ్చి వరంగల్ సీపీగా నియమించారు.పెద్దపల్లి డీసీపీ చేతనను రాష్ట్ర మహిళా భద్రత విభాగం ఎస్పీగా, కామారెడ్డి ఎస్పీ సింధూశర్మ ఇంటెలిజెన్స్ విభాగానికి, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్రను కామారెడ్డి ఎస్పీగా, నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయిచైతన్యను నిజామాబాద్ సీపీగా, ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలంను కరీంనగర్ ఎస్పీగా నియమించి.. ఇక్కడనున్న అభిషేక్ మహంతిని ఆంధ్రప్రదేశ్‌కు రిలీవ్ చేశారు. రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్‌ను అదిలాబాద్ ఎస్పీగా, సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్‌ను నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా, నగర సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్ యాదవ్‌ను యాదాద్రి డీసీపీగా, కొత్తగూడేం ఓఎస్డీ పంకజ్ పరితోష్‌ను సంగారెడ్డి ఎస్పీగా బదిలీ చేశారు. ములుగు ఓఎస్డీ మహేష్ బాబా సాహెబ్‌ను రాజన్న సిరిసిల్ల ఎస్పీగా, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న అంకిత్ కుమార్ షేకావర్ వరంగల్ ఈస్ట్ డీసీపీగా, మరో ఎస్పీ ఏ.భాస్కర్‌ను మంచిర్యాల డీసీపీగా, మరో ఎస్పీ నరసింహను సూర్యాపేట ఎస్పీగా నియమించారు.పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న మరో ఎస్పీ శిల్పవల్లిని సెంట్రల్ జోన్ డీసీపీగా, మరో ఎస్పీ సాయిశేఖర్‌ను ఎస్ఐబీ ఎస్పీగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరో ఎస్పీ కరుణాకర్‌ను పెద్దపల్లి డీసీపీగా, పి.రవీందర్‌ను ఎస్పీ సీఐడీగా నియమించారు.

కొత్త ఐటీ చట్టం గోప్యతకు ముప్పు

- నూతన చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అపరిమిత అధికారాలు
- రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న కొన్ని నిబంధనలు
- దేశ ప్రజల డిజిటల్ హక్కులపై కేంద్రం దాడి : ప్రజలు, విపక్షాలు బిల్లును వ్యతిరేకించాలని కేటీఆర్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రతిపాదిత ఆదాయపు పన్ను బిల్లు, 2025పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లును పౌరుల డిజిటల్ గోప్యతకు తీవ్ర ముప్పుగా అభివర్ణించారు. ఈ బిల్లు నిబంధనలను ఆయన తీవ్రంగా ఖండించారు. పన్ను అమలు పేరుతో కేంద్ర ప్రభుత్వం అతిగా పరిధికి మించి అధికారాలను వినియోగించుకోవడానికి ఈ బిల్లు సహకరించేలా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఐటీ అధికారులకు సోషల్ మీడియా, ఈమెయిల్స్, ఆన్లైన్ ట్రేడింగ్ ఖాతాలపై పన్ను తనిఖీ పేరుతో అపరిమిత అధికారా లను ఇచ్చేలా ఉంది. ఈ బిల్లులో ప్రస్తావించిన 'వర్చువల్ డిజిటల్ స్పేసెస్' వేధింపులకు, దుర్వినియోగా నికి, విస్తృత నిఘాకు దారితీయ వచ్చు.



దేశ పౌరుల ఆర్థిక డేటా ఇప్పటికే అనేక సంస్థల ఆధీనంలో ఉందనీ, ఈ కఠినమైన చట్టం పౌరుల ప్రాథమిక హక్కులను, డిజిటల్ గోప్యతను పూర్తిగా తొక్కే స్తుంది. ఈ నూతన చట్టాన్ని ఆధారంగా చేసుకుని కొంతమంది అధికారులు, ఈ నిబంధ నల ద్వారా తమ అధికారాలను దుర్వినియోగం చేస్తే దానికి ఎవరిది బాధ్యతనో ప్రధాని మరియు ఆర్థిక మంత్రి సమాధానం చెప్పాలి...." అని కేటీఆర్ అన్నారు. 2025 ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన ఆదాయపు పన్ను బిల్లు, 1961 ఆదాయపు పన్ను చట్టానికి మించి పన్ను అధికారుల అధికారాల పరిధిని విస్తృతంగా పెంచుతుందని విమర్శిం చారు. సెక్షన్ 247 ప్రకారం, పన్ను ఎగవేత ఆరోపణలు ఉంటే, సోషల్ మీడియా, ఈమెయిల్స్, ఆన్లైన్ ఖాతాలతో సహా ఏదైనా "వర్చువల్ డిజిటల్ స్పేస్"ను యాక్సెస్ చేసి సోదా చేయడానికి అధికారులకు అనుమతిస్తుంది. ఇది 2026 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నది. సెక్షన్ 261(1)లో విస్తృ తంగా నిర్వచించిన ఈ నిబంధన, స్పష్టమైన రక్షణలు లేకుండా డిజిటల్ భద్రతను అతిక్రమిం చడానికి అనుమతిస్తుంది. ప్రస్తుత చట్టం భౌతిక ఆస్తులపై దృష్టి పెడుతుం డగా, ఈ నిబంధన దీనికి పూర్తి భిన్నంగా ఉన్నది. ఈ బిల్లు ద్వారా కేంద్రప్రభుత్వం పౌరులకు రాజ్యాంగ బద్ధంగా దక్కిన హక్కులను హరించేలా వ్యవహరించే ప్రమాదం ఉంది. ఇది పూర్తిగా రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం. ఆదాయపు పన్ను వ్యవ స్థకు ప్రస్తుత నిఘా వ్యవస్థలు సరిపోతాయి. ఈ అపరిమిత అధికారాలను నియంత్రించడంలో ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి సీతారామన్ దేశ ప్రజ లకు వివరణ ఇవ్వాలి. ప్రస్తుతం కేంద్రం ప్రతిపా దించిన ఈ బిల్లు దేశ ప్రజలకు దక్కిన డిజిటల్ హక్కులపై జరుగుతున్న దాడి. పౌరులు, విపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించాలి..."అని కేటీఆర్ కోరారు.

ఏప్రిల్ నుంచి ఉద్యోగుల బిల్లులు చెల్లిస్తాం



(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి బకాయిలేకుండా చూస్తామని చెప్పారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న రూ.ఎనిమిది వేల కోట్ల పాత బకాయిలను రానున్న ఏప్రిల్ నుంచి ప్రాధాన్యతా క్రమంలో ప్రతినెల రూ.500 కోట్ల నుంచి రూ.600కోట్ల వరకు విడుదల చేస్తామ న్నారు. గత పదేండ్లు పాలించిన వారి సమయంలో ఉద్యోగులు, పెన్షనర్లకు నెలలో ఏ తేదీలో జీతాలు పడతాయో అర్థం కాని పరిస్థితి ఉండేదని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులకు ప్రతినెల క్రమం తప్పకుండా ఒకటో తారీఖున జీతభత్యాలు చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో దాదాపు 13 లక్షల మంది (ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్) సిబ్బంది ఉన్నారని వివరించారు. కేవలం రిటైర్మెంట్ బెనిఫిట్స్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ తదితర బిల్లులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. వాటిని సాధ్యమైనంత త్వరలో విడుదల చేస్తామన్నారు. ఉద్యోగుల ఆర్థికేతర సమస్యలను పరిష్కరించ డానికి మంత్రివర్గ ఉపసంఘం సభ్యులున్నారనీ, ఆ సమస్యలు కూడా త్వరలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని వివరించారు. తమది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వమ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, నేతలు చావ రవి, ఎ వెంకట్, ముజీబ్ హుస్సేనీ, ఎ సత్యనారాయణ, పుల్లం దామోదర్‌రెడ్డి, జి సదానందంగౌడ్, వంగ రవీందర్ రెడ్డి, బ్యాగరి శ్యామ్, పి మధుసూదన్‌రెడ్డి, పార్వతి సత్య నారాయణ, ఎం సోమయ్య, టి లింగారెడ్డి, ఎన్ తిరుపతి, కస్తూరి వెంకటేశ్వర్లు, సత్య నారాయణ గౌడ్, ఎం అంజిరెడ్డి, మణిపాల్‌రెడ్డి, పోచయ్య, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థికవ్యవస్థలో ఖనిజాలే కీలకం

- ఆ రంగంలో పరిశోధనలు పెరగాలి: కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశ ఆర్థిక వ్యవస్థలో ఖనిజాలే కీలకమనీ, వాటికోసం పరిశోధనలు మరింత పెరగాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి అన్నారు. గడచిన దశాబ్ద కాలంలో బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు మొత్తం విద్యుదుత్పత్తిలో 70 శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయని చెప్పారు. దీనివల్ల ఉపాధి అవకాశాలు కూడా పెరు గుతున్నాయని వివరించారు. శుక్రవారం నాడిక్కడి కవాడిగూడ సీజీఓ టవర్స్‌లో సెంటర్ ఆఫ్ క్లీన్ కోల్ ఎనర్జీ అండ్ నెట్ జీరో (క్లీన్జ్) పేరుతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) ఏర్పాటు చేస్తూ కోల్ ఇండియా లిమిటెడ్, ఐఐటీ హైదరాబాద్ మధ్య అవగాహనా ఒప్పందం కేంద్రమంత్రి సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్లీన్జ్ ఏర్పాటు కోసం కోల్ ఇండియా లిమిటెడ్ రూ.98 కోట్ల ప్రారంభ గ్రాంటుతో నిధులు సమకూరుస్తుందని వివరించారు. తక్కువ నాణ్యత కలిగిన (లోగ్రేడ్), తిరస్కరించిన భారతీయ బొగ్గుపై ప్రత్యేకంగా దృష్టి సారించడమే క్లీన్జ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లక్ష్యమని తెలిపారు. దీనిపై కోల్ ఇండియా సిబ్బందికి వర్క్ షాపులు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహి స్తారన్నారు. కార్యక్రమంలో కోల్ ఇండియా లిమి టెడ్ సీఎమ్‌డీ పీఎమ్ ప్రసాద్, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ మూర్తి, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం నాయక్, పీఐబీ హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శృతిపాటిల్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంపై పోరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలపై చర్చించనున్నట్టు సమాచారం. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అందుకు సంబంధించిన ముసాయిదా బిల్లుకు గురువారం నాటి క్యాబినెట్‌లో ఆమోదముద్ర పడిన విషయం తెలిసిందే.

త్వరలో జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లుకు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించాలని సర్కార్ నిర్ణయించింది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో మార్పు చేసి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంచుకునే అవకాశం కల్పించాలని కేంద్రాన్ని కోరనుంది. పెండింగ్ సమస్యలతో పాటు రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం మోడీ సర్కార్‌పై ఒత్తిడి పెంచేందుకు వీలుగా రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంట్‌లో ఒత్తిడి తేవాలనే లక్ష్యంతో ఈ సమావేశాన్ని నిర్వహించనుంది. ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు రాష్ట్రానికి సంబంధించిన ఎంపీలందరికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి సమావేశానికి ఆహ్వానించారు.

12 నుంచి అసెంబ్లీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ఈ నెల 12 నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేరిట అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నర్సింహాచార్యులు గెజిట్ నోటిఫికేషన్ జారీచేశారు. 12న ఉదయం 11గంటలకు శాసనసభ, మండలి కొలువు దీరనున్నాయి. ఉభయసభల నుద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. ఈ సమావేశాల్లోనే బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా బిల్లులపై సమగ్రంగా చర్చించి, వాటికి చట్టబద్ధత కల్పించను న్నారని సమాచారం. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం ఢిల్లీకి వెళ్లి ఈ రెండింటినీ పార్లమెంటులో కూడా ఆమోదిం చాలంటూ ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేయనుంది. అయితే సమావేశాలను ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఈ నెల 13న జరిగే సభా వ్యవహారాల సంఘం (బీఏసీ) సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

దిశానిర్దేశం

(మొదటిపేజీ తరువాయి)

జరిగే తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ అధినేత పాల్గొంటారని గులాబీ వర్గాలంటున్నాయి. ఎస్ఎల్బీసీ, కాళేశ్వరం, అప్పుల విషయంలో ప్రభుత్వ తీరును సభ సాక్షిగా ఎండగడతారని అంటున్నారు. 'దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి కేసీఆర్..' అంటూ కాంగ్రెస్ నేతలు సవాల్ చేయడం.. మరోవైపు బీఆర్ఎస్ అధినేత సభకు రావడం లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం, అనర్హత హెచ్చరికలు కూడా కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లేందుకు కారణాలుగా చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, పువ్వాడ అజయ్ కుమార్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, జోగు రామన్న, ఎమ్మెల్సీ కాట మధుసూదన్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, దేశపతి శ్రీనివాస్, మధుసూదనా చారి, దాసోజు శ్రావణ్ కుమార్, సబిత ఇంద్రారెడ్డి, రసమయి బాలకిషన్, బండ ప్రకాష్, వినోద్ కుమార్, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ అంతర్జాతీయ

మహిళా దినోత్సవం

కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత

● మేడ్చల్ జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఎన్‌కే. దుర్గ



నవతెలంగాణ-బోడుప్పల్

దేశంలోని మహిళలను అత్యంత శక్తివంతమైన వారిగా తీర్చడానికి కృషి చేసిందే నాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ ఆమె ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే మహిళ సమృద్ధి కోసం పాటుపడిందని మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షరాలు ఎన్‌కే. దుర్గ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె మాట్లాడుతూ.. యూపీఏ చైర్ పర్సన్‌గా సోనియా గాంధీ మహిళల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు తెచ్చి మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేందేలా ప్రోత్సాహం అందించారని తెలిపారు. రాజకీయాలలో మహిళలకు స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసి రాజకీయాలలో మహిళల పాత్రను పెంచడంలో కాంగ్రెస్ పార్టీ విశేషంగా కృషి చేసిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి ఇంకా అనేక మంది మహిళలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం పెంచేందుకు అన్ని పార్టీలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కూడా మారిన కాలమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మహిళలకు అన్ని రంగాలలో ప్రోత్సాహం అందేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.





ఆమె మహారాణి..

● అన్నింట్లో ప్రతిభ చూపుతున్న మహిళలు

నవతెలంగాణ-బోడుప్పల్

ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో రోల్స్ పోషిస్తుంది. మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్,రాజకీయాలు,వ్యాపారాలు వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' ని ఏర్పాటు చేశారు.ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరవించే రోజు. ఇక 2024 ఇంటర్నేషనల్ విమెన్స్ డే థీమ్ 'ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్'. దీని అర్థం మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం ఇచ్చి అభివృద్ధికి బాట వేయడం.

ఇది చరిత్ర..

మహిళ దినోత్సవం చరిత్ర విషయానికొస్తే 1909 ఫిబ్రవరి 28న యూఎస్ ఏ న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతను ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతను చూసి ముగ్గురైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఇదే నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.

మహిళా శక్తితోనే ఉత్తమ సమాజ నిర్మాణం

-దేశాభివృద్ధిలో నారీశక్తి కీలకపాత్ర



సమాజ పుట్టుకకు కారణం మహిళ, మాతృ స్వామిక వ్యవస్థలో మహిళలే కుటుంబాలు నడిపారు.ఏ ఇంట్లో అయితే మహిళలు ఇంటిని గొప్పగా నడుపుతారు ఆ ఇంట్లో సంతోషం ఉంటుంది. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకప్పుడు మహిళలు కేవలం ఇంటికే పరిమితం అయ్యేవారు కానీ ఇప్పుడు అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారు. రాజకీయంలో కూడా మహిళల పాత్ర చాలా గొప్పగా ఉంది. అదే విధంగా చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ల అంశంలో కూడా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరారు.

-మీసాల అనురాధ, బోడుప్పల్ మహిళా సంఘం అధ్యక్షురాలు

మహిళల సాధికారత పెరగాలి



దేశానికి స్వాతంత్రం వచ్చి75 ఏండ్లు దాటినా ఇప్పటికీ మహిళ సాధికారత విషయంలో కావాల్సిన అభివృద్ధి జరగలేదు. గతంతో పోలిస్తే అన్ని రంగాల్లో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరిగింది. కానీ ఇంకా జనాభాకు అనుగుణంగా పెరగలేదు. ఇంకా కొన్ని చోట్ల మహిళల విషయంలో ఆంక్షలు, వివక్ష కొనసాగుతుంది. ఇవన్నీ పోవాలంటే అందరిలోనూ అందరూ సమానమే అనే భావన రావాలి. అది కుటుంబం నుండే మొదలు కావాలి. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలైన రోజే వివక్షలు లేని సమాజం ఏర్పాటు అవుతుంది. ప్రభుత్వాలు, పాలకులు మహిళ సాధికారత కోసం విశేషంగా కృషి చేయాలనేది మా భావన.

- జీ.సమతా యాదవ్, బోడుప్పల్ కార్పొరేషన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు



డాక్టర్ పుణుకొల్లు చంద్రకళ 'ధాత్రిరత్న' సేవా పురస్కార అవార్డును అందుకున్నారు. శుక్రవారం కింగ్ కోఠిలోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చర్లపల్లి డివిజన్ కుషాయిగూడకు చెందిన చంద్రకళ చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డును ప్రదానం చేశారు.

- నవతెలంగాణ - చర్లపల్లి

స్త్రీ గౌరవింపబడేచోట అభివృద్ధి ఉంటుంది





సమాజంలో స్త్రీ ఎక్కడ గౌరవింపబడుతుందో అక్కడ అభివృద్ధి ఉంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐద్వా అధ్యక్షురాలు ఎన్.సృజన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలు నేడు అన్నిరంగా ల్లోనూ ముందున్నారని ఈ సంఖ్య మరింత పెరగాలని ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే ముందు ఆరోగ్యంగా ఉండాలని అందుకోసం నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి పురుషుడి విజయంవెనుక స్త్రీ ఉంటుందని తన విజయం వెనుక తల్లి, భార్య, కుమార్తె ఉన్నారని వివరించారు.

-ఎన్.సృజన,ఐద్వా మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు













Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

వీఎల్‌ఓ పోస్టుల్లో వీఆర్‌ఏ వారసులకు అవకాశం కల్పించాలి

- రాష్ట్ర ప్రభుత్వానికి వీఆర్‌ఏ జేఏసీ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నియమించనున్న గ్రామస్థాయి అధికారుల (వీఎల్‌ఏ) పోస్టుల్లో వీఆర్‌ఏ వారసులకు అవకాశం కల్పించాలని వీఆర్‌ఏ జేఏసీ కన్వీనర్ వంగూరు రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 61 సంవత్సరాల వయసు పైబడిన వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలిస్తామంటూ 2023లో బీఆర్ఎస్ సర్కార్ జీవో నెంబర్ 81,85 లను విడుదల చేసిందని గుర్తు చేశారు. వాటి ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం 20,555 మంది వీఆర్‌ఏలలో 16,758 మందికి ప్రమోషన్లు ఇచ్చి రెవిన్యూ శాఖతో పాటు మున్సిపల్, ఇరిగేషన్, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర శాఖల్లో సర్దుబాటు చేసిందని అన్నారు. ఆ జీవోలోనే ప్రకటించిన 3,797 మంది వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలివ్వకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. అందువల్ల కొత్తగా ఏర్పాటు చేస్తున్న వీఎల్‌ఏ నియమకాల్లో అనుభవం, అర్హత ప్రాతిపదికన వారి వారసు లందరికీ ఉద్యోగాలివ్వాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

బీసీ కమిషన్ అధికారాలను పెంచండి

- ప్రభుత్వానికి చైర్మెన్ నిరంజన్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ బీసీ కమిషన్ అధికారాల పరిధిని పెంచాలని కమిషన్ చైర్మెన్ జీ.నిరంజన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విస్తృత అధికారాలు లేక పోవడం వల్ల బీసీ సామాజిక వర్గాల సమస్యలను పరిష్కరించడంలో ఇబ్బందులు తలత్తుతున్నాయని అభిప్రాయపడ్డారు. సర్కార్ ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన స్వాగతించారు. రిజర్వేషన్లు అమలు కావాలంటే కేంద్రం వాటికి చట్టబద్దత కల్పించాల్సి ఉంటుందనీ, అందుకోసం రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, బీసీ కుల సంఘాలు ఐక్యంగా కేంద్రంపై ఒత్తిడి తేలవాలని సూచించారు. కుల గణనలో ఎలాంటి అవకతవకలు జరగలేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి

- ప్రజావాణిలో పోస్టు కార్డులు అందించిన తెలంగాణ జాగృతి
- ఇటీవల పోస్టు కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల సమయంలో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి ఒత్తిడి పెంచింది. తెలంగాణ జాగతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రికి రాసిన 10 వేల పోస్టు కార్డులను శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ర్యాంకు అధికారిణి పుష్పలతకు తెలంగాణ జాగృతి నాయకులు రంగు నవీన్ ఆచారి, మారిపల్లి మాధవి, రూప్‌సింగ్ అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుతస్తున్నా మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని దీన్ని తక్షణమే అమలు చేయడంతో పాటు గత 14 నెలల బకాయిని కలుపుకొని ప్రతీ మహిళకు రూ.35 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సాను కూలంగా స్పందించకపోతే ఎమ్మెల్సీ కవిత గారి నాయకత్వంలో ఉద్యమాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. హామీలను అమలు చేయ కపోతే కాంగ్రెస్ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి కూడా పోస్టు కార్డులతో ముంచెత్తుతామని హెచ్చరించారు. ప్రజావాణికి వెళ్లిన వారిలో నాయకులు నరేందర్ యాదవ్, సంతోష్ , మారయ్య తదితరులు ఉన్నారు.

ఫినిక్స్ కంపెనీ దౌర్జన్యాలను అడ్డుకోండి

- మహేష్‌కుమార్‌గౌడ్‌కు బాధితుల వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఫినిక్స్ కంపెనీ తమపై దౌర్జన్యం చేస్తున్నదని మొబైల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. తమ భూములను ఆ కంపెనీ ఎమ్‌డీ గోపి కృష్ణ, చుక్కలపల్లి సురేష్‌లు అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మహేష్‌కుమార్‌గౌడ్‌కు కలిసి వినతిపత్రం సమర్పించారు. శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలికి చెందిన 128 మంది మొబైల్ సొసైటీ సభ్యులు ఈ సందర్భంగా ఆయనతో భేటీ అయ్యారు. ఫీనిక్స్ కంపెనీ తప్పుడు పత్రాలను సృష్టించి హైకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా తమ భూములను కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. 1991లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తమకు పట్టాలు ఇచ్చిందనీ, అప్పటి నుంచి తామే అక్కడ ఉన్నామని పేర్కొన్నారు. కానీ ఫీనిక్స్ కంపెనీ వాళ్లు దొంగ డాక్యుమెంట్లను సృష్టించి తమ భూములపై అజమాయిషీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



బంగారం అక్రమ రవాణా కేసులో నటి రాన్యా రావుకు మూడు రోజుల కస్టడీ

బెంగళూరు : బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన నటి రాన్యా రావుకు బెంగళూరులోని ఒక కోర్టు మూడు రోజుల డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) కస్టడికి అనుమతించింది. దుబాయ్ నుంచి 14.2 కేజీల బంగారాన్ని అక్రమంగా రవాణా చేస్తూ ఈవారం ప్రారంభంలో కెంపెగౌడ అంతరాష్ట్రీయ విమానాశ్రయంలో రాన్యా రావు పట్టుబడింది. రాన్యారావును తమ కస్టడీకి అనుమతించాలని ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టును డిఆర్ఐ అభ్యర్థించింది. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేయాల్సి ఉందని, ఈ కేసు 'దేశ వ్యతిరేక కార్యకలాపాలకు' సంబంధించినదిగా అనుమానం ఉందని కోర్టుకు డిఆర్ఐ తెలిపింది. విమానాశ్రయంలో 34 ఏళ్ల నటి నుంచి రూ. 12.56 కోట్ల విలువైన బంగారు కడ్డీలను స్వాధీనం చేసుకున్నట్లు డిఆర్ఐ అధికారులు తెలిపారు. ఈ తరువాత ఆమె నివాసంలో నిర్వహించిన సోదాల్లో రూ. 2.06 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ. 2.67 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో ఇప్పటి వరకూ మొత్తంగా రూ. 17.29 కోట్ల విలువైన ఆస్తులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే గత ఆరు నెలల్లో ఈమె 27 సార్లు దుబాయ్‌కు ప్రయాణం చేశారని, తరచుగా చేస్తున్న ఈ సందర్శనలపై విచారణ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు.

కాగా, సీనియర్ ఐపిఎస్ అధికారి రామచంద్రరావుకు రాన్యా సమీప బంధువు. డిజిపి స్థాయి అధికారైన రామచంద్రరావు ప్రస్తుతం కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అయితే రాన్యా రావుతో ప్రస్తుతం తమకు సంబంధాలు లేవని, ఆమె విడిగా నివసిస్తోందని ఈ అధికారి చెబుతున్నారు.

పరిశోధనలో 'ప్రయివేటు'

పెట్టుబడులను ప్రోత్సహించటానికి మోడీ సర్కారు చర్యలు

- రూ. లక్ష కోట్ల ఫండ్ సహాయం
- త్వరలో ఖరారయ్యే అవకాశం
- ఇప్పటికే ఏఎన్‌ఆర్‌ఎఫ్ ఏర్పాటు



న్యూఢిల్లీ : దేశంలోని పరిశోధనల విషయంలో మోడీ సర్కారు ప్రయివేటు బాట పడుతున్నది. కోర్ పరిశోధన, అభివృద్ధిలో ప్రయివేటు రంగం పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకుంటున్నది. ఇందుకు భారీ మొత్తంలో ఆర్థిక సహాయానికి సిద్ధమవుతున్నది. సుమారు రూ. లక్షల కోట్ల ఫండ్‌కు త్వరలో ఆమోదం లభించే అవకాశాలు ఉన్నాయి. గతేడాది కొత్తగా అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) ఏర్పాటైన విషయం విదితమే. అయితే, ప్రయివేటురంగ పరిశోధన నిధి నిర్వహణకు సంబంధించి ఏఎన్ఆర్ఎఫ్ కీలకంగా మారే అవకాశమున్నదని తెలుస్తున్నది. కోర్ పరిశోధన, అభివృద్ధిలో ప్రయివేటురంగ పెట్టుబడిని ప్రోత్సహించటానికి ప్రభుత్వం రూ.లక్ష కోట్ల నిధిని ఖరారు చేయటం దాదాపు దగ్గరలోనే ఉన్నదని సమాచారం.

ఇందుకు గతంలో కొన్ని పథకాలు ఉన్నప్పటికీ.. ఈ పథకం ప్రత్యేక లక్షణం నిధులు. ప్రధానంగా తక్కువ వడ్డీ, దీర్ఘకాలిక రుణాల రూపంలో ప్రయివేటు కంపెనీలకు నవల ఉత్పత్తులు, కొత్త మేధో సంపత్తిని అభివృద్ధి చేయటానికి అందుబాటులో ఉంటాయి. అయితే, ఈ నిధులను విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు పొందలేవు. అయితే, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయటానికి సహకరించవచ్చని భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు అజయ్ సూద్ అన్నారు.

పరిశోధన, అభివృద్ధిలో భారత పెట్టుబడి ప్రధాన బలహీనతలను నిపుణులు చాలా కాలం నుంచే ఎత్తి చూపుతున్నారు. దీనిపై పెట్టుబడి వాటా దేశ జీడీపీలో 1 శాతం(0.65) కంటే తక్కువగా ఉన్నది. సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలు దానిపై 1.5 శాతం నుంచి మూడు శాతం మధ్య ఖర్చు చేయటం గమనార్హం. మొత్తం పరిశోధన, అభివృద్ధి ఖర్చులో ప్రయివేటురంగ పెట్టుబడి భారత్‌లో 30 నుంచి 36 శాతంగా ఉన్నది. గతేడాది ఫిబ్రవరిలో తాత్కాలిక బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.20 వేల కోట్లను సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ (డీఎస్‌టీ)కి కేటాయించారు. ఈ పథకం రూపురేఖలు, సాంకేతికత విషయాలను వివరించే క్యాబినెట్ నోట్‌ను సిద్ధం చేస్తున్నామనీ, త్వరలో అందుబాటులోకి వస్తుందని డాక్టర్ సూద్ తెలిపారు. ప్రస్తుతానికి డీఎస్‌టీ వద్ద డబ్బు ఉన్నప్పటికీ.. కొత్తగా సృష్టించిన ఏఎన్ఆర్ఎఫ్.. ఈ నిధిని నిర్వహించటంలో పాల్గొనే అవకాశమున్నదని చెప్పారు.

రుణాలు దాదాపు సున్నా శాతం వడ్డీతో ఉంటాయని ఆయన అన్నారు. ప్రయివేటు రంగ పరిశోధన, అభివృద్ధిని బలోపేతం చేయటం దీని ఉద్దేశమనీ, ఇది ఇంతకు ముందెప్పుడూ లేదని వివరించారు. ప్రయివేటు రంగ సంస్థ (లేదా కన్సార్టియా) పరిశోధన వాణిజ్య ఉత్పత్తికి దారి తీస్తుందనే వాదన చేస్తేనే రుణం పొందవచ్చని ఆయన తెలిపారు. రుణ కాలపరిమితి 5-7 సంవత్సరాల వరకు ఉండొచ్చనీ, ప్రతిపాదనలను డీఎస్‌టీ కాకుండా ఒక ప్రొఫెషనల్ సంస్థ మూల్యాంకనం చేస్తుందని చెప్పారు. "



అది స్థలం, ఫార్మాస్యూటికల్స్, ఆటో, ఎనర్జీ కావచ్చు. కొన్ని విస్తృత ప్రాంతాలున్నాయి. కానీ, అవి దాదాపు ప్రతి ప్రాంతాన్నీ (సైన్స్ అండ్ టెక్నాలజీ) కవర్ చేస్తాయి. అయితే, ఇది సేవా పరిశ్రమ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటివి) అయితే కోత విధించరు. ఐటీకి అలాంటి మద్దతూ అవసరం లేదు" అని డాక్టర్ సూద్ అభిప్రాయపడ్డారు.

దేశంలో సైన్స్ అండ్ ఇంజినీరింగ్ పరిశోధనలను ప్రోత్సహించటానికి అమెరికన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ తరహాలో ఏఎన్ఆర్ఎఫ్‌ను నిధుల సంస్థగా రూపొందించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు పరిశోధన నిధులను ప్రోత్సహించటానికి, ప్రాథమిక పరిశోధన, అభివృద్ధికి నిధులు సమకూర్చటంలో ప్రయివేటు పరిశ్రమ మరింత చురుకుగా పాల్గొనేలా చేయటానికి దీనిని ఉద్దేశించారు. ఏఎన్ఆర్ఎఫ్ రూ.50 వేల కోట్ల కార్పస్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందులో రూ.36 వేల కోట్లు ప్రభుత్వేతర వర్గాల నుంచి వస్తాయి. ప్రస్తుతం దీనికి డీఎస్‌టీ సెక్రెటరీ నేతృత్వం వహిస్తున్నారు. అయితే, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి తొలి పూర్తిస్థాయి సీఈఓ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అది కూడా ప్రయివేటు సెక్టార్ నుంచి ఒక టెక్నాలజిస్ట్ అయ్యే అవకాశం ఉన్నది.

ఇరాన్‌తో అణు ఒప్పందానికి రెడీ

- చర్చలకు సిద్ధమంటూ ఖమేనీకి ట్రంప్ లేఖ
- రష్యాపై ఆంక్షలు, టారిఫ్‌ల అంశం పరిశీలన

వాషింగ్టన్ : ఇరాన్‌తో అణు ఒప్పందంపై చర్చలు జరపాలని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఇరాన్ నాయకత్వానికి గురువారం ఒక లేఖ రాశారు. దీనివల్ల ఇరాన్‌కే ప్రయోజనాలు వున్నాయని, అందువల్ల వారు చర్చలకు అంగీకరిస్తారని భావిస్తున్నట్లు ఫాక్స్ బిజినెస్ నెట్‌వర్క్ బ్రాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ శుక్రవారం చెప్పారు. "వారు కూడా ఈ లేఖ రావాలని కోరుకుంటున్నారని అనుకుంటున్నాను. ఎందుకంటే మనం ఇంకో అణ్వాయుధాన్ని అనుమతించలేం. కాబట్టి మనం మరో ప్రత్యామ్నాయాన్ని చూసుకోవాల్సి వుంది." అని ఆయన వ్యాఖ్యానించారు. ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేనీని ఉద్దేశించి ఆయన ఈ లేఖ రాశారు.

రష్యాపై ఆంక్షలు?

ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ, శాంతి ఒప్పందం కుదిరేవరకు రష్యాపై బ్యాంకింగ్ ఆంక్షలు, టారిఫ్‌లు విధించే అంశాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు ట్రంప్ శుక్రవారం తెలిపారు. ప్రస్తుతానికి ఉక్రెయిన్‌పై రష్యా తీవ్రంగానే దాడులు జరుపుతోందన్న వాస్తవం ప్రాతిపదికగా పై చర్యలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మరింత జాప్యం జరగకుండా ఇరు దేశాలను చర్చల వేదిక వద్దకు తీసుకురావాల్సి వుందన్నారు.



కెనడా, మెక్సికో దిగుమతులపై సుంకాల పెంపు నెల రోజుల పాటు వాయిదా

కెనడా, మెక్సికోల నుండి వచ్చిన సరుకులపై సుంకాల పెంపు అమలును ట్రంప్ తాత్కాలికంగా నెల రోజుల పాటు వాయిదా వేశారు. తన నిర్ణయాలు మార్కెట్ సంక్షోభానికి కారణమవుతాయన్న వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. ఆ రెండు దేశాలతో వాణిజ్యమనేది ప్రాంతీయ ఒప్పందం పరిధిలోకి వస్తున్నందున లెవీ విధింపునకు తాత్కాలికంగా విరామం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ చర్యతో కంపెనీలకు, వినియోగదారులకు కొంత ఉపశమనం లభించినట్లైంది. ఎరువుల ఉత్పత్తికి కీలకమైన పొటాష్ కెనడా నుండి వస్తున్నందున దానిపై కొత్తగా విధించిన 25శాతం లెవీని కూడా ట్రంప్ తగ్గించారు. ఏప్రిల్ 2న మరిన్ని ప్రధానమైన చర్యలు వుంటాయని, ఆ రోజు నుండి మెక్సికో,కెనడాలపై ప్రతీకార సుంకాలు అమలవుతాయని తొలుత ట్రంప్ చెప్పారు.

విద్యా శాఖ వికేంద్రీకరణకు ఆదేశాలు ?

ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగా విద్యాశాఖను వికేంద్రీకరించనున్నట్లు ట్రంప్ తెలిపారు. విద్యా శాఖ అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలకు బదలాయించనున్నారు. ఈ మేరకు విద్యా శాఖ మంత్రికి ఆదేశాలు వెళ్లాయి. విద్యా శాఖను వికేంద్రీకరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. 1979లో జిమ్మీ కార్టర్ అధ్యక్షుడిగా వున్న సమయంలో విద్యా శాఖ ఏర్పడింది. సెనెట్‌లో 60ఓట్లు అనుకూలంగా రాకపోతే ఈ చర్య అమల్లోకి రాదు. ఈ వార్తలు డెమొక్రాట్లకు ఆగ్రహం తెప్పించాయి. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ఇది దాడి అని ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రులు భావిస్తున్నారు.

పాలస్తీనియన్ ఖైదీలనూ గౌరవించండి ట్రంప్‌ను కోరిన హమాస్

ఇజ్రాయిల్ విడిచిపెట్టిన పాలస్తీనా ఖైదీలను కూడా గౌరవించాలని హమాస్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కోరింది. హమాస్ విడుదల చేసిన ఇజ్రాయిల్ ఖైదీలను ట్రంప్ కలిసిన నేపథ్యంలో హమాస్ సీనియర్ నాయకుడు బాసెం నయిమ్ ట్రంప్‌కు శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. విడుదలైన పాలస్తీనా రాజకీయ ఖైదీల బాధలను కూడా వినాలని ఆయన కోరారు. ఇజ్రాయిల్ జైళ్లలో ప్రస్తుతం 9,500 మందికిపైగా పాలస్తీనా వాసులు ఖైదీలుగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.

జీపీలకు కనీస వేతనాలివ్వాలి

- మల్టీపర్పస్ పని విధానం రద్దు చేయాలి
- రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాలు



నవతెలంగాణ- విలేకరులు

మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేశారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బాల శంకర్, ఎంపీఓ ఉమారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలన్నారు. గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి, జీవో నంబర్ 51ని సవరించాలన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26000 నిర్ణయించి, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ డ్రాఫ్ట్ కనీస వేతనాల జీవోను తక్షణమే సవరించాలని సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. జిల్లా లేబర్ కమిషనర్ సూపరింటెండెంట్ రఘువీర్‌కు వినతిపత్రం ఇచ్చారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సీనియర్ అసిస్టెంట్‌కి వినతిపత్రం అందజేశారు. నాగర్‌కర్నూల్ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో కోటేశ్వర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు.పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓలకు అందజేశారు. మెదక్ జిల్లాలో మాసాయిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు అర్ధాకలితో అలమటిస్తూ పూట గడవక పస్తులు ఉంటున్నామంటూ బిక్షాటన చేసి నిరసన తెలిపారు. మాకు బిక్షం వేయాలంటూ కటౌట్లను మెడలో వేసుకొని వాడవాడలా తిరుగుతూ బిక్షాటన చేశారు. మెదక్ జిల్లాలో మనోహరాబాద్, సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, నారాయణరావుపేట, తోగుట, నంగునూర్ తదితర మండలాల్లో, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, వట్‌పల్లి మండలాల్లో ఎంపీడీవో కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు.

తమిళ మీడియంలో వైద్య, ఇంజనీరింగ్ కోర్సులను అందించండి

- స్టాలిన్‌కు అమిత్ షా విజ్ఞప్తి
- ఇప్పటికే అమలు చేస్తున్న డీఎంకే ప్రభుత్వం

చెన్నై : దేశంలో కొన్ని రాష్ట్రాలు తమ ప్రాంతీయ భాషలో వైద్య, ఇంజనీరింగ్ కోర్సులను అందిస్తున్నాయని, తమిళనాడులో కూడా తమిళంలో ఈ కోర్సులను వీలైనంత త్వరగా అందించాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌కు కేంద్ర హోం మంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. 'గత రెండేండ్లుగా దీని గురించి నేను అడుగుతున్నాను. కానీ ఫలితం లేదు. ఈ రోజు స్టాలిన్ కచ్చితంగా చేస్తారని నేను ఆశిస్తున్నాను' అని అమిత్ షా తెలిపారు. తమిళనాడులోని రాణిపేట్ జిల్లాలో తక్కోలం వద్ద రాజాదిత్య చోళ నియామక శిక్షణ కేంద్రంలో జరిగిన సీఐఎస్ఎఫ్ దినోత్సవంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ కూడా సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) పరీక్షలను ప్రాంతీయ భాషల్లో నిర్వహించేవారు కాదని, కానీ రాజ్యాంగంలో ఎనిమిది షెడ్యూల్ పేర్కొన్న అన్ని భాషల్లోనూ నిర్వహించాలని ప్రధాని మోడీ నిర్ణయంచారని అమిత్ షా చెప్పారు. దీంతో ఈ పరీక్షలను తమిళనాడులో యువత తమిళంలోనూ రాయవచ్చనని చెప్పారు. ఈ సందర్భంలోనే స్టాలిన్‌పై వ్యాఖ్యలు చేశారు. త్రిభాష విధానాన్ని స్టాలిన్ వ్యతిరేకిస్తున్న సమయంలో అమిత్ షా ఈ విజ్ఞప్తి చేశారు. అయితే 2010-11 విద్యా సంత్సరంలో అప్పటి కరుణానిధి ప్రభుత్వం ప్రతిష్టాత్మక అన్నా యూనివర్శిటీలో ప్రయోగత్మాకంగా బ్యాచిలర్స్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ అనే రెండు కోర్సులను ప్రవేశపెట్టింది. అలాగే అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ పరీక్షలను తమిళం, ఇంగ్లీష్‌లో రాసే అవకాశాన్ని విద్యార్థులకు కల్పించింది. తరువాత అన్నా యూనివర్శిటీ పరిధిలోని మరిన్ని కాలేజీల్లో తమిళ మీడియంను విస్తరించారు. గతేడాది నాటికి 50 ఇంజనీరింగ్ సబ్జెక్టులకు చెందిన స్టడీ మెటీరియల్‌ను తమిళంలోకి అనువదించామని, మరో 500 సబ్జెక్టుల అనువాదానికి ప్రయత్నం జరుగుతుందని అన్నా యూనివర్శిటీ అధికారులు తెలిపారు. అలాగే వైద్య కోర్సుల విషయానికి వస్తే 2022 అక్టోబర్‌లో రాష్ట్ర ఆరోగ్య మంత్రి సుబ్రమణియన్ మాట్లాడుతూ వైద్య కాలేజీల్లో తమిళ మీడియంను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కాగా, సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్స్ నియామక పరీక్షను హిందీ, ఇంగ్లీషులో మాత్రమే నిర్వహించాలనే నిర్ణయాన్ని 2023 ఏప్రిల్‌లోనే స్టాలిన్ తీవ్రంగా వ్యతిరేకించారు. హిందీ మాట్లాడని రాష్ట్రాల యువత పారామిలిటరీ దళానికి సేవ చేయడానికి సమాన అవకాశం లభించేలా తమిళం, ఇతర ప్రాంతీయ భాషలలో నియామకాలను నిర్వహించాలని కేంద్ర హోం శాఖకు లేఖరాసారు. దీనికి కేంద్రం స్పందిస్తూ 'ప్రాంతీయ భాషలలో ఇన్-హౌస్ రిక్రూట్‌మెంట్ కోసం ఎప్పుడూ రాత పరీక్ష నిర్వహించలేదని' తెలిపింది. కానిస్టేబుల్ నియామకానికి కంప్యూటర్ ఆధారిత పరీక్షను హిందీ, ఇంగ్లీషుల్లో మాత్రమే నిర్వహిస్తామని తెలిపింది. అయితే, 2024లో మొదటిసారిగా సీఆర్‌పీఎఫ్ ,బీఎస్ఐ, సీఐఎస్ఎఫ్ వంటి కేంద్ర సాయుధ పోలీసు దళాలకు కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) పరీక్షను హిందీ, ఇంగ్లీష్‌తో పాటు మరో 13 ప్రాంతీయ భాషలలో నిర్వహించాలని కేంద్ర హోం శాఖ నిర్ణయించింది.





బెయిల్ వద్దు, శిక్షే ముద్దు !

- ఆగస్టా వెస్ట్ ల్యాండ్ కేసులో మైఖేల్ జేమ్స్

న్యూఢిల్లీ : భద్రతా కారణాల రీత్యా బెయిల్‌పై బయటకు వెళ్లడానికి బదులుగా తన శిక్ష పూర్తి చేసుకుని భారత్‌ను వీడి వెళతానని అగస్టా వెస్ట్ ల్యాండ్ కేసులో మధ్య దళారి క్రిస్టియన్ మైఖేల్ జేమ్స్ చెప్పారు. ప్రత్యేక న్యాయమూర్తి సంజీవ్ అగర్వాల్‌నుద్దేశించి జేమ్స్ శుక్రవారం ఈ విజ్ఞప్తి చేశారు. జేమ్స్‌పై వున్న సిబిఐ, ఇడి కేసుల్లో ఉపశమనం లభించిన తర్వాత ఆయనను బెయిల్‌పై విడుదల చేసేందుకు అవసరమైన బెయిల్ షరతులను ప్రత్యేక కోర్టు విధించింది. ఇడి కేసులో ఢిల్లీ హైకోర్టు ఆయనకు 4వ తేదీన బెయిల్ ఇచ్చింది. సిబిఐ నమోదు చేసిన కేసులో ఫిబ్రవరి 18నే సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ రీతిన విచారణ సాగుతూ వుంటే మరో 25 ఏళ్లయినా విచారణ పూర్తి కాదని కూడా సుప్రీం వ్యాఖ్యానించింది. బెయిల్‌ను మంజూరు చేస్తే ఎలా జైల్లో వుంచుతామంటూ జేమ్స్‌ను న్యాయమూర్తి ప్రశ్నించారు. బయటకు వెళ్లడం తనకు సురక్షితం కాదని, అందువల్ల బెయిల్‌ను తాను ఆమోదించనని చెప్పారు. పైగా షఉ్యరిటీ బాండ్లు అందచేయాలంటున్నారని, ఆరేళ్ల జైల్లో వున్న వ్యక్తికి స్థానికంగా ఎలా షఉ్యరిటీలు వస్తాయని ఆయన ప్రశ్నించారు. అయినా ఢిల్లీనే తనకు పెద్ద జైలని ఆయన వ్యాఖ్యానించారు.



కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలి

- సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్
- నిర్మల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక.. కార్పొరేట్ అనుకూల విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా పోరాటం కొనసాగిస్తుందని నాయకులు నంది రామయ్య, దుర్గం నూతన్‌కుమార్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతాంగం నడ్డి విరుస్తూ వ్యవసాయ రంగం మొత్తాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలు పన్నుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు చట్టాల రద్దును దొంగ దారిలో జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదా పేరుతో తీసుకురావడం చూస్తుంటే మోడీ ప్రభుత్వం ఎవరికోసం పనిచేస్తున్నదో తెలుస్తోందన్నారు. రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధరలు లభించక అప్పుల పాలై అనేకమంది ఆత్మహత్య చేసుకుంటున్నారని, మద్దతు ధరల చట్టం చేయమని అడుగుతుంటే వీటి గురించి పట్టించుకోని మోడీ కార్పొరేట్ల కోసం మాత్రం వేగంగా వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధరల చట్టం చేసే వరకు రైతాంగం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు జె.రాజు, కె.రాజన్న, డాకూర్ తిరుపతి, నాగెల్లి నర్సయ్య, భూక్యా విలాస్, గంగారాం, గోరేభాయ్, సుందర్, దేవ్‌రావు, మోహన్, రాజేష్, గంగాధర్ పాల్గొన్నారు.

ఐర్లాండ్ పర్యటనలో జైశంకర్

డబ్లిన్ : కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శుక్రవారం ఐర్లాండ్ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో ప్రవాస భారతీయుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారత్-ఐర్లాండ్ ఉమ్మడిగా పోరాటం చేస్తున్నాయని తెలిపారు. 1985లో ఎయిర్ ఇండియా విమానం కనిష్కపై ఉగ్రవాదుల బాంబు దాడిలో 329 మంది మరణించిన ఘటనను జైశంకర్ గుర్తు చేశారు. 'ఇలాంటి ఘటన ఒక శాశ్వత సవాలు వంటిందని, ఉగ్రవాదాన్ని గొప్ప సంకల్పం, నిబద్ధతతో ఎదుర్కోవాల్సిన అవసరాన్ని ఇది గుర్తు చేస్తుంది' అని జైశంకర్ తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన స్మారక ఫలకం ఉన్న అహకిస్తా గ్రామాన్ని జైశంకర్ సందర్శించారు.

వారిపై చర్యలు తీసుకోండి : ఇంగ్లాండ్‌కు విదేశాంగ శాఖ విజ్ఞప్తి

లండన్‌లో జైశంకర్ పర్యటన సందర్భంగా భద్రతా నియమాలు ఉల్లంగించిన ఖలిస్తానీ మద్దతుదారులపై చర్యలు తీసుకోవాలని ఇంగ్లాండ్‌కు కేంద్ర విదేశాంగ శాఖ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ విషయాన్ని తెలిపారు. జైశంకర్ పర్యటనలో జరిగిన సంఘటన వేర్పాటువాద శక్తులకు ఇచ్చిన 'అనుమతి'ని ప్రతిబింబిస్తుందని జైస్వాల్ విమర్శించారు. ఇలాంటి సంఘటన ఇంగ్లండ్‌లో మా చట్టబద్ధమైన దౌత్య కార్యకలాపాలను అడ్డుకునే లక్ష్యంతో పనిచేసే వారిపై ఉదాసీనతను వెల్లడిస్తుందని విమర్శించారు. ఈ ఘటనపై ఇంగ్లండ్ విదేశాంగ కార్యలయం జారీ చేసిన ప్రకటనను భారత్ గమనించిందని, కానీ ఇంగ్లాండ్ నిజాయితీ ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై తీసుకునే చర్యలపై ఆధారపడి ఉంటుందని జైస్వాల్ తెలిపారు.